నాతఃపరతరంకిఞ్చిచ్ఛీతలాజ్వరశాన్తయే
డాహే జ్వరే విసర్పేచ వ్రణే పిత్తాఽధికేపిచ. ౫౫

తా:—చేదుపొట్ల, తిప్పతీగ, తుంగగడ్డలు, అడ్డసరపాకు, నురదగొండివేళ్ళు; నేలవేము, వేపపట్ట, కటుకరోహిణి, పర్పాటకము వీనికషాయము ఆమావస్థయందుండు మసూరికనుపక్వముచేయును. పక్వమైన మసూరికను శోధనముచేయును. మసూరికాభేదమగు శీతలాజ్వరమునుపోగొట్టుటకు దీనినిమించిన వేరొండు ఔషధములేదు. మఱియు నియ్యది తాపము, జ్వరము, విసర్పము, వ్రణము, పిత్తప్రకోపము అనువ్యాధులయందును హితకరముగనుండును.

మూ. మసూర్యో రక్తజా నాశం యాన్తిశోణితమోక్షణైః. ౫౬

తా:—రక్తమోక్షణముచేయించుటచే రక్తజమసూరికలునశించును.

మసూరికాయాం కణ్ఠాదిజన్యవ్రణచికిత్సా

మూ. ధాత్రీఫలం సమధుకం క్వథితంమధుసంయుతమ్
ముఖే కణ్ఠే వ్రణే జాతే గణ్డూషార్థంప్రశస్యతే. ౫౭

తా:—మసూరికావ్యాధులయందు నోరు, గొంతు వీనియందు వ్రణమేర్పడినయెడల ఉసిరికపరుగు, అతిమధురము వీని కషాయమునందు తేనెనుచేర్చి గండూషముచేయించుట హితకరముగనుండును.

మసూరికాయాం అక్షిసేకః

మూ. అక్ష్ణోస్సేకంప్రశంసన్తి గవేధూమధుకామ్బునా
మధుకం త్రిఫలా మూర్వా దార్వీత్వ క్నీలముత్పలమ్. ౫౮

ఉశీరలోధ్రమఞ్జిష్ఠాః ప్రలేపాశ్చోతనేహితాః
నశ్యన్త్యనేనదృగ్జాతా మసూర్యోనభవన్తిచ. ౫౯

తా:—మసూరికావ్యాధి నేత్రములందు జనించినయెడల అడవిగోధుమలు, అతిమధురము వీనికషాయముచే సేకము చేయుచుండుట హితకరము. మఱియు అతిమధురము, త్రిఫలములు, చాగవేరు, మానిపసుపు, లవంగపట్ట, నల్లకలువ, వట్టివేరు, లొద్దుగ, మంజిష్ఠ వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి నేత్రములకు పట్టువేసినను, వీనికషాయముచే ఆశ్చోతనముచేసినను నేత్రములం

మూ. శమ్బూకమాంసస్వరసేననేత్రే సమఞ్జయే త్తేనమసూరికాభ్యః
నజాయతేతత్రభయంభవన్తి నైతాః ప్రజాతాస్తుశమంప్రయాన్తి. ౬౦

తా:—మసూరికారోగులకు నత్తగుల్లలమాంసస్వరసమును నేత్రములయందు అంజనమునైచుండినయెడల నేత్రములలో మసూరికలు జనించకుండును. జనించినను వైదికిత్సచే శమించును.

మసూరికాయామక్ష్ణోః ప్రలేపమాహ

మూ. ప్రలేపంచక్షుషోర్దద్యా ద్బహువారస్యవల్కలైః. ౬౧

తా:—బహువార (విరిగి) చెట్టుపట్టను నూరి నేత్రములకు పట్టువేసినయెడల నేత్రములందు జనించిన మసూరికలు నశించును.

మసూరికాయామవధూలనమ్

పఞ్చవల్కలచూర్ణేన క్లేదినీమవధూలయేత్
భస్మనా కేచిదిచ్ఛన్తి కేచిద్గోమయరేణునా. ౬౨

తా:—మసూరికలనుండి నీరుకారుచుండినయెడల పంచవల్కల (మఱ్ఱి, రావి, అత్తి, జువ్వి, గంగరావి) చూర్ణము చల్లవలయును. మఱికొందరు గోమయభస్మమునైనను లేక గోమయచూర్ణమునైనను చల్లవలయునని వచించిరి.

మూ. నిమ్బార్జునమ్రపత్కాస్ఫోతా బిమ్బీ వేతసవల్కలమ్
శృతశీతంప్రయోక్తవ్యం మసూరీవ్రణధావనే. ౬౩

తా:—వేపపట్ట, అతిముక్త (ముష్టిచెట్టు) పట్ట, గేవకాంచనపుపట్ట, దొండవేరు, ప్రబ్బలి పట్ట వీనిని సమభాగములుగగ్రహించి కషాయముకాచి వడియగట్టి, చల్లార్చి మసూరికావ్యాధియందు జనించుబొబ్బలను కడుగుటకై ఉపయోగించవలయును.

రాలాదిధూపనమ్

మూ. రాలహిఙ్గురసోనైశ్చ ధూపయేత్తా మసూరికాః
కృమయోనపతన్త్యత్ర జాతాశ్శామ్యన్తి తే లఘు. ౬౪

భావప్రకాశాత్

మూ. దేవ్యాశీతలయాక్రాన్తా మసూర్యేవహిశీతలా
జ్వరపవయథాభూ తాధిష్ఠితోవిషమజ్వరః
సాచసప్తవిధాఖ్యాతా తాసాంభేదా న్ప్రచక్ష్మహే. ౬౫

తా:—భూతాభిషంగమువలనజనించిన జ్వరము విషమజ్వరమనునటుల శీతలాధిష్ఠితమైన మసూరికను శీతలయనివచించెదరు. ఈ శీతలావ్యాధి యేడువిధములుగానుండును.

మూ. జ్వరపూర్వాబృహత్స్ఫోటై శ్శీతలాబృహతీభవేత్
సప్తాహాన్నిస్సరత్యేషా సప్తాహా త్పూర్ణతాంవ్రజేత్
తతస్తృతీయే సప్తాహే శుష్యతిస్ఖలతిస్వయమ్. ౬౬
తాసాంమధ్యేయదాకాశ్చి త్పాకంగత్వాస్రవన్తిచ
తతాస్త్రివధూలనంకుర్యా ద్వనగోమయభస్మనా. ౬౭
నిమ్బసత్పత్రశాఖాభి ర్మక్షికామపసారయేత్
జలఞ్చశీతలందద్యా జ్జ్వరేఽపితుతప్తకమ్. ౬౮
స్వాపయేత్తం స్థలేపూతే రమ్యే రహసి శీతలే
నాశుచిస్సంస్పృశేత్తన్న సచతస్యాన్తికంవ్రజేత్. ౬౯
బహవోభిషజోనాత్ర భేషజంయోజయన్తిహి
కేచిత్ప్రయోజయన్త్యేవ మతంతేషామథోబ్రువే. ౭౦

తా:—బృహతియను శీతలావ్యాధియందు మొదటనే జ్వరముజనించి పిమ్మటయేడుదినములకు మొలుపుజూపి పిమ్మట యేడుదినములకు బొబ్బలుబాగుగపుట్టును. పిమ్మట మూడవవారమున వాడి ఎండి తమంతటతామే రాలిపోవును. అందు కొన్నిబొబ్బలు పక్వించక వ్రణమేర్పడి పూయముగలు గసలుమండినయెడల అడవియేరు పిడకలభస్మమును వస్త్రగాళితముచేసి పైనచల్లవలయును. వేపమండల తో ఈగలనుతోలుచుండవలయును. జ్వరమువచ్చుచుండినను త్రాగుటకు చల్లనినీటినిఒసంగవలయునే గాని వేడినీటినొసంగరాదు. శీతలావ్యాధిపీడితుడగు రోగిని పవిత్రమును, మనోహరమును, శీతలముగను ఏకాంతముగనుఉండు ప్రదేశమున పరుండబెట్టి నివసింపనటులచేయవలయును. అపవిత్రులగువారు రోగికడకేగుటయు, స్పృశించుటయుగూడ అహితము. చాలమందివైద్యులు ఈవ్యాధికి ఔషధము

మూ. కఫమారుతసమ్భూతః కోద్రవో నామతో గదః
అపాకం కోద్రవాకార స్సూచీనిస్తోదకారకః. ౨౧
జలశూకఇవాఙ్గేషు విధ్యతీవ విశేషతః
సప్తాహా ద్ద్వాదశాహాద్వా శాన్తింయాతి వినౌషధైః. ౨౨
యదివాభేషజందద్యా త్ఖదిరాష్టకనిర్మితమ్
కషాయం హి తదా దద్యా త్కోద్రవస్యప్రశాన్తయే. ౨౩

తా:—కోద్రవయను శీతలావ్యాధి వాతకఫములయొక్క ప్రకోపమువలన జనించును. ఇందు ఆరుకగింజలవలె బొబ్బలుజనించి పక్వముగొందక సూదులతో పొడిచినటుల బాధకలుగుట, జలశూకము (తేలుమీను) కుట్టినటుల విశేషముగ నొప్పికలుగుట, ఏడుదినములకుగాని పండ్రెండుదినములకుగాని ఔషధములను సేవించక నేశమించుట అనునీలక్షణములు కలిగియుండును. ఈవ్యాధియందు ఔషధము నొసంగవలయునేని ఈప్రకరణమునసే చెప్పబోవు ఖదిరారిష్ట కషాయమును ఒసంగవలయును.

శీతలాయా స్తృతీయో భేదః

మూ. ఊష్మణాతూష్మజా రూపాసకణ్డూః స్పర్శనప్రియా
నామ్నాపాణిసహాఖ్యాతా సప్తాహాచ్ఛుష్యతిస్వయమ్. ౨౩

తా:—పాణిసహయను శీతలావ్యాధి అధికమైనఉష్ణముచేజనించి తాకినపుడు ఆనిరివచ్చునటులవెచ్చగనుండుట, దురద, చేతితో తాకినయెడల సుఖముగనుండుట, యేడుదినములకు స్వయముగనే శుష్కించుట అనులక్షణములు కలదిగనుండును.

శీతలాయాశ్చతుర్థో భేదః

మూ. చతుర్థీసర్షపాకారా పీతసర్షపవర్ణినీ
నామ్నాసర్షపికాజ్ఞేయాఽభ్యఙ్గమత్ర వివర్జయేత్. ౨౫

తా:—సర్షపికయను శీతలావ్యాధి ఆవగింజలవంటి యాకారమును పచ్చనివర్ణమునుగల బొబ్బలుగలదిగనుండును. ఈవ్యాధియందు అభ్యంగము జేసికొనందగదు.

శీతలాయాః పఞ్చమో భేదః

మూ. కిఞ్చిదూష్మనిమిత్తేన జాయతేరాజికాకృతిః

బొబ్బలను గలిగించును. ఇవ్యాధి బాలురకు ముఖమునందు మాత్రిమే జనించి తనంతటతానే శమించును.

శీతలాయాష్షష్ఠోభేదః

మూ. కోష్ఠవజ్జాయతేషష్ఠీ లోహితోన్నతమణ్డలా
జ్వరపూర్వావ్యథాయుక్తా జ్వరస్త్రిదినత్రయమ్
స్ఫోటానాంమేలనాదేషా బహుస్ఫోటాఽపిదృశ్యతే ౭౭

"ఏషా మగధదేశే హామఇతిప్రసిద్ధా."

తా:—ఆరవదియగు శీతలారోగము ఎఱ్ఱనిదియు, ఎత్తుగనుండునదియు మండలాకారముగనుండునదియునగు బొబ్బలను కోష్ఠాకృతిగ జనింపజేయును. ఈబొబ్బలు జనించుటకు మూడుదినములు ముందుగ జ్వరము జనించును. ఈవ్యాధి బొబ్బలు ఒకదానితో నొకటికలసి బహుస్ఫోటములు గలదిగగూడ నగును. దీనిని మగధదేశమున " హామ " అను పేరుతో వ్యవహరించెదరు.

శీతలాయాస్సప్తమోభేదః

మూ. ఏకస్ఫోటేచ కృష్ణాచ బోద్ధవ్యా చర్మజాభిధా. ౭౮

తా:—చర్మజశీతలయనువ్యాధియందు నల్లగను ఒండొంటితో కలియక ఒక్కొక్కటిగను బొబ్బలు జనించును. దీనినే హిందీభాషలో చమక్‌గోటి అనియెదరు.

శీతలాయా స్సుఖసాధ్యత్వాది కథనమ్

మూ. కాశ్చిద్వినాఽపియత్నేన సుఖంసిధ్యన్తి శీతలాః
దుష్టాఃకష్టతరాః కాశ్చి త్కాశ్చిత్సిధ్యన్తివా నవా
కాశ్చిన్నైవతుసిధ్యన్తి యత్నతోఽపిచికిత్సితాః. ౭౯

తా:—కొన్ని శీతలావ్యాధులు చికిత్సలు లేకనే సుఖముగ నివర్తియగుచుండును. కొన్నిదుష్టములగు శీతలావ్యాధులు కష్టసాధ్యములుగ నుండును, కొన్నిశీతలావ్యాధులు ప్రయత్నపూర్వకముగ చికిత్సలను చేసినను అసాధ్యములుగనుండును.

శీతలికాయాఃప్రతిషేధకం చిఞ్చాబీజాది

...తబీజసహితాం రజనీంపిబని

వీనినిసమభాగములుగ గ్రహించి చల్లనినీటితో నూరి కల్కము చేసి పానము చేసినయెడల శీతలా వ్యాధి సోక నేరదు. ఈయోగమునందు ముందుగ చింతగింజలను నానవైచి పసుపుకోడ చేర్చి మర్దించి కుంకుడుగింజ లంత మాత్రిలను చేసి ఒకమాత్రను మ్రింగి చల్లని నీటిని అనుపానముగ త్రాగించుటయు సంప్రదాయ ముగనున్నది.

## మోచారసాది

మూ. మోచారసేనసహితంసితచన్దనంయేవాసారసేనమధుకంమధుకేనవాఽథ
ఆదాపిబన్తిసుమవాస్వరసేనిమిశ్రింతేనాప్నువన్తిభువిశీతలికావికారమ్. ౧౦

తా:—శీతలా వ్యాధియందు మొదటనే (జ్వరారంభముననే) అరటిమోవు రసమునందు తెల్ల చందనమును కలిపిగాని అడ్డసరపాకు స్వరసము, అతిమధురకషాయము, జాజియాకుస్వరసము లేక జాజి పుష్పముల స్వరసము వీనిలో దేనియందైనను అతిమధురచూర్ణమును కలిపి సేవించినయెడల బొబ్బలుజనిం చకనే శీతలా వ్యాధి శమించిపోవును.

## శీతలాయాం బన్ధనాదిక్రియా

మూ. శీతలాసు క్రియాకార్యా శీతలారక్షయాసహ
బధ్నీయా న్నిమ్బపత్రాణి పరితోభవనాన్తరే
కదాచిదపినోకార్య మస్పృశ్యస్యప్రవేశనమ్. ౧౧

తా:—శీతలా వ్యాధియందు చెప్పబడిన చికిత్సలతో పాటు శీతలా యంత్రమునుకూడ రక్షగా కట్టవలయును. మఱియు ఇంటియందంతటను వేపాకు తోరణములను కట్టవలయును. అస్పృశ్యులను రోగి యుండుచోటికి రానీయరాదు.

## శీతలాయాంజపాది

మూ. జపహోమోపహారైశ్చ దానస్వస్త్యయనార్చనైః
విప్రగోశంభుగౌరీణాం పూజనైస్తాశ్శమనయేత్. ౧౨
స్తోత్రిశ్చశీతలాదేవ్యాః పఠేచ్ఛీతలినోఽన్తికే
బ్రాహ్మణఃశ్రద్ధయాయుక్త స్తేనశామ్యన్తిశీతలాః. ౧౩

తా:—జపము, హోమము, బలి, దానము, స్వస్తి వాచనము, దేవతారాధనము, బ్రాహ్మణు లు, గోవులు, ఈశ్వరుడు,

## స్తోత్రము

కాశీఖండాత్ "అస్యశ్రీ శీతలాస్తోత్రస్య మహాదేవఋషిః అనుష్టుప్ ఛందః, శీతలా దేవతా, శీతలోపద్రవశాంత్యర్థం జపేవినియోగః.

స్కందఉవాచ:— భగవన్ దేవదేవేశ! శీతలాయాస్తవంశుభం.
వక్తుమర్హస్యశేషేణ విస్ఫోటకభయాపహమ్.

ఈశ్వరఉవాచ:— వందేహం శీతలాందేవీం రాసభస్థాందిగంబరామ్
యామాసాద్య, నివర్తేత విస్ఫోటక భయం మహత్,
శీతలేశీత శేచేతి యో బ్రూయాద్దాహపీడితః.
విస్ఫోటకభయం ఘోరం క్షిప్రం తస్య ప్రణశ్యతి.
యస్త్వాముదకమధ్యేతు ధృత్వా సంపూజయేన్నరః.
విస్ఫోటకభయంఘోరం కులే తస్య నజాయతే.
శీతలే జ్వర దగ్ధస్య పూతిగంధగతస్యచ
ప్రణష్టచక్షుషః పుంసస్త్వా హుర్జీవితౌషధమ్.
నమామిశీతలాందేవీం రాసభస్థాం దిగంబరామ్.
మార్జనీకలశోపేతాం శూర్పాలంకృతమస్తకామ్.
శీతలే తనుజాన్రోగాన్నృణాంహరసి దుస్తరాన్.
విస్ఫోటకవిశీర్ణానాంత్వమేకాఽమృతవర్షిణీ.
గలగండగ్రహారోగా యేచాన్యే దారుణాన్నృణామ్.
త్వదనుధ్యానమాత్రేణ శీతలేయాంతితే క్షయం.
నమంత్రో నౌషధం కించిత్పాపరోగస్యవిద్యతే
త్వమేకాశీతలేధాత్రీ నాన్యాం పశ్యామిదేవతామ్
మృణాలతంతుసదృశీం నాభిహృన్మధ్య సంస్థితామ్
యస్త్వాంసాచింతయేద్దేవి? తస్య మృత్యుర్నజాయతే.
అష్టకం శీతలా దేవ్యాయః పఠేన్మానవస్సదా
విస్ఫోటకభయం ఘోరంకులేతస్యనజాయతే.
శ్రోతవ్యం పఠితవ్యంచ నరైర్భక్తిసమన్వితైః.
ఉపసర్గవినాశాయపరం స్వస్త్యయనంమహత్". అని పఠించవలెను.

మూ. స్ఫోటేష్వధికదాహేషు రక్తారేణూత్కరోహితః
తేన తే శోషమాయాన్తి ప్రకోపం నభజన్తిచ. ౮౪

మూ. చన్దనంవాసకోముస్తం గుడూచీద్రాక్షయాసహా
ఏషాంశీతకషాయస్తు శీతలాజ్వరనాశనః. ౮౫

తా:—చందనము, అడ్డసరము, తుంగగడ్డలు, తిప్పతీగ, ద్రాక్ష వీనియొక్క శీతకషాయము శీతలాజ్వరమును పోగొట్టును.

ఖదిరాష్టకకషాయః

మూ. ఖదిర త్రిఫలా నిమ్బ పటోలామృతవాసకాః
అష్టకోఽయంజయేత్కుష్ఠ కణ్డూవిస్ఫోటకానిచ
విసర్పపామాకిటిభం శీతపిత్తమసూరికే. ౮౬

తా:—చండ్రచేవ, త్రిఫలములు, వేపపట్ట, చేదుపొట్ల, తిప్పతీగ, అడ్డసరము అను నీ యెనిమిదింటి కషాయము కుష్ఠము- దురద, విస్ఫోటకము, విసర్పము, పామా, కిటిభము, శీతపిత్తము, మసూరిక వీనిని పోగొట్టును. దీనిని ఖదిరాష్టక క్వాథమనియెదరు.

మసూరికాయాంపథ్యాపథ్యమ్

మూ. జీర్ణాష్షష్టికశాలయోఽపి చణకా ముద్గా మసూరా యవాః
సర్వేఽపిపత్రితుదాః కపోత చటకా కోయష్టిదాత్యూహకాః
కర్కోటం కదలఞ్చ శిగ్రు కులకం ద్రాక్షాఫలం దాడిమమ్
మేధ్యం బృంహణమన్నపానమఖిలం కోలాని మాంసోరసః. ౮౭
అర్ణోస్సేకవిధా గవేధుమధుకోద్భూతం సుశీతోదకమ్
శమ్బూకోదరకోశసీరమపివా కర్పూరచూర్ణానివా
పక్వోముద్గరసోఽపి జాఙ్గలరసశ్శాలిఞ్చశాకంఘృతమ్
ధూపోగోమయభస్మగుణ్ఠన మథో శేషావ్రణోక్తక్రియాః. ౮౮
ఇత్థంసర్వదశావిభాగవిహితం పథ్యంయథాదోషతః
సంయుక్తంముదమాతనోతినితరాం నౄణాంమసూరీగదే. ౮౯

తా:—మసూరికారోగులకును, శీతలారోగులకును ప్రాతవియగు షష్టికధాన్యము, శాలిధాన్య

దును. మఱియు శీతలారోగులను నేత్రములందు అడవిగోధుమలు, అతిమధురము వీనిని చల్లనినీటిలో నానవైచి వడియకట్టి ఆనీటితోగాని నత్తగుల్లలలోనుండు నీటితోగాని సేకము చేయుచుండుట, పచ్చకర్పూరమును రెప్పలపై రాచుచుండుట, ముద్గయూషము (పెసరకట్టు), జాంగలమాంసరసము. శాలిశాకము, నెయ్యి, పొగవేయుట, గోమయభస్మమును శరీరమునందంతటను రాయుట, వ్రణప్రకరణమునందు జెప్పబడిన ఇతరచికిత్సలు ఇవి హితకరములుగనుండును. ఇటుల దేశకాలదోషాదుల నెరింగి పథ్యము నాచరించినచో మసూరికా రోగులకు సుఖారోగ్యములు కలుగును.

మూ. వాతంస్వేదంశ్రమంతైలం గుర్వన్నంక్రోధమాతపమ్
కట్వమ్లంవేగరోధఞ్చ మసూరీగదవాంస్త్యజేత్. ౯౦

తా:—గాలిలో తిరుగుట, స్వేదకర్మ, శ్రమము. నువ్వులనూనె, గురుత్వము చేయు ఆహార పదార్థములు, క్రోధము, ఎండలో తిరుగుట, కారము, పులుసు, వేగరోధము వీనిని మసూరికారోగి వర్జించవలయును.

# క్షుద్రరోగనిదానమ్

మూ. “ తేసమాసేన చతుశ్చత్వారింశ త్క్షుద్రరోగాభవన్తి తద్యథా”

తా:—స్వల్పములగునిదాన, లక్షణ, చికిత్సలుగలరోగములు క్షుద్రరోగములనబడును. ఇవ్వి సంగ్రహముగ నలువదినాలుగువిధములుగనుండును.

## అజగల్లికా

మూ. స్నిగ్ధా సవర్ణా గ్రథితా నీరుజా ముద్గసన్నిభా
కఫవాతోత్థితాజ్ఞేయా బాలానామజగల్లికా. ౧

తా:—స్నిగ్ధములును, శరీరముతో సమానమైన వర్ణముగలవియును, కఠినములును, ఒండొంటితో కలసినవియును, బాధారహితములును, పెసలవంటి ఆకారముగలవియునునగు బొబ్బలు కఫవాత ప్రకోపమువలన బాలురకుజనించును. ఈవ్యాధిని అజగల్లికయని వచించెదరు.

## యవప్రఖ్యామాహ

మూ. ... కఠినా గ్రథితా మాంససంశ్రితా

…మైనదియు,
గ్రంథిరూపముగనుండునదియూనగు పిటిక మాంసము నాశ్రయించి జనించును. దీనిని యవప్రఖ్యయని వచించెదరు.

### అన్థా (న్త్రా) లజీమాహ

మా. ఘనామవక్త్రాం పిటికామున్నతాం పరిమణ్డలామ్
అన్త్రా (న్థా) లజీమల్పపూయాం తాం విద్యా త్కఫవాతజామ్. ౩

తా:—కఫవాతప్రకోపమువలన కఠినముగను, వంకరలేకను, ఉన్నతముగను, మండలాకారముగను, కొంచెముగ చీముస్రవించునదిగను ఉండు బొబ్బ జనించును. దీనిని అంత్రాలజియనివచించెదరు. దీనినే కొందరు అంధాలజియనియూ వచించెదరు.

ఇయ్యది స్నాయువుల నాశ్రయించి జనించునని భోజుడువచించెను.

### వివృతామాహ

మూ, వివృతాస్యాం మహాదాహాం పక్వోదుమ్బరసన్నిభామ్
వివృతామితి తాం విద్యా త్పిత్తోత్థాంపరిమణ్డలామ్. ౪

తా:—పిత్తప్రకోపమువలన విశాలమైనముఖము గలదియు, మిక్కిలి మంటతోకూడినదియు మేడి పండువలె గుండ్రముగనుండునదియూనగు బొబ్బజనించినయెడల వివృతయని వచించెదరు.

### కచ్ఛపికామాహ

మూ. గ్రథితాఃపఞ్చవా షడ్వా దారుణాః కచ్ఛపోన్నతాః
కఫానిలాభ్యాంసమ్భూతా జ్ఞేయా కచ్ఛపికా బుధైః. ౫

తా:—కఫవాతప్రకోపమువలన అయిదుగాని, ఆరుగాని భయంకరమైన పిటికలుజనించి ఒకదానితో నొకటికలిసి తాబేటిచిప్పవలె మధ్యభాగమున యెత్తుగనుండినయెడల నయ్యది కచ్ఛపికయనబడును.

### వల్మీకమాహ

ముఖైరనేకై స్స్రుతితోదవద్భి ర్విసర్పవత్సర్పతిచోన్నతాగ్రైః
వల్మీకమాహు ర్భిషజోవికారం నిష్ప్రత్యనీకంచిరజంవిశేషాత్. ౭

తా:—మెడ, భుజ శిరస్సులు, చంకలు, చేతులు, కాళ్ళు, శరీరసంధులు (కీళ్ళు), గొంతుక అనుస్థలములయందు ఎచ్చటనైనను త్రిదోష ప్రకోపమువలన పాముపుట్టవలె నున్నతమైన గ్రంథిజనించును. ఇయ్యది వివిధమైన దేహపరిశ్రమచేయనివారికి జనించి క్రమముగ వృద్ధిగొంది అనేకరంధ్రములు కలిగి పోటుతోకూడి చీము మొదలగు వానిని స్రవించుచు ఎత్తుగనుండు మొనలుకలిగి విసర్పవ్యాధివలె శరీరమునందంతటను వ్యాపించును. దీనిని వల్మీకమని యు, చిరకాలానుబంధముగనున్నయెడల అసాధ్యమనియు వైద్యులు వచించెదరు.

మూ. పాణిపాదోపరిష్టాత్తు చ్ఛిద్రైర్బహుభిరావృతమ్
వల్మీకం యత్సశోఫంస్యా ద్వర్జ్యంతద్విజానతా. ౮

తా:—మఱియు కరపాదములయందుజనించి అనేకరంధ్రములతో కూడినదియును, వాపుతో కూడినదియునగు వల్మీకము అసాధ్యమని యెఱింగి బుద్ధిమంతుడగువైద్యుడు చికిత్సించక విడువవలెను.

ఇన్ద్రవిద్ధామాహ

మూ. పద్మకర్ణికవన్మధ్యే పిటికాంపిటకాచితామ్
ఇన్ద్రవిద్ధాంతుతాంవిద్యా ద్వాతపిత్తోత్థితాం భిషక్. ౯

తా:—వాతపిత్త ప్రకోపమువలన తామరపువ్వు నందుండు కర్ణికవలె మధ్యభాగమున అనేక పిటికలుగల గ్రంథిజనించినయెడల ఇంద్రవిద్ధయని యెఱుంగవలయును.

గర్దభికామాహ

మూ. మణ్డలంవృత్తముత్సన్నం సరక్తంపిటికాచితమ్
రుజాకరీం గర్దభికాం తాం విద్యా ద్వాతపిత్తజామ్. ౧౦

తా:—వాతపిత్త ప్రకోపమువలన మండలాకారముగను, ఉన్నతముగను; రక్తవర్ణముగను ఉండు అనేక పిటికలు జనించి బాధతోకూడియుండినయెడల గర్దభికయని తెలియవలయును.

పాషాణగర్దభమాహ

నునుపుగను ఉండు వాపుజనించినయెడల పాషాణగర్దభమని యెఱుంగవలయును.

వనసికాలక్షణమాహ

మూ. కర్ణస్యాభ్యన్తరే జాతాం పిటికా ముగ్రవేదనామ్
స్థిరాం పనసికాం తాంతు విద్యాద్వాతకఫోత్థితామ్. ౧౨

తా:—వాత కఫ ప్రకోపములవలన చెవిలో మిక్కిలివేదనతోఁ కూడినదియు, కఠినమైనదియునగు పిటికజనించినయెడల దానిని పనసికయని వచించెదరు.

జాలగర్దభమాహ

మూ. విసర్పవత్సర్పతి యః శోఫస్త్వనురపాకవాన్
దాహజ్వరకరః పిత్తాత్స జ్ఞేయో జాలగర్దభః. ౧౩

తా:—పిత్తప్రకోపమువలన స్వల్పమైన వాపుజనించి పాకమునొందక విసర్పమువలె శరీరమునందంతటను వ్యాపించును తాపము జ్వరము వీనితోఁ కూడియుండినయెడల దానిని జాలగర్దభమనివచించెదరు. ఈ వ్యాధి పిత్తమధికముగనుండు త్రిదోషప్రకోపమువలనకలుగునని భోజుడువచించెను,

ఇరివేల్లికామాహ

మూ. పిటికాముత్తమాఙ్గస్థాం వృత్తాముగ్రరుజాజ్వరామ్
సర్వాత్మికాం సర్వలిఙ్గాం జానీయా దిరివేల్లికామ్. ౧౪

తా:—త్రిదోషప్రకోపమువలన శిరస్సునందు గుండ్రముగను, తీవ్రమైనవేదన, జ్వరము వీనితోఁ గూడినదిగనుండు పిటిక జనించినయెడల దానిని ఇరివేల్లికయని యెఱుంగవలయును.

కక్షాలక్షణమాహ

మూ. బాహుకక్షాంసపార్శ్వేషు కృష్ణస్ఫోటాం సవేదనామ్
పిత్తప్రకోపసమ్భూతాం కక్షామితివినిర్దిశేత్. ౧౫

గన్ధనామ్నిమాహ

మూ. ఏకామేతాదృశీందృష్ట్వా పిటికాం స్ఫోటసన్నిభామ్
త్వగ్గతాం పిత్తకోపేన గన్ధనామ్నీంప్రచక్షతే. ౧౬

తా:—పిత్తప్రకోపమువలన పైవిధముగ కక్షాలక్షణములతో కూడిన బొబ్బవంటి పిటిక చర్మమూ నాశ్రయించి జనించినయెడల గంధమని వచించెదరు.

అగ్నిరోహిణీలక్షణమాహ

మూ. కక్షాభాగేషుయేస్ఫోటా జాయన్తేమాంసదారణాః
అన్తర్దాహజ్వరకరా దీప్తపావకసన్నిభాః. ౧౭
సప్తాహా ద్ద్వాదశాహాద్వా పక్షాద్వాఘ్నన్తిమానవమ్
తామగ్నిరోహిణీంవిద్యా దసాధ్యాంసన్నిపాతజామ్. ౧౮

తా:—త్రిదోషప్రకోపమువలన చంకలయందు మాంసమును పగులదీయునవియూ, అంతర్దాహమును జ్వరమును కలిగించునవియూ, మండుచున్న అగ్నికణములవలె నెఱ్ఱనైనవియునగు బొబ్బలు జనించినయెడల అగ్నిరోహిణియని వచించెదరు. ఇయ్యది త్రిదోషజన్యమగుటచే అసాధ్యముగనుండును. మఱియూ నీవ్యాధియందు త్రిదోషములలో వాతమధికముగ నున్నయెడల యేడుదినములకును, పిత్తమధికముగ నున్నయెడల పదిదినములకును, కఫమధికముగనున్నయెడల పదునైదుదినములకును రోగిమృతినొందును. ఉపేక్షించినను శాస్త్రీయచికిత్సలను చేయుచుండినను అసాధ్యమగునని వచించిరి.

చిప్పలక్షణమాహ

మూ. నఖమాంసమధిష్ఠాయ వాతఃపిత్తశ్చదేహినామ్
కుర్వాతే దాహపాకౌచ తం వ్యాధించిప్పమాదిశేత్. ౧౯

తా:—వాతపిత్తములు ప్రకోపించి నఖమాంసమునందు చేరి మంటతో కూడిన వ్రణమును కలిగించినయెడల చిప్పమని యెరుంగవలయును.

కునఖస్యలక్షణమాహ

మూ. అభిఘాతాత్ప్రదుష్టోయో నఖోరూక్షోఽసితఃఖరః
భవేత్తంకునఖంవిద్యా త్కులీరమితిసంజ్ఞితమ్. ౨౦

మూ. గమ్భీరామల్పసంరమ్భాం సవర్ణాముపరిస్థితామ్
పాదస్యానుశయీం తాంతు విద్యాదన్తఃప్రపాకినీమ్. ౧౧

తా:—పాదముయొక్క పైభాగమునందు గంభీరముగను శరీరవర్ణమునకు సమానమైనవర్ణముగ లిగినదిగను ఉండు వాపు జనించి లోపలనే పాకము జెందినయెడల దానిని అనుశయయని వచించెదరు.

విదారికాలక్షణమాహ

మూ. విదారీకన్దవద్వృత్తా కక్షావఙ్క్షణసన్ధిషు
విదారికాభవేద్రక్తా సర్వజా సర్వలక్షణా. ౧౨

తా:—చంకలు, గజ్జలు ఈ సంధులయందు త్రిదోష ప్రకోపముచే త్రిదోషలక్షణములచే కలిగినదియు, నేలగుమ్మడుగడ్డలవలె గుండ్రముగను, కఠినముగను, ఎఱ్ఱగనుఉండువాపు జనించినయెడల విదారికయనివచించెదరు.

శర్కరాలక్షణమాహ

మూ. ప్రాప్య మాంసంశిరాస్నాయూ శ్లేష్మమేదస్తథాఽనిలః
గ్రన్థింకరోత్యసౌభిన్నో మధుసర్పిర్వసానిభమ్. ౧౩
స్రవత్యాస్రావమత్యర్థం తత్ర వృద్ధింగతోఽనిలః
మాంసంవిశోష్యగ్రథితాం శర్కరాం జనయేత్తతః. ౧౪

తా:—కఫవాతములు ప్రకోపించి మాంసము, శిరలు, స్నాయువులు, మేదస్సు వీనియందు జేరి గ్రంథిని కలిగించును. ఆగ్రంథిపగిలి తేనె, నెయ్యి, వస వీనితో సమానమైన వర్ణముగల పూయమును అధికముగ స్రవించుచుండును. పిమ్మట వాతము వృద్ధిబొంది మాంసమును శుష్కింపజేసి కఠినమైన శర్కరను కలిగించును. దీనిని శర్కరయని వచించెదరు.

శర్కరార్బుదలక్షణమ్

మూ. దుర్గన్ధిక్లిన్నమత్యర్థం నానావర్ణంతతశ్శిరాః
స్రవన్తిసహసారక్తం తం విద్యాచ్ఛర్కరార్బుదమ్. ౧౫

మూ. పరిక్రమణశీలస్య వాయురత్యర్థరూక్షయోః
పాదయోఃకురుతే దారీం సరుజాం తలసంశ్రితామ్. ౨౬

తా:—నిరంతరము త్రోవనడచు వారికి వాతము ప్రకోపించి రూక్షములగు పాదములయందు పగులునటుల జేయును. దీనిని పాదదారియని వచించెదరు.

కదరస్యలక్షణమాహ

మూ. శర్కరోన్మథితేపాదే క్షతేవాకణ్టకాదిభిః
గ్రన్థిఃకోలవదుత్సన్నో జాయతే కదరస్తుతత్. ౨౭

తా:—గులక రాళ్ళపై నడచుటవలన అభిఘాతముకలిగినను, ముండ్లుగుచ్చుకొనుటచే గాయముకలిగినను పాదములయందు రేగుపండువంటి ఆకారముకలదియును ఉన్నతమైనదియునగు గ్రంధిజనించును. దీనిని కదరమనివచించెదరు. ఇయ్యది కఫవాత ప్రకోపము చేజనించుననియు పాదములయందేగాక హస్తములయందునుజనించుననియు భోజుడువచించెను.

అలసస్యలక్షణమాహ

మూ. క్లిన్నాఙ్గుల్యన్తరాపాదా కణ్డూదాహరుజాన్వితా
దుష్టకర్దమసంస్పర్శా దలసం తం విభావయేత్. ౨౮

తా:—దుష్టమైనబురదను త్రొక్కుటచే పాదములయందలి వ్రేళ్ళనడుమ కుళ్ళినటుల చెమ్మగలిగి దురద, మంట, నొప్పి ఈ లక్షణములుకలుగును. దీనిని అలసకమని యెరుంగవలయును.

ఇన్ద్రలుప్తస్యలక్షణమ్

మూ. రోమకూపానుగంపిత్తం వాతేనసహమూర్ఛితమ్
ప్రచ్యావయతిరోమాణి తతఃశ్లేష్మాసశోణితః. ౨౯
రుణద్ధిరోమకూపాంస్తు తతోఽన్యేషామసమ్భవః
తదిన్ద్రలుప్తంఖాలిత్యం రుహ్యేతిచవిభావ్యతే. 30

తా:—పిత్తమువాతముతోకూడి ప్రకోపించి రోమకూపముల నాశ్రయించి వెంట్రుకలను రాలిపోవునటులచేయును... దీనిని ... శ్లేష్మము రక్తముతోకూడి రోమకూపముల నడ్డగించుటవలన మరల

దారుణకస్యలక్షణమాహ

మూ. దారుణా కణ్డురా రూక్షా కేశభూమిః ప్రపాట్యతే
కఫమారుతకోపేన విద్యా ద్దారుణకాంతుతత్, ౩౧

తా:—కఫవాతప్రకోపమువలన శిరస్సునందలి చర్మముమిక్కిలి పరుషముగను రూక్షముగను దురదతోకూడినదిగనుఉండి పగులును. దీనినిదారుణకమనివచించెదరు.

అరూంషికాలక్షణమాహ

మూ. అరూంషిబహువక్త్రాణి బహుక్లేదీనిమూర్ధని
కఫాసృక్కృమికోపేన తానివిద్యాదరూంషికామ్. ౩౨

తా:—కఫము, రక్తము, కృములు, వీని ప్రకోపమువలన శిరస్సునందు అనేకముఖములును అధికమైన స్రావముకలిగినవియునునగు కురుపులు జనించును. దీనిని అరూంషికయని వచించెదరు.

పలితస్యలక్షణమాహ

మూ. క్రోధశోకశ్రమకృత శ్శరీరోష్మా శిరోగతః
పిత్తఞ్చ కేశాన్పచతి పలితం తేన జాయతే. ౩౩
వాతికం విషమం రూక్షం పీతం పిత్తాత్సితంకఫాత్
సర్వరూపాన్వితంవిద్యా త్సన్నిపాతసముత్థితమ్. ౩౪

తా:—క్రోధము, శోకము, శ్రమ ఈకారణములవలన శరీరమునందలి ఉష్ణమును, పిత్తమును శిరస్సునందుచేరి వెంట్రుకలను పచనము చేయుటచే వెంట్రుకలు తెల్లగనగును. ఈవ్యాధిని పలితమని వచించెదరు. ఇయ్యది వాతికమనియు, పైత్తికమనియు, శ్లైష్మికమనియు, సాన్నిపాతికమనియు నాలుగు విధములుగ నుండును. అందు వాతజపలితమునందు వెంట్రుకలు విషమములుగను రూక్షములుగను, పిత్తజపలితమునందు పచ్చగను; కఫజపలితమునందు తెల్లగను, సన్నిపాతజపలితమునందు వాతాదులకు ప్రత్యేకముగ చెప్పబడిన లక్షణములన్నియు కలవిగను ఉండును.

యౌవనపిటికాలక్షణమాహ

మూ. శాల్మలీకణ్టకప్రఖ్యాః కఫమారుతరక్తజాః

పురుషుల ముఖమునందు బూరుగముండ్లవలె కఠినముగనుండు పిటికలు జనించును. వీనిని ముఖదూషికలనియు, యువానపిటికలు (మొటిమలు) అనియు వచించెదరు.

### పద్మినీకణ్టకమాహ

మూ. కణ్టకై రాచితంవృత్తం కణ్డూమత్పాణ్డుమణ్డలమ్
పద్మినీకణ్టకప్రఖ్యై స్తదాఖ్యం కఫవాతజమ్. ౩౬

తా:—కఫవాతప్రకోపమువలన తామరకాడమీది ముండ్లవంటి ముండ్లుకలిగినదియు, తెల్లనిదియు, దురదతో కూడినదియు, వర్తులాకారముగనుండునదియునగు పొడజనించినయెడల దానిని పద్మినీకంటకమని వచించెదరు.

### జతుమణిమాహ

మూ. సమముత్సన్నమరుజం మణ్డలంకఫరక్తజమ్
సహజంలక్ష్మ చైకేషాం లక్ష్యో జతుమణిస్తుసః. ౩౭

తా:—కఫరక్తములప్రకోపమువలన నునుపుగలిగినదియు, ఎత్తుగనుండునదియు, బాధలేనిదియునగు మచ్చజనించును. దీనిని జతుమణియని వచించెదరు. కొందరు దీనిని జననకాలమునందు శరీరముతో కూడజనించిన పుట్టుమచ్చయని వచించెదరు.

మూ. కృష్ణస్స్నిగ్ధో జతుమణి ర్జ్ఞేయో వాతోత్తరై స్త్రిభిః
అరుజం త్వపరే రక్తం లక్ష్మేత్యాహుస్భిషగ్వరాః. ౩౮

తా:—వాతోల్బణమగు త్రిదోషప్రకోపమువలన నల్లనిదియు, నునుపుగనుండునదియు, బాధలేనిదియునగు మచ్చ శరీరమున జనించినయెడల జతుమణియని యెరుంగవలయును. కొందరువైద్యులు ఈ పుట్టుమచ్చలు ఎఱ్ఱగకూడ జనించునని వచించుచున్నారు.

### మాషమాహ

మూ. అవేదనంస్థిరశ్చైవ యస్మిన్గాత్రేప్రదృశ్యతే
మాషవత్కృష్ణముత్సన్న మనిలాన్మాషమాదిశేత్. ౩౯

మూ. కృష్ణాని తిలమాత్రాణి నీరుజాని సమానిచ
వాతపిత్తకఫోచ్ఛోషా త్తా న్విద్యాత్తిలకాలకాన్. ౪౦

తా:—వాతపిత్తములవలన కఫముశోషించి నల్లనివియు, నువ్వుగింజలంత పరిమాణముగలవియు, నొప్పిలేనివియు, ఎత్తుగలేక శరీరముతో సమానమైనవియునగు మచ్చలుజనించును. వీనిని తిలకాలకములని వచించెదరు.

## న్యచ్ఛమాహ

మూ. మహద్వా యదివాచాల్పం శ్యావంవా యదివాఽసితమ్
నీరుజంమణ్డలంగాత్రే న్యచ్ఛమిత్యభిధీయతే. ౪౧

తా:—శరీరమునందు పెద్దదిగనైనను, చిన్నదిగనైనను, నీలవర్ణముగనైనను, నల్లగనైనను, నొప్పిలేనిదిగను, మండలాకారముగను ఉండు మచ్చ జనించినయెడల న్యచ్ఛమనబడును.

## వ్యఙ్గస్యలక్షణమాహ

మూ. క్రోధాయాసప్రకుపితో వాయుఃపిత్తేనసంయుతః
ముఖమాగత్యసహసా మణ్డలంవిసృజత్యతః
నీరుజంతనుకంశ్యావం ముఖవ్యఙ్గంతమాదిశేత్. ౪౨

తా:—క్రోధము, ఆయాసము వీనిచే వాతముప్రకోపించి పిత్తముతోగూడి ముఖమునందుచేరి నొప్పిలేనిదిగను, ఎత్తులేకచర్మమువలె సమముగనుండునదియు, శ్యామవర్ణముగనుండునదియునగు మచ్చనుకలిగించును. దీనినివ్యంగ (మంగు) అని వచించెదరు.

## నీలికామాహ

మూ. కృష్ణమేవంగుణంగాత్రే ముఖేవా నీలికాంవిదుః. ౪౩

తా:—శరీరమునందుగాని ముఖమునందుగాని పై లక్షణములుగల నల్లనిమచ్చజనించినయెడల నీలికయనివచించెదరు.

## పరివర్తికాలక్షణమాహ

మూ. మర్దనా...

సవేదనం సదాహఞ్చ పాకఞ్చవ్రజతి క్వచిత్. ౪౫

మణేరధస్తాత్కోశస్తు గ్రన్థిరూపేణలమ్బతే
సరుజాం వాతసమ్భూతాం విద్యాత్తాంపరివర్తికామ్
సకణ్డూఃకఠినాచాపి సైవశ్లేష్మసముత్థితా. ౪౬

తా:—మేఢ్రమునకు మర్దనము, పీడనము, అభిఘాతము ఇవికలుగుటవలన శరీరమునందంతట ను సంచరించు వ్యానవాతము ప్రకోపించి మేఢ్రచర్మమునాశ్రయించును. అందువలన చర్మముతిరుగ బడివెనుకకుపోయి నొప్పి, మంట వీనితోగూడి ఒకప్పుడు పాకమునుగూడపొందును. మఱియు మణికి క్రిందనుండు చర్మకోశమునొప్పితోగూడి గ్రంథివలె వ్రేలాడుచుండును. దీనిని పరివర్తికయనివచించెదరు. ఇయ్యది నొప్పితోకూడియుండినయెడల వాతజమనియు, దురదతోకూడికఠినముగనున్నయెడల కఫజమని యు తెలియవలయును.

అవపాటికాలక్షణమాహ

మూ. అల్పీయఃఖాం యదా హర్షా ద్బలాద్గచ్ఛేత్స్త్రియంనరః
హస్తాభిఘాతా దపివా చర్మణ్యుద్వర్తితే బలాత్
యస్యావపాట్యతే చర్మ తాంవిద్యాదవపాటికామ్. ౪౭

తా:—రజస్వలగాని కన్యనుగాని, స్వల్పమైన యోనిద్వారముగల స్త్రీనిగాని కామముచే బలాత్కారముగ రమించినను, మేఢ్రమునకు హస్తాద్యభిఘాతముకలిగినను, మేఢ్రచర్మమును అధికముగ నలిపినను చర్మము వెలికిలబడి చీలినయెడల అవపాటికయని వచించెదరు.

నిరుద్ధప్రకశస్యలక్షణమాహ

మూ. వాతోపసృష్టే మేఢ్రేవై చర్మసంశ్రయతేమణిమ్
మణిశ్చర్మావనద్ధస్తు మూత్రస్రోతోరుణద్ధిచ. ౪౮

నిరుద్ధప్రకశే తస్మి న్మన్దధారమవేదనమ్
మూత్రంప్రవర్తతే జన్తో ర్మణిర్విప్రియతేనచ
నిరుద్ధప్రకశంవిద్యా త్సరుజం వాతసమ్భవమ్. ౪౯

వచించెదరు.

## సన్నిరుద్ధగుదస్యలక్షణమాహ

మూ. వేగసన్ధారణాద్వాయు ర్విహతోగుదసంస్థితః
నిరుణద్ధిమహాత్స్రోత సూక్ష్మద్వారంకరోతిచ. ౫౦

మార్గస్యసౌక్ష్మ్యాత్కృచ్ఛ్రేణ పురీషంతస్యగచ్ఛతి
సన్నిరుద్ధగుదంవ్యాధిమేనం విద్యాత్సుదుస్తరమ్. ౫౧

తా:—అపానవాతము పురీషము వీనివేగములను నిరోధించుటవలన అపానవాతము ప్రకోపించి గుదస్థానమునాశ్రయించి గుదమార్గమునడ్డగించి పురీషము వెడలుమార్గమును చిన్నదిగ చేయును. అందువలన పురీషము అతికష్టముగ వెడలును. ఈవ్యాధిని భయంకరమైన సన్నిరుద్ధగుదమని వచించెదరు.

## అహిపూతనస్యలక్షణమాహ

మూ. శకృన్మూత్రసమాయుక్తేఽధౌతేఽపానే శిశోర్భవేత్
స్విన్నేవాఽస్నాప్యమానేఽస్య కణ్డూరక్తకఫోద్భవా. ౫౨

కణ్డూయనా త్తతఃక్షిప్రం స్ఫోటస్స్రావశ్చజాయతే
ఏకీభూతంవ్రణైఃఘోరం తంవిద్యాదహిపూతనమ్. ౫౩

తా:—శిశువులయొక్క గుదస్థానమునందు మూత్రపురీషములు చేరియుండినను, మలమూత్రములు వెడలినపిమ్మట కడుగకుండినను, చమటపట్టియుండినను, స్నానము చేయించకుండినను, కఫరక్తములు దుష్టములై గుదస్థానమునందు దురదనుకలిగింపును. శిశువులుగీరుటచే అచ్చట బొబ్బలుజనించిచితికి చీము మొదలగు వానినిస్రవించుచు గుదస్థానమంతయు వ్రణములతో కూడియుండునటులజేయును. ఈ వ్యాధిని అహిపూతనయని వచించెదరు. ఈవ్యాధియుత్పన్నమును శిశువుపానముచేయుటవలనకూడ జనించునని యు, దోషభేదముచే మంట, దురద, నొప్పి ఇవికలిగియుండునని భోజుడువచించెను.

## వృషణకచ్ఛ్వాలక్షణమాహ

మూ. స్నానోత్సాదనహీనస్య మలోవృషణసంశ్రితః
యదాప్రక్లిద్యతేస్వేదా త్కణ్డూంజనయతేతదా. ౫౪

పట్టుటచే చెమ్మగిల్లి దురదజనించును. గిరినయెడల బొబ్బలుజనించి నీరుకారుచుండును. దీనిని వృషణ కచ్ఛువనివచించెదరు. ఇయ్యది శ్లేష్మరక్తప్రకోపమువలనజనించును.

గుదభ్రంశస్యలక్షణమాహ

మూ. ప్రవాహణాతిసారాభ్యాం నిర్గచ్ఛతిగుదంబహిః
రూక్షదుర్బలదేహస్య తం గుదభ్రంశమాదిశేత్. ౫౬

తా:—మల విసర్జనకాలమునందు అధికముగ ముక్కుటవలనను, అతిసారమువలనను గుదము స్వస్థానమునుండి వెలుపలికివచ్చినయెడల గుదభ్రంశమని వచించెదరు. ఇయ్యది రూక్షము శరీరదుర్బలముగలవారికి జనించును.

సూకరదంష్ట్రస్యలక్షణమాహ

మూ. సదాహోరక్తపర్యన్త స్త్వక్పాకీ తీవ్రవేదనః
కణ్డూమాఞ్జ్వరకారీచ సస్యాత్సూకరదంష్ట్రకః. ౫౭

తా:—మంటతోగూడి చర్మమునందు పుండై చుట్టును ఎఱ్ఱగనుండి తీవ్రమైనవేదన, దురద, జ్వరము వీనిని కలిగించును. దీనిని సూకరదంష్ట్రమని వచించెదరు. ఈవ్యాధికూడ గుదస్థానమునందే జనించును.

క్షుద్రరోగచికిత్సా అజగల్లికాచికిత్సా

మూ. తత్రాజగల్లికామామాం జలౌకాభి రుపాచరేత్
శుక్తిసౌరాష్ట్రికాక్షార కల్కైశ్చాఽఽలేపయేన్ముహుః. ౫౮
కఠినాంక్షారయోగైశ్చ ద్రావయే దజగల్లికామ్
శ్యామాలాఙ్గలికామూర్వా కల్కైరపి విలేపయేత్
పక్వాంవ్రణవిధానేన యథోక్తేనప్రసాధయేత్. ౫౯

తా:—అజగల్లిక ఆమావస్థయందున్నప్పుడే జలగలనంటించి రక్తమోక్షణముచేయవలయును. పిమ్మట కాల్చిన ముత్యపుచిప్పలు, సౌరాష్ట్రమృత్తిక, యవక్షారము వీనిని నీటితోనూరి కల్కముచేసి మాటిమాటికి లేపముచేయుచుండవలయును. మఱియు అజగల్లిక కఠినముగనుండెనేని క్షారప్రయోగముచే

యవప్రఖ్యాన్ధాలజీచికిత్సా

మూ. అన్ధాలజీం యవప్రఖ్యాం పూర్వంస్వేదై రుపాచరేత్
మనశ్శిలాదేవదారు కుష్ఠకల్కైః ప్రలేపయేత్. ౬౦

తా:—అన్త్రాలజీ (అన్ధాలజీ), యవప్రఖ్య ఈవ్యాధులయందు మొదటస్వేదనముచేసి పిమ్మట మనశ్శిల, దేవదారు, చెంగల్వకోష్టు, వీనికల్కముచే లేపనముచేయవలయును.

వివృతేన్ద్రవిద్ధాగర్దభికాజాలగర్దభానాంచికిత్సా

మూ. వివృతామిన్ద్రవిద్ధాఞ్చ గర్దభీం జాలగర్దభమ్
పైత్తికస్యవిసర్పస్య క్రియయా సాధయేద్భిషక్. ౬౧
పాకేతు రోపయేదాజ్యైః పక్వైర్మధురభేషజైః
నీలీపటోలమూలాభ్యాం సాజ్యాభ్యాంలేపనంహితమ్
జాలగర్దభరూపంతు సద్యోహన్తి సవేదనమ్. ౬౨

తా:—వివృత, ఇంద్రవిద్ధ, గర్దభిక, జాలగర్దభము వీనియందు పిత్తవిసర్పచికిత్సలను చేయవలయును. ఇవ్వి పాకమునొందినయెడల మధురద్రవ్యములచే సిద్ధముచేయబడిన ఘృతములచే మాన్పవలయును. మఱియు నీలివేరు, పొట్లవేరు వీనిని నూరి కల్కముచేసి నేతితోకలిపి పట్టువేసినయెడల బాధతోగూడుకొనియున్న జాలగర్దభము నశించును

కచ్ఛపికాచికిత్సా

మూ. కచ్ఛపీంస్వేదయేత్పూర్వం తతఏభిఃప్రలేపయేత్
కల్కీకృతైర్నిశా కుష్ఠ శిలా తాలక దారుభిః
తాం పక్వాం సాధయేచ్ఛీఘ్రం భిషగ్వ్రణచికిత్సయా. ౬౩

తా:—కచ్ఛపికయందు మొదటస్వేదనముచేసి పిమ్మట పసుపు, చంగల్వకోష్టు, మనశ్శిల, తాళకము, దేవదారు వీనిని నీటితోనూరి పట్టువేయవలయును. పక్వమైనపిమ్మట వ్రణచికిత్సను చేయవలయును.

వల్మీకచికిత్సా

మూ. శస్త్రేణోత్కృత్య ...

వల్మీకంతుభవేద్యస్య నాతివృద్ధమమర్మణి
తత్రిసంశోధనంకృత్వా శోణితంమోక్షయేద్భిషక్. ౬౫

కులత్థకానాంమూలైశ్చ గుడూచ్యా లవణేనచ
ఆరగ్వధస్యమూలైశ్చ దన్తీమూలై స్తథైవచ. ౬౬

శ్యామామూలై స్సపలలై స్సక్తుమిశ్రైః ప్రలేపయేత్
సుస్నిగ్ధైశ్చ సుఖోష్ణైశ్చ భిషక్తముపనాహయేత్. ౬౭

తా:—వల్మీకమును శస్త్రముచేసివిష్షారాగ్నికర్మలచే చికిత్సించవలయును. మఱియుసర్భుద మునందు చెప్పబడిన శోధనరోపణాది చికిత్సలను చేయవలయును. మర్మస్థానములందుజనించనిదియు మిక్కిలి వృద్ధినొందనిదియునగు వల్మీకముగలరోగికి వమనవిరేచనములచే శోధనముచేసి పిమ్మట రక్తమోక్షణమును చేయవలయును. పిమ్మట ఉలవవేళ్ళు, తిప్పతీగ, సైంధవలవణము, రేలవేళ్ళు, దంతీమూలము, తెగడవేళ్ళు వీనిచూర్ణము, సూంసము, పేలపిండి వీనిని తైలముతోగాని నేతితోగానినూరి కల్కముచేసి ఉడికించి సుఖోష్ణముగ పట్టువేసి కట్టుకట్టవలెను.

## మనశ్శిలాది తైలమ్

మూ. మనశ్శిలాలభల్లాతసూక్ష్మైలాగురుచన్దనైః
జాతీపల్లవకల్కైశ్చ నిమ్బతైలంవిపాచయేత్
వల్మీకంనాశయే త్తద్ధి బహుచ్ఛిద్రం బహువ్రణమ్. ౬౮

తా:—మనశ్శిల, తాళకము, జీడిగింజలు, చిన్నయేలకులు, అగరు, చందనము, జాజిఇగుళ్ళు వీనిని కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు వేపనూనె, నూనెకునాలుగింతలు జలమునుచేర్చి తైలపక్వముగకాచి పైనపూసినయెడల అనేకరంధ్రములతోడను వ్రణములతోడను కూడినదియునగు వల్మీకము నశించును.

## పాషాణగర్దభ చికిత్సా

మూ. సురదారుశిలాకుష్ఠై స్స్వేదయిత్వాప్రలేపయేత్
కఫమారుతశోథఘ్నో లేపః పాషాణగర్దభే. ౬౯

తా:—పాషాణగర్దభమునందు మొదట స్వేదనముచేసి దేవదారు, మనశ్శిల, చెంగల్వకోష్టు,

మూ. భిషక్పనసికాంపూర్వం స్వేదనైరపతర్పణైః
జయేద్వీదారివల్లేపైః శిగ్రుదేవద్రుమోద్భవైః. ౨౦

తా:—పనసికయందు మొదట స్వేదనము, లంఘనము అను చికిత్సలనుచేసి మునగవేరు, దేవదారు ఈ రెంటినినూరి పట్టువేయవలయును, మఱియు విదారికయును చెప్పబోవుచికిత్సలనుకూడ ఈపనసికయందు చేయుటయుక్తము.

ఇరివేల్లికాచికిత్సా

మూ. పైత్తికస్య విసర్పస్య యా చికిత్సాప్రకీర్తితా
తథైవభిషగేతాఇచ్ఛ చికిత్సే దిరివేల్లికామ్. ౨౧

తా:—ఇరివేల్లికావ్యాధిని పిత్తవిసర్ప చికిత్సలచే నశింపజేయవలయును.

కక్షా గన్ధనయోశ్చికిత్సా

మూ. కక్షాఇచ్ఛ గన్ధనాం తాఇచ్ఛ చికిత్సేత చికిత్సకః
పైత్తికస్య విసర్పస్య క్రియయా పూర్వముక్తయా. ౨౨

తా:—కక్ష, గంధనామ అను వీనియందును పిత్తవిసర్ప చికిత్సలనే చేయవలయును.

అగ్నిరోహిణీచికిత్సా

మూ. పిత్తవీసర్పవిధినా సాధయే దగ్నిరోహిణీమ్
రోహిణ్యాం లఙ్ఘనంకుర్యా ద్రక్తమోక్షణరూక్షణమ్
శరీరస్యచసంశుద్ధిం తాన్తు వృద్ధాం పరిత్యజేత్. ౨౩

తా:—అగ్నిరోహిణియందును పిత్తవిసర్పచికిత్సలనే చేయవలయును. మఱియు లంఘనము, రక్తమోక్షణము, రూక్షమునుకలిగించునట్టి ఉపచారములు, శోధనచికిత్స అనువీనిని చేయవలయును. అగ్నిరోహిణి మిక్కిలివృద్ధినొందియున్న యెడల అసాధ్యమని యెరింగి చికిత్సచేయక విడువవలయును.

చిప్య చికిత్సా

వ్రణోక్తేన విధానేన రోపయేత్తు విచక్షణః. ౨౫

స్వరసేనహరిద్రాయాః పాత్రేకృత్వాఽఽయసేఽభయామ్
ఘృష్ట్వాతజ్జేన కల్కేన లిమ్పేచ్చిప్యంపునఃపునః. ౨౬

కాశ్మర్యాస్సప్తభిఃపత్రైః క్షౌమ సూత్రైఃపరివేష్టితః
అఙ్గులీవేష్టకఃపుంసాం ధ్రువమాశుప్రశామ్యతి. ౨౭

తా:—రక్తమోక్షణము శోధనము వీనిచే చిప్పము నుపచరించవలయును. చిప్పమునందువేడి తగ్గినపిమ్మట ఉష్ణోదకముచే స్వేదనముచేయవలయును. పిమ్మట శస్త్రముచే ఛేదించి చీము మొదలగు వానిని వెడలించి వ్రణచికిత్సలను చేసి మాన్పవలెను. మఱియు పచ్చిపసుపు స్వరసమును ఇనుపపాత్రపై వైచి కరకకాయను దానితోఁ చాది ఆకల్కమును మాటిమాటికిపూయుచు పెద్దగుమ్మడుచెట్టుయొక్క ఏడు ఆకుల నేడింటిని నఖముపై వైచి కట్టుకట్టవలయును ఇటులచేసినయెడల గోరుచుట్టు నిస్సంశయముగ వెంటనే నశించును.

కునఖచికిత్సా

మూ. శ్లేష్మవిద్రధికల్పేన కునఖం సముపాచరేత్
నఖకోటిప్రవిష్టేన టఙ్కణేన నశామ్యతి
కునఖశ్చైత్తదాశైల స్సలిలేప్లవతేఽపిచ. ౨౮

దాడిమకుసుమ యవాస్సై రభయసుశ్లక్ష్ణచూర్ణతాలేపాత్
నఖకోటిపూతిభావం శమయతి శూలఞ్చతత్క్షణాదేవ. ౨౯

తా:—కునఖమునందు శ్లేష్మవిద్రధి చికిత్సలను చేయవలయును. గోళ్ళకొనలయందు పొంగిం చినవెలిగారమునువైచి కట్టుకట్టినయెడల కునఖవ్యాధినశించును. ఈచికిత్సవలన కునఖము కుదురనిచో పర్వతము నీటిపైతేలవలయును. అనగా కుదిరితీరుననిభావము. దానిమ్మపూవు, దురదగొండివేరు, కరక వలుపు వీనిని నూరి లేపముచేసినయెడల నఖవ్రణమునందలి దుర్గంధము, నొప్పి ఇవి నశించును.

అనుశయీచికిత్సా

... క్రియయా శ్లేష్మవిద్రధేః. ౩౦

మూ. విదారికాయాంప్రథమం జలౌకామోజనంహితమ్
పాటనశ్చవిపక్వాయాం తతోవ్రణవిధిస్స్మృతః
జయే ద్విదారికాంలేపై శ్శిగ్రుదేవద్రుమోద్భవైః ౮౧

తా:—విదారిక ఆమావస్థయందున్న పుడు జలగలచే రక్తమునుదీయుట హితకరము. పక్వమైనవిదారికను శస్త్రముచే పాటనము చేసి వ్రణచికిత్సలను చేయవలయును. మరియు మునగపట్ట, దేవదారు వీనినినూరి పట్టువేసినయెడల విదారికనశించును.

## శర్కరార్బుదస్యచికిత్సా

మూ. మేదోర్బుదవిధానేన సాధయే చ్ఛర్కరార్బుదమ్. ౮౨

తా:—శర్కరార్బుదమునందు మేదోర్బుద చికిత్సలను చేయవలయును.

## పాదదార్యాంచికిత్సా

మూ. పాదదార్యాం శిరాం ప్రాజ్ఞో మోక్షయే త్తలశోధనీమ్
స్నేహస్వేదోపపన్నాతు పాదావా లేపయేన్ముహుః. ౮౩

మధూచ్ఛిష్టవసామజ్జా ఘృతైఃక్షారవిమిశ్రితైః
సర్జోత్థ సిన్ధూద్భవయోశ్చూర్ణం మధుఘృతప్లుతమ్
నిర్మథ్యకటుతైలాక్తం హితంపాదపరిమార్జనే. ౮౪

తా:—పాదదారికయందు మొదటపాదములకు స్నేహస్వేదములనుచేసి పిమ్మట మీగాలిపై సిరనువ్యధనముచేసి రక్తమును వెడలించవలయును. రక్తమోక్షణానంతరము శేషదోషనివృత్తికొరకును రక్తమోక్షణమువలన వాతముప్రకోపించకుండుటకును మరల స్నేహస్వేదములనుచేసి తేనెమైనము, వస (కొవ్వు), మజ్జ (మూలుగ), నెయ్యి, యవక్షారము వీనినన్నిటినొకటిగకలిపి నూరి పట్టువేసినను, తెల్లగుగ్గిలము సైంధవలవణము వీనిచూర్ణమును తేనె, నెయ్యి, ఆవనూనె వీనితోకలిపి బాగుగమర్దించి లేపము చేసినను పాదదారిక నశించును.

మూ. మధు సిక్థక సైన్ధవ ఘృత గుడ మహిషాక్ష శాలనిర్యాసైః
గైరికసహితై ర్లేపః పాదస్ఫుటనాపహస్సిద్ధః! ౮౫

మూ. ఉపోదికాసర్షపనిమ్బమోచకర్కారుకైర్వారుకభస్మతోయైః
తైలంవిపక్వం లవణేనయుక్తం తత్పాదదారీం వినిహన్తిలేపాత్. ౮౬

తా:—బచ్చలికాడలు, ఆవాలచెట్టుకాడలు, వేపమండలు, అరటిపట్ట, బూడిదగుమ్మడితీగెలు, దోసతీగలు వీనిని యెండించి కాల్చి భస్మముచేసి అందునీటినికలిపి తేరినపిమ్మట అందలి క్షారోదకమును వడియగట్టి గ్రహించి ఆక్షారోదకమునకు నాలవవంతు తైలమునుచేర్చి తైలపక్వముగకాచి సైంధవలవణము నుజేర్చి లేపనముచేసినయెడల పాదదారికనశించును.

మదనఫలాది లేపః

మూ. మదనఞ్చ తథాసిక్థం సాముద్రిలవణం తథా
మహిషీనవనీతేన సతతంలేపనం హితమ్
సప్తాహాత్స్ఫుటితౌపాదౌ జాయేతే కమలోపమౌ. ౮౭

తా:—మంగకాయచూర్ణము, తేనె మైనము, సముద్రిలవణము వీనిని బర్రెవెన్నతో బాగుగ మర్దించి యేడుదినములు లేపముచేసినయెడల పగుళ్ళునశించి పాదములు తామరపుష్పములవలె మృదువులగును.

సైన్ధవాది లేపః

మూ. సైన్ధవం చన్దనం రాలం మధు సర్పిః పురోగుడః
గైరికా స్ఫుటితౌపాదౌ లిప్తౌ స్తః పఙ్కజోపమౌ. ౮౮

తా:—సైంధవలవణము, చందనము, తెల్లగుగ్గిలము, తేనె, నెయ్యి, మహిషాక్షగుగ్గిలము, బెల్లము, కావిరాయి వీనిన్నిటి నొకటిగచేర్చి బాగుగమర్దించి లేపముచేసినయెడల పగుళ్ళునశించి పాదములు తామరపుష్పములవలె కోమలములగును.

మదనాదియోగః

మూ. మదనసైన్ధవగుగ్గులుగైరికాజ్యమధురాలగుడాజ్ఝ్రివిలేపనాత్
స్ఫుటితమస్యఖిలంచరణద్వయం వికచతామరసప్రతిమంభవేత్. ౮౯

తా:—మంగకాయచూర్ణము, సైంధవలవణము, గుగ్గులు, కావిరాయి, నెయ్యి, తేనె, తెల్ల

మూ. దహేత్కదరముద్ధృత్య తైలేన దహనేనవా. ౯౦

తా:—కదరము (ఆనెకాయ) ను శస్త్రముచేచివ్వివైచి ఆప్రదేశమును వేడినూనెతో గాని అగ్నిచేగాని రక్షచేయవలయును.

అలసస్యచికిత్సా

మూ. పాదాసిక్త్వాఽఽరనాలేన లేపనంత్వలసేహితమ్
పటోల కునటీ నిమ్బ రోచనా మరిచై స్తిలైః. ౯౧

తా:—అలసక(వ్రణమునందు పాదములనుకడిగి పొట్లవేరు, మనశ్శిల, వేపఇగుళ్ళు, వెదురుప్పు, మిరియాలు, నువ్వులు వీనిని ఆరనాళముచే బాగుగమర్దించి లేపముచేయుట హితకరముగ నుండును.

మూ. క్షుద్రాస్వరససిద్ధేన కటుతైలేన లేపయేత్
తతఃకాసీస కునటీ తిలచూర్ణై ర్విచూర్ణయేత్. ౯౨

తా:—వాకుడుస్వరసమునందు పరిభాషానుసారముగ ఆవనూనెనుచేర్చి తైలపక్వముగకాచి అలసకమునందు పైనవూసినపిమ్మట అన్నభేది, మనశ్శిల, నువ్వులు వీనిచూర్ణమును పైనచల్లవలయును.

మూ. కరఞ్జబీజ రజనీ కాసీసం పద్మకం మధు
రోచనా హరితాలఞ్చ లేపోఽయ మలసేహితః. ౯౩

తా:—కానుగగింజలు, పసుపు, అన్నభేది, పద్మకాష్ఠము, వెదురుప్పు, తాళకము వీనిని తేనెతోనూరి లేపముచేసినయెడల అలసకము నశించును.

ఇన్ద్రలుప్తస్యచికిత్సా

మూ. ఇన్ద్రలుప్తాపహోలేపో మధునాబృహతీరసః
గుఞ్జామూలం ఫలంవాఽపి భల్లాతకరసోఽపివా. ౯౪
లేపస్సనవనీతోవా శ్వేతాశ్వఖురజామషీ
హస్తిదన్తమషీంకృత్వా ఛాగదుగ్ధంరసాఞ్జనమ్
రోమాణ్యే తేన జాయన్తే లేప్యా పాణితలేష్వపి ౯౫

కాల్చి మసిజేసి వెన్నతో కలిపి లేపముచేసినను ఇంద్రిలుప్తము నశించును. మఱియు ఏనుగుదంతమును కాల్చినమసి, రసాంజనము వీనిని మేకపాలతో నూరి లేపముచేసినయెడల అరకాలు అరచేతులు వీనియందు కూడ రోమములు జనించును.

మూ. తిక్తపటోలీపత్రిస్వరసై ర్ఘృష్టా శమంయాతి
చిరకాలజాపినీరుజా నియతం దివసత్రియేణైవ. ౯౬

తా:—చేదుపొట్లఆకుస్వరసమును మూడుదినములు పూసినయెడల చిరకాలానుబంధమైనదియు, నొప్పి తెలియనిదియైనను ఇంద్రిలుప్తము నశించును.

మూ. గోక్షురస్తిలపుష్పాణి తుల్యేచమధుసర్పిషీ
శిరఃప్రిలేపితంతేన కేశైస్సముపచీయతే. ౯౭

తా:—పల్లేరుఆకు, నువ్వుచెట్టుపూలు, తేనె, నెయ్యి వీనిని సమభాగములుగగ్రహించి నూరి శిరస్సునకు లేపముచేసినయెడల వెంట్రుకలు దట్టముగ పెంలచును.

మూ. జాతీ కరఞ్జ వరుణ కరవీరాగ్నిపాచితమ్
తైలమభ్యఞ్జనాద్ధన్యా దిన్ద్రిలుప్తం నసంశయః. ౯౮

తా:—జాజిఆకు, కానుగఆకు, ఉలిమిరిపట్ట, గన్నేరువేరు, చిత్రిమూలము, వీనిని కల్కము గగ్రహించి కల్కమునకు నాలుగింతలు తిలతైలమును, తైలమునకునాలుగింతలు జలమునుచేర్చి తైలపక్వముగకాచి అభ్యంగమునందుపయోగించినయెడల ఇంద్రిలుప్తము నిస్సంశయముగనశించును.

## స్నుహ్యాదితైలమ్

మూ. స్నుహీపయఃపయోఽర్కస్య మార్కవోలాఙ్గలీ విషమ్
అజామూత్రిం సగోమూత్రిం రక్తికాసేన్ద్రివారుణీ. ౯౯

సిద్ధార్థక సిక్తగన్ధా సమ్యగేభిర్విపాచితమ్
తైలంభవతి నియమాత్ఖాలిత్యవ్యాధినాశనమ్. ౧౦౦

తా:—జెముడుపాలు, జిల్లేడుపాలు, నాగేటిపణతగడ్డ, నాభి, గురిగింజలు, వెఱ్ఱిపుచ్చవేరు, తెల్లఆవాలు, వస వీనిని కల్కముగగ్రహించి కల్కమునకు నాలుగింతలు తిలతైలమును, తైలమునకు నాలుగింతలు ... మేకమూత్రిమును చేర్చి తైలపక్వముగకాచి లేపము

మూ. కారోద్యదారుణకే మూర్ధ్ని ప్రలేపో మధుసంయుతః
ప్రియాలబీజ మధుక కుష్ఠ మాషైస్ససైన్ధవైః
కాఞ్జికైస్తు త్రిసప్తాహ లేపో దారుణకాపహః. ౧౦౧

తా:—చారపప్పు, అతిమధురము, చెంగల్వకోష్టు, మినుములు, సైంధవలవణము, వీనిని చూర్ణించి కాంజికముతో నూరి తేనెతో కలిపి ఇరువదియొక్క దినము లేపముజేయుచుండినయెడల దారుణక (చుండు) వ్యాధి నశించును.

మూ. ఆమ్రబీజస్యచూర్ణన్తు శివాచూర్ణం సమం ద్వయమ్
దుగ్ధపిష్టప్రలేపోఽయం దారుణం హన్తి దారుణమ్. ౧౦౨

తా:—మామిడిజీడి, కరకపలుపు వీని చూర్ణములను సమముగ గ్రహించి పాలతో నూరి లేపముజేసినయెడల దారుణమైన దారుణ (చుండు) వ్యాధి నశించును.

## భృఙ్గరాజతైలమ్

మూ. భృఙ్గరాజరసేనైవ లోహకిట్టం ఫలత్రికమ్
సారివాఞ్చపచేత్కల్కైస్తైలం దారుణనాశనమ్
అకాలపలితం కణ్డూ మిన్ద్రలుప్తఞ్చ నాశయేత్. ౧౦౩

తా:—మండూరము, త్రిఫలములు, సుగంధిపాల వీనిని కల్కముగ గ్రహించి కల్కమునకు నాలుగింతలు తిలతైలము, తైలమునకు నాలుగింతలు గుంటగలగరాకురసము వీనినన్నిటి నొకటిగజేర్చి తైలపక్వముగ కాచి అభ్యంగమునందు ప్రయోగించినయెడల దారుణము, అకాలపలితము, ఇంద్రలుప్తము ఇవి నశించును.

## గుఞ్జా తైలమ్

మూ. గుఞ్జాఫలైశ్శృతం తైలం భృఙ్గరాజరసేనచ
కణ్డూదారుణహృత్కుష్ఠ కపాలవ్యాధినాశనమ్. ౧౦౪

తా:—గురిగింజలచూర్ణమును కల్కముజేసి కల్కమునకు నాలుగింతలు తిలతైలము, తైలమునకు నాలుగింతలు

కట్టకారీఫలరసేనతుల్యం తైలంవిపాచయేత్
జపాపుష్పరసైర్వాఽథ తల్లేపోదారుణాపహమ్. ౧౦౫

తా:—గసగసాలను పాలతోనూరి శిరస్సునకు లేపముజేసినను, వాకుడుకాయలరసమునందు గాని, దాసానిపూవులరసమునందుగాని సమాంశముగ నువ్వులనూనెనుజేర్చికాచి లేపముజేసినను దారుణ వ్యాధి నశించును.

అరూంషికాచికిత్సా

మూ. నీలోత్పలస్యకింజల్కం ధాత్రీఫలసమన్వితః
యష్టీమధుకయుక్తశ్చ లేపాద్ధన్యాదరూంషికామ్. ౧౦౬

తా:—నల్లకలువ పుష్పములలోని కేసరములు, ఉసిరికపండు, అతిమధురచూర్ణము వీనినినూరి లేపము చేసినయెడల అరూంషిక నశించును.

త్రిఫలాద్యంతైలమ్

మూ. త్రిఫలాయారజో యష్టీ మార్కవోత్పలసారిబాః
సైంధవంపక్వమేతైస్తు తైలం హన్యా దరూంషికామ్. ౧౦౭

తా:—త్రిఫలములు, అతిమధురము, కలువపూలు, సుగంధిపాల, సైంధవలవణము వీనిని సమ భాగములుగగ్రహించి కల్కముచేసి, కల్కమునకు నాలుగింతలు తిలతైలమును, తైలమునకు నాలుగింతలు గుంటగలగరాకురసమును చేర్చి తైలపక్వముగకాచి అభ్యంగమునందుపయోగించినయెడల అరూంషిక నశించును.

మూ. అరూంషికాయాం రుధిరేఽవసిక్తే శిరావ్యధేనాథ జలూకయావా
నిమ్బామ్బుసిక్తే శిరసిప్రలేపో దేయోఽశ్వవర్చోరససైంధవాభ్యామ్. ౧౦౮

తా:—అరూంషికయందు శిరావ్యధనముచేసి గాని జలగలనంటించి గాని రక్తమునుదీసి వేపాకును వైచి కాచిన నీటితోతలనుపుము గుఱ్ఱపులద్దిపిండి తీసినరసమునందు సైంధవలవణమును చేర్చి నూరి లేపము చేయవలయును.

మూ. పురాణ మథ పిణ్యాకం పురీషం కుక్కుటస్యచ
ఏత త్తైలమరూంషీణాం సిద్ధమభ్యఙ్గనేహితమ్. ౧౦౯

కుటజత్వక్సైన్ధవం వా లేపాద్ధన్యాదరూంషికామ్. ౧౧౦

తా:—చండ్రిపట్ట, వేపపట్ట, నేరేడుపట్ట వీనిని గాని, కొడిశపాలపట్ట, సైంధవలవణము వీనిని గాని గోమూత్రముతో నూరి లేపము చేసినయెడల అరూంషికనశించును.

పలితస్యచికిత్సా

మూ. అయోరజో భృఙ్గరాజ స్త్రిఫలా కృష్ణమృత్తికా
స్థిత మిక్షురసే మాసం లేపనా త్పలితంజయేత్. ౧౧౧

తా:—ఉక్కురాపొడి, గుంటగలగరాకు, త్రిఫలములు, నల్లరేగడమట్టి వీనిని చెఱకురసము నందొక మాసము ఊరవైచి పిమ్మట తీసిమర్దించి శిరస్సునకు లేపముజేసినయెడల పలితమునశించును.

మూ. ధాత్రీఫలద్వయం పథ్యే ద్వే తథైకం విభీతకమ్
పఞ్చామ్రమజ్జా లోహస్య కర్షైకశ్చ ప్రదీయతే. ౧౧౨

పిష్ట్వా లోహమయే భాణ్డే స్థాపయే దుషితం నిశి
లేపో౽యం హన్తి నచిరా దకాలపలితం మహత్. ౧౧౩

తా:—రెండు ఉసిరికకాయలు, రెండు కరకకాయలు, ఒక తానికాయ, అయిదు మామిడి ముట్టెలలోనిపప్పులు, ఒక కర్షము ఉక్కురాపొడి వీనినన్నిటిని చూర్ణించి నీటితో గాని, గుంటగలగరాకు రసముతో గాని మర్దించి లోహపాత్రయందు ఒక రాత్రియంత యుంచి శిరస్సున లేపముజేసినయెడల అకాలమునందు నెరసిన వెంట్రుకలు నల్లనగును.

మూ. నిమ్బస్య తైలం ప్రకృతిస్థమేవ నస్యం విధేయం విధినా యథావత్
మాసేన గోక్షీరభుజో నరస్య చిరాత్ప్రభూతం పలితం నిహన్తి. ౧౧౪

తా:—వేపనూనెను ఒక నెలదినములు నస్యవిధిప్రకారముగ నుపయోగించుచు ఆవుపాలతో అన్నమును భుజించుచుండినయెడల చాలకాలముగనుండిన పలితముకూడ నశించును.

మూ. కాశ్మర్యం మూలసూదా సహ చరకుసుమం కేతకస్యాపి మూలమ్
లౌహంచూర్ణం సభృఙ్గం త్రిఫలజలయుతం తైలమేభిః పచేయుః ౧౧౫

నన్నింటిని కల్కముగజేసి కల్కమునకు నాలుగింతలు నువ్వులనూనెను, నూనెకు నాలుగింతలు త్రిఫలా కషాయమునుజేర్చి తైలపక్వముగకాచి లోహపాత్రములోపోసి నెలదినములు భూమిలోపూడ్చిపెట్టి పిమ్మట దానిని శిరస్సుకు అభ్యంగముజేసికొనినయెడల రెల్లుపూవవలె తెల్లగనుండు వెంట్రుకలుసయితము తుమ్మెదలవలె నల్లగనగును.

## కేశకృష్ణీకర లేపః

మూ. త్రిఫలానీలికాపత్రం భృఙ్గరాజో హ్యయోరజః
అవిమూత్రేణసమ్పిష్టం లేపాత్కృష్ణీకరంపరమ్. ౧౧౭

తా:—త్రిఫలములు, నీలియాకు, గుంటగలగరాకు, ఉక్కురాపొడి వీనిని గొఱ్ఱెమూత్రముతోనూరి లేపముచేసినయెడల తెల్లనివెంట్రుకలు నల్లనగును.

## యౌవనపిటికా న్యచ్ఛ ముఖవ్యఙ్గ నీలికాచికిత్సామాహ

మూ. యౌవనపిటికా న్యచ్ఛ నీలికా వ్యఙ్గ శర్కరాః
సిరావేధైః ప్రలేపైశ్చ జయేదభ్యఙ్గనైస్తథా. ౧౧౮

తా:—మొటిమలు, న్యచ్ఛము (పుట్టుమచ్చ), నీలిక, మంగు, శర్కర ఈవ్యాధులను సిరావ్యధనము, లేపములు, అభ్యంగము వీంచే నుపశమింప జేయవలయును.

మూ. జాతీఫలం చన్దనఞ్చ మరిచైస్సహ పేషితమ్
ముఖలేపేనహన్త్యాశు పిటికాం యౌవనోద్భవామ్. ౧౧౯

తా:—జాజికాయలు, చందనము, మిరియాలు వీనిని బాగుగ నీటితోనూరి పూసినయెడల మొటిమలు నశించును.

మూ. లోధ్రధాన్యవచాలేప స్తారుణ్యపిటికాపహః
తద్వద్గోరోచనాయుక్తం మరిచం ముఖలేపనాత్. ౧౨౦

తా:—లొద్దుగపట్ట, ధనియాలు, వస వీనిని నీటితోనూరి లేపముచేసినను, గోరోచనము, మిరియాలు వీనిని నీటితోనూరి పూసినను మొటిమలునశించును.

మూ. సిద్ధార్థకవచాలోధ్ర సైన్ధవైశ్చ ప్రలేపనమ్
గవేనచారునతర్గా మఞ్జిషావా సమాక్షికా. ౧౨౧

మూ. కణ్టకై శ్శాల్మలీయైశ్చ క్షీరపిష్టైః ప్రలేపయేత్
ముఖేతస్యాపి పిటికా స్సంక్షయం యాన్త్యసంశయమ్. ౧౨

తా:—బూరుగముండ్లను పాలతోనూరి పూసినయెడల మొటిమలు నిస్సంశయముగనశించును.

మూ. త్రిభువనవిజయాపత్రం మూలం స్థవిరస్యశింశిపా చైభిః
ఉద్వర్తనంవిరచితం న్యచ్ఛవ్యఙ్గాపహంసిద్ధమ్. ౧౩

తా:—గంజాయిఆకు, వృద్ధదారువేరు, విరిగిచెట్టువేరు, వీని చూర్ణముతో నలుగుపెట్టుకొనిన యెడల న్యచ్ఛము, వ్యంగము ఇవి నశించును.

మూ. వటాఙ్కురా మసూరాశ్చ ప్రలేపా ద్వ్యఙ్గనాశనాః
వ్యఙ్గేమఞ్జిష్ఠయాలేపః ప్రశస్తో మధుయుక్తయా. ౧౪

తా:—మర్రియిగుళ్ళు, చిరుసెనగలు వీనినినూరి పైనపూసినను, మంజిష్ఠను తేనెతోనూరిపూసినను వ్యంగమునశించును.

మూ. వ్యఙ్గేషుచార్జునత్వక్చ మఞ్జిష్ఠావృషమాక్షికైః
లేపస్సనవనీతోవా శ్వేతాశ్వఖురజామషీ. ౧౫

తా:—మద్దిపట్ట, మంజిష్ఠ, అడ్డసరపువేరు వీనిని చూర్ణించి తేనెతోకలిపిపూసినను, తెల్లగుఱ్ఱపు గిట్టలపాడినికాల్చి మసిజేసి వెన్నతోకలిపి పూసినను మంగునశించును.

మూ. వ్యఙ్గానాంలేపనంశస్తం శశస్యరుధిరేణవా
వరుణస్యకషాయేణ ముఖంప్రక్షాళ్యలేపయేత్. ౧౬

వటస్యపాణ్డుపత్రాణి మాలతీ రక్తచందనమ్
కుష్ఠం కాలీయకం లోధ్రమేభిర్లేపం ప్రయోజయేత్
యువానపిటికానాంతు వ్యఙ్గానాఞ్చవినాశనమ్. ౧౭

తా:—కుందేటిరక...

ముఖకాన్తికరో లేపః పిటికా వ్యఙ్గ కాలజిత్. ౧౨౮

తా:—మాజీఫలపుచెట్టువేరు, నెయ్యి, మనశ్శిల ఆవుపేడరసము వీనినినూరి ముఖముపైపూసిన యెడల మొటిమలు, మంగు, నలుపు ఇవినశించి ముఖమునకు కాంతికలుగును

మూ. జాతీఫలస్యలేపస్తు హారే ద్వ్యఙ్గనీలికామ్
అర్కక్షీరహారిద్రాభ్యాం మర్దయిత్వాప్రలేపయేత్
ముఖకార్ష్ణ్యం శమం యాతి చిరకాలోద్భవంధ్రువమ్. ౧౨౯

తా:—జాజికాయను నీటితోచాది లేపనుజేసినయెడల వ్యంగము నీలిక ఇవినశించును. మరియు పసుపును జిల్లేడుపాలతోనూరి ముఖమునకు లేపనుజేసినయెడల చిరకాలానుబంధమైన నలుపు శించును.

మూ. మసూరైః క్షీరసమ్పిష్టై ర్లిప్తమాస్యం ఘృతాన్వితైః
సప్తరాత్రాద్భవేత్సత్యం పుణ్డరీకదలోపమమ్. ౧౩౦

తా:—చిరుశనగలను పాలతోనూరి అందు నేతినికలిపి ముఖమునకు లేపనుజేసికొనుచుండిన యెడల యేడుదినములలో ముఖము పద్మముతో సమానమైనగును.

కుఙ్కుమాద్యం తైలమ్

మూ. కుఙ్కుమం చన్దనం లోధ్రం పతఙ్గం రక్తచన్దనమ్
కాలీయకముశీరఞ్చ మఞ్జిష్ఠా మధుయష్టికా. ౧౩౧
పత్రకం పద్మకం పద్మం కుష్ఠం గోరోచనం నిశా
లాక్షా దారు హారిద్రాచ గైరికం నాగకేశరమ్. ౧౩౨
పాలాశకుసుమఞ్చాపి ప్రియఙ్గుశ్చ వటాఙ్కురాః
మాలతీచ మధూచ్ఛిష్టం సర్షపా స్సురభి ర్వచా. ౧౩౩
చతుర్గుణపయఃపిష్టై రేతై రక్షమితైః పృథక్
పచే న్మన్దాగ్నినానైద్య స్తైలం ప్రస్థద్వ మోన్మితమ్. ౧౩౪
వదనాభఙ్గనాదేత ద్వ్యఙ్గనీలికయాసహా

విదధ్యా ద్వదనంపూర్ణ చన్ద్రమణ్డలసున్దరమ్. ౧౩౬

తా:—కుంకుమపువ్వు, చందనము, లొద్దుగపట్ట, హరిచందనము, రక్తచందనము, కృష్ణాగరు, వట్టివేరు, మంజిష్ఠ, అతిమధురము, ఆకుపత్రి, పద్మకాష్ఠము, తామరపూలు, చెంగల్వకోష్టు, గోరోచనము, పసుపు, లక్క, మానిపసుపు, కాశీరాయి, నాగకేసరములు, మోదుగపూలు, పేరింకణపువ్వు, మర్రిఇగుళ్ళు, జాజిపూలు, తేనె, మైనము, ఆవాలు, శిలారసము, వస వీనిని ప్రత్యేకమొక కర్షమువంతునగ్రహించి కల్కముచేసి అందురెండు ప్రస్థముల తిలతైలమును, యెనిమిది ప్రస్థముల ఆవుపాలను చేర్చి మందాగ్నిచే తైలపక్వముగకాచి వడియగట్టుకొనవలయును. ఈ యోగమునందలి కల్కమును ఆవుపాలతో నూరి చేర్చుకొనవలయును. దీనిని కుంకుమాది తైలమనివచించెదరు. ఈ తైలమును ముఖమునకు పూసికొనుచుండినయెడల వ్యంగము, నీలిక, తిలకాలము, మాషకము, న్యచ్ఛము, ముఖమును చెరచునట్టి ఇతరవ్యాధులు: పద్మినీకంటకము, జతుమణి ఈరోగములునశించి ముఖము పూర్ణచంద్రునివలె సుందరమైనకాంతిగలదగును.

## మఞ్జిష్ఠాద్యంతైలం యోగతరఙ్గిణ్యాః

మూ. మఞ్జిష్ఠం మధుకం లాక్షా మాతులుఙ్గం సయష్టికమ్
కర్షప్రమాణై రేతైస్తు తైలస్యకుడవంతథా. ౧౩౭
ఆజం పయస్తు ద్విగుణం శనైర్మృద్వగ్నినా పచేత్
నీలికాపిటికావ్యఙ్గా నభ్యఙ్గాదేవ నాశయేత్. ౧౩౮
ముఖంప్రసాదోపచితం వలీపలితవర్జితమ్
సప్తరాత్రప్రయోగేణ భవేత్కనకసన్నిభమ్. ౧౩౯

తా:—మంజిష్ఠ, లక్క, మాదీఫలపుచెట్టువేరు ఇవి ఒక్కొక్కకర్షము, అతిమధురము రెండు కర్షములు వీనిని కల్కముచేసి అందొకకుడవము తిలతైలమును రెండు కుడవముల మేకపాలనుచేర్చి మృద్వగ్నిచే తైలపక్వముగకాచి ముఖమునకు పూసికొనుచుండినయెడల నీలిక, మొటిమలు, మంగు, వలీపలితములు ఇవినశించి ముఖము ప్రసన్నమగును. ఈ తైలమును యేడుదినములుపయోగించినయెడల ముఖము బంగారమువంటి కాంతిగలదిగనగును.

## పద్మినీకణ్టకచికిత్సా

మూ. పద్మినీకణ్టకేరోగే ఛర్దయే న్నిమ్బవారిణా

తా:—పద్మినీకంటక వ్యాధియందు వేపాకు కషాయముచే వమనముచేయించి పరిభాషాను సారముగ వేపాకు కషాయమునందు ఆవునేతిని చేర్చి ఘృతపక్వముగకాచి అందు కొంచెము తేనెను కలిపి త్రాగించవలయును. మఱియు వేపాకు శేలాకు వీని కల్కముతో పలుమారు నలుగు పెట్టుచుండవలయును.

మూ. చతుర్గుణేన నిమ్బార్థపత్రిక్వాథేన గోఘృతమ్
పచే త్తతస్తు నిమ్బస్య కృతమాలస్య పత్రజైః. ౧౮౧
కల్కైర్భూయః పచేత్సిద్ధం తత్పిబే త్పలసమ్మితమ్
పద్మినీకణ్టకాద్రోగా న్ముక్తో భవతి నాన్యథా. ౧౮౨

తా:—వేపాకు కషాయము నాలుగుభాగములు, ఆవునెయ్యి ఒకభాగము, శేలాకు వేపాకు వీనికల్కము పాతికభాగము ఇటుల వీనినన్నిటినొకటిగ చేర్చి ఘృతపక్వముగకాచి పలప్రమాణమును సేవించినయెడల పద్మినీకంటకరోగము నశించును.

తిలకాలక మాష. జతుమణీనాంచికిత్సా

మూ. చర్మకీలం జతుమణిం మాషకాం స్తిలకాలకాన్
ఉత్కృత్య శస్త్రేణ దహే త్క్షారాగ్నిభ్యా మశేషతః. ౧౮౩

తా:—చర్మకీలము, జతుమణి, మాషకము, తిలకాలకము వీనిని శస్త్రముచే చివ్వి క్షారప్రయోగముచేతను, అగ్నికర్మచేతను నిర్మూలము చేయవలయును.

పరివర్తికా చికిత్సామాహ

మూ. స్వేదోపనాహా పరివర్తికాయాం కృత్వాసమభ్యజ్య ఘృతేనపశ్చాత్
ప్రవేశయేచ్చర్మశనైః ప్రవిష్టే 1 మాషై స్సుపిష్టైరుపనాహయేత్తమ్.

తా:—పరివర్తికావ్యాధియందు మొదట శిశ్నముపై నేతినిబూసి మృదుస్వేదముచేసి వాతహరమైన మాషాదిద్రవ్యములను మృదువుగనూరి ఉడికించి సుఖోష్ణముగ కట్టుగట్టి మృదుత్వముగలిగిన పిమ్మట చర్మము నందు ప్రవేశించునటులజేసి బాగుగనూరి మినపపిండినిఉడికించి సుఖోష్ణముగనుండు నపుడు కట్టుగట్టవలయును. మాంసమును ఉడికించి సుఖోష్ణముగ కట్టుకట్టవలయునని బృందమాధవమున చెప్పబడియున్నది.

పరివర్తికాచికిత్సా భావప్రకాశాత్

మూ. పరివర్తింఘృతాభ్యక్తాం సుస్విన్నాముపనాహయేత్
త్రిరాత్రం పఞ్చరాత్రంవా వాతఘ్నైశ్శాల్వణాదిభిః. ౧౮౪

తతో ఉభ్యాజ్యశనైశ్చర్మ వేశయే త్పిడయేన్మణిమ్
ప్రవిష్టే చర్మణి మణౌ స్వేదయేదుపనాహయేత్
దద్యాద్వాతహరాన్వస్తీ స్నిగ్ధాన్యన్నాని భోజయేత్. ౧౪౬

తా:—పరివర్తికా వ్యాధియందు మొదట శిశ్నమునకు నేతినిపూసి మృదుస్వేదముచేసి వాత వ్యాధియందుచెప్పబడిన శాల్వణప్రయోగమునందలి ద్రవ్యములను యథాలాభముగగ్రహించి మెత్తగనూరి ఉడికించి సుఖోష్ణముగ మూడుదినములుగాని ఐదుదినములుగాని కట్టుగట్టుచుండవలయును. ఇటుల మార్దవమునుగలిగించి మరల ఘృతమునుపూసి చర్మమును అగ్రమునందుచేర్చి మరల పూర్వోక్తరీతిని మృదుస్వేదమునుచేసి కట్టుగట్టవలయును. మఱియు వాతహరమైన వస్తిప్రయోగమునుచేసి స్నిగ్ధములగు అన్నపానముల నొసంగవలయును.

అవపాటికాచికిత్సా

మూ. స్నేహస్వేదై స్తథైవేనాంచికిత్సేదవపాటికామ్. ౧౪౭

తా:—అవపాటికయందును స్నేహస్వేదములనుచేసి మార్దవమునుకలిగించి చర్మమును ముందు కులాగి అగ్రమునందుచేర్చి పైవిధముగనే సుఖోష్ణముగ కట్టుకట్టవలయును.

నిరుద్ధప్రకశస్యచికిత్సా

మూ. నిరుద్ధప్రకశేనాడీం లోహీముభయతోముఖీమ్
దారవీంవా జతుకృతాం ఘృతాక్తాం సమ్ప్రవేశయేత్. ౧౪౮

పరిషిఞ్చేద్వసాం మజ్జాం శిశుమారవరాహయోః
చక్రతైలం తథాయోజ్యం వాతఘ్నద్రవ్యసంయుతమ్. ౧౪౯

త్ర్యహాత్ స్థూలతరాం సమ్యఙ్నాడీం గర్భేప్రవేశయేత్
స్రోతోవివర్ధయేదేవం స్నిగ్ధమన్నఞ్చభోజయేత్
భిత్త్వావా సేవనీం ముక్త్వా సద్యఃక్షతవదాచరేత్. ౧౫౦

తా:—నిరుద్ధప్రకశవ్యాధియందు రోగిని వెల్లకిలపరుండబెట్టి లోహముతోగాని, కొయ్యతోగాని, లక్కతోగాని చేయబడిన గొట్టమునకు నేతినిపూసి శిశ్నాగ్రమున ప్రవేశపెట్టి అందు మొసలి పంది వీనిలో దేనిమజ్జనైనను, కొవ్వునైనను, వాతహరమైన ద్రవ్యములతో సంస్కరింపబడిన చక్రతైలమునైనను పోయుచుండవలయును. ఇటుల మూడుదినములు గడచినపిమ్మట పెద్దగొట్టమును ప్రవేశపెట్టి రంధ్రమును పెదదిగ చేయ[illegible]

మూ. సన్నిరుద్ధగుదే తైలై స్సేకో వాతహరైర్హితః
తథా నిరుద్ధప్రకశే క్రియా వా కథితా హితా. ౧౫౧

తా:—సన్నిరుద్ధగుదమునందు వాతఘ్నతైలసేచనమునుగాని, నిరుద్ధప్రకశయందు చెప్పబడిన చికిత్సలనుగాని చేయవలయును.

అహిపూతనచికిత్సా

మూ. తతస్సంశోధనైః పూర్వం ధాత్రీస్తన్యం విశోధయేత్
త్రిఫలాఖదిరక్వాథై ర్వ్రణానాం క్షాలనం హితమ్. ౧౫౨
శఙ్ఖసౌవీరయష్ట్యాహ్వై ర్లేపః కార్యోఽహిపూతనే
పటోలపత్రత్రిఫలా రసాఞ్జన విపాచితమ్
పీతం ఘృతం నాశయతి కృచ్ఛ్రమప్యహిపూతనమ్. ౧౫౩

తా:—అహిపూతనయందు మొదట ధాత్రి (దాది) యొక్క పాలను శోధనచికిత్సలచే శుద్ధముగ నటులచేసి శిశువుయొక్క గుదమును త్రిఫలములు చండ్రచేవ వీనికషాయముచే క్షాళనముచేసి శంఖము, సౌవీరాంజనము అతిమధురము వీనినినూరి లేపము చేయవలయును. మఱియు చేదుపొట్ల, త్రిఫలములు, రసాంజనము వీనికల్కముచే పరిభాషానుసారముగ సిద్ధముచేయబడిన ఘృతమును పానము చేయించిన యెడల కృచ్ఛ్రసాధ్యముగు అహిపూతనవ్యాధి నశించును.

వృషణకచ్ఛూచికిత్సా

మూ. సర్జాహ్వ కుష్ఠ సైన్ధవ సిత సిద్ధార్థైః ప్రకల్పితో యోగః
ఉద్వర్తనేన నియతం శమయతి వృషణస్య కణ్డూతిమ్. ౧౫౪

తా:—తెల్లగుగ్గిలము, చెంగల్వకోష్టు, సైంధవలవణము, తెల్లఆవాలు వీనిని నీటితో నూరి ఉద్వర్తనముచేసినయెడల వృషణకచ్ఛూవ్యాధి నశించును.

మూ. భిషగ్వృషణకచ్ఛూంతు చికిత్సే త్పామరోగవత్
అహిపూతననిర్దిష్ట క్రియయాఽపిచ తాం హరేత్. ౧౫౫

అమ్లపిష్టైః ప్రలేపోఽయం ముష్కకచ్ఛ్వహిపూతనే. ౧౨౬

తా:—అన్నభేది, గోరోచనము, మైలుతుత్థము, హరిదళము, రసాంజనము వీనిని నిమ్మపండ్ల రసముతోనూరి లేపముచేసినయెడల వృషణకచ్ఛువు, అహిపూతన ఈవ్యాధులు నశించును.

## గుదభ్రంశే

మూ. గుదభ్రంశే గుదం స్విన్నం స్నేహాక్తం ప్రవేశయేత్
ప్రవిష్టం రోధయేద్యత్నాద్ద్వ్యచ్ఛిద్రచర్మణా. ౧౨౭

తా:—గుదభ్రింశమునందు ఘృతమునుపూసి స్వేదనమును చేసియుక్తిగ గుదమును లోపలికినెట్టి ఆవుచర్మమును గోచివలెచేసి గుదరంధ్రమునకు సమముగ రంధ్రమును చేసి కౌపీనమువలె కట్టవలయును. దీనినే గోఫణాబంధమనియెదరు. ఇటులచేయుటచే గుదము మరల భ్రింశముగాకుండ మలము అపాన వాతము ఈ రెండును ఆరంధ్రమునుండి వెడలుచుండును.

మూ. పద్మిన్యాః కోమలం పత్రం యః ఖాదేచ్ఛర్కరాన్వితమ్
ఏతన్నిశ్చిత్య నిర్దిష్టం న తస్య గుదనిర్గమః. ౧౨౮

తా:—లేతతామరాకునునూరి శర్కరతోకలిపి సేవించినయెడల గుదభ్రింశమునశించును. ఇది గుణవత్తరమని నిశ్చయింపబడిన యోగము.

మూ. మూషికాణాం వసాభిర్వా గుదభ్రింశే ప్రలేపయేత్
స్విన్నమూషకమాంసేన అథవా స్వేదయేద్గుదమ్. ౧౨౯

తా:—ఎలుకక్రొవ్వును గుదమునకురాచినను, ఎలుకమాంసమును ఆవిరిపైనుడికించి దానిచే స్వేదము చేసినను గుదభ్రింశము నశించును.

మూ. చాఙ్గేరీ కోల దధ్యమ్ల నాగరక్షారసంయుతమ్
ఘృతముత్క్వథితం పేయం గుదభ్రింశరుజాపహమ్. ౧౩౦

తా:—పులిచింతాకుస్వరసము, రేగుపండ్లకషాయము, దధిమస్తు, ఆవునెయ్యి వీనిని సమభాగములుగను, శుంఠి, యవక్షారము వీని కల్కమును ఘృతమునకు నాలుగవవంతుగ గ్రహించి అన్నిటినొకటిగచేర్చి ఘృతపక్వముగ కాచి బలానుసారముగ సేవించినయెడల గుదభ్రింశవ్యాధి నశించును.

మూ. ...

..., పులిచింతాకు, మారేడుగుజ్జు
విషబొద్ది, యవక్షారము వీనిచూర్ణమును తక్రానుపానముగ సేవించినయెడల గుదభ్రంశవ్యాధి నశించుట యేగాక అగ్నిదీప్తికూడ కలుగును.

## మూషకతైలమ్

మూ. మూషకాణాం దశమూలాని గృహీయా దుభయంసమమ్
తయోఃక్వాథేన కల్కేన పచేత్తైలం యథోదితమ్. ౧౬౨
అభ్యఙ్గాత్తస్య తైలస్య గుదభ్రంశో వినశ్యతి
వినశ్యన్తి తథా తేన గుదశూలభగన్దరాః. ౧౬౩

తా:—ఎలుకమాంసము దశమూలములు వీనిని సమభాగములుగగ్రహించి కషాయముకాచి కషాయమునకు నాల్గవవంతు మూషిక మాంసము, దశమూలములు వీనికల్కమునుచేర్చి తైలపక్వముగకాచి గుదమునకుపూసినయెడల గుదభ్రంశము, గుదశూల, భగందరము ఇవి నశించును.

మూ. గుదఞ్చగవ్యపయసా వేశయేదవిశఙ్కితః
దుష్ప్రవేశో గుదభ్రంశో విశత్యాశు నసంశయః
రసాఞ్జనం విశేషేణ పానాలేపనయోర్హితమ్. ౧౬౪

తా:—గుదభ్రంశమునందు గుదమును గోక్షీరముచేత తడుపుచు లోపలికినెట్టవలయును. ఇటుల చేయుటచే అతికష్టముగప్రవేశింపదగిన గుదము సైతము సులభముగస్వస్థానమునచేరును. మతియు గుదభ్రంశవ్యాధియందు రసాంజనమును పానలేపములయందుపయోగించుటహితకరము,

## సూకరదంష్ట్రస్యచికిత్సా

మూ. రాజీవమూలకల్కః పీతోగవ్యేన సర్పిషా ప్రాతః
శమయతి శూకరదంష్ట్రం దంష్ట్రోద్భూతంజ్వరంఘోరమ్. ౧౬౫

తా:—తామరగడ్డకల్కమును ఆవునేతిలోకలిపి త్రాగినయెడల సూకరదంష్ట్రము, దానివలన గలుగు తీవ్రజ్వరము ఇవి నశించును.

మూ. రజనీ మార్కవం మూలం పిష్టం శీతేన వారిణా
తల్లేపాద్ధన్తి వీసర్పం వారాహదశనాహ్వయమ్. ౧౬౬

మూ. క్షుద్రరోగేషుసర్వేషు నానారోగానుకారిషు
దోషాన్దూష్యానవస్థాశ్చ నిరీక్ష్యమతిమాన్భిషక్. ౧౬౭
తస్యతస్యచరోగస్య పథ్యాపథ్యానిసర్వశః
యథాదోషం యథాదూష్యం యథావస్థం ప్రకల్పయేత్. ౧౬౮

తా:—క్షుద్రరోగములు అనేక రోగలక్షణములను పోలియుండునుకాబట్టి దోషము, దూష్యము, అవస్థవీనినెఱింగి కుశలుడగు వైద్యుడు పథ్యాపథ్యములను నిర్ణయించవలయును.

---

# ముఖరోగాణాంనిదానాని

ముఖస్యస్వరూపమాహ

మూ. ఓష్ఠౌచ దన్తమూలాని దన్తా జిహ్వాచతాలుచ
గలో ముఖఞ్చసకలం సప్తాఙ్గం ముఖముచ్యతే. ౧

తా:—పెదవులు, దంతమూలములు, దంతములు, నాలుక, దవుడలు, కంఠము, నోటియందితర భాగమంతయును యేడునుచేరి ముఖమనబడును. వీనియందుగలుగు వ్యాధులను ముఖరోగములని పేరు.

వ. గా. అనూపపిశిత క్షీర దధి మాషాదిసేవనాత్
ముఖమధ్యేగదాన్కుర్యుః కుద్ధా దోషాఃకఫోత్తరాః. ౨

తా:—అనూపజంతుమాంసము, పాలు, పెరుగు, మినుములు వీనిని అధికముగసేవించుటచే కఫప్రధానములగు వాతపిత్తములు ప్రకోపించి నోటియందు నానావిధవ్యాధులను కలిగించును.

ముఖరోగాణాం సఙ్ఖ్యామాహ

మూ. స్యు రష్టా వోష్ఠయో ర్దన్త మూలేషు దశ షట్తథా
దన్తే ష్వష్టౌ చ జిహ్వాయాం పఞ్చస్యు ర్నవ తాలుని. ౩

యందు జనించునవి యెనిమిది, జిహ్వయందు జనించునవి ఐదు, దౌడలయందుజనించునవి తొమ్మిది, కంఠమునందుజనించునవి పదునెనిమిది, నోటియందన్ని భాగములయందును జనించునవి మూడు ఈవిధముగ మొత్తము ముఖరోగము లరువదియేడువిధములుగ నుండును.

ఓష్ఠరోగాంస్తేషాంసఙ్ఖ్యాఖ్యాహ

మూ. పృథగ్దోషైః సమస్తైశ్చ రక్తజో మాంసజస్తథా
మేదోజశ్చాభిఘాతోత్థ ఏవమష్టౌష్ఠజా గదాః. ౫

తా:—వాతపిత్తకఫములచే ప్రత్యేకముగను, సన్నిపాతముచేతను, రక్తదోషమువలనను, మాంసదోషమువలనను, మేదోదోషమువలనను, అభిఘాతమువలనను జనించుటంజేసి పెదవులయందుజనించువ్యాధులెనిమిదివిధములుగ నుండును.

మూ. కర్కశౌ పరుషౌ స్తబ్ధౌ కృష్ణౌ తీవ్రరుజాన్వితౌ
దాల్యేతే పరిపాట్యేతే హ్యోష్ఠౌ మారుతకోపతః. ౬

తా:—వాతప్రకోపమువలనజనించిన ఓష్ఠవ్యాధియందు పెదవులుగరుకుగను, స్తబ్ధముగను, నల్లగను, తీవ్రమైనవేదనతో గూడినవిగను, పగుళ్ళుబారిచీలినవిగనుఉండును.

మూ. చీయేతే పిటికాభిస్తు సరుజాభిస్సముత్తతః
సదాహపాకపిటికౌ పీతాభాసౌచ పిత్తతః. ౭

తా:—పిత్తప్రకోపముచేజనించిన ఓష్ఠవ్యాధియందు పెదవులు నొప్పితోగూడిన బొబ్బలుగలవిగను, ఒకప్పుడు మంటతోగూడి పాకమునొందిన బొబ్బలుగలవిగను, పచ్చనివర్ణముగలవిగనునుండును.

మూ. సవర్ణాభిస్తుచీయేతే పిటికాభిరవేదనౌ
కణ్డూమన్తౌ కఫాచ్ఛ్వేతౌ శీతలౌ పిచ్ఛిలౌ గురూ. ౮

తా:—కఫమువలనజనించిన ఓష్ఠవ్యాధియందు పెదవులు శరీరవర్ణముతోసమానమైనవర్ణముగల బొబ్బలుగలవిగను, నొప్పిలేనివిగను, దురదతోగూడినవిగను, శీతస్పర్శముగలవిగను, జిగటగను, బరువుగనునుండును.

పచ్చగను, ఒకప్పుడు తెల్లగనునుండి అనేకపిటికలతో కూడియుండును.

మూ. ఖర్జూరఫలవర్ణాభిః పిటికాభిర్నిపీడితౌ
రక్తోపసృష్టౌ రుధిరం స్రవత శ్శోణితప్రభౌ. ౧౦

తా:—రక్తమువలనజనించిన ఓష్ఠవ్యాధియందు పెదవులు ఖర్జూరపుపండ్లతో సమానమైన వర్ణముగలబొబ్బలతోకూడినవిగను, ఒకప్పుడు రక్తమును స్రవించుచు రక్తవర్ణముగలవిగనునుండును.

మూ. మాంసదుష్టౌ గురుస్థూలౌ మాంసపిణ్డవదుద్గతౌ
జన్తవశ్చాత్రమూర్ఛన్తి నరస్యోభయతోముఖాత్. ౧౧

తా:—మాంసజమైన ఓష్ఠవ్యాధియందు పెదవులు బరువుగను, లావుగను, మాంసపిండముల వలె ఉబ్బినవిగనునుండును. మఱియును ఈ వ్యాధియందు పెదవులయొక్క సంధులయందు రెండుప్రక్కలను క్రిములుజనించును.

మూ, సర్పిర్మణ్డప్రతీకాశౌ మేదసా కణ్డురౌ గురూ
స్వచ్ఛంస్ఫటికసఙ్కాశ మాస్రావంస్రవతోభృశమ్
తయోర్వ్రణో నసంరోహేన్మృదుత్వఞ్చనగచ్ఛతి. ౧౨

తా:—మేదోదోషమువలనజనించిన ఓష్ఠవ్యాధియందు పెదవులు పేరిననేతివంటికాంతిగలవిగను, దురదతో కూడినవిగను, బరువుగను, స్వచ్ఛమును స్ఫటికవర్ణమునగు చీమునుస్రవించునవిగను నుండును. ఈ వ్యాధియందుజనించిన వ్రణములుమానవు. ఒకవేళమానినను ఓష్ఠములుమృదువుగనుండవు.

మూ. క్షతజాభౌ విదీర్యేతే పీడ్యేతేచాభిఘాతతః
మథితౌచ సమాఖ్యాతా వోష్ఠౌ కణ్డూసమన్వితౌ. ౧౩

మూ. క్షతావభిహతౌచాపి రక్తావోష్ఠౌ సవేదనౌ
భవతస్సపరిస్రావౌ రక్తపిత్తప్రదూషితౌ. ౧౪

ఉక్తాం భోజేన:—

తా:—అభిఘాతమువలనజనించిన ఓష్ఠవ్యాధియందు పెదవులు రక్తముతో సమానమైనవర్ణము గలవిగను, పగిలినవిగను, బాధతో కూడినవిగను, నలిగినవిగను, దురదతో కూడినవిగనుఉండును.

మఱియు భోజుడీవ్యాధిలక్షణముల నీక్రిందివిధముగ వచించెను:—గాయముతగిలినను,

మూ. శీతాదో గదితఃపూర్వం దన్తపుప్పుటకస్తతః
దన్తవేష్టస్సౌషిరశ్చ మహాసౌషిరఏవచ. ౧౫

తతఃపరిదరఃప్రోక్త స్తతస్తూపకుశస్స్మృతః
వైదర్భశ్చతతఃప్రోక్తః ఖలివర్ధనఏవచ. ౧౬

అధిమాంసకనామాచ దన్తనాడ్యశ్చపఞ్చచ
దన్తవిద్రధిరప్యత్ర దన్తవేష్టేషు షోడశ. ౧౭

తా:—శీతాదము, దంతపుప్పుటకము, దంతవేష్టము, సౌషిరము, మహాసౌషిరము, పరిద (క) రము, ఉపకుశ, వైదర్భము, ఖలివర్ధనము, అధిమాంసకము, దంతనాడులు అయిదు, దంతవిద్రధి అని దంతమూలములందుజనించు వ్యాధులు పదునారు అనియెఱుంగవలయును.

శీతాదస్యలక్షణమాహ

మూ. శోణితందన్తవేష్టేభ్యో యత్రాకస్మాత్ప్రవర్తతే
దుర్గన్ధీని సకృష్ణాని ప్రక్లేదీని మృదూనిచ. ౧౮

దన్తమాంసాని శీర్యన్తే పచన్తిచ పరస్పరమ్
శీతాదోనామ సవ్యాధిః కఫశోణితసమ్భవః. ౧౯

తా:—శీతాదవ్యాధియందు చిగుళ్ళనుండి ఆకస్మికముగ రక్తముస్రవించుట, చిగుళ్ళుదుర్గంధయుక్తముగను, నల్లగను, నీరుస్రవించునవిగను, మెత్తగనుఉండుట, దంతమాంసములు ఒకదానితో నొకటికలసి వ్రణములై ఊడుచుండుట అనునీలక్షణములుకలుగును. ఈ వ్యాధికఫరక్తములవలనజనించునని ఎఱుంగవలయును.

దన్తపుప్పుటకమాహ

మూ. దన్తయో స్త్రిషువా యత్ర శ్వయథు ర్జాయతేమహాన్
దన్తపుప్పుటకోనామ సవ్యాధిఃకఫరక్తజః. ౨౦

తా:—కఫరక్తములవలన రెండు లేక మూడుదంతములను సంబంధించిన దంతమూలములందు

మూ. స్రవన్తిపూయం రుధిరం చలా దన్తా భవన్తిచ
దన్తవేష్టస్సవిజ్ఞేయో దుష్టశోణితసమ్భవః. ౧౧

తా:—రక్తముదుష్టమగుటచే దంతములుకదలి చీమును నెత్తురును స్రవించుచుండినయెడల ఆరోగమును దంతవేష్టమనియెదరు.

సౌషిరమాహ

మూ. శ్వయథుర్దన్తమూలేషు రుజావాన్కఫవాతజః
లాలాస్రావీ సకణ్డూశ్చ స జ్ఞేయస్సౌషిరో గదః. ౧౨

తా:—కఫవాతములవలన చిగుళ్ళయందువాపు, నొప్పి, దురద, జొల్లు అనునివి కలిగియుండిన యెడల దానిని సౌషిరమని వచించెదరు.

మహాసౌషిరమాహ

మూ. దన్తాశ్చలన్తి వేష్టేభ్య స్తాలుచాప్యవదీర్యతే
యస్మిన్ససర్వజోవ్యాధి ర్మహాసౌషిరసంజ్ఞకః- ౧౩
సదాహోదన్తమూలేషు శోథఃపిత్తకఫానిలాత్
జాతఃకఫంక్షపయతి క్షీణే తస్మింస్తు శోణితమ్. ౧౪
వివృద్ధ మనిశం దంతాం స్తాలోష్ఠమపిదారయేత్
మహాసౌషిరమిత్యేష సప్తరాత్రాన్నిహన్త్యసూన్. ౧౫

తా:—చిగుళ్ళనుండి దంతములుకదలి దవుడలుపగిలియుండినయెడల మహాసౌషిరమని వచించెదరు. ఇయ్యది త్రిదోషప్రకోపముచే జనించును. త్రిదోషప్రకోపమువలన చిగుళ్ళయందు మంటతోగూడిన వాపుజనించి కఫమునుక్షీణింపజేయును. పిమ్మట రక్తమువృద్ధిబొంది దంతములను, దౌడలను, పెదవులను పగులునటులజేయును. దీని మహాసౌషిరమని వచించెదరు. ఈవ్యాధి యేడుదినములలోపల రోగికి మరణమును కలిగించును.

పరిదరమాహ

మూ. దన్తమాంసానిశీర్యన్తే యస్మిన్స్రవతిచాప్యసృక్
పిత్తాసృక్కఫజోవ్యాధి ర్జ్ఞేయః పరిదరోహి సః. ౧౬

మూ. వేష్టేషుదాహఃపాకశ్చ తాభ్యాందన్తా శ్చలన్తిచ
అఘట్టితాఃప్రస్రవన్తి శోణితంమన్దవేదనమ్. ౨౭
అధ్మాయన్తేఽసృజిస్రుతే ముఖంపూతిచజాయతే
యస్మిన్నుపకుశస్సస్యా త్పిత్తరక్తసముద్భవః. ౨౮

తా:—పిత్తరక్తములు ప్రకోపించుటవలన దంతమాంసములయందు మంటయు, పుండును కలిగి దంతములుకదలుచు అభిఘాతములేకనే అల్పవేదనతోకూడి రక్తమును స్రవించుచుండును. మఱియు నీవ్యాధియందు రక్తముస్రవించనియెడల చిగుళ్ళువాచి ముఖము దుర్గంధయుక్తమైయుండును. దీనిని ఉపకుశయనివచించెదరు.

## వైదర్భమాహ

మూ. ఘృష్టేషుదన్తమూలేషు సంరమ్భోజాయతేమహాన్
చలన్తిచ రదా యస్మి న్స వైదర్భోఽభిఘాతజః. ౨౯

తా:—దంతకాష్ఠముతో దంతధావనముచేయునపుడు చిగుళ్ళకు అభిఘాతముగలుగుటవలన చిగుళ్ళయందు వాపుజనించి దంతములుకదలుచుండును. ఈ వ్యాధిని వైదర్భమనివచించెదరు.

## ఖలివర్ధనమాహ

మూ. మారుతేనాధికోదన్తో జాయతే తీవ్రవేదనః
ఖలివర్ధనసంజ్ఞోఽసౌ సఞ్జాతేరుక్ప్రశామ్యతి. 30

తా:—వాతప్రకోపమువలన పంటిపైపన్ను జనించునపుడు తీవ్రమైనవేదనగలుగును. దంతము బాగుగజనించినపిమ్మట బాధతనంతటతానేశమించును. ఈ వ్యాధిని ఖలివర్ధనమనియు అధిదంతమనియువచించెదరు.

## అధిమాంసకమాహ

మూ, హానవ్యేపశ్చిమేదన్తే మహాన్ శ్వయథుర్మహారుజః
లాలాస్రావీకఫకృతో విజ్ఞేయస్సోఽధిమాంసకః. 3౧

తా:—కఫప్రకోపమువలన ప్రక్కపండ్లలో కడపటి దంతమాంసమునందు తీవ్రమైన

మూ. దన్తమూలగతానాడ్యః పఞ్చ జ్ఞేయా యథేరితాః. ౩౨

తా:—నాడీవ్రణప్రకరణమునందు జెప్పబడినటుల దంతమూలములందును వాత, పిత్త, కఫ, సన్నిపాత, ఆగంతుక భేదములచే నైదువిధములగు నాడీవ్రణములు జనించును. వీనిని దంతనాడులని వచించెదరు.

## దన్తవిద్రధిమాహ

మూ. దన్తమాంసమలైస్సాస్రై ర్బాహ్యాన్తశ్శ్వయథుర్మహాన్
సదాహరుక్స్రవేద్భిన్నః పూయాస్రం దన్తవిద్రధిః. ౩౩

తా:—దంతమాంసగతములగు వాతాదిదోషములు రక్తముతోగూడి ప్రకోపించుటచే లోపలి భాగమునను, వెలుపలిభాగమునను వాపుజనించి మంట, నొప్పి వీనితోకూడియుండును. ఈవాపు పక్వమై పగిలినయెడల రక్తముతోకూడిన చీముగారుచుండును. దీనిని దంతవిద్రధియని వచించెదరు.

## దన్తరోగాణాంనామాని

మూ. దాలనఃకథితఃపూర్వం క్రిమిదన్తక ఏవచ
ప్రోక్తోభఞ్జనకో దన్తహర్షో నైదన్తశర్కరా. ౩౪

కపాలికాఽత్రకథితా శ్యావదన్తక ఏవచ
కరాలసంజ్ఞ ఇత్యష్టౌ దన్తరోగాఃప్రకీర్తితాః. ౩౫

తా:—దాలనము, క్రిమిదంతము, భంజనము, దంతహర్షము, దంతశర్కర, కపాలిక, శ్యావదంతము, కరాలము నని దంతరోగము లెనిమిదివిధములు.

## దాలనస్యలక్షణమాహ

మూ. దీర్యమాణేష్వివ రుజా యత్ర దన్తేషు జాయతే
దాలనోనామ సవ్యాధి స్సదాగతినిమిత్తజః. ౩౬

మూ. కృష్ణచ్ఛిద్రశ్చలస్స్రావీ ససంరమ్భో మహారుజః
అనిమిత్తరుజో వాతా త్సజ్ఞేయః కృమిదన్తకః. ౩౭

తా:—వాతప్రకోపమువలన దంతములయందు నల్లనిరంధ్రముగలిగి కదలుచుండుట, దంతమూలములయందు వాపుజనించుట, కారణములేకనే తీవ్రమైనబాధ కలుగుట, చీము మొదలగునవి స్రవించుచుండుట ఈలక్షణములుగలది క్రిమిదంతమని యెరుంగవలయును.

భఞ్జనకమాహ

మూ. వక్త్రంవక్రంభవేద్యస్య దన్తభఙ్గశ్చజాయతే
కఫవాతకృతోవ్యాధి స్సభఞ్జనకఉచ్యతే. ౩౮

తా:—కఫవాతప్రకోపమువలన నోరువంకరయై దంతములూడినయెడల దానిని భంజనకమని వచించెదరు.

దన్తహర్షమాహ

మూ. శీతరూక్షప్రవాతామ్ల స్పర్శానామసహాద్విజాః
యత్రస్యుర్వాతపిత్తాభ్యాం దన్తహర్షస్సకీర్తితః. ౩౯

తా:—వాతపిత్తప్రకోపమువలన దంతములు చల్లనిపదార్థములు, రూక్షపదార్థములు. గాలిపులుసు అను వీని స్పర్శమును సహించజాలకున్నయెడల దానిని దంతహర్షమని యెరుంగవలయును.

దన్తశర్కరామాహ

మూ. మలోదన్తగతోయస్తు పిత్తమారుతశోషతః
శర్కరేవ ఖరస్పర్శా సా జ్ఞేయా దన్తశర్కరా. ౪౦

తా:—పిత్తవాతములవలన దంతములయందలి మలము శోషింపబడి గులకరాతివలె గరగరలాడుచు కఠినముగ నేర్పడినయెడల నయ్యది దంతశర్కరయనబడును.

కపాలికామాహ

మన్నయెడల కపాలికయని వచించెదరు. ఈ వ్యాధి యెల్లప్పుడును దంతములను నశింపచేయుచుండును.

శ్యావదన్తకమాహ

మూ. యోఽసృఙ్మిశ్రేణ పిత్తేన దగ్ధోదన్తస్త్వశేషతః
శ్యావతాంనీలతాంవాఽపి గతస్సశ్యావదన్తకః. ౪౨

తా:—రక్తపిత్తములు ప్రకోపమునొందుటచే దంతము అంతయు కాలినటుల నల్లగగాని నీల వర్ణముగగాని యేర్పడినయెడల దానిని శ్యావదంతమని వచించెదరు.

కరాలమాహ

మూ. శనైశ్శనైఃప్రకుపితో యత్రదన్తాశ్రితోఽనిలః
కరాలాన్వికటాన్దన్తా న్సకరాలో నసిధ్యతి. ౪౩

తా:—వాతముప్రకోపించిదంతముల నాశ్రయించి దంతములను వికృతాకారముగలవానినిగ జేయును. ఈ వ్యాధి కరాళమనబడును. ఇవ్యాధి అసాధ్యము.

హనుమోక్షమాహ

మూ. వాతేనతైస్తైర్భావైస్తు హనుసన్ధిర్విసంహతః
హనుమోక్షఇతిజ్ఞేయో వ్యాధిరర్దితలక్షణః. ౪౪

తా:—మిథ్యాహారవిహారములచే వాతముప్రకోపించి హనుసంధిని సడలునటులచేయును. దీనిని హనుమోక్షమనివచించెదరు. ఈ వ్యాధియందు అర్దితవాతలక్షణములుకలుగును.

మూ. భారాభిఘాతాజ్జన్తోశ్చ హనుసన్ధిర్విముచ్యతే
నిరస్తజిహ్వాఃకృచ్ఛ్రేణ భాషితుంతత్రగచ్ఛతి
సకృచ్ఛ్రమనిలవ్యాధిం హనుమోక్షంవినిర్దిశేత్. ౪౫

'తన్త్రాంతరే'

మొదలగు చికిత్సలను చేయవలయుననియు, దంతములకును హన్వస్థికిని కేవలసామీప్యసంబంధముచే దంత రోగమధ్యమున హనుమోక్షము చెప్పబడినదనియు బృందమాధవుడు వచించెను.

జిహ్వారోగాణాంనిదానమ్

మూ. వాతజఃపిత్తజశ్చాపి కఫజోఽలాససంజ్ఞకః
ఉపజిహ్వికాచగదా జిహ్వాయాంపఞ్చకీర్తితాః. ౪౬

తా:—వాతజము, పిత్తజము, కఫజము, ఆలాసము, ఉపజిహ్వక అను భేదములచే జిహ్వా రోగములయిదువిధములు.

వాతజజిహ్వారోగమాహ

మూ. జిహ్వాఽనిలేన స్ఫుటితాప్రసుప్తా భవేచ్చశాకచ్ఛదనప్రకాశా. ౪౭

తా:—వాతజజిహ్వారోగమునందు నాలుక పగులుట, మొద్దుబారి రసముల నెరుంగజాలకుండుట, టేకాకువలె గరగరలాడుచుండుట అను నీలక్షణములు జనించును.

పిత్తజజిహ్వారోగమాహ

మూ. పిత్తాత్సదాహైరుపచీయతేచ దీర్ఘైస్సరక్తైరపికంటకైశ్చ॥ ౪౮

తా:—పిత్తజజిహ్వారోగమునందు నాలుక మంటతో కూడినదియు, పొడవైనవియు, ఎఱ్ఱనివి యునగు కంటకములతో కూడియుండును.

శ్లేష్మజజిహ్వారోగమాహ

మూ. కఫేనగుర్వీబహులాచితాచ మాంసోద్భవైశ్శాల్మలికణ్టకాభైః. ౪౯

తా:—కఫజజిహ్వారోగమునందు నాలుక మిక్కిలి లావెక్కి బూరుగముండ్లవంటి మాంసాంకురములతో నిండియుండును.

లాససంజ్ఞజిహ్వారోగమాహ

మూ. జిహ్వాతలే యశ్శ్వయథుః ప్రగాఢస్సోఽలాససంజ్ఞః కఫరక్తమూర్తిః
జిహ్వాంసతుస్తమ్భయతి ప్రవృద్ధో మూలేచజిహ్వా భృశమేతిపాకమ్. ౫౦

వృద్ధినొంది నాలుకను స్తంభింపజేయును. మరియు జిహ్వామూలము పుండగును. ఈ వ్యాధిని అలాస మనివచించెదరు.

ఉపజిహ్వికామాహ

మూ. జిహ్వాగ్రరూపశ్శ్వయథుర్హి జిహ్వామున్నమ్యజాతఃకఫరక్తయోనిః
ప్రసేకకణ్డూపరిదాహయుక్తః ప్రకథ్యతే సా ఉపజిహ్వికేతి. ౫౧

తా:—కఫరక్తవృద్ధికోపమువలన నాలుకక్రింద నాలుకకొనవంటి వాపుజనించి నాలుక పైకి ఉబ్బి జొల్లుకారుచు దురద, మంట ఈ లక్షణములుగలరోగము ఉపజిహ్వికయనబడును.

తాలురోగాణాంనామాని

మూ. గలశుణ్డీ తుణ్డికేర్యధ్రుషః కచ్ఛప ఏవచ
తాల్వర్బుదశ్చకథితో మాంససఙ్ఘాతఏవచ. ౫౨
తాలుపుప్పటనామాచ తాలుశోషస్తథైవచ
తాలుపాకశ్చకథితా స్తాలురోగా అమీ నవ. ౫౩

తా:—గలశుండి, తుండికేరి, అధ్రుషము, కచ్ఛపము, తాల్వర్బుదము, మాంససంఘాతము, తాలుపుప్పటము, తాలుశోషము, తాలుపాకము అని తాలురోగములు తొమ్మిదివిధములు.

గలశుణ్డీలక్షణమాహ

మూ. శ్లేష్మాసృగ్భ్యాంతాలుమూలాత్ప్రవృద్ధోదీర్ఘశ్శోఫోధ్మాతవస్తిప్రకాశః
తృష్ణాకాసశ్వాసకృత్తంవదన్తి వ్యాధింవైద్యాః కణ్ఠశుణ్డీతినామ్నా. ౫౪

తా:—శ్లేష్మరక్తప్రకోపమువలన తాలుమూలమునందు గాలిచేనిండిన తిత్తివలె దీర్ఘమైనవాపు జనించి ఆవాపు వృద్ధినొంది, దప్పి, దగ్గు, శ్వాసము ఈలక్షణములను గలిగించును. దీనిని గలశుండియని వైద్యులు వచించెదరు.

తుణ్డికేరీమాహ

మూ. శోథస్థూలస్తోదదాహప్రపాకీ ప్రాగుక్తాభ్యాంతుణ్డికేరీ మతాతు. ౫౫

మూ. శోధ స్స్తబ్ధోలోహితశ్శోణితోత్థో జ్ఞేయోఽధ్రుషస్సజ్వర స్తీవ్రరుక్చ. ౫౬

తా:—రక్తప్రకోపమువలన తాలుమూలమునందు మందముగను, ఎఱ్ఱగను, జ్వరము తీవ్రవేదన వీనితో కూడినదిగను ఉండు శోఫజనించును. దీనిని అధ్రుషమని వచించెదరు. ఈవ్యాధిని కొందరు అధ్రూషమనియూ, అధ్రువమనియు వచించుచున్నారు.

## కచ్ఛపలక్షణమ్

మూ. కూర్మోన్నతస్సోఽవేదనోఽశీఘ్రజన్మా
రోగో జ్ఞేయః కచ్ఛప శ్లేష్మణాచ. ౫౭

తా:—కఫ ప్రకోపమువలన తాలుదేశమునందు తాబేటిచిప్పవలె ఉన్నతమును వేదనారహితమునునగు వాపు ఆలస్యముగ జనించును. దీనిని కచ్ఛపమని వచించెదరు.

## తాల్వర్బుదలక్షణమ్

మూ. పద్మాకారం తాలుమధ్యేతు శోథమ్
విద్యాదర్క్తా దర్బుదం ప్రోక్తలిఙ్గమ్. ౫౮

తా:—రక్త ప్రకోపమువలన తాలుమధ్యమునందు తామరపూవువలె గుండ్రముగనుండు వాపు జనించినయెడల దానిని తాల్వర్బుదమని వచించెదరు. ఈవ్యాధియందు రక్తార్బుద లక్షణములుకూడ నుండును. మఱియు నీవ్యాధిలక్షణములను భోజుడీక్రిందివిధముగ నుడివెను:—"ఉపర్యేవథ తేన్మధ్యే యథా పద్మస్యకర్ణికా। సార్ద్రవర్తశ్చాఙ్కురైర్దీర్ఘైర్నాసాచాప్యవదీర్యతే। శ్లేష్మరక్తసముత్థానం తత్తాల్వర్బుద లక్షణమ్." తామరపుష్పముయొక్క మధ్యనుండు కర్ణికవలె నడుమ ఎత్తుగనుండుట, చుట్టును పొడవైన అంకురములు కలిగియుండుట, నాసికయందు పగులదీసినటుల బాధజనించుట అను లక్షణములుగలది తాల్వర్బుదమనియూ ఈవ్యాధి శ్లేష్మరక్త ప్రకోపమువలన జనించుననియూ యెరుంగవలెను.

## మాంససఙ్ఘాతలక్షణమ్

మూ. దుష్టం మాంసం శ్లేష్మణా నీరుజఞ్చ
తాల్వన్తస్థం మాంససఙ్ఘాతమాహుః, ౫౯

## తాలుపుప్పుటలక్షణమ్

మూ. నీరుక్షాస్సాయీ కోలమాత్రిగికఫాత్స్యా
నేమ్మేదోయుక్తాత్పుప్పుటస్తాలుదేశే. ౬౦

తా:—కఫము ప్రకోపించి మేదస్సుతో కూడి తాలు దేశమునందు రేగుపండంత పరిమాణము గలదియు, వేదనారహిత మైనదియు, స్థిర మైనదియునగు వాపును జనింపజేయును. దీనిని తాలుపుప్పుటమని వచించెదరు.

## తాలుశోషమాహ

మూ. శోషోఽత్యర్థం దీర్యతేచాపి తాలు
శ్వాసోవాతా త్తాలుశోషోఽయముక్తః. ౬౧

తా:—వాతప్రకోపమువలన దౌడలు మిక్కిలి శుష్కించిపగిలి శ్వాసముజనించును. దీనిని తాలుశోషమని వచించెదరు. ఈ వ్యాధి వాతపిత్తములవలనజనించునని సుశ్రుతమునందుచెప్పబడియున్నది

## తాలుపాకమాహ

మూ. పిత్తంకుర్యాత్పాకమత్యర్థఘోరంతాలున్యేవంతాలుపాకంవదన్తి.

తా:—పిత్తప్రకోపమువలన తాలువులయందు మిక్కిలిక్రూర మైన పుండుజనించును. దీనిని తాలుపాకమనివచించెదరు.

## గలరోగాణాంనామాని

మూ. రోహిణీ పఞ్చధాప్రోక్తా కణ్ఠశాలూకవవచ
అధిజిహ్వశ్చవలయోఽలాసనామైకవృన్దకః. ౬౩

తతోవృన్దం శతఘ్నీచ గిలాయుః కణ్ఠవిద్రధిః
గలౌఘశ్చ స్వరఘ్నశ్చ మాంసతాన స్తథైవచ
విదారీకణ్ఠదేశేతు రోగా అష్టాదశస్మృతాః. ౬౪

తా:—

మూ. గలేఽనిలఃపిత్తకఫౌచమూర్ఛితౌ ప్రదూష్య మాంసఞ్చతథైవశోణితమ్
గలోపసంరోధకరై స్తథఙ్కురై ర్నిహన్త్యసూన్వ్యాధిరయన్తురోహిణీ.

తా:—కంఠమునందలి వాతపిత్తశ్లేష్మములుమూడును ప్రకోపించి రక్తమాంసములనుచెరచి కంఠబిలము నడ్డగించు మాంసాంకురములను జనించునటులజేయును. దీనిని రోహిణి యనివచించెదరు. ఈ వ్యాధి ప్రాణములను హరించును.

## వాతజారోహిణీ

మూ. జిహ్వాసమన్తా ద్భృశవేదనాస్తు మాంసాఙ్కురాః కణ్ఠనిరోధనాస్స్యుః
సా రోహిణీ వాతకృతాప్రదిష్టా వాతాత్మకోపద్రవగాఢజుష్టా. ౯౩

తా:—వాతజరోహిణీవ్యాధియందు నాలుక యందంతటను తీవ్రమైనవేదనతో కూడినవియు, కంఠను నడ్డగించునవియునగు మాంసాంకురములుజనించి కంపము స్తంభము మొదలగు వాతోపద్రవములతోకూడియుండును. ఈరోగమునందు దౌడలు ఉప్పొంగి కంఠము ఈడ్చబడి కంఠబిలమునుండి యాహారములోనికి దిగకనిలిచియుండుననియు ఈ రోగముజనించినదిమొదలు యేడుదినములవరకు తగిన చికిత్సచేయక ఉపేక్షించినయెడల రోగిమరణించుననియు భోజుడువచించెను.

## పిత్తజారోహిణీ

మూ. క్షిప్రోద్గమాక్షిప్రవిదాహపాకా తీవ్రజ్వరా పిత్తనిమిత్తజాతా. ౯౪

తా:—పిత్తజరోహిణీవ్యాధియందు నాలుకయందు మాంసాంకురములు అతిశీఘ్రముగజనించి పాకమునొంది మంట తీవ్రమైనజ్వరము ఈలక్షణములతోకూడియుండును. మఱియు తాపము, పీల్చినటుల బాధ, పొగవెడలినటులుండుట, కాలినటులుండుట ఈలక్షణములుకలిగియుండి వ్యాధిజనించినది మొదలు నాలుగుదినములవరకు చికిత్సజేయనియెడల మరణమును కలిగించుననియు భోజుడువచించెను.

## శ్లేష్మజారోహిణీ

మూ. స్రోతోనిరోధిన్యపి మన్దపాకా గురుస్స్థిరా సా కఫసమ్భవాతు. ౯౫

తా:—కఫజరోహిణీవ్యాధియందు నాలుకపైజనించిన మాంసాంకురములు కంఠబిలము నడ్డగించునవిగను, చిరకాలమునకు పాకమునొందునవిగను, బరువైనవిగను, కఠినమైనవిగను నుండును. మఱియు నీవాఁదియందు నాలుకకు లోపలికిని వెలిపక్కను వాపుజనించుట, శ్వాస, కంఠమునందు నొప్పి

మూ. గమ్భీరపాకిన్యనివార్యవీర్యా త్రిదోషలిఙ్గా త్రిభవా భవేత్సా. ౫౯

తా:—త్రిదోష ప్రకోపమువలన జనించిన రోహిణియందు నాలుకపై మాంసాంకురములు జనించి మిక్కిలి లోతుగ పాకమునొంది వాతాదిదోషములకు ప్రత్యేకముగ జెప్పబడిన లక్షణములన్నియు కలిగి యుండును. ఇవ్యాధి అసాధ్యముగనుండును.

## రక్తజారోహిణీ

మూ. స్ఫోటైశ్చితా పిత్తసమానలిఙ్గా సాధ్యాప్రదిష్టా రుధిరాత్మికాతు. ౬౦

తా:—నాలుకయందు పిత్తముయొక్క లక్షణములుగల బొబ్బలు జనించినయెడల రక్తజరోహిణియని యెరుంగవలయును. ఇవ్యాధి చికిత్సకు సాధ్యముగనుండును

## రోహిణీనా మసాధ్యత్వమాహ

మూ. సద్యస్త్రిదోషజా హన్తి త్ర్యహాత్కఫసముద్భవా
పఞ్చాహాత్పిత్తసమ్భూతా సప్తాహా త్పవనోత్థితా. ౬౧

తా:—సన్నిపాతజరోహిణి జనించిన వెంటనే మరణమును కలిగించును. కఫజరోహిణి మూడుదినములలోపలను, పిత్తజరోహిణి అయిదు దినములలోపలను, వాతజరోహిణియేడుదినములలోపలను మరణమును గలిగించును.

## కణ్ఠశాలూకమాహ

మూ. కోలాస్థిమాత్రః కఫసమ్భవో యో గ్రన్థిర్గలేకణ్టకశూకభూతః
ఖరస్థిరశ్శస్త్రనిపాతసాధ్య స్తం కణ్ఠశాలూక మితి బ్రువన్తి. ౬౨

తా:—కఫప్రకోపమువలన కంఠమునందు రేగు గింజ ప్రమాణముగలదియు, కఠినమైనదియు, స్థిరమైనదియు, గరుకుగనుండునదియు, కంఠమునందు ముల్లుగ్రుచ్చుకొనినటులుండునదియునగు గ్రంథి జనించినయెడల దానిని కంఠశాలూకమనివచించెదరు. ఇవ్యాధి శస్త్రముచే చికిత్సించతగియుండును.

## అధిజిహ్వాలక్షణమ్

ను వాపుజనించును. దీని అధిజిహ్వమనిపలించెదరు. ఇవ్యాధి పాకమునొందినయెడల అసాధ్యము గ
నుండును.

### వలయమ్

మూ. బలాసఏవాయత మున్నతఞ్చ శోథం కరోత్యన్నగతింనివార్య
తంసర్వథైవాప్రతివార్యవీర్యం వివర్జనీయం వలయం వదన్తి. ౨౪

తా:—కఫముప్రకోపించి కంఠమునందు విశాలముగను ఎత్తుగనుఉండువాపునుకలిగించి ఆహారమును లోపలికిపోనుండునటులచేయును. ఈ వ్యాధిని వలయమనిపలించెదరు. ఇవ్యాధి అసాధ్యము గాన చికిత్స చేయుంజనదు.

### అలాసమ్

మూ. గలేతుశోథం కురుతఃప్రవృద్ధౌ శ్లేష్మానిలౌ శ్వాసరుజోపపన్నమ్
మర్మచ్ఛిదం దుస్తరమేనమాహు రలాససంజ్ఞం భిషజో వికారమ్. ౨౫

తా:—కఫవాతములు వృద్ధినొంది కంఠమునందు శ్వాస, నొప్పివీనితోకూడినదియు, హృదయాది మర్మములను భేదించునదియు, దుస్తరమైనదియునగు వాపుజనించును. దీనిని అలాసమనిపలించెదరు. బలాసమనియు నామాంతరముగలదు.

### ఏకవృన్దమ్

మూ. వృత్తోన్నతోఽన్త శ్శ్వయథుస్సదాహస్సకణ్డుకోఽపాక్యమృదుర్గురుశ్చ
నామ్నైకవృన్దః పరికీర్తితోఽసౌ వ్యాధి ర్బలాసక్షతజప్రసూతః. ౨౬

తా:—కఫరక్తములయొక్క ప్రకోపమువలన కంఠమునందు వర్తులమును, ఉన్నతమును మంట దురద వీనితోకూడినదియు, పక్వముకానిదియు, కఠినముగనుండునదియు, గురుత్వముగలదియు నగు వాపు జనించును. దీనిని ఏకవృందమని పలించెదరు.

### వృన్దమ్

మూ. సమున్నతం వృత్తమమన్దదాహం తీవ్రజ్వరం వృన్దముదాహరన్తి
తచ్చాపి పిత్తక్షతజప్రకోపా ద్విద్యాత్సతోదం పవనాత్మకన్తు. ౨౭

తా:— పిత్తరక్తములయొక్క ప్రకోపమువలన కంఠమునందు ఎత్తుగను గుండ్రముగను ఉండు

## స్వరఘ్నము

మూ. యస్తామ్యమాన శ్శ్వసితిప్రసక్తం భిన్నస్వర శ్శుష్కవిముక్తకణ్ఠః
కఫోపదిగ్ధేష్వనిలాయనేషు జ్ఞేయస్సరోగ శ్శ్వసనాత్స్వరఘ్నః. ౮౨

తా:—వాతవహనాడులయందు కఫముచేయుటవలన మూర్ఛ, ఎల్లప్పుడునిట్టూర్పువిడచుట, స్వరభేదము, నోరెండుట, భుజించుటకు నోరు స్వాధీనములేకుండుట అనులక్షణములుకలిగినయెడల స్వరఘ్నమని వచించెదరు. ఇయ్యది వాతప్రకోపముచేజనించును.

## మాంసతానమాహ

మూ. ప్రతానవాన్య శ్శ్వయథుస్సుకష్టో గలోపరోధం కురుతేక్రమేణ
సమాంసతానః కథితోఽవలమ్బీ ప్రాణప్రణుత్సర్వకృతోవికారః. ౮౩

తా:—త్రిదోషప్రకోపమువలన కంఠమునందు వాపుజనించి వృద్ధినొంది క్రమముగ కంఠబిలమునడ్డగించి కంఠమునందేదియో వ్రేలాడుచుండునటుల నుండినయెడల దానిని మాంసతానమనివచించెదరు. ఇయ్యది మిక్కిలికష్టమునుకలిగించి ప్రాణములనుదీయునదిగనుండును.

## విదారీలక్షణమ్

మూ. సదాహతోదం శ్వయథుం ప్రసక్త మన్తర్గలే పూతివిశీర్ణమాంసమ్
పిత్తేనవిద్యాద్వదనే విదారీం పార్శ్వేవిశేషా త్సతుయేనశేతే. ౮౪

తా:—పిత్తప్రకోపమువలన కంఠమునందుమంట పోటు వీనితోకూడి వాపుజనించి దుర్గంధముగను శిథిలముగనునుండు మాంసముకంఠమునందు ఇరికికొనినటులనుండినయెడల విదారియని వచించెదరు. ఏప్రక్కన విశేషముగపడుకొనుచుండునో ఆ ప్రక్కనే కంఠమునందు ఈ వ్యాధిజనించును.

## సర్వసరముఖరోగనిదానమ్

మూ. పృథగ్ద్విషైస్త్రయోరోగా స్సముస్తముఖజాస్స్మృతాః
స్ఫోటైస్సతోదై ర్వదనంసమన్తాద్యస్యాఽచితంసర్వసరస్సవాతాత్.

తా:—నోటియందంతటను జనించు ముఖరోగము సర్వసరమనబడును. ఇయ్యది వాతపిత్త

మూ. రక్తైస్సదాహైఃపిడకైస్సపీతైర్యస్యాచితంవాపి సపిత్తకోపాత్
అవేదనైః కణ్డుయుతైః స్సవర్ణైర్యస్యాచితంవాపి సవై కఫేన
రక్తేన పిత్తేనచ ఏకఏవ కైశ్చిత్ప్రదిష్టో ముఖపాకరోగః. ౫౩

తా:—పిత్తముచే జనించిన సర్వసరరోగమునందు ఎఱ్ఱనివియు, పచ్చనివియు, మంటతోకూడి నవియునగు బొబ్బలు నోటియందంతటను జనింమను. కఫముచేజనించిన సర్వసరరోగమునందు వేదనలేనివిగను, దురదతోకూడినవిగను, నోటియొక్కవర్ణముతో సమానమైనవర్ణముగలవిగను నుండుబొబ్బలు నోటియందంతటను జనించును. ఈముఖపాకరోగమునందు వాతాదిభేదములు లేవనియు రక్తపిత్తముల ప్రకోపముచే జనించునది ఒక్కటియేయనియు కొందఱిమతము.

ముఖరోగేష్వసాధ్యానాహ

మూ. ఓష్ఠప్రకోపే వర్జ్యాస్స్యుర్మాంస రక్త త్రిదోషజాః
దన్తవేష్టేషువర్జ్యౌతు త్రిలిఙ్గగతి సౌషిరౌ. ౫౪
దన్తేషుచ నసిధ్యన్తి శ్యావ దాలన భఞ్జనాః
జిహ్వారోగేష్వలాసస్తు తాలుజేష్వర్బుదం తథా ౫౫
స్వరఘ్నో వలయో వృన్దో బలాన స్సవిదారికః
గలౌఘో మాంసతానశ్చ శతఘ్నీ రోహిణీ గలే. ౫౬
అసాధ్యాః కీర్తితాహ్యేతే రోగా దశ నవోత్తరాః
తేషుచాపిక్రియాం వైద్యఃప్రత్యాఖ్యాయసమాచరేత్. ౬౦

తా:—ఓష్ఠవ్యాధులయందు మాంసజన్యము, రక్తజన్యము, త్రిదోషజన్యము నను వ్యాధులును, దంతమూలవ్యాధులలో త్రిదోషజన్యముగు దంతనాడియు, మహాసౌషిరమును, దంతవ్యాధులలో శ్యావదంతము, దాలనము, భంజనము నను వ్యాధులును, జిహ్వారోగములలో అలాసమనునదియు, తాలురోగములలో అర్బుదమును, గళరోగములలో స్వరఘ్నము, వలయము, బృందము, బలాసము, విదారిక, గలౌఘము, మాంసతానము, శతఘ్ని, రోహిణి అనువ్యాధులును మొత్తము పందొమ్మిదియు అసాధ్యములని చెప్పబడినవి. మఱియు ఈవ్యాధులయందును అసాధ్యములనిచెప్పి చికిత్సను చేయవలయును.

ముఖరోగాణాంచికిత్సా ఓష్ఠరోగేషు

మూ. గలదన మూలదశనచ్ఛదేషు రోగాః కఫాస్సభూయిష్ఠాః

రక్తములయొక్క ప్రకోపమువలన జనింపుచుండుటంజేసి మాటిమాటికి దుష్టరక్తమును వెడలింపుచుండ వలయును.

ఓష్ఠరోగే వాతజే

మూ. స్నేహాంస్తథోష్ణాన్పరిషేకలేపా ఘృతస్యపానం రసభోజనఞ్చ
అభ్యఞ్జనస్వేదనలేపనం తదోష్ఠే విదధ్యా త్పవనాభిభూతే. ౯౨

తా:—వాతజన్యమగు ఓష్ఠరోగమునందు స్నేహయుక్తముగను వేడిగను ఉండు ద్రవ్యముల చే పరిషేకము లేపను అను వీనిని చేయుట, ఘృతపానము, మాంసరసయుక్తమగు ఆహారమునొసంగుట, అభ్యంజనము, స్వేదము, పట్టువేయుట అనునీయుపచారములను చేయవలయును.

మూ. తైలం ఘృతం సర్జరసం ససిక్థం రాస్నాగుడం సైన్ధవ గైరికఞ్చ
పక్త్వా సమాంశం దశనచ్ఛదానాం త్వగ్భేదహా స్త్రవ్రణరోపణఞ్చ.

తా:—నువ్వులనూనె, నెయ్యి, తెల్లగుగ్గిలము, తేనెమైనము, రాస్న, బెల్లము, సైంధవలవణము, కావిరాయి వీనిని సమాంశములుగ గ్రహించి మృదువుగ పక్వముచేసి పెదవులపై లేపముచేసినయెడల పగుళ్ళు, వ్రణములు వీనిని హరించును.

రాలాది లేపః

మూ. రాలం మధూచ్ఛిష్టగుడేనపక్వం తైలం ఘృతంవా వినిహన్తి లేపాత్
త్వక్తోదపారుష్య రుజోఽధరస్య పూయాస్రసంస్రావమపిప్రసహ్య. ౯౪

తా:—తెల్లగుగ్గిలము, తేనెమైనము, బెల్లము వీనిని సమభాగములుగగ్రహించి అందు నూనెను గాని నేతినిగానిచేర్చి మృదువుగపక్వముచేసి లేపముచేసినయెడల పెదవులయందుజనించుపోటు, గరుకు, నొప్పి, చీము నెత్తురుకారుట అను వీనినిపోగొట్టును.

ఓష్ఠరోగే పిత్తజే

మూ. వేధంశిరాణాం వమనం విరేకం తిక్తస్యపానం రసభోజనఞ్చ
శీతాఃప్రదేహాః పరిషేచనఞ్చ పిత్తోపసృష్టే వ్యధరేషుకుర్యాత్. ౯౫

తా:—పిత్తముచేజనించిన ఓష్ఠరోగమునందు శిరావ్యధనము, వమనము, విరేచనము, తిక్తరసప్రధానమైన కషాయాద్యౌషధపానము, మాంసరసయుక్తమైన భోజనము, శీతవీర్యములగు ద్రవ్యములచే

మూ. శిరోవిరేచనం ధూమ స్స్వేదః కవలవవచ
హృతే రక్తే ప్రయోక్తవ్య ఓష్ఠకోపే కఫాత్మకే. ౯౬

తా:—కఫము చేజనించిన ఓష్ఠవ్యాధియందు మొదట రక్తమోక్షణముచేసి పిమ్మట నస్యము, ధూమపానము, స్వేదనము, కవలగ్రహము (ఔషధకల్కములను పుక్కిటధరించుట), అను నీయుపచారములను చేయవలయును

ఓష్ఠరోగే మేదోజే

మూ. మేదోజే స్వేదితే భిన్నే శోధితే కవలో హితః
ప్రియఙ్గుత్రిఫలాలోధ్రం సక్షౌద్రం ప్రతిసారణమ్. ౯౭

తా:—మేదస్సువలనజనించిన ఓష్ఠరోగమువందు రూక్షద్రవ్యములచే స్వేదనముచేసి మృదుత్వమును పొందించి పగిలినపిమ్మట శోధనముచేసి మేదోహరద్రవ్యములచే కవలగ్రహమును చేయవలయును. పిమ్మట ప్రేంకణము, లొద్దుగ, త్రిఫలములు వీనిని మృదువుగ చూర్ణించి తేనెతో కలపి పైనరుద్దవలయును. ఈ వ్యాధియందు త్రిఫలాచూర్ణమును తేనెతో కలపి పైనరాచవలయునని బృందమాధవమున చెప్పబడియున్నది.

ప్రతిసారణస్యవిధిమాహ

మూ. దన్తజిహ్వాముఖానాం యచ్చూర్ణకల్కావలేహ్యకైః
శనైర్ఘర్షణమఙ్గుల్యా తదుక్తం ప్రతిసారణమ్. ౯౮

తా:—దంతములు, నాలుక, నోరు ఈ ప్రదేశములయందు చూర్ణము, కల్కము, అవలేహము వీనిలో నేదినైనను వ్రేలితో తీసికొని మెల్లగరుద్దుట ప్రతిసారణమనబడును.

మూ. ఓష్ఠరోగేష్వశేషేషు దృష్ట్వా దోష ముపాచరేత్
తేషు వ్రణత్వం యాతేషు వ్రణవత్సముపాచరేత్. ౯౯

తా:—ఓష్ఠరోగములన్నిటియందును దోషానుగుణమైన చికిత్సలను చేయవలయును. పెదవులు పుండైనపుడు వ్రణచికిత్సలను చేయవలయును.

దన్తమూలరోగాణాంచికిత్సా

య బుడ్డిలు, శృంగములు వీనిచే రక్తమోక్షణమును చేయవలయును.

శీతాద చికిత్సా

మూ. శీతాదేఽపహృతేరక్తే తోయేనాగరసర్షపాన్
నిష్క్వాథ్యత్రిఫలాంచాపి కుర్యాద్గండూషధారణమ్
కుష్ఠం పర్పటకక్వాథైః కవళాన్ వైచముహుర్ముహుః ౧౦౧
శీతాదే హృతరక్తేతు తోయే నాగరసర్షపాన్
నిష్క్వాథ్యత్రిఫలాంచాపి కుర్యాద్గండూషధారణమ్. ౧౦౨

తా:—శీతాదవ్యాధియందు మొదట రక్తమోక్షణమును చేసి శుంఠి పర్పాటకము వీనియొక్క కషాయము చేగాని, శుంఠి, ఆవాలు, త్రిఫలములు వీనియొక్క కషాయము చేగాని మాటిమాటికి గండూషధారణము చేయుచుండవలయును.

కాసీసాదిచూర్ణమ్

మూ. కాసీస లోధ్రకృష్ణా మనశ్శిలా సప్రియంగు తేజోహ్వాః.
ఏషాంచూర్ణంమధుయుక్శీతాదే పూతిమాంసహరమ్
తైలంఘృతంవావాతఘ్నంశీతాదేసప్రశస్యతే. ౧౦౩

తా:—కాసీసము, లొద్దుగ, పిప్పళ్ళు, శుద్ధిచేసిన మనశ్శిల, పేంకణము, మాల్కంగినిపట్ట వీనిచూర్ణమును తేనెతో కలిపి చిగుళ్ళకు పూసినయెడల శీతాదవ్యాధియందు చిగుళ్ళమాంసమునందు కలుగు దుర్గంధము నశించును. మఱియు నీవ్యాధియందు వాతఘ్నములగు తైలములు ఘృతములుకూడ హితకరముగనుండును.

దన్తపుప్పుటకస్యచికిత్సా

మూ. దన్తపుప్పుటకే కార్యం తరుణే రక్తమోక్షణమ్
సపఞ్చలవణక్షారైః సక్షౌద్రైః ప్రతిసారణమ్. ౧౦౪

తా:—దంతపుప్పుటవ్యాధియందు ప్రారంభముననే రక్తమోక్షణము చేసి పిమ్మట పంచలవణములు యవక్షారము వీనిని చూర్ణముచేసి తేనెతో కలిపి ప్రతిసారణము చేయవలయును.

దన్తవేష్టస్యచికిత్సా

మూ. దన వేష్టేవిధిఃకార్యో రక్తపిత్తనిబర్హణః

విస్రావిత ... (partially cut off)

లోధ్రి పత్తఙ్గ మధుక లాక్షాచూర్ణై ర్మధుప్లు తైః. ౧౦౬

గణ్డూషే క్షీరిణో యోజ్యా స్సక్షౌద్రఘృతశర్కరాః

చలదన్తస్థైర్యకరం కార్యం వకులచర్వణమ్. ౧౦౭

తా:—దంతవేష్టమునందు రక్తపిత్తహరములగు చికిత్సలను నస్యకర్మను చేసి స్నిగ్ధములగు నాహారములనొసంగవలయును. మఱియు నీ వ్యాధియందు దుష్టరక్తమును స్రవింపజేసి చిగుళ్ళయందుండు వ్రణముపై లొద్దుగపట్ట, హరిచందనము, అతిమధురము, లక్క వీని చూర్ణమును తేనెతో కలిపి ప్రతి సారణము చేయవలయును. మఱ్ఱి, రావి, అత్తి, జువ్వి, గంగరావి వీని పట్టలకషాయమునందు తేనె నెయ్యి చక్కెర వీనిని చేర్చి గండూషమునందు ప్రయోగించవలయును. కదలినదంతములు గట్టిపడుటకై పొగడ చెట్టుపట్టను నములునటుల చేయవలయును.

## భద్రముస్తాదివటికా

మూ. భద్రముస్తాఽభయా వ్యోష విడఙ్గారిష్టపల్లవైః

గోమూత్రపిష్టై గ్గుటికాం ఛాయాశుష్కాం ప్రకల్పయేత్. ౧౦౮

తాం నిధాయ ముఖే స్వప్యా చ్చలదన్తాతురోనరః

నాతఃపరతరం కిఞ్చి చ్చలదన్తస్య భేషజమ్. ౧౦౯

తా:—భద్రముస్తలు, కరకవలుపు, త్రికటుకములు, వాయువిడంగములు, వేపచిగుళ్ళు వీనిని సమభాగములుగగ్రహించి గోమూత్రము చేనూరి గుటికలు చేసి నీడనుఆరనిచ్చి ఆగుటికలను నోటియందుంచుకొని నిదురించినయెడల కదలినదంతములు గట్టిపడును. కదలినదంతములు గట్టిపడుటకింతకంటె మంచి ట్టిది లేదు.

## సహచరాది తైలమ్

మూ. తులాంధృతాం నీలసహాచరస్య ద్రోణేమ్భసస్సంశ్రపయేద్యథావత్

తతశ్చతుర్భాగరసేతు తైలం పచేచ్ఛనై రర్ధపలప్రమాణైః, ౧౧౦

## జీరకాద్యంచూర్ణమ్

మూ. జీరణ లవణ పథ్యా శాల్మలీ కణ్టకానా-
మనుదినమనుఘృష్టం దన్తమూలేషుచూర్ణమ్
వ్రణదరణరుగస్రస్రావచాఞ్చల్యశోథా-
నపనయతివివస్వా నన్ధకారానివాఽఽశు. ౧౧౨

తా:—జీలకర, సైంధవలవణము, కరకపలుపు, బూరుగముండ్లు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి దంతమూలములందు రుద్దినయెడల చిగుళ్ళయందు వ్రణములు, పగుళ్ళు, నొప్పి, రక్తస్రావము, దంతములు కదలుట, చిగుళ్ళయందువాపు వీనిని సూర్యుడంధకారమును పోగొట్టినటుల నశింపజేయును.

## కణాద్యంచూర్ణమ్

మూ. కణా సిన్ధూత్థ జీరణ చూర్ణం తూర్ణం వ్యపోహతి
ఘర్షణాద్దన్తచాఞ్చల్య వ్యథాశోథాస్రసంస్రవాన్. ౧౧౩

తా:—పిప్పళ్లు, సైంధవలవణము, జీలకర వీనిని సమభాగములుగగ్రహించి దంతమూలములందు రుద్దినయెడల పండ్లుకదలుట, చిగుళ్ళయందునొప్పి, వాపు, రక్తముకారుట అనునివినశించును.

## దశమూలాదితైలఘృతే

మూ. దశమూలీకషాయేణ తైలంవా ఘృతమేవవా
విపక్వం కవలం శస్తం సక్షౌద్రం దన్తచాలనే. ౧౧౪

తా:—దశమూలకషాయమునందు తైలమునుగాని ఘృతమునుగానిచేర్చి పరిభాషానుసారముగ పక్వముచేసి అందుకొంచెము తేనెనుచేర్చి కవలగ్రహము (పుక్కిలించుటను) చేసినయెడల కదలినదంతములు గట్టిపడును.

## సౌషిరస్యచికిత్సా

మూ. సౌషిరే హృతరక్తేతు లోధ్ర ముస్తా రసాఞ్జనైః
సక్షౌద్రైశ్శస్యతే లేపో గణ్డూషేక్షీరిణోహితాః. ౧౧౫

తా:—సౌషిరవ్యాధియందు మొదట రక్తమోక్షణము చేయు, టపిమ్మట లొద్దుగ, తుంగ ... లేపమును చేయుట, క్షీరివృక్షముల పట్టల

మూ. క్రియాంపరిద రేకుర్యా చ్ఛీతాదోక్తాంవిచక్షణః
సంశోధ్యోభయతఃకాయం శిరశ్చోపకుశే తథా. ౧౧౩
కాకోదుమ్బరికాపత్రైః స్రావణం విస్రావయే ద్భిషక్
లవణైః క్షౌద్రయుక్తైశ్చ సవ్యోషైః ప్రతిసారయేత్. ౧౧౪

తా:—పరిదరవ్యాధియందు శీతాదమునందు చెప్పబడిన చికిత్సలనే చేయవలయును. ఉపకుశ వ్యాధియందు వమన విరేచన నస్యకర్మలను చేయించి బ్రహ్మమేడిఆకులతో వ్రణమును ఘర్షణము చేసి రక్తమును స్రవించునట్లు చేయవలయును. మఱియు పంచలవణములు త్రికటుకములు వీనిచూర్ణమును తేనెతో కలిపి ప్రతిసారణము చేయవలయును.

## వైదర్భఖలివర్ధనాధిమాంసకరోగాణాంచికిత్సా

మూ. శస్త్రేణోత్కృత్యవైదర్భం దన్తమూలాని శోధయేత్
తతఃక్షారంప్రయుఞ్జీత క్రియాస్సర్వాశ్చశీతలాః. ౧౧౮

తా:—వైదర్భమునందు శస్త్రముచేగుచ్చి దంతమూలములను శోధనముచేయవలయును. పిమ్మట క్షారముచే ఘర్షణముచేసి శీతలోపచారములను చేయవలయును.

మూ. ఉద్ధృత్యాధికదన్తన్తు తతోఽగ్నిమవచారయేత్
కృమిదన్తకవచ్చాత్ర విధిఃకార్యోవిజానతా. ౧౧౯

తా:—ఖలివర్ధనమునందు అధికముగ మొలచిన దంతమును సంపంశయంత్రముచే నూడదీసి పిమ్మట అగ్నిచే రక్షచేయవలయును. మఱియు కృమిదంతరోగమునందు చెప్పబోవుచికిత్సలనుకూడ చేయవలయును.

మూ. ఛిత్వాఽధిమాంసంసక్షౌద్రైః రేతైశ్చూర్ణై రుపాచరేత్
వచా తేజోవతీ పాఠా స్వర్జికా యావశూకజైః. ౧౨౦
క్షౌద్రద్వితీయపిప్పల్యాః కవలేచాత్రకీర్తితాః
పటోలనిమ్బత్రిఫలాకషాయశ్చాత్రధావనః. ౧౨౧

తా:—

చేదుపొట్ల, వేపఆకు, త్రిఫలములు వీనికషాయముచె ధావనము చేయుచుండవలయును.

## దన్తనాడీచికిత్సా

మూ. నాడీవ్రిణహరంకర్మ దన్తనాడీషు కారయేత్
యద్దన్తమధ్యే జాయేత నాడీ దన్తం తముద్ధరేత్. ౧౨౨
ఛిత్వామాంసానిశస్త్రేణ యదినోపరిజోభవేత్
ఉద్ధృత్యచ దహేచ్చాపి క్షారేణ జ్వలనేనవా. ౧౨౩
భినత్త్యుపేక్షితే దన్తే హనుం సాస్థిగతిర్ధ్రువమ్
సమూలం దశనం తస్మాదుద్ధరేద్భగ్నమస్థిచ. ౧౨౪
ఉద్ధృతేతూత్తరే దన్తే శోణితం ప్రస్రవేదతి
రక్తాతిసేకాత్పూర్వోక్తా ఘోరా రోగా భవన్తిహి. ౧౨౫
కాణ స్సఞ్జాయతే జన్తు రర్దితం తస్య జాయతే
చలమప్యుత్తరం దన్త మతోనైవోద్ధరేద్భిషక్. ౧౨౬

తా:—దంతనాడియందు నాడీవ్రిణచికిత్సలనే చేయవలయును. క్రిందిదంతములలో ఏదంత మధ్యమున నాడీవ్రిణము జనించునో ఆ దంతమాంసమును శస్త్రముచేఛేదించి దంతము నూడదీసి, అచ్చట క్షారముచేకాని అగ్నిచేగాని రక్షచేయవలయును. ఈ వ్యాధియందు దంతము నూడబెరుకక నుపేక్షించిన యెడల దంతనాడి అస్థిగతిగలదియై హనుకాస్థినిచెరచును. కాబట్టి అచ్చటి దంతమును గాని విరిగిన యెముకను గాని సమూలముగ తీసివేయవలయును. దంతనాడి పైదంతములందు జనించినయెడల దంతము నూడదీయరాదు. అట్లు పైదంతము నూడదీసినయెడల రక్తము అధికముగ స్రవించి రక్తాతిస్రావజన్యములగు వ్యాధులును, ముఖ్యముగ గుడ్డితనము, అర్దితవాతము అనునవికలుగును. కాబట్టి పైదంతము కదలుచుండినను ఊడదీయరాదు.

## జాత్యాదితైలమ్

మూ. కషాయై ర్జాతి మదన కణ్టకీ స్వాదుకణ్టకైః
మఞ్జిష్ఠా లోధ్ర ఖదిర యష్ట్యాహ్వైశ్చాపి యత్కృతమ్
తైలంయత్సాధితం తత్ర హన్యాద్దన్తగతాంగతిమ్. ౨౧౬

తా:—జాజిఆకు, మంగకాయ, నాకుడువేరు, పల్లేరు వీనికషాయమునందు తిలతైలమును,

## దన్తవిద్రధిచికిత్సా

మూ. విద్రధ్యుక్తశ్చవిధివ ద్విదధ్యా ద్దన్తవిద్రధౌ
శస్త్రకర్మ నరస్తత్ర కుశలేనైవ కారయేత్. ౧౨౮

తా:—విద్రధిచికిత్సయందు చెప్పబడిన చికిత్సలనే దంతవిద్రధియందును చేయవలయును. దంతవిద్రధియందు శస్త్రచికిత్స జేయవలయునేని కుశలుడగు వైద్యునిచేతనే చేయించవలయును.

## దన్తరోగాణాంచికిత్సా

మూ. దన్తరోగేషు సర్వేషు శస్తో వాతహరో విధిః
పక్వం తైలం కవోష్ణఞ్చ శస్తం కవలధారణే. ౧౨౯

తా:—దంతవ్యాధులన్నిటియందును వాతహరమైన చికిత్సలు, వాతఘ్నమైన భద్రదార్వాదిగణద్రవ్యములచే పరిభాషానుసారముగ సిద్ధముచేయబడి కదుష్ణముగ నుండు తైలముచే కవలధారణమును జేయుట ఇవి హితకరముగనుండును.

## కృమిదన్తచికిత్సా

మూ. జయే ద్విస్రావణైస్స్విన్న మచలం కృమిదన్తకమ్
తథాఽవపీడై ర్వాతఘ్నై స్స్నేహగణ్డూషధారణైః. ౧౩౦
భద్రదార్వాది వర్షాభూ లేపైస్స్నిగ్ధైశ్చ భోజనైః
కృమిదన్తాపహం కోష్ణం హింగు దంతాంబరేస్థితమ్. ౧౩౧

తా:—కృమిదంతమునందు దంతముకదలక దృఢముగనుండెనేని మొదట స్వేదముజేసి పిమ్మట రక్తస్రావమును, అవపీడక నస్యమును, వాతహరద్రవ్యసిద్ధమగు తైలముచే గండూషమును, భద్రదార్వాదిగణద్రవ్యములు, గలిజేరువేరు వీనినినూరి లేపమును, స్నిగ్ధములగు ఆహారములనొసంగుటయును హితకరములగనుండును. మఱియు ఇంగువనుపొంగించి వెచ్చగనుండునపుడే కృమిదంతమునందు ఏర్పడిన తొఱ్ఱలో పెట్టుటయు హితకరముగ నుండును.

మూ. బృహతీ భూమికదమ్బక పఞ్చాఙ్గుల కణ్టకారికా క్వాథః
గణ్డూష స్తైలయుతః కృమిదన్తక వేదనాశమకః. ౧౩౨

తా:—ములక, భూకదంబ (అత్తపత్తియాకువలె నుండుచెట్టు), ఆముదపువేరు, వాకుడువేరు

మూ. నీలీ వాయసజఙ్ఘా కటుతుమ్బీమూలమేకైకమ్
సఘృతచూర్ణ్య దశనవిధృతం దశనకృమిపాతనం ప్రాహుః. ౧౩౩

తా:—నీలివేరు, వెంమసంధివేరు, చేదుసొరవేరు వీనిలో దేనినైనను మర్దించి కృమిదంతము నందు పెట్టినయెడల కృములుపడిపోవును.

మూ. పిష్ట్వాచ సారిబాపర్ణం దృఢం దన్తేషు ధారయేత్
పతన్తిదన్తకీటాశ్చ చాఞ్చల్యం హరతి క్షణాత్. ౧౩౪

తా:—సుగంధిపాలఆకునుసూరి కృమిదంతమునందు పెట్టినయెడల వెంటనే కృములునశించుట యేగాక కదలినదంతములు గట్టిపడును.

కాసీసాదిగుటీ

మూ. కాసీసం హిఙ్గు సౌరాష్ట్రీ దేవదారు సమం జలైః
గుటికాం ధారయేద్దన్తకృమిశూలహరాం పరామ్. ౧౩౫

తా:—అన్నభేది, ఇంగువ, పటిక, దేవదారు వీనిని నీటితోనూరి గుటికనుచేసి కృమిదంతము నందుంచుకొనినయెడల కృములు దంతశూల ఇవినశించును.

దన్తహర్షచికిత్సా

మూ. స్నేహానాం కవలాః కోష్ణాః సర్పిష స్త్రైవృతస్యచ
నిర్యూహాశ్చానిలఘ్నానాం దన్తహర్షప్రమర్దనాః. ౧౩౬

తా:—దంతహర్షమునందు ఘృతము, తైలము, వస, మజ్జ అను నాలుగు స్నేహద్రవ్యములలో ఒక్కొకదానినిగాని కొన్నిటినిగాని అన్నిటినికలిపిగాని, సుశ్రుతమునందుచెప్పబడిన త్రైవృతస్నేహ మునుగాని కదుష్ణముగనుండు నపుడుకవలధారణమును చేయించవలయును. మఱియు వాతహరకషాయ ములనుపయోగించుటయు హితకరముగనుండును.

సుశ్రుతమునందుచెప్పబడిన త్రైవృతస్నేహము:—

భద్రదార్వాదిగణ ద్రవ్యములు (దేవదారు, గ్రంథితగరము, చెంగల్వకోష్టు, దశమూలము లు, చిట్టాముట్టి, పేరాముట్టి) యవలు, రేగుపండ్లు, ఉలవలు, గజగవయాదికూలచరములు, హంసకారం కూర్మకర్కటకాదిపాదిజంతువులు, మత్స్యములు ... ప్రాణిశంబూకాది కోశస్థములు, ...

చతుర్భాగావశేషముగ కషాయముకాచి వడియ కట్టి అందుయేదేని అమ్లరసము, క్షీరము, ఘృతము, తైలము, వస, మజ్జ వీనిని సమభాగములుగను, తీపక ములేక నేలగుమ్మడువేరుచూర్ణమును స్నేహద్రవ్యములకు నాలుగవభాగము ఉండునట్లు కల్కముగను చేర్చి తైలపక్వముగకాచవలయును. దీనిని త్రైవృతస్నేహమనియెదరు.

మూ. స్నైహికోఽత్రహితో ధూమో నస్యం స్నైహికమేవచ
రసా స్నేహయవాగ్వశ్చ క్షీరం సన్తానికా ఘృతమ్
శిరోవస్తిర్హితశ్చాపి క్రమో యశ్చానిలాపహః. ౧౩౬

తా:—దంతహర్ష వ్యాధియందు స్నేహధూమము, స్నేహనస్యము, మాంసరసము, స్నేహయుక్తమగు యావములు, క్షీరము, మీగడ, ఘృతము, శిరోవస్తి, వాతహరోపచారములు అనునివి హితకరముగనుండును.

దన్తశర్కరా కపాలికారోగయోశ్చికిత్సా

మూ. అహింసన్దన్తమూలాని శర్కరా ముద్ధరేద్భిషక్
లాక్షాచూర్ణైర్మధుయుతై స్తత స్తాం ప్రతిసారయేత్. ౧౩౭

దన్తహర్షక్రియాశ్చాత్ర కుర్యా న్నిరవశేషతః
కపాలికా కృచ్ఛ్రతమా తత్రాప్యేషా క్రియాహితా. ౧౩౮

తా:—దంతశర్కరావ్యాధియందు చిగుళ్ళకు బాధకలుగకుండునటుల దంతశర్కరనుతీసివైచి లాక్షాచూర్ణమునందు తేనెనుకలిపి పైన గద్దునటులచేయవలయును. మఱియు పైనచెప్పబడిన దంతహర్ష చికిత్సలనుకూడ దంతశర్కరయందును చేయవలయును కపాలికావ్యాధి అసాధ్యమైనదైనను పై రెండు వ్యాధులయందును చెప్పబడిన చికిత్సలన్నిటిని చేయవలయును.

అరిమేదాది తైలమ్

మూ. అరిమేదత్వచంక్షుణ్ణాం పచేచ్ఛతపలోన్మితామ్
జలద్రోణేన తత్క్వాథం గృహ్ణీయాత్పాదశేషితమ్. ౧౩౯

తైలస్యార్ధాఢకం దత్వా కల్కైః కర్షమితైః పచేత్
అరిమేదలవఙ్గాభ్యాం గైరికాగురుపద్మకైః. ౧౪౦

మఞ్జిష్ఠాలోధ్రమధుకై ర్లాక్షాన్యగ్రోధ ముస్త కైః

పతిజ్ఞ ధాతకిపుష్ప సూక్ష్మైలా నాగకేసరైః
కట్ఫలేనచ సంసిద్ధం తైలం ముఖరుజం జయేత్. ౧౪౨
ప్రదుష్టమాంసం చలితం శీర్ణదన్తశ్చ సౌషిరమ్
శీతాదం దన్తహర్షశ్చ విద్రధిం కృమిదన్తకమ్
దన్తస్ఫుటనదౌర్గన్ధ్యం జిహ్వాతాల్వోష్ఠజాం రుజమ్. ౧౪౩

తా:—తెల్లతుమ్మపట్టను నూరుపలములుగ్రహించి నలగగొట్టి ఒకద్రోణము జలమునందుదంచి నాలవపాలుమిగులునటుల కషాయముకాచి వడియకట్టి అందు తిలతైలము రెండుప్రస్థములును, తెల్లతుమ్మపట్ట, లవంగాలు, కావిరాయి, అగరు, పద్మకాష్ఠము, మంజిష్ఠ, లొద్దుగపట్ట, అతిమధురము, లక్క, మజ్జియాడలకొనలు, తుంగగడ్డలు, లవంగపట్ట, జాజికాయ, గడ్డకర్పూరము, తక్కోలాలు, చండ్రిచేవ, పీతచందనము, ధాతకీకుసుమము, పిన్నయేలకులు, నాగకేసరాలు, కాయఫలము వీనిని ప్రత్యేకమొకకర్షముచొప్పున గ్రహించి చేయబడినకల్కమునుచేర్చి తైలపక్వముగకాచి వడియగట్టి కవలధారణముచేయించినయెడల ముఖరోగములు, చిగుళ్ళయందలి మాంసముదుష్టమగుట, దంతములుకదలుట, దంతములుఅరిగిపోవుచుండుట, సౌషిరము, శీతాదము, దంతహర్షము, దంతవిద్రధి, కృమిదంతము, దంతములుపగిలిపోవుట, దుర్గంధము, జిహ్వారోగములు తాలురోగములు అనునివి నశించును.

## లాక్షాదితైలమ్

మూ. తైలం లాక్షారసం క్షీరం పృథక్ప్రస్థమితం పచేత్
దత్త్వైకపలమిత్యేతైః క్వాథైశ్చాపిచతుర్గుణైః. ౧౪౪
లోధ్రకట్ఫలమఞ్జిష్ఠా పద్మకేసర పద్మకైః
చన్దనోత్పలయష్ట్యాహ్వై స్తత్తైలం వదనే ధృతమ్. ౧౪౫
దాలనం దన్తచాలశ్చ దన్తమోక్ష కపాలికామ్
శీతాదం పూతివక్త్రశ్చ విరుచిం విరసాస్యతామ్. ౧౪౬
హన్యాదాశుగదానేతా న్యుర్వ్యాద్దన్తానపి స్థిరాన్
లాక్షాదిక మిదం తైలం దన్తరోగేషు పూజితమ్. ౧౪౭

తా:—నువ్వులనూనె, లాక్షారసము, ఆవుపాలు యివి ఒక్కొక్కప్రస్థము, లొద్దుగపట్ట, కాయఫలము, మంజిష్ఠ, తామరపుష్పములలోని కేసరములు, పద్మకాష్ఠము, చందనము, కలువగడ్డలు, అతిమధురము వీనిని ప్రత్యేకమొక్కొకపలముచొప్పునను గ్రహించి చేయబడినకల్కము, లొద్దుగపట్ట మొదలగు రెునిమిదివస్తువులను ప్రత్యేకము యెనిమిదేసిపలములు గ్రహించి పదహారుప్రస్థముల జలము

అను వ్యాధులునశించును. మఱియు ఈలాక్షాదితైలమునుపయోగించుటవలన దంతములు గట్టిపడును. దంతరోగములను పోగొట్టుటయందీతైలము ప్రశస్తమైనది.

## కుష్ఠాదిచూర్ణమ్

మూ. కుష్ఠం దార్వీ లోధ్రమబ్దం సమఙ్గా పాఠా తిక్తా తేజనీపీతికాచ
చూర్ణంశస్తం ఘర్షణే తద్ద్విజానాంరక్తస్రావం హన్తి కణ్డూరుజశ్చ.

తా:—చెంగల్వకోష్టు, మానిపసుపు, లొద్దుగపట్ట, తుంగగడ్డలు, మంజిష్ఠ, విషబొద్ది, కటుకరోహిణి, మాల్కంగినిపట్ట, పసుపు, వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి దంతధావనమునందుపయోగించినయెడల చిగుళ్ళనుండి రక్తముకారుట, దురద, నొప్పి ఇవినశించును.

## సౌరాష్ట్రాదిః

మూ. సౌరాష్ట్రీ త్రిఫలా మద తుత్థి కృమిద్వి ట్తుత్థ పత్రాఙ్గకమ్
కాసీసం ఖదిరస్యసారమమలం మాయాఫలఞ్చాయసమ్
జీమూతఞ్చ సమాంశకంహి సకలం సఞ్చూర్ణ్య వస్త్రేభృశమ్
పూతంతోయయుతం రదేషు రదరుగ్విచ్ఛిత్తికృద్ఘృష్టకమ్. ౧౪౯

తా:—పటిక, త్రిఫలములు, వక్కలు, ఏలకులు, వాయువిడంగములు, మైలుతుత్థము, పీతచందనము, కాసీసము, కాచు, మాచికాయ, మండూరము, తుంగగడ్డలు వీనిని సమభాగములుగ గ్రహించిచూర్ణించి వస్త్రగాళితముచేసి, నీటిలోతడిపి, దంతధావనమునందుపయోగించినయెడల దంతములయందలి నొప్పినశించును.

## దన్తశూలహరయోగః

మూ. ఛిన్నయా పిష్టయా వారా దన్తశూలో వినశ్యతి
స్వేదితా రవితోయేన చలతాం నాశయేద్ధ్రువమ్. ౧౫౦

తా:—తిప్పతీగను నీటితోనూరి దంతములకు రుద్దినయెడల దంతశూలనశించును. జిల్లేడుపాలను దంతములకుపూసి జిల్లేడుఆకులనువాడ్చి స్వేదముచేసినయెడల కదలినదంతములు గట్టిపడును.

## జాతీపత్రాదిచూర్ణమ్

...చూర్ణంవదనధృతం విజయతే దౌర్గన్ధ్యదన్తవ్యథామ్
చాఞ్చల్యత్వ మతివర్తిణశ్వయథురుక్కణ్డూకృమివ్యాపదః. ౧౫౧

తా:—జాజిఆకు, గలివేరువేళ్ళు, గజపిప్పళ్ళు, శేగుపట్ట, చెంగల్వకోష్టు, వస, శుంఠి, వాము, కరకవలుపు, నువ్వులు వీనిని సమభాగములుగగ్రహించిచూర్ణించి దంతధావనమునందును కవలగండూషాదులయందును ఉపయోగించినయెడల దౌర్గంధ్యము, దంతశూల, దంతచలనము, చిగుళ్ళయందగిపుండ్లు, వాపు, నొప్పి, దురద, కృములు ఈరోగములునశించును.

## దంతరోగేఽపథ్యమ్

మూ. ఫలాన్యమ్లానిశీతామ్బు రూక్షాన్నం దన్తధావనమ్
తథాఽతికఠినం భక్ష్యం దన్తరోగీ వివర్జయేత్. ౧౫౨

తా:—పుల్లనిఫలములు, చల్లనినీరు, రూక్షాన్నము, దంతధావనము, కఠినములగు భక్ష్యములు వీనిని దంతరోగులు విడువవలయును.

## జిహ్వారోగాణాంచికిత్సా

మూ. జిహ్వాగతవికారాణాంశస్తం శోణితమోక్షణమ్
గుడూచీ పిప్పలీ నిమ్బ కవలః కటుభిస్సుఖః. ౧౫౩

తా:—జిహ్వారోగములందు రక్తమోక్షణము చేయుటముఖ్యము. మఱియు తిప్పతీగ, పిప్పళ్లు, వేపపట్ట వీనికషాయమునందు త్రికటుచూర్ణమునువైచి కదుష్ణముగనుండునపుడు కవలధారణముచేయుటయు హితకరముగనుండును.

## వాతజజిహ్వారోగే

మూ. ఓష్ఠప్రకోపే ఽనిలజే యదుక్తం ప్రాక్చికిత్సితమ్
కణ్టకేష్వనిలోత్థేషు తత్కార్యం భిషజా ఖలు. ౧౫౪

తా:—వాతప్రకోపమువలన నాలుకయందుజనించిన కంటకములయందు వాతజోష్ఠరోగోక్త చికిత్సలనే చేయవలయును.

## పిత్తజజిహ్వారోగే

...

తా:—పిత్తజన్యమైన జిహ్వాకంటకములందు గరుకుగనుండు ఆకులచే నాలుకపైరద్ది మష్ట రక్తమును వెడలించి మధురములగు కాకోల్యాది గణద్రవ్యచూర్ణములచే నాలుకపైరుద్దుట, కాకోల్యాది కషాయముచే గండూషము చేయించుట, కాకోల్యాదిగణద్రవ్యములకు పదిరెట్లు ఆవుపాలను చేర్చి నూరి కల్కముచేసి నస్యము చేయించుట, మధురరసద్రవ్యములనే ఆహారముగనుపయోగించుట అనునివి హిత కరములుగనుండును.

## కఫజజిహ్వారోగే

మూ. కణ్టకేషుకఫోత్థేషు లిఖితేష్వసృజఃక్షయే
పిప్పల్యాదిర్మధుయుతః కార్యస్తుప్రతిసారణమ్. ౧౫౬

తా:—కఫజనిత జిహ్వాకంటకములయందు మండలాగ్ర శస్త్రముచే గీచి రక్తముతీసివైచి పిమ్మట పిప్పల్యాదిగణ (పిప్పళ్ళు, మోడి, చవ్యము, చిత్రమూలము, అల్లము, మిరియాలు, గజపిప్పళ్ళు రేణుకలు, యాలకులు, వాము, కొడిశపాలగింజలు, విషబొద్ది, జిలకర, ఆవాలు, తురకవేపపట్ట, మంగ కాయలు, ఇంగువ, భారంగి, చాగవేరు, అతివస, వస, వాయువిడంగములు, కటుకరోహిణి) ద్రవ్య చూర్ణమునందు తేనెనుకలిపి ప్రతిసారణము (రుద్దుట)ను చేయవలయును.

## ఉపజిహ్వాయామ్

మూ. ఉపజిహ్వాన్తుసంలిఖ్య క్షారేణ ప్రతిసారయేత్
శిరోవిరేకగణ్డూష ధూమైశ్చైనాముపాచరేత్. ౧౫౭

తా:—ఉపజిహ్వకయందు గరుకుగనుండు ఆకులచేగీచివైచి యవక్షారచూర్ణమును పైవరుద్ద వలయును. మఱియు కఫహరములైన నస్యము, గండూషము, ధూమపానము అను నీయుపచారములను కూడచేయవలయును.

మూ. వ్యోషక్షారాభయావహ్ని చూర్ణమేత త్ప్రఘర్షణమ్
ఉపజిహ్వాప్రశాన్త్యర్థ మేభిస్తైలఞ్చపాచయేత్. ౧౫౮

తా:—ఉపజిహ్వకయందు త్రికటుకములు యవక్షారము, కరకవలుపు, చిత్రమూలము వీని చూర్ణమును బాగుగరుద్దవలయును. ఈ ద్రవ్యములనే కల్కముగగ్రహించి పరిభాషానుసారముగ తైల మును సిద్ధముచేసి కవలధారణముచేసినను ఉపజిహ్వకారోగము నశించును.

మూ. గృహధూమారనాలేన క్వాథంసమధుసైన్ధవమ్
పాణినామర్దయేచ్చాన్య ఉపజిహ్వాప్రశాన యే. ౧౫౯

... ఉపజిహ్వకయందు రుద్దినయెడల ఉపజిహ్వాకారోగము నశించును:

నిర్గుణ్డీయోగః

**మూ.** నిర్గుణ్డీ ముసలీకన్దం చర్వయే దుపజిహ్వాజిత్
కాఞ్చనారత్వచః క్వాథః పాశ్రితరాస్యేధృతస్సుఖః
కుర్యా త్సఖదిరోజిహ్వాదరణోన్మూలనంముహుః. ౧౬౦

తా:—వావిలిఆకు, నేలతాడిగడ్డలు వీనిని నమలినయెడల ఉపజిహ్వాకారోగము నశించును. దేవకాంచనపు పట్టకషాయమునందు కాచుమార్గముకలపి పలుమారు గండూషముచేయుచుండినయెడల నాలుకపై పగుళ్ళు, ఉపజిహ్వాకారోగము ఇవినశించును. అలాసరోగము అసాధ్యమగుటచే నిచ్చట చికిత్సలు వివరింపబడలేదు. అయినను ఈ వ్యాధి అసాధ్యమనిచెప్పి విరేచన, రక్తమోక్షణ, కవలధారణ, శిరోవిరేచన, ధూమపాన, వమనాదిచికిత్సలచే నుపచరించవలయునని బృందమాధవవ్యాఖ్యాత యగు శ్రీకంఠదత్తుడువచించెను.

తాలురోగాణాంచికిత్సా-గలశుణ్డీచికిత్సా

**మూ.** యుఞ్జ్యాత్కఫహరంశుణ్డ్యాం రసం గణ్డూషధారణే
కుష్ఠోషణ వచా సిన్ధు కణా పాఠాప్లవై స్సహ
నక్షౌద్రై ర్ధిభజాకార్యం గలశుణ్డీప్రఘర్షణమ్. ౧౬౧

తా:—గలశుండియందు కఫహరములగు స్వరసకషాయములచే గండూషధారణముచేయించవలయును. మంజిష్ఠ, చెంగల్వకోష్టు, మిరియాలు, వస, సైంధవలవణము, పిప్పళ్ళు, విసబొద్ది, తుంగగడ్డలు వీనిని సమభాగములుగగ్రహించిచూర్ణించి తేనెలోకలపి గలశుండిపైన రుద్దవలయును.

**మూ.** అఙ్గుష్ఠాఙ్గులిసందం శేనాఽఽకృష్య గలశుణ్డికామ్
ఛేదయే న్మణ్డలాగ్రేణ జిహ్వోపరితు నంస్థితామ్
అతిచ్ఛేదాత్స్రవేద్రక్తం తతోహేతోర్మ్రియేతచ. ౧౬౨
హీనచ్ఛేదాద్భవేచ్ఛోథో లాలాస్రావో భ్రమస్తథా
తస్మాద్వైద్యఃప్రయత్నేన దృష్టకర్మా విశారదః. ౧౬౩
గలశుణ్డీన్తు సంఛిద్య కుర్యా త్ప్రతిసారణమ్
పిప్పల్యతివిషాకుష్ఠ వచామరిచనాగరైః. ౧౬౪

... గలశుండిని నిముపట్టకారు (చిమట) తో లాగి

ము మిక్కిలిబయుగ పెంచి రోగ మరణించును. అల్పము (సశేషము) గ ఛేదించినయెడల వాపు, జొల్లు కారుట, భ్రమ ఈ లక్షణములు కలుగును. కావున అనుభవముగల వైద్యుడే మిక్కిలిజాగరూకతతో గలశుండిని ఛేదించవలయును. శస్త్రకర్మానంతరము పిప్పళ్ళు, అతివస, చెంగల్వకోష్టు, వస, మిరియాలు, శుంఠి, సైంధవలవణము వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి తేనెతో కలిపి గలశుండిపైన రుద్దవలయును.

మూ. క్షౌద్రయుక్తైస్సలవణైస్తతస్తాం ప్రతిసారయేత్
తుణ్డికేర్యధ్రుషే కూర్మే సఙ్ఘాతే తాలుపుప్పుటే. ౧౬౫

ఏషఏవవిధిర్జ్ఞేయో విశేష శ్శస్త్రకర్మచ
తాలుపాకే తు కర్తవ్యం విధానం పిత్తనాశనమ్
స్నేహస్వేదౌ తాలుశోషే విధిశ్చానిలనాశనః ౧౬౬

తా:—తుండికేరి, అధ్రుష, కచ్ఛపము, మాంససంఘాతము, తాలుపుప్పుటము అను వ్యాధుల యందును గలశుండియందు చెప్పబడిన చికిత్సల నేచేయవలయును. తాలుపాకమునందుమాత్రము ముఖ్యముగ శస్త్రకర్మను చేసి పిత్తహరమైన ఔషధాన్నపానములచే నుపచరించవలయును. తాలుశోషమునందు స్నేహస్వేదములను వాతహరచికిత్సలను చేయవలయును. తాల్వర్బుదము అసాధ్యమగుటచే చికిత్సలు గ్రంథకర్తచే వివరింపబడలేదు.

## గలరోగాణాంచికిత్సా

## రోహిణీనాంసామాన్యచికిత్సా

మూ. రోహిణీనాన్తు సాధ్యానాం హితంశోణితమోక్షణమ్
వమనం ధూమపానఞ్చ గణ్డూషో నస్యకర్మచ. ౧౬౭

తా:—సాధ్యలక్షణములుగల రోహిణీవ్యాధులయందు రక్తమోక్షణము, వమనము, ధూమపానము, గండూషము, నస్యము వీనినిచేయించుట హితకరముగనుండును.

## వాతజరోహిణీచికిత్సా

మూ. వాతజాన్తుహృతే రక్తే లవణైః ప్రతిసారయేత్
సుఖోష్ణా న్స్నేహగణ్డూషా న్ధారయేచ్చాప్యభీక్ష్ణశః. ౧౬౮

## పిత్తజరోహిణీచికిత్సా

మూ. విస్రావ్యపిత్తసమ్భూతాం సితా క్షౌద్ర ప్రియఙ్గుభిః
ఘర్షయేత్కవలో ద్రాక్షా పరూషైః క్వథితైర్హితః ౧౩౯

తా:—పిత్తజరోహిణియందు రక్తమోక్షమును చేసి చక్కెర, ప్రేంకణపు పువ్వు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి తేనెతో కలిపి రుద్దవలయును. మఱియు ద్రాక్ష, చిట్టీతపండ్లు వీని కషాయముచే కవలధారణమును చేయించవలయును.

## కఫజరోహిణీచికిత్సా

మూ. అగారధూమకటుకైః కఫజాం ప్రతిసారయేత్
శ్వేతావిడఙ్గదన్తీషు తైలం సిద్ధం ససైన్ధవమ్
నస్యకర్మణిదాతవ్యం కవలశ్చకఫోచ్ఛ్రయే. ౧౪౦

తా;—కఫజరోహిణియందు రక్తమోక్షణానంతరము కరిదువ్వ, త్రికటుకములు వీని చూర్ణములను రుద్దవలయును. వస, వాయువిడంగములు, నంతీమూలము వీనిచే పరిభాషానుసారముగ సిద్ధముచేయబడిన తైలముచే నస్యముచేయించవలయును. కఫమధికముగనుండెనేని ఈతైలముచేతనే గండూషమునుకూడ చేయించవలయును.

## రక్తజరోహిణీచికిత్సా

మూ. పిత్తవత్సాధయేద్వైద్యో రోహిణీం రక్తసమ్భవామ్. ౧౪౧

తా:—రక్తజరోహిణియందు పిత్తజరోహిణీ చికిత్సలనే చేయవలయును.

## కణ్ఠశాలూకచికిత్సా

మూ. విస్రావ్యకణ్ఠశాలూకం సాధయేత్తుణ్డికేరివత్
ఏకకాలేయవాన్నఞ్చ భుఞ్జీతస్నిగ్ధమల్పశః. ౧౪౨

తా:—కంఠశాలూకమునందు రక్తమోక్షణమును చేసి తుండికేరి (గలశుండియందు చెప్పబడిన) చికిత్సలను చేయవలయును. ఈ వ్యాధిగలవారు యవలతో చేయబడిన ఆహారమును అల్పముగ దినమున కొకసారిమాత్రము భుజించుచుండవలయును.

## అధిజిహ్వకచికిత్సా

... చెప్పబడిన చికిత్సలను చేయవలయును.

### ఏకవృన్దవృన్దయోశ్చికిత్సా

మూ. ఏకవృన్దన్తు విస్రావ్య విధిం శోధనమాచరేత్
ఏకవృన్దమివప్రాయో వృన్దఞ్చ సముపాచరేత్. ౧౭౪

తా:—ఏకవృందమునందును వృందమునందును రక్తమోక్షణమును చేసి శోధనచికిత్సలను అనగా కఫహరములగు నస్యము, ధూమపానము, కవలధారణము, ప్రతిసారణము మొదలగువానిని చేయవలయును.

### గిలాయుచికిత్సా

మూ. గిలాయుశ్చాపియోవ్యాధి స్తంచ శస్త్రేణ సాధయేత్. ౧౭౫

తా:—గిలాయువును శస్త్రముచే ఛేదించి శోధనరోపణచికిత్సలను చేయవలయును.

### గలవిద్రధిచికిత్సా

మూ. అమర్మస్థం సుసమ్పక్వం ఛేదయే ద్గలవిద్రధిమ్. ౧౭౬

తా:—మర్మలయందు జనించనట్టియు పక్వమైనట్టియు గలవిద్రధిని శస్త్రముచే ఛేదించి శోధనరోపణచికిత్సలను చేయవలయును. సన్నిపాతరోహిణి, వలయము, అలాసము, శతఘ్ని, మాంసతానము, గలౌఘము, స్వరఘ్నము, విదారిక అనునవి అసాధ్యములగుటచే చికిత్సలను వివరించలేదు.

### గలరోగాణాంసామాన్యచికిత్సా

మూ. కణ్ఠరోగేష్వసృఙ్మోక్షైస్తీక్ష్ణై ర్నస్యాదికర్మభిః
చికిత్సకశ్చికిత్సాంతు కుశలోఽత్రసమాచరేత్. ౧౭౭

తా:—కుశలుడగు వైద్యుడు కంఠరోగములందు రక్తమోక్షణము, తీక్ష్ణములగు నస్యము, గండూషము మొదలగుచికిత్సలను చేయవలయును.

### దార్వ్యాదిక్వాథః

కషాయమునందుగాని కరకవలుపు కషాయమునందుగాని తేనెను చేర్చి పానముచేయించుట హితకరముగ నుండును.

కటుకాదిక్వాథః

మూ. కటుకాతివిషా దారు పాఠా ముస్తా కలిఙ్గకాః
గోమూత్రక్వథితాః పీతాః కణ్ఠరోగవినాశనాః. ౧౬౯

తా:—కటుకరోహిణి, అతివస, మానిపసుపు, విషబొద్ది, తుంగగడ్డలు, కొడిశపాలగింజలు వీనిని గోమూత్రమునందు వైచి కషాయముకాచి పానము చేసినయెడల కంఠరోగములు నశించును.

త్రిదోషఘ్నాయోగాః

మూ, మృద్వీకా కటుకా వ్యోషం దార్వీ త్వక్త్రిఫలా ఘనమ్
పాఠా రసాఞ్జనం దూర్వా తేజోహ్వాతి సుచూర్ణితమ్. ౧౭౦
క్షౌద్రయుక్తం విధాతవ్యం గలరోగే మహౌషధమ్
యోగాస్త్వేతేత్రయః ప్రోక్తా వాతపిత్తకఫాపహాః. ౧౭౧

తా:—పెద్దద్రాక్ష, కటుకరోహిణి, త్రికటుకములు వీనినిచూర్ణించి తేనెతోకలిపి సేవించినయెడల వాతజకంఠరోగము నశించును. విషబొద్ది, రసాంజనము; గరికవేళ్ళు, మాల్కాంగినిపట్ట వీనిని చూర్ణించి తేనెతోకలిపి సేవించినయెడల కఫజకంఠరోగము నశించును.

యవాగ్రజాదివటీసర్వగలరోగేషు

మూ. యవాగ్రజాం తేజవతీం సపాఠాం రసాఞ్జనం దారునిశాంసకృష్ణామ్
క్షౌద్రేణకుర్యా ద్గుటికాం ముఖేన తాంధారయేత్సర్వగలామయేషు.

తా:—యవక్షారము, మాల్కాంగినీపట్ట, విషబొద్ది, రసాంజనము, మానిపసుపు, పిప్పళ్ళు వీనిని చూర్ణించి తేనెతోమర్దించి గుటికలుచేసి నోటియందుంచుకొని రసమునుమింగుచుండినయెడల సమస్తకంఠరోగములు నశించును.

వాతజసర్వసరముఖరోగచికిత్సా

మూ. వాతాత్మకస్వరంచూరే రావణైః ప్రతిసారయేత్

వలయును. మతియు వాతహరములగు భద్రదార్వాది గ్రంథద్రవ్య కల్కకషాయములచే పరిభాషానుసారముగ సిద్ధముచేయబడిన తైలములచే కవలధారణమును నస్యకర్మను చేయవలయును.

## పిత్తజసర్వసరచికిత్సా

మూ. పిత్తాత్మకే సర్వసరే శుద్ధకాయస్య దేహినః
సర్వపిత్తహరః కార్యో విధి ర్మధురశీతలః. ౧౮౪

తా:—పిత్తజసర్వసరమునందు వమనవిరేచనములను చేయించి పిమ్మట పిత్తహరములును మధురశీతలములునునగు ఔషధాన్నపాన గండూషాదులచే నుపచరించవలయును.

## కఫజసర్వసరచికిత్సా

మూ. ప్రతిసారణ గణ్డూష ధూమ సంశోధనానిచ
కఫాత్మకే సర్వసరే క్రిమం కుర్యా త్కఫాపహామ్. ౧౮౫

తా:—కఫజసర్వసరమునందు కఫహరములగు ద్రవ్యములచే ప్రతిసారణము, గండూషము, ధూమపానము, వమనము, శిరోవిరేచనము అను చికిత్సలను చేయువలయును.

## ముఖపాకే సామాన్యచికిత్సా

మూ. ముఖపాకే శిరావేధ శ్శిరసశ్చవిరేచనమ్
మధుమూత్రఘృతక్షీరై స్తైలైశ్చ కవలగ్రహః. ౧౮౬

తా:—ముఖపాకమునందు దవడయందుగాని నాలుకక్రిందగాని శిరావ్యధనము నస్యము వీనినిచేయుట, తేనె, గోమూత్రము, నెయ్యి, పాలు, శీతవీర్యముగల ద్రవ్యములచే సిద్ధముచేయబడిన కషాయములు వీనిచే కవలధారణముచేయుట అనునివి హితకరములుగనుండును.

## జాతీపత్రాదిక్వాథః

మూ. జాతీపత్రామృతా ద్రాక్షా యాస దార్వీ ఫలత్రికైః
క్వాథఃక్షౌద్రయుతశ్శీతో గణ్డూషో ముఖపాకనుత్

పలుమారు జాజిఆకులను నములుచుండినను ముఖపాకము నశించును.

మూ. కృష్ణజీరక కుష్ఠేన్ద్రియవ చర్వణాత త్ర్యహాత్
ముఖపాక వ్రణ క్లేద దౌర్గన్ధ్యముపశామ్యతి. ౧౮౮

తా:—నల్లజిలకర, చెంగల్వకోష్టు, కొడిశపాలగింజలు వీనినిఒకటిరెండుసార్లునమలుచుండినయె డలమూడుదినములలో ముఖపాకము, ముఖవ్రణము, నోటజొల్లుకారుట, నోటిదుర్గంధము యివి నశించును.

ముఖదావనేపటోలాదిగి

మూ. పటోల నిమ్బ జమ్బ్వామ్ర మాలతీ నవపల్లవైః
పఞ్చపల్లవజశ్శ్రేష్ఠః కషాయో ముఖదావనే. ౧౮౯

తా:—చేదుపొట్ల, వేప, నేరేడు, మామిడి, జాజి అను వీని యొక్కింటియొక్క చిగుళ్ల కషాయముచే గండూషముచేసినను క్షాళనముచేసినను ముఖపాకము నశించును.

మూ. పఞ్చవల్కలజః క్వాథ స్త్రిఫలాసమ్భవోఽథవా
ముఖపాకే ప్రయోక్తవ్య స్సక్షౌద్రో ముఖధావనే. ౧౯౦

తా:—పంచవల్కల కషాయమునందుగాని, త్రిఫలాకషాయమునందుగాని తేనెను కలిపి నోటిలోపోసికొని పుక్కిలించి ఉమిసినయెడల ముఖపాకమునశించును.

రసాఞ్జనయోగగి

మూ. స్వరసః క్వథితో దార్వ్యా ఘనీభూతో రసక్రియా
సక్షౌద్రో ముఖరోగాసృగ్దోషనాడీవ్రణాపహః. ౧౯౧

తా:—మ్రానిపసుపు కషాయమును మరల ఘనీభవించునటులకాచి (రసక్రియచేసి) అందు తేనెను చేర్చి నోటియందు పూసినయెడల ముఖపాకము, రక్తదోషము, నాడీవ్రణము ఇవి నశించును.

సప్తచ్ఛదాదియోగగి

మూ. సప్తచ్ఛదోశీర పటోల ముస్తా హరీతకీ తిక్తక రోహిణీభిః

అతిమధురము, శేలాకు, చందనము వీనికషాయమును తాగినయెడల నోటిపూత నశించును.

### పటోలాదిః

మూ. పటోల శుణ్ఠీ త్రిఫలావిశాలా త్రాయన్తికా ద్వినిశామృతానామ్
పీతఃకషాయో మధునానిహన్తి ముఖేస్థితశ్చాస్యగదానశేషాన్.

తా:—చేదుపొట్ల,శుంఠి, త్రిఫలములు, వెర్రిపుచ్చవేరు, కామగపట్ట, కటుకరోహిణి, పసుపు, మానిపసుపు, తిప్పతీగ వీని కషాయమునందు తేనెను చేర్చి సేవించినయెడల ముఖపాకము (నోటిపూత) నశించును. మరియీ కషాయము చేగండూషముచేసినయెడల సమస్త ముఖరోగములు నశించును.

### దగ్ధవక్త్రచికిత్సా

మూ. తిలా నీలోత్పలం సర్పి శ్శర్కరా క్షీరమేవచ
సలోధ్రో దగ్ధవక్త్రస్య గణ్డూషో దాహనాశనః. ౧౯౪

తా:—నువ్వులు, నల్లకలువగడ్డ, నెయ్యి, చక్కెర, పాలు, లొద్దుగపట్ట వీనినన్నిటి నొకటిగ చేర్చి గండూషము చేసినయెడల నోయకాలుటచేగలిగిన వ్రణము, మంట ఇవి నశించును.

### హారిద్రాతైలమ్

మూ. హారిద్రాం నిమ్బపత్రాణి మధుకం నీలముత్పలమ్
తైలమేభి ర్విపక్తవ్యం ముఖపాకహరంపరమ్. ౧౯౫

తా:—పసుపు, వేపాకు, అతిమధురము, నల్లకలువగడ్డ వీనిచే పరిభాషానుసారముగ తైలము నుగాచి గండూషము చేసినయెడల ముఖపాకమునశించును.

### యష్టీమధ్వాదితైలమ్

మూ. యష్టీమధుపలమేకం త్రింశన్నీలోత్పలస్య తైలస్య
ప్రస్థం తద్ద్విగుణపయో విధినా పక్వస్తు నస్యేన. ౧౯౬

నిశి వదనస్యస్రావం క్షపయతి గాత్రస్యదోషసజ్ఞాతమ్ ౧౯౭
[illegible]

పయోగించినయెడల సద్యస్స జిల్లగారుటనశించును. మరియు నీతైలముచే శరీరమున కభ్యంగముచే
సికొనుచుండినయెడల చర్మదోషములునశించి శరీరము బంగారువంటి చాయగలదియగును.

ఖదిరాదిగుటికా

మూ. ఖదిరస్యతులాం శోయద్రోణేపక్త్వాఽష్టశేషితే
జాతీకోశేన్దుపూగైశ్చ చాతుర్జాతమృగాణ్డజైః. ౯౮
పృథక్కర్షమితైఃపిష్టై ర్క్షేలయిత్వాచణోపమామ్
గుటీంకృత్వాముఖేధార్యా సా నిహన్త్యఖిలాన్గదాన్
జిహ్వౌష్ఠ దన్త వదన గల తాలుసముద్భవాన్. ౯౯

తా:—నూరుపలముల చండ్రచేవనుద్రోణము జలమునందువైచి యెనిమిదవపాలు మిగులునటు లకషాయముకాచి వడియగట్టి మరల చిక్కనగువరకుకాచి అనగా రసక్రియనుచేసి జాపత్రి, పచ్చ కర్పూరము, వక్కలు, లవంగపట్ట, ఏలకులు, ఆకుపత్రి, నాగకేసరములు, కస్తూరి వీనిని ప్రత్యేక మొక కర్షముచొప్పునగ్రహించి చూర్ణించి పై రసక్రియయందుచేర్చి మర్దించి శనగగింజలంతమాత్రలుజేసి నోటి యందుంచుకొనినయెడల జిహ్వారోగములు, ఓష్ఠరోగములు, దంతరోగములు, నోటిపూత,కంఠరోగములు, తాలురోగములు మొదలగు సమస్త ముఖరోగములు నశించును.

మూ. తుల్యం ఖదిరసారస్య త్వేషాంచూర్ణం వినిక్షిపేత్
జాతీ కక్కోల కర్పూర క్రముకాణాం విచక్షణః
గుటికాస్తు ప్రకర్తవ్యా ముఖే స్థాప్యా స్సదైవహి. ౧౦౦

తా:—జాపత్రి, తక్కోలాలు, పచ్చకర్పూరము, వక్కలు వీనిని సమభాగములుగ్రగహిం చిచూర్ణించి ఈ చూర్ణమునకు సమముగ ఖదిరరసక్రియనుకలిపి మర్దించి గుటికలుజేసి పుక్కిటనుంచు కొనినయెడల ముఖరోగములన్నియు నశించును.

తామ్బూలచూర్ణేనదగ్ధముఖేచికిత్సా

మూ. తామ్బూలమధ్యస్థితచూర్ణకేనదగ్ధంముఖంయస్యభవేత్కథంచిత్
తైలేనగణ్డూషమసౌవిదధ్యా దమ్లారనాలేన పునఃపునర్వా. ౧౦౧

మూ. స్వేదో విరేకో వమనం గణ్డూషః ప్రతిసారణమ్
కవలోఽసృక్స్రుతిర్నస్యం ధూమశ్శస్త్రాగ్నికర్మణీ, ౧౦౨
తృణధాన్యంయవాముద్గాః కులత్థా జాఙ్గలోరసః
బహూపత్రీ కారవేల్లం పటోలం బాలమూలకమ్. ౧౦౩
కర్పూరనీరం తామ్బూలం తప్తామ్బు ఖదిరో ఘృతమ్
కటుతిక్తౌచ వర్గోఽయం మిత్రింస్యా న్ముఖరోగిణామ్. ౧౦౪
దన్తకాష్ఠం స్నానమమ్లం మత్స్యమానూపమామిషమ్
దధి క్షీరం గుడం మాషం రూక్షాన్నం కఠినాశనమ్. ౧౦౫
అధోముఖేన శయనం గుర్వభిష్యన్దకారిచ
ముఖరోగేషు సర్వేషు దివానిద్రాఞ్చవర్జయేత్. ౧౦౬

తా:—స్వేదకర్మ, విరేచనము, వమనము, కవలము, గండూషము, ప్రతిసారణము, రక్తమోక్షణము, నస్యకర్మ, ధూమపానము, శస్త్రకర్మ, అగ్నికర్మ, తృణధాన్యములు, యవలు, పెసలు, ఉలవలు, జాంగలజంతుమాంసము, బహుపత్రి, కాకరకాయలు, పొట్లకాయలు, లేత ముల్లంగి, కర్పూరవాసితజలము, తాంబూల చర్వణము, కాచి చల్లార్చిననీరు, ఖదిరసారము, నెయ్యి, కటు తిక్త రసములు గల ద్రవ్యములు అనునివి ముఖరోగులకు హితకరములుగనుండును.

దంతకాష్ఠములచే దంతధావనము చేయుట, స్నానము, అమ్లరసము, మత్స్యములు, ఆనూపజంతుమాంసము, పెరుగు, పాలు, బెల్లము, మినుములు, రూక్షములగు ఆహారములు, కఠినములగు భక్ష్యాదులు, బోరలపడుకొనుట, గురుపదార్థములు, అభిష్యంది పదార్థములు, పగటినిద్ర అను వీనిని ముఖరోగులు వర్జించవలయును,

---

## కర్ణరోగాధికారః.

---

మూ. అవశ్యాయజలక్రీడా కర్ణకణ్డూయనైర్మరుత్ ౧
మిథ్యాయోగేన శస్త్రస్య కుపితోఽన్యైశ్చకోపనైః.

శస్త్రకర్మను చేసికొనుట అనువినివలనను, వాతప్రకోపమును గలిగించు ఆహారవిహారములవలనను వాతము ప్రకోపించి కర్ణరంధ్రమునందలి శిరలను చేరి తీవ్రగమనముగలదియై కర్ణవ్యాధులను గలిగించును.

కర్ణరోగాణాంనామాని

మూ. కర్ణశూలం ప్రణాదశ్చ బాధిర్యం క్ష్వేడఏవచ
కర్ణస్రావశ్చ కర్ణకణ్డూః కర్ణగూథస్తథైవచ. ౩
ప్రతినాహో జన్తుకర్ణో విద్రధి ర్ద్వివిధస్తథా
కర్ణపాకః పూతికర్ణ స్తథై వార్శ శ్చతుర్విధమ్. ౪
తథార్బుదం సప్తవిధం శోఫశ్చాపి చతుర్విధః
ఏతే కర్ణగతా రోగా అష్టావింశతిరీరితాః. ౫

తా:—కర్ణశూల, కర్ణనాదము, బాధిర్యము, కర్ణక్ష్వేడము, కర్ణస్రావము, కర్ణకండూ, కర్ణగూథము, ప్రతినాహము, జంతుకర్ణము, ద్వివిధవిద్రధులు, కర్ణపాకము, పూతికర్ణము, నాలుగువిధములగు కర్ణార్శస్సులు, ఏడువిధములగు కర్ణార్బుదములు, నాలుగువిధములగు కర్ణశోథలు అను కర్ణవ్యాధులు ఇరువదియెనిమిది అని యెరుంగవలయును.

కర్ణశూలస్యసంప్రాప్తిః

మూ. సమీరణ శ్శ్రోత్రగతోఽన్యథాచరన్సమన్తతశ్శూలమతీవకర్ణయోః
కరోతి దోషైశ్చ యథాసమావృతస్సకర్ణశూలః కథితోదురాసదః. ౬

తా:—వాతము ప్రకోపించి కర్ణరంధ్రమునందు విలోమముగసంచరించుచు పిత్తకఫములతో గూడి తత్తద్దోషానుగుణముగ శూలనుగలిగించును. ఇయ్యది కష్టసాధ్యము.

కర్ణశూలస్యాసాధ్యతా

మూ. మూర్ఛా దాహో జ్వరం కాసః 1 హృల్లాసో వమథుస్తథా
ఉపద్రవాఃకర్ణశూలే భవన్త్యేతే మరిష్యతః. ౭

తా:—కర్ణశూలయందు మూర్ఛ, తాపము, జ్వరము, దగ్గు, ఓకరింత, వమనము ఈయుపద్రవములుజనించెనేని అసాధ్యమని యెరుంగవలయును. అనగా రోగిమృతిజెందును:

## కర్ణనాదస్యలక్షణమ్

మూ. కర్ణస్రోతస్థితే వాతే శృణోతి వివిధాన్స్వరాన్
భేరీమృదఙ్గశఙ్ఖానాం కర్ణనాద స్సఉచ్యతే. ౮

తా:—వాతము ప్రకోపించి కర్ణరంధ్రములందు చేరి భేరి, మృదంగము, శంఖము మొదలగు వానిధ్వనులు వినబడినటుల ధ్వనిని కలిగించును. దీనిని కర్ణనాదమనియెదరు.

## బాధిర్యమ్

మూ. యదా శబ్దవహం వాయుః స్రోత ఆవృత్యతిష్ఠతి
శుద్ధ శ్లేష్మాన్వితో వాఽపి బాధిర్యం తేన జాయతే. ౯

తా:—కేవలవాతము గాని కఫముతో గూడిన వాతము గాని ప్రకోపించి కర్ణమునందలి శబ్దవహస్రోతస్సును ఆవరించినయెడల బాధిర్యము (చెవుడు) జనించును.

## కర్ణక్ష్వేడమ్

మూ. వాయుః పిత్తాదిభిర్యుక్తో వేణుఘోషోపమం స్వనమ్
కరోతి కర్ణయోః క్ష్వేడం కర్ణక్ష్వేడ స్సఉచ్యతే. ౧౦

తా:—వాతము ప్రకోపించి పిత్త, కఫ, రక్తములతో గూడి కర్ణమునందు వేణునాదమువంటి ధ్వనినిగలిగించును. దీనిని కర్ణక్ష్వేడమని వచించెదరు.

## కర్ణస్రావమ్

మూ. శిరోఽభిఘాతాదథవా నిమజ్జతో జలే ప్రపాకాదథవాపి విద్రధేః
స్రవేద్ధి పూయం శ్రవణోఽనిలార్దితః స కర్ణసంస్రావ ఇతి ప్రకీర్తితః. ౧౧

తా:—శిరస్సునందు దెబ్బతగులుట, నీటియందు విశేషముగా మునుగుట, విద్రధిజనించి పాకమునొందుట, ఈ కారణములవలన వాతము ప్రకోపించి చెవినుండి చీము మొదలగువానిని స్రవింపజేయును. దీనిని కర్ణస్రావమనియెదరు.

అని వచించెదరు.

కర్ణగూథమ్

మూ. పిత్తోష్మశోషిత శ్లేష్మాకురుతే కర్ణగూథకమ్. ౧౩

తా:—పిత్తోష్మముచే కర్ణమందలి శ్లేష్మము శుష్కమై కర్ణగూథమును గలిగించును.

ప్రతినాహమ్.

మూ. సకర్ణగూథో ద్రవతాంయదాగతోవిలాయితో ఘ్రాణముఖంప్రపద్యతే
తదా సకర్ణప్రతినాహసంజ్ఞితో భవేద్వికార శ్శిరసోఽర్ధభేదకృత్. ౧౪

తా:—కర్ణగూథముద్రవరూపమునుపొంది ముక్కు, నోరు వీనినిపొందినపుడు చెవులయందు ప్రతిధ్వనియు, శిరస్సుయందర్ధభాగమున పగులగొట్టినటుల బాధయుకలుగును. దీనిని కర్ణప్రతినాహమని వచించెదరు.

కృమికర్ణమ్

మూ. యదాతుమూర్ఛ న్త్యథవాఽపిజన్తవః
సృజన్త్యపత్యాన్యథవాఽపిమక్షికాః
తద్వ్యఞ్జనత్వా చ్ఛ్రవణే నిరుచ్యతే
భిషగ్భిరాద్యైః కృమికర్ణకో గదః. ౧౫

తా:—కర్ణమునందలి మాంసాదులుకుళ్లుటవలనను, ఈగలు చెవిలోజొరబడి పిల్లలజేయుటవలనైను చెవియందు కృములుజనించి నానావిధవేదనలను కలిగించును. దీని కృమికర్ణమని వచించెదరు.

పతఙ్గాదిహుకర్ణప్రవిష్టేహులక్షణమ్

మూ. పతఙ్గా శ్శతపద్యశ్చ కర్ణస్రోతః ప్రవిశ్యహి
అరతిం వ్యాకులత్వఞ్చ భృశం కుర్వన్తి వేదనామ్. ౧౬
కర్ణో నిస్తుద్యతే తస్య తథాఫరఫరాయతే
కీటే చరతి రుక్తీవ్రా నిష్పన్దే మన్దవేదనా. ౧౭

తా:—మిడత, జెఱ్ఱి మొదలగునవికర్ణరంధ్రములందు ప్రవేశించినయెడల అరతి, వ్యాకులము,

మూ. క్షతాభిఘాతప్రభవస్తువిద్రధి ర్భవేత్తథా దోషకృతోఽపరఃపునః
సరక్తపీతారుణమస్రమాస్రవేత్ప్రతోదధూమాయనదాహచోషవాన్.

తా:—చెవులయందు గాయముగలుగుట, దెబ్బలుతగులుట ఈ కారణములవలనను, వాతాది దోషములవలనను, ఆగంతుజము దోషజముఅని రెండువిధములైన విద్రధులుజనించును. ఈ కర్ణవిద్రధియందు యెఱ్ఱగను, పచ్చగను, అరుణవర్ణముగనుఉండు స్రావముస్రవించుట, పోటు, పొగవెడలినటుల ఆవిరి వచ్చుట, మంట, పీల్చినటులుండుట అనువికలుగును.

కర్ణపాకమ్

మూ. కర్ణపాకస్తుపిత్తేన కోథ విక్లేదకృద్భవేత్
కర్ణవిద్రధిపాకాద్వా జాయతే చామ్బుపూరణాత్. ౧౯

తా:—పిత్తప్రకోపమువలనగాని, విద్రధిపాకమునొందుటవలనగాని, కర్ణమువందలి నీరునిలిచి యుండుటవలనగాని కర్ణమునందుకుళ్ళి చమ్మగిలియుండినయెడల దీనిని కర్ణపాకమనివచించెదరు.

పూతికర్ణమ్

మూ. పూయంస్రవతివా పూతి సజ్ఞేయఃపూతికర్ణకః

తా:—చెవినుండి దుర్గంధమైనచీము స్రవించుచుండినయెడల 'పూతికర్ణమని యెఱుంగవలయును.

కర్ణగతానాంశోథార్బుదార్శసాంలక్షణాని

మూ. కర్ణశోథార్బుదార్శాంసి జానీయా దుక్తలక్షణైః. ౨౦

తా:—కర్ణశోథలు, కర్ణార్బుదములు, కర్ణార్శస్సులు వీనిని ఆయాప్రకరణములందుపూర్వము చెప్పడిన లక్షణములననుసరించి యుండునని యెఱుంగవలెను.

ఇచ్చట వాత, పిత్త, కఫ, రక్తములవలన జనించుటంజేసి శోథలును, అర్శస్సులును ప్రత్యేకము నాలుగువిధములనియు, వాత పిత్త కఫ రక్త మాంస మేద శిరారూపములగు కారణములవలన జనించుటంజేసి అర్బుదములు యేడు విధములనియు నెఱుంగవలయును.

చరకోక్తం కర్ణరోగచతుష్టయం వాతపిత్తకఫసన్నిపాతకృతమాహ

మూ. నాదోఽతిరుక్కర్ణమలస్యశోషస్స్రావస్తనుశ్చాశ్రవణఞ్చవాతాత్

సర్వాణిరూపాణిచ సన్నిపాతాత్రాస్రవశ్చ తత్రాధికదోషవర్ణః. ౧౩

తా:—చెవియందుధ్వని, అధికమైనపోటు, గుబిలియెండుట, పలుచనిస్రావము, చెవుడు ఈ లక్షణములుగలది వాతజ కర్ణరోగమనియు, ఎఱ్ఱనివాపు, పగులుట, మంట, పచ్చగను, దుర్గంధముగను ఉండు చీముకారుట, ఈలక్షణములుగలది పిత్తజకర్ణరోగమనియు, చెవికి విరుద్ధముగ శబ్దమువినబడుట, దురద, గట్టిగనుండువాపు, తెల్లగను జిడ్డుగను ఉండు చీముకారుట, బాధస్వల్పముగనుండుట ఈలక్షణములుగలది కఫజకర్ణరోగమనియు, పైజెప్పినవాతాదికోపలక్షణములన్నియు కలిగియుండి త్రిదోషముల లో అధికముగనుండు దోషముయొక్క వర్ణముగల స్రావమేర్పడినయెడల సన్నిపాతజ కర్ణరోగమనియు నెఱుంగవలయును.

## కర్ణపాలీరోగనిదానమ్- పరిపోటలక్షణమ్

మూ. సౌకుమార్యా చ్చిరోత్సృష్టే సహసైవాతివర్ధితే
కర్ణపాల్యాంభవేచ్ఛోథ స్సరుజఃపరిపోటవాన్
కృష్ణారుణనిభస్స్తబ్ధ స్సవాతాత్పరిపోటకః. ౧౪

తా:—చెవులు కుట్టినపిమ్మట సుకుమారముచే రంధ్రములను పెంచక చాలకాలమువిడిచిపెట్టి మరల నొకప్పుడు శీఘ్రముగ పెంచుటకు ప్రయత్నించుటవలన కర్ణపాలి (చెవితమ్మె) పగిలినొప్పితో కూడినదియు, నలుపు యెఱుపువర్ణముకలదియు, స్తబ్ధముగనుండునదియునగు వాపు జనించును. దీనిని పరిపోటమనియెదరు. ఇయ్యది వాత ప్రకోపముచే జనించును.

## ఉత్పాతమ్

మూ. గుర్వాభరణసంయోగా త్తాడనా ద్ఘర్షణాదపి
శోథఃపాల్యాంభవేచ్ఛ్యావో దాహపాకరుజాన్వితః
రక్తోవా రక్తపిత్తాభ్యా ముత్పాత స్సగదో మతః. ౧౫

తా:—బరువుగల కర్ణాభరణముసు ధరించుట, దెబ్బతగులుట, అధికముగతోముట ఈ కారణములవలన చెవితమ్మెయందు మంట, పుండగుట, నొప్పి వీనితోగూడి శ్యావవర్ణముగగాని, రక్తవర్ణముగగానిఉండు వాపుజనించును. దీనిని ఉత్పాతమనియెదరు. ఈ వ్యాధి రక్తపిత్తములవలనజనించును.

## ఉన్మన్థకమ్

మూ. కర్ణంబలాద్వర్ధయతః పాల్యాంవాయుఃప్రకుప్యతి

తా:—కర్ణపాలిని బలాత్కారముగ పెంచుటవలన వాతము ప్రకోపించి కఫముతో చేరి స్తబ్ధమును, వేదనారహితమును, దురదతో గూడినదియునగు వాపును జనింపజేయును. దీనిని ఉన్మంథమని వచించెదరు.

దుఃఖవర్ధనమ్

మూ. సంవర్ధ్యమానే దుర్విద్ధే కణ్డూదాహరుజాన్వితః
శోథో భవతి పాకశ్చ త్రిదోషో దుఃఖవర్ధనః. ౧౭

తా:—చెవి తమ్మెయందు కర్ణవేధ చేయునపుడు తప్పుకుట్టి అటులనే పెంచుటవలన దురద, మంట, నొప్పి వీనితో కూడినవాపు జనించి పుండగును. దీనిని దుఃఖవర్ధనమని యెదరు. ఇయ్యది త్రిదోషప్రకోపమువలన జనించును.

పరిలేహి

మూ. కఫాసృక్క్రిమయః క్రుద్ధాః సర్షపాభా విసర్పిణః
కుర్వన్తి పిటికాః పాల్యాం కణ్డూదాహరుజాన్వితాః. ౧౮
కఫాసృక్క్రిమిసమ్భూతః స విసర్పన్నితస్తతః
లిలిహ్యాత్ సకలాం పాలీం పరిలేహీచ స స్మృతః. ౧౯

తా:—కర్ణపాలియందు కఫరక్తముల వలన జనించిన కృములు వృద్ధినొంది దురద, మంట, నొప్పి వీనితో కూడినవియు ఆవాలవంటి ఆకారముగలవియు వ్యాపించునట్టి స్వభావముగలవియునగు బొబ్బలను జనింపజేయును. ఈవ్యాధి చెవితమ్మెకు రెండుప్రక్కలను వ్యాపించి కర్ణపాలియందలి మాంసమును నాకివటుల నిశ్శేషముగ తినివేయును. దీనిని కఫరక్తకృములచే జనించిన పరిలేహియని వచించెదరు.

కర్ణరోగాణాంచికిత్సా

కర్ణపూరణవిధిః

మూ. స్వేదయేత్కర్ణదేశన్తు కిఞ్చిన్నః పార్శ్వశాయినః
మూత్రైస్స్నేహైరసైః కోష్ణైస్తచ్ఛ్రోత్రం ప్రపూరయేత్. ౨౦
కర్ణశ్చపూరితం రక్షేచ్ఛతం పఞ్చశతానిచ
సహస్రంవాఽపిమాత్రాణాం శ్రోత్రకణ్ఠశిరోగదే. ౨౧

తా:—కర్ణరోగములయందు ... కర్ణప్రదేశమున స్వేదనముచేసి

ధరించియుండునటుల చేసి పిమ్మట వంచివేయవలయును.

మూ. స్వజానునః కరావర్తం కుర్యా చ్ఛోటికయాయుతమ్
ఏషామాత్రాభవేదేకా సర్వత్రైవవినిశ్చయః. ౩౨

తా:—తనమోకాలిచుట్టును తానువటుల వేళ్ళతో త్రిప్పి చిటిక వేయునంతకాలమునకు మాత్ర యనిపేరు. మాత్రానిర్ణయమును అన్నిటియందును ఇటులనే నిర్ణయించుకొనవలయును.

మూ. రసాద్యైః పూరణం కర్ణే భోజనాత్ప్రాక్ప్రశస్యతే
తైలాద్యైః పూరణం కర్ణే భాస్కరేఽస్తముపాగతే. ౩౩

తా:—కర్ణవ్యాధులయందు స్వరసాదులచే కర్ణపూరణము చేయవలయునేని భోజనము చేయకముందును, తైలాదులచే కర్ణపూరణము చేయవలయునేని సూర్యుడస్తమించినపిమ్మటను చేయుట హితకరముగనుండును.

కర్ణశూలచికిత్స

మూ. కర్ణశూలే కర్ణనాదే బాధిర్యే క్ష్వేడఏవచ
చతుర్ష్వపిచరోగేషు సామాన్యం భేషజం స్మృతమ్. ౩౪
శృఙ్గబేరరసం క్షౌద్రం సైన్ధవం తైలమేవచ
కదుష్ణం కర్ణయోర్ధార్య మేతత్స్యాద్వేదనాసహమ్. ౩౫
లశునార్ద్రకశిగ్రూణాం 1 వారుణ్యా మూలకస్యచ
కదల్యాస్స్వరసశ్శ్రేష్ఠః కదుష్ణః కర్ణపూరణే. ౩౬

తా:—కర్ణశూల, కర్ణనాదము, బాధిర్యము, కర్ణక్ష్వేడము అను నాలుగు వ్యాధులయందును అల్లపురసము, తేనె, తైలము వీనియందు సైంధవలవణమును చేర్చి వెచ్చచేసి కదుష్ణముగ నుండునపుడు చెవిలోపోసినయెడల కర్ణశూలాదులు నశించును.

మఱియు వెల్లుల్లిరసము, అల్లపురసము, మునగాకురసము, వెఱ్ఱిపుచ్చస్వరసము, ముల్లంగి రసము, అరటిగడ్డరసము వీనిలో ఒక్కొక్కదానిని గాని అన్నిటిని ఒకటిగ చేర్చిగాని వెచ్చజేసి కదుష్ణముగనుండునపుడు చెవిలో పోయుటవలన కర్ణశూలాదివ్యాధులు నశించును.

అర్కాఙ్కురాదియోగః

మూ. అర్కాఙ్కురానమ్లపిష్టాన్సతైలాన్లవణాన్వితాన్

సుఖోష్ణం తద్రసం కర్ణే ప్రక్షిపే చ్ఛూలశాన్తయే. ౩౭

తా:—జిల్లేడు ఇగుళ్లను, సైంధవలవణమును కాంజికముతో నూరి అందుకొంచెము నూనెను కలిపి ముద్దజేసి బొంతజెముడుబిళ్ళను బొత్తిచేసి అందు పై యౌషధమును పెట్టి దానిపై వస్త్రమృత్తికల నుచుట్టి పుటపాకము చేసి కొంచెము చల్లారినపిమ్మట జెముడుబిళ్ళలోనుండు ఔషధమునుగ్రహించి కదుష్ణముగనుండునపుడు రసమును చెవిలోపిండినయెడల కర్ణశూలము నశించును.

మూ. అర్కస్య పత్రం పరిణామపీతమాజ్యేనలిప్తం శిఖియోగతప్తమ్
ఆపీడ్యతస్యామ్బు సుఖోష్ణమేవ కర్ణే నిషిక్తం హరతేఽతిశూలమ్. ౩౮

తా:—పండుజిల్లేడుఆకులకు నేతినిరాచి నిప్పుసెగనుకాచి కదుష్ణముగనుండునటుల రసమును చెవియందుపిండినయెడల తీవ్రమైన కర్ణశూలనశించును.

## ఛాగమూత్రయోగః

మూ. తీవ్రశూలాతురే కర్ణే సరాగే క్లేదవాహిని
ఛాగమూత్రంప్రశంసన్తి కోష్ణంసైన్ధవసంయుతమ్. ౪౦

తా:—చెవియందు క్లేదము, యెరుపు, తీవ్రమైనశూల ఇవికలిగియుండినయెడల మేకమూత్రమునందు సైంధవలవణమును కలిపి కొంచెము వెచ్చజేసి కదుష్ణముగనుండునపుడు చెవిలో పోయుట హితకరము.

## శ్యోనాకతైలమ్

మూ. తైలంశ్యోనాకమూలేన మన్దేఽగ్నౌవిధినాశృతమ్
హరేదాశుత్రిదోషోత్థం కర్ణశూలం ప్రపూరణాత్. ౪౧

తా:—దుందిలపువేరును నూరి కల్కముచేసి నువ్వులనూనెలోకలిపి పరిభాషానుసారముగ మందాగ్నిచే తైలమును పక్వముచేసి కదుష్ణముగనుండునపుడు కర్ణపూరణమును చేసినయెడల త్రిదోషజన్యకర్ణశూలము నశించును.

## హింగ్వాది తైలమ్

…కర్ణశూలనశించును.

మూ. కర్ణశూలే కర్ణనాదే బాధిర్యే క్ష్వేడపవచ
పూరణం కటుతైలేన హితం వాతఘ్నమౌషధమ్. ౪౩

తా:—కర్ణశూల, కర్ణనాదము, బాధిర్యము, కర్ణక్ష్వేడము ఈవ్యాధులయందు ఆవనూనెను వెచ్చచేసి చెవిలోపోయుట, వాతహరమైన ఔషధములనోసంగుట అనునివి హితకరములుగనుండును.

## అపామార్గతైలమ్

మూ. అపామార్గక్షారజలే తత్కృతకల్కేన సాధితం తిలజమ్
అపహరతి కర్ణనాదం బాధిర్యఞ్చాపి పూరణతః. ౪౪

తా:—ఉత్తరేణును సమూలముగగ్రహించి ఎండించి కాల్చి బూడిదచేసి దానిని నాలుగురెట్లనీటిలో కలిపి ఒకరాత్రియంతయుంచి తేరినపిమ్మట ఆజలమును వడియగట్టి అందునువ్వులనూనెను ఉత్తరేణువేరును లేక అపామార్గక్షారమును కల్కముగను చేర్చి పరిభాషానుసారముగ తైలపక్వముగ కాచి కదుష్ణముగనుండునపుడు చెవిలోపోసినయెడల కర్ణనాదము, బాధిర్యము ఇవినశించును.

## బిల్వతైలమ్

మూ. గవాంమూత్రేణ బిల్వాని పిష్ట్వా తైలం విపాచయేత్
సజలఞ్చసదుగ్ధఞ్చ తద్బాధిర్యహరం పరమ్. ౪౫

తా:—మారేడు పిందెలను గోమూత్రముతో నూరి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు నువ్వులనూనె, నూనెకు నాలుగింతలు మేకపాలు, మేకపాలకు సమముగ జలము వీనివన్నిటి నొకటిగ జేర్చి తైలపక్వముగకాచి వడియకట్టి కదుష్ణముగనుండునపుడు కర్ణపూరణముచేసినయెడల బాధిర్యము నశించును.

## చత్వారితైలాని

మూ. తైలంకాఞ్జికబీజపూరకరసక్షౌద్రైస్సమూత్రైశ్శృతమ్
స్యాత్క్షౌద్రార్ద్రకశిగ్రుమూలకదలీకన్దద్రవైర్వా సమమ్
శుణ్ఠీతుమ్బురుహిఙ్గుభిశ్శృతమపిస్యాత్కర్ణశూలాపహమ్

ము, అరటిగడ్డరసము, నువ్వులనూనె వీనినిసమభాగములుగజేర్చి తైలపక్వముగ కాచిగాని, శుంఠి, తుంబురులు, ఇంగువ వీనిని కల్కముగగ్రహించి కల్కమునకు నాలుగింతలు తిలతైలమును, తైలమునకు నాలుగింతలు జలమును చేర్చి తైలపక్వముగకాచిగాని, మారేడుగుజ్జును కల్కముగగ్రహించి కల్కమునకు నాలుగింతలు తిలతైలము, తైలమునకు రెండింతలు మేకపాలు, రెండింతలు గోమూత్రము వీనినన్నిటినొకటిగ జేర్చి తైలపక్వముగకాచిగాని కర్ణపూరణముచేసినయెడల కర్ణశూల, బాధిర్యము ఇవినశించును:

## హిఙ్గ్వాదిక్షారతైలమ్

మూ. హిఙ్గ్వబ్దదారుమిసిమూలకభస్మభూర్జ
త్వక్క్షారసిన్ధు రుచకోద్భిదశిగ్రువిశ్వైః
సస్వర్జికాబిడవచాఞ్జన మాతులుఙ్గై
రమ్భారసై స్సమధుసూక్తయుతం విపక్వమ్. ౪౮

తైలంప్రసిద్ధమితి తచ్ఛ్రవణామయఘ్నం
కర్ణప్రణాదబధిరత్వహరంనరాణామ్
భూరి మస్తక శ్రవణశష్కులికాన్తరాల
శూలాపహం చరకసుశ్రుతపూజితఞ్చ. ౪౯

తా:—ఇంగువ, తుంగగడ్డలు. మానిపసుపు, సదాపాకు, ముల్లంగిదుంపలను ఆకులతోడ ఎండించి కాల్చినబూడిద, భుజపత్రిపుపట్ట, యవక్షారము, సైంధవలవణము, సౌవర్చలవణము, ఔద్భిదలవణము, మునగవేరు, శుంఠి, సర్జక్షారము, బిడాలవణము, వస, రసాంజనము, వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు తిలతైలము, తైలమునకు నాలుగింతలు మాతులుంగరసము, అరటిగడ్డరసము, మధుశుక్తము వీనినిచేర్చి తైలపక్వముగకాచి చెవియందు కదుష్ణముగపోసినయెడల కర్ణనాదము, బాధిర్యము, కణతబొమలు శిరస్సు చెవి వీనియందుగలుగుశూల, సమస్తకర్ణరోగములు ఇవి నశించును. ఈ యోగమును చరకసుశ్రుతులుకూడ ప్రశంసించిరి.

జాతుకర్ణసంహితయందు:—మాతులుంగరసము, అరటిగడ్డరసము వీనిని తైలమునకు సమముగను, మధుశుక్తమును తైలమునకు నాలుగింతలుగను గ్రహించవలయునని చెప్పబడియున్నది.

## మధుసూక్తమ్

మాసేన తజ్జాతరసం మధునూక్తం ప్రజాయతే. ౫౦

తా:—నిమ్మపండ్లరసము ఒక ప్రస్థము, తేనె నాలుగుపలములు, పిప్పళ్ళు ఒకపలము వీని నన్నిటిని ఘృతభావిత భాండమునందుచేర్చి సంధిబంధముచేసి ధాన్యరాశియందు ఒక నెల దివములుంచి పిమ్మట వడియగట్టి గ్రహించవలయును. దీనిని మధునూక్తమనియెదరు.

## దీపికాతైలమ్

మూ. మహతఃపఞ్చమూలస్య కాణ్డాన్యష్టాఙ్గులానిచ
క్షౌమేణావేష్ట్యసంసిచ్య తైలేనాదీపయేత్తతః. ౫౧
యత్తైలంచ్యవతేతేభ్య స్సుఖోష్ణంతేనపూరయేత్
జ్ఞేయం తద్దీపికాతైలం సద్యఃకర్ణరుజాపహమ్. ౫౨

తా:—మారేడు, తక్కిలి, దుండిలము, పెద్దముల్లు, పాదిరిచెట్టు, వీనియొక్క యెనిమిది అంగుళముల పొడవుగల పుల్లలకుగాని, చెంగల్వకోష్టుకుగాని, దేవదారు కొయ్యకుగాని పట్టుగుడ్డను చుట్టి నువ్వులనూనెలోముంచి వెలిగించి అందుండిపెడలు తైలమును నులివెచ్చగనుండునపుడు కర్ణపూరణము చేసినయెడల కర్ణశూల మొదలగు కర్ణవ్యాధులునశించును. దీనిని దీపికా తైలమనియెదరు.

## నిర్గుణ్డ్యాదితైలమ్

వ. గా. నిర్గుణ్డిజాతిరవిభృఙ్గరసోనరమ్భా కార్పాసశిగ్రుసురసార్ద్రకకారవేల్లైః
ఏపాంరసేతిలభవంసవిషంసుకర్ణబాధిర్యనాదకృమివేదనపూయయుక్తే.

తా:—వావిలిఆకు, జాజిఆకు, జిల్లేడుఆకు, గుంటగలగరాకు, తెల్లగడ్డలు, అరటిగడ్డ, పత్తి ఆకు,మునగఆకు, తులసి, అల్లము,కాకరాకు వీనిరసములు, నువ్వులనూనె ఇవి సమభాగములుగను, తైలమునకు నాలుగవవంతు శుద్ధిచేసిన నాభికల్కమునుగ్రహించి అన్నిటి నొకటిగచేర్చి తైలపక్వముగకాచి వడియగట్టి కదుష్ణముగకర్ణపూరణముచేసినయెడల బాధిర్యము, కర్ణనాదము, కర్ణకృములు, కర్ణశూల, చెవిలోచీము ఇవి నశించును.

## నాగరాదితైలమ్

మూ. నాగర సైన్ధవ మాగధి ముస్తా హిఙ్గు వచా లశునం తిలతైలమ్
అర్కసుపక్వపలాశరసేన కర్ణరుజం బధిరం వినిహన్తి. ౫౪

రసము [illegible] కర్ణపూరణము చేసినయెడల కర్ణశూల, చెవుడు ఇవి నశించును.

## కర్ణస్రావపూతికర్ణకృమికర్ణానాంచికిత్సా

మూ. కర్ణస్రావే పూతికర్ణే తథైవ కృమికర్ణకే
సామాన్యంకర్మకుర్వీత యోగాన్వైశేషికానపి. ౫౫

తా:—కర్ణస్రావము, పూతికర్ణము, కృమికర్ణము ఈ మూడు వ్యాధులయందు చికిత్స సమానముగనుండినను చెప్పబోవు కొన్ని విశేషయోగములనుకూడ ప్రయోగించవలయును.

మూ. స్వర్జికాచూర్ణసంయుక్తం బీజపూరరసం క్షిపేత్
కర్ణస్రావరుజాదాహా స్తేన నశ్య న్త్యసంశయమ్. ౫౬

తా:—సర్జక్షారచూర్ణమును మాదీఫలరసమునందువైచి చెవిలో పోసినయెడల కర్ణస్రావము, కర్ణశూల, చెవిలోమంట ఇవి నిస్సంశయముగ నశించును.

## సముద్రఫేనచూర్ణయోగః

మూ. సముద్రఫేనచూర్ణన్తు న్యస్తం శ్రవణసంశ్రయే
పూయస్రావంప్రణంసాన్ద్రం హన్తిధ్వాన్తమివాంశుమాన్. ౫౭

తా:—సముద్రపు నురుగుచూర్ణము చెవిలోవైచినయెడల నవ్యాని చెవిలోచీముకారుట, చెవిలోపురుపు వీనిని సూర్యుడు చీకటిని పోగొట్టినటుల పోగొట్టును. సముద్రపు నురుగు చూర్ణమును చెవిలోవైచి నిమ్మపండ్లరసమును కొన్ని బిందువులను వేయుట సంప్రదాయము.

## సర్జత్వగాదియోగః

మూ. సర్జత్వక్చూర్ణసంయుక్తః కార్పాసీఫలజోరసః
మధుసమ్మిశ్రితస్సాధుః కర్ణస్రావేప్రశస్యతే. ౫౮

తా:—సర్జ (గుగ్గులు) వృక్షముయొక్క పట్టనుచూర్ణించి ఆ చూర్ణమునందుపత్తికాయరసమును తేనెను చేర్చికొంచెము వెచ్చచేసి చెవియందు దూదితో పిండినయెడల కర్ణస్రావమునశించును.

## జమ్బ్వాదితైలమ్

మూ. జమ్బ్వామ్రపత్రంతరుణం సమాంశంకపిత్థకార్పాసఫలఞ్చసార్ద్రమ్

పండు వీనిని సమభాగములుగ గ్రహించి దంచి కల్కముచేసి, అందు వేపనూనెను, కానుగనూనెను, ఆవనూనెను కలిపి పరిభాషానుసారముగ పక్వముచేసి పాకానంతరము తేనెను చేర్చి కదుష్ణముగ నుండునపుడు కర్ణపూరణముచేసినయెడల కర్ణస్రావము నశించును.

## ఆమ్రాద్యం తైలమ్ (వృన్దాత్)

మూ. ఆమ్రజమ్బూప్రవాలాని మధుకస్య వటస్యచ
ఏభిస్తుసాధితం తైలం పూతికర్ణగదంహరేత్
జాతిపత్రరసే తైలం విపక్వం పూతికర్ణజిత్. ౬౦

తా:—మామిడిచిగుళ్ళు, నేరేడుచిగుళ్ళు, ఇప్పచిగుళ్ళు, మఱ్ఱిచిగుళ్ళు, వీనికల్కమునందు తిలతైలమును చేర్చి పరిభాషానుసారముగ పక్వముచేసి కర్ణపూరణముచేసినయెడల పూతికర్ణము నశించును. మఱియు జాజిఆకురసమునందు తిలతైలమును చేర్చి పరిభాషానుసారముగ పక్వముచేసి కర్ణపూరణము చేసినను పూతికర్ణము నశించును.

## కర్ణప్రక్షాళనే కషాయాః

మూ. కర్ణప్రక్షాలనే శస్తం కవోష్ణం సురభీజలమ్
పథ్యామలకమఞ్జిష్ఠా లోధ్రతిన్దుకవాశ్చవా. ౬౧
రాజవృక్షాదితోయేన సురసాదిజలేనవా
కర్ణప్రక్షాలనంకుర్యా చ్చూర్ణైరేతైస్తుపూరణమ్. ౬౨

తా:—నులివెచ్చని గోమూత్రముచే కర్ణప్రక్షాళనముచేసినను, కరకవలుపు, ఉసిరికవరుగు, మంజిష్ఠ, లొద్దుగపట్ట, మష్టిచెక్క వీనికషాయముకాచి కర్ణప్రక్షాళనముచేసినను పూతికర్ణము నశించును.

ఆరగ్వధాదిగణద్రవ్యములనుగాని సురసాదిగణద్రవ్యములనుగాని కషాయముకాచి కర్ణప్రక్షాళనముచేసి పై ద్రవ్యములయొక్క చూర్ణము చెవిలో వైచినయెడల పూతికర్ణము, కర్ణస్రావము ఇవి నశించును.

## రసాఞ్జనాదియోగః

మూ. ఘృష్టం రసాఞ్జనం నార్యాః క్షీరేణ క్షౌద్రసంయుతమ్
ప్రశస్యతే చిరోత్థేపి సాస్రావే పూతికర్ణకే. ౬౩

# కుష్ఠాదితైలమ్

మూ. కుష్ఠం హింగు వచా దారు శతాహ్వా విశ్వసైన్ధవైః
పూతికర్ణాపహం తైలం బస్తమూత్రేణ సాధితమ్. ౯౪

తా:—చెంగల్వకోష్టు, ఇంగువ, దేవదారు, సదాపాకు, శుంఠి, సైంధవలవణము వీనిని కల్కముగచేసి అందు నువ్వులనూనెను, గోమూత్రమును పరిభాషానుసారముగ చేర్చి తైలపక్వముగకాచి చెవిలోపోసినయెడల పూతికర్ణము నశించును.

## కృమికర్ణచికిత్సా

మూ. కృమికర్ణవినాశాయ కృమిఘ్నీం కారయేత్ క్రియామ్
వార్తాకధూమశ్చ హిత స్సార్షప స్నేహ ఏవచ. ౯౫

తా:—కృమికర్ణరోగమునందు కృమిహరములైన చికిత్సలను చేయువలయును. మఱియు వండి వంకాయలలోనిగింజలను నిప్పుమీదవైచి ఆ పొగను చెవిలోకిపోవునటులచేసి పిమ్మట ఆవనూనెను చెవిలో వేయవలయును,

మూ. పూరితం హరితాలేన గవ్యమూత్రయుతేనచ
ధూపేన కర్ణదౌర్గన్ధ్యే గుగ్గులుః శ్రేష్ఠ ఉచ్యతే. ౯౬

తా:— శుద్ధిచేసిన తాళకచూర్ణమును గోమూత్రమునందు కలిపి కర్ణపూరణము చేసినయెడల కృమికర్ణము నశించును. మఱియు గుగ్గులుచూర్ణమును పొగవైచినను కర్ణదౌర్గంధ్యము నశించును.

## కృమికర్ణేయోగచతుష్టయమ్

మూ. సూర్యావర్తకస్వరసం రసం వా సిన్దువారజమ్
లాఙ్గలీమూలతోయం వా త్ర్యూషణం వాఽపి చూర్ణితమ్. ౯౭
ఏతే యోగాస్తు చత్వారః పూరణాత్ కృమికర్ణకే
కృమీన్ నిర్మూలయన్త్యాశు శతపద్యాదికాన్. ౯౮

తా:—పొద్దుపొడుపుచెట్టుఆకు స్వరసమును గాని, వావిలిఆకు స్వరసమును గాని, నాగేటిపూవ గడ్డస్వరసమును గాని, త్రికటుచూర్ణమును గాని, చెవిలోవైచినయెడల కర్ణమువందలి కృములు, చెవిలోజొర బడిన జెఱ్ఱి, జలగలు మొదలగు పురుగులును నశించును.

బృందమాధవమునందు: “సూర్యావర్తకస్వరసం సిన్దువారరసం తథా। లాంగలీమూలక

## గోమక్షికాయాంయోగః

మూ॥ దన్తేనచర్వయేన్మూలం నన్ద్యావర్తపలాశయోః
తల్లాలాపూరితే కర్ణే ధ్రువం గోమక్షికాం జయేత్. ౧౯

తా:—నందివర్ధనముచెట్టు వేరును గాని, మోదుగచెట్టు వేరును గాని దంతములచే నమలి ఆరసమును చెవిలో నుమిసినయెడల చెవిలోజొరబడిన జోరీగలు నశించును.

## కృమికర్ణేయోగః

మూ. హాలిరవిభక్తిర్వ్యోషా నేకీకృత్య పరికల్పయేద్బద్ధ్వా
వసనాన్తరే రసేన శ్రవణే పరిపూరయేన్మ్యక్త్వా. ౨౦
కర్ణజలౌకా నియతం కృమికీటపిపీలికాస్తథాఽన్యేపి
నిపతన్తి నిరవశేషాః కారణ్డాశ్చాపిమృణ్డాశ్చ. ౨౧

తా:—నాగేటిపణతగడ్డ, పొద్దుపొడుపుచెట్టు వేరు, శుంఠి, పిప్పిళ్ళు, మిరియాలు వీనినన్నిటి నొకటిగనూరి ముద్దచేసి గుడ్డలోపెట్టి చెవిలోపిండినయెడల చెవిలో జొరబడిన జలగలు, పురుగులు, చీమలు, తలయండలి కారండకృములు ఇవి నశించును

## కర్ణకణ్డూచికిత్సా

మూ. స్నేహస్వేదోఽథవమనం ధూమంమూర్ధ్నివిరేచనమ్
విధిశ్చకఫహాసర్వః కర్ణే కణ్డూమతీష్యతే. ౨౨

తా:—కర్ణకండూరోగమునందు తైలప్రయోగము, స్వేదము చేయుట, వమనము, ధూమపానము, నస్యము, కఫహరములగు ఇతర చికిత్సలు వీనిని చేయవలయును.

## కర్ణగూథచికిత్సా

మూ. ప్రక్లిద్యథీమాంస్తైలేన ప్రవిలాప్యచ శోధనమ్
కర్ణగూథన్తుమతిమా న్విషగ్గృహ్ణీచ్ఛలాకయా. ౨౩

మూ: అథకర్ణప్రతీనాహే స్నేహస్వేదౌ ప్రయోజయేత్
తతో విరిక్తశిరసః క్రియాం ప్రోక్తాం సమాచరేత్. ౨౪

తా:—కర్ణప్రతీనాహమునందు మొదట తైలాదులనువైచి స్వేదమును, నస్యకర్మము జేసి పిమ్మట దోషానుగుణములగు చికిత్సలను జేయవలయును.

కర్ణవిద్రధికర్ణపాకయోశ్చికిత్సా

మూ. విద్రధౌ వాప్రకుర్వన్తి విద్రధ్యుక్తం చికిత్సితమ్
కర్ణపాకస్య భైషజ్యం కుర్యాత్ క్షతవిసర్పవత్. ౨౫

తా:—కర్ణవిద్రధియందు విద్రధిచికిత్సలును, కర్ణపాకమునందు క్షతవిసర్పచికిత్సలును చేయవలయును.

కర్ణశోథకర్ణార్శకకర్ణార్బుదానాంచికిత్సా

మూ. చికిత్సా కర్ణశోథానాం తథా కర్ణార్శసామపి
కర్ణార్బుదానాం కుర్వీత శోథార్శోర్బుదవద్భిషక్. ౨౬

తా:—కర్ణశోథయందు శోథహరములగు చికిత్సలును, కర్ణార్శస్సునందు అర్శోహర చికిత్సలును, కర్ణార్బుదమునందు అర్బుదహర చికిత్సలును చేయవలయును.

రాస్నాద్యోగుగ్గులుః

మూ. రాస్నామృతైరణ్డసురాహ్వవిశ్వంతుల్యం పురేణోపవిమృశ్యఖాదేత్
వాతామయీ కర్ణశిరోగదీచ నాడీవ్రణీచాపి భగన్దరీచ. ౨౭

తా:—రాస్న, తిప్పతీగ, ఆముదపువేరు, దేవదారు, శుంఠి వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణమునకు సమముగ శుద్ధగుగ్గులును చేర్చి ఘృతముతో మర్దించి గుటికలు చేసి సేవించిన యెడల వాతవ్యాధులు, కర్ణరోగము, శిరోరోగము, నాడీవ్రణము, భగందరము ఇవి నశించును.

శమ్బూకతైలమ్

మూ. శమ్బూకస్వరసమూత్రేణ కటుతైలం విపాచయేత్

ఆవనూనెను నాలుగింతలు జలమును చేర్చి తైలపక్వముగ కాచి కర్ణపూరణము చేసినయెడల కర్ణనాడి అను వ్యాధి నశించును.

గన్ధకతైలమ్

మూ. చూర్ణేన గన్ధకశిలారజనీభవేన ముష్ట్యంశకేన కటుతైలపలాష్టకస్తు
ధత్తూరపత్రరసతుల్యమిదంవిపక్వం నాడీంజయేచ్చిరభవామపికర్ణజాతామ్.

తా:—శుద్ధగంధకము పసుపు వీనిని ప్రత్యేకము అరపలము చొప్పున గ్రహించి అందు ఎనిమిది పలముల ఆవనూనెను, ఎనిమిదిపలముల ఉమ్మెత్తాకురసమును పోసి తైలపక్వముగకాచి కర్ణపూరణము చేసినయెడల కర్ణనాడియను రోగము నశించును. కర్ణనాడియను వ్యాధి నిదానమునందు ప్రత్యేకముగ చెప్పబడకపోయినను దానికి చికిత్సలు బృందమాధవమునందు చెప్పబడినవిధముగ చికిత్సాసౌకర్యముకొరకు వివరింపబడినవి.

కర్ణపాలీవికారాణాంచికిత్సా

మూ. పాలీసంశోషణేకుర్యాద్వాతకర్ణరుజఃక్రియామ్
స్వేదయేద్యత్నతస్తాంతు స్విన్నాం సంవర్ధయేత్తిలైః. ౮౦

తా:—కర్ణపాళి (చెవితమ్మె) శుష్కించి చిన్నదిగ నుండినయెడల వాతజ కర్ణశూల చికిత్సలను చేయవలయును. నువ్వుల కల్కముచే యుక్తిగ స్వేదము చేసినయెడల కర్ణపాళి వృద్ధియగును.

మూ. మాహిషనవనీతయుతం సప్తాహం ధాన్యరాశిపర్యుషితమ్
నవముసలికన్దచూర్ణం వృద్ధికరం కర్ణపాలీనామ్. ౮౧

తా:—క్రొత్తనియగు నేలతాటిగడ్డలను చూర్ణముచేసి బఱ్ఱెవెన్నలో కలిపి యేడుదినములు ధాన్యరాశిలోనుంచి కర్ణపాలికి పూసినయెడల చెవితమ్మెలు పెద్దవిగ పెరుగును,

శతావరీతైలమ్

మూ. శతావరీ వాజిగన్ధా పయస్యైరణ్డబీజకైః
తైలం విపక్వం సక్షీరం పాలీం సంవర్ధయేత్సుఖమ్. ౮౨

తా:—పిల్లిగడలు, పెన్నేరుగడ్డలు, పాలగుమ్మడు, ఆముదపుగింజలోని పప్పు వీనిని కల్క—

మూ. శీతైర్విశ్లేషం ... ఉత్పాతం సముపాచరేత్

తా:—ఉత్పాతమను కర్ణపాళి వ్యాధియందు శీతవీర్యములగు ద్రవ్యములను నూరి లేపము చేయుట, జలగల నంటించి రక్తమునీయుట అను చికిత్సలను చేయవలయును.

## ఉన్మన్థేజీవనీయంతైలమ్

మూ. జీవన్త్యాచాశ్వగన్ధార్క బాకుచీబీజసైన్ధవైః
హాలినీసురసా భ్యాశ్చ గోధాకఙ్కవసాన్వితమ్
తైలం విపక్వమభ్యఙ్గా దున్మన్థంనాశయేద్ధ్రువమ్. ౮౪

తా:—మనుబాల, పెన్నేరుగడ్డలు, జిల్లేడు వేరు, బావంచాలు, సైంధవలవణము, నాగేటిపణత గడ్డ, తులసియాకు, ఉడుము రాబందుపక్షి ఈరెంటియొక్క కొవ్వు వీనినన్నింటిని సమభాగములుగ గ్రహించి కల్కముజేసి కల్కమునకు నాలుగింతలు నువ్వులనూనెను, నూనెకు నాలుగింతలు జలమునుచేర్చి తైల పక్వముగకాచి ఆ తైలమును చెవితమ్మెపై పూసినయెడల ఉన్మంథమను కర్ణపాళి వ్యాధినశించును.

## దుఃఖవర్ధనకచికిత్సా.

మూ. దుఃఖవర్ధనకంసిక్త్వా జమ్బ్వామ్రాశ్వత్థపత్రజైః
క్వాథై స్తైలేన సుస్నిగ్ధం తచ్చూర్ణైశ్చావధూలయేత్. ౮౫

తా:—దుఃఖవర్ధనకమను కర్ణపాళి వ్యాధియందు మొదట వ్రణహరమైన తైలమునుపూసి నేరేడు ఆకులు, మామిడిఆకులు, రావియాకులు వీనికషాయముతో కడిగి నేరేడు, మామిడి, రావి వీనియాకుల మృదుచూర్ణమును పైన చల్లవలయును.

## పరిలేహిచికిత్సా

మూ. బహుశోగోమయేనస్తం స్వేదితంపరిలేహినమ్
ఘనసారైః సమాలిమ్పే దజామూత్రేణ కల్కితైః. ౮౬

తా:—పరిలేహినమను వ్యాధియందు ఆవుపేడతో చేయబడిన పిడకలను కాల్చి నీటితోతడిపి గుడ్డలోపెట్టి కాపడముచేసి కర్పూరమును మేకమూత్రముతో నూరి లేపముచేయవలయును.

## కర్ణరోగేపథ్యాపథ్యమ్

మూ. ...

పటోలం శిగ్రు వార్తాకం సునిషణ్ణం కఠిల్లకమ్. ౫౮

రసాయనానిసర్వాణి బ్రహ్మచర్యమభాషణమ్

ఉపయుక్తం యథాదోష మిదం కర్ణామయే హితమ్. ౫౯

తా:—స్వేదము, విరేచనము, వమనము, నస్యము, ధూమపానము, శిరావ్యధనము, గోధుములు, శాలిధాన్యము, పెసలు, యవలు, పురాణఘృతము, లావుకపిట్ట, నెమలి, జింక, తీతువు, అడవికోడి, పొట్లకాయ, మునగకాయలు, వంకాయలు, చెంచలికూర, కాకరకాయలు, సమస్తరసాయనౌషధములు, బ్రహ్మచర్యము, మాటలాడకుండుట ఇవియన్నియు కర్ణరోగములందు హితకరములుగనుండును. కాబట్టి దోషానుగుణముగ నుపయోగించవలెను.

మూ. దన్తకాష్ఠం శిరస్స్నానం వ్యాయామం శ్లేష్మలం గురు

కణ్డూయనం తుషారఞ్చ కర్ణరోగీపరిత్యజేత్. ౬౦

తా:—పుల్లలతో దంతధావనముచేసికొనుట, శిరస్స్నానము, దేహపరిశ్రమ, కఫవర్ధకములును గురుత్వముచేయునవియునగుపదార్థములను సేవించుట, పుల్లలుమొదలగువానితో చెవియందుగోకుకొనుట, మంచులోనుండుట వీనిని కర్ణరోగులు వర్జించవలయును.

---

# నాసారోగాధికారః.

మూ. అవశ్యాయానిలరజో భాష్యాతిస్వప్నజాగరైః

నీచాత్యుచ్చోపధానేన పీతేనాన్యేనవారిణా. ౧

అత్యమ్బుపానరమణైః ఛర్దిభాష్పగ్రహాదిభిః

క్రుద్ధా వాతోల్బణా దోషా నాసాయాం స్త్యానతాంగతాః. ౨

తా:—మంచులోనుండుట, ఎక్కువగాలిగల ప్రదేశమునయుండుట, దుమ్మునుపీల్చుట, అధికముగమాటలాడుట, అతినిద్ర, రాత్రులయందు మేల్కొనియుండుట, ఎక్కువగగాని, తక్కువగగాని ఉండు దిండుపై శిరస్సునుంచిపరుండుట, దుష్టజలపానము, నీటిని అధికముగత్రాగుట, అతిసంభోగము

## నాసారోగాణాంనామాని

మూ. ఆదావపీనసః ప్రోక్తః పూతినాసస్తతఃపరమ్
నాసాపాకోఽథ గణితః పూయశోణితమేవచ. ౩
క్షవథుర్భ్రంశథుర్దీప్తిః ప్రతినాహఃపరిస్రవః
నాసాశోషఃప్రతిశ్యాయాఃపఞ్చ సప్తార్బుదానిచ. ౪
చత్వార్యర్శాంసి చత్వార శ్శోథాశ్చత్వారి తానిచ
రక్తపిత్తాని నాసాయాం చతుస్త్రింశద్గదాస్స్మృతాః. ౫

తా:—పీనస, పూతినాసము, నాసాపాకము, పూయశోణితము, క్షవథు, భ్రంశథు, దీప్తము, ప్రతినాహము, పరిస్రావము, నాసాశోషము, అయిదువిధములగు ప్రతిశ్యాయములు, ఏడువిధములగు అర్బుదములు, నాలుగువిధములగు నాసార్శస్సులు, నాలుగువిధములగు శోథము, నాలువిధములగు రక్తపిత్తములు అని నాసా రోగములు ముప్పదినాలుగు విధములుగ చెప్పబడినవి.

## పీనసస్యలక్షణమాహ

మూ. ఆనహ్యతే శుష్యతి యస్యనాసా ప్రక్లేదమాయాతిచ ధూప్యతేచ
నవేత్తి యోగన్ధరసాంశ్చజన్తుర్జుష్టంవ్యవస్యేత్తతం పీనసేన
తంచానిలశ్లేష్మభవం వికారం బ్రూయాత్ప్రతిశ్యాయ సమానలిఙ్గమ్. ౬

తా:—వాతముచే కఫము శుష్కించి శ్వాసము వెడలక బంధింపబడుట, నాసారంధ్రములు చెమ్మగిలియుండుట, నాసారంధ్రములనుండి పొగ వెడలినటుల ఆవిరివచ్చుట, ముక్కునకు వాసనగాని నాలుకకు రుచిగాని తెలియకుండుట, ప్రతిశ్యాయముతో సమానమైన లక్షణములుగలిగియుండుట ఈ లక్షణములుగలది పీనసవ్యాధియని యెరుంగవలయును. ఇయ్యది వాతకఫములచే జనించును.

## పూతినాసమాహ

మూ. దోషైర్విదగ్ధైర్గలతాలుమూలాత్సన్దూషితోయస్యసమీరణస్తు
నిరేతిపూతిర్ముఖనాసికాభ్యాం తంపూతినాసం ప్రవదన్తిరోగమ్. ౭

తా:—ఉష్ణముచే విదగ్ధము (పక్వము) లైన పిత్తరక్తకఫములవలన కంఠము దవుడలు వీనియందలి వాతము దుష్టమై దుర్గంధయుక్తమై నాసికనుండియు నోటినుండియు వెడలుచుండును. దీనిని పూతినాసమనియెదరు.

మూ. ఘ్రాణాశ్రితం పిత్తమరూంషికుర్యాద్యస్మిన్వికారే బలవాంశ్చపాకః
తంనాసికాపాక ఇతివ్యవస్యేద్విక్లేదకోథా వథవాఽపియత్ర. ౯

తా:—పిత్తము ప్రకోపించి నాసారంధ్రముల నాశ్రయించి కురుపులను కల్గించును. అందుచే నాసికయందు అధికముగ పుండగుట, నాసికయందు కుళ్ళినటుల దుర్గంధయుక్తమై చమ్మగిలియుండుట అనులక్షణములు కలుగును. దీనిని నాసాపాకమనియెదరు.

పూయరక్తమాహ

మూ. దోషైర్విదగ్ధై రథవాఽపిజన్తోర్లలాటదేశేఽభిహతస్య తైస్తైః
నాసాస్రవేత్పూయమసృగ్విమిశ్రంతంపూయరక్తం ప్రవదన్తిరోగమ్.

తా:—నాసికయందు పిత్తరక్తములు విదగ్ధములగుటవలనను ఫాలభాగమున దెబ్బతగులుట మొదలగు కారణములవలనను వాతాదిదోషములు ప్రకోపమునొంది నాసికనుండి రక్తముతో కలసిన చీమును స్రవించునటుల చేయును. దీనిని పూయశోణితమనియెదరు.

దోషజక్షవథుమాహ

మూ. ఘ్రాణాశ్రితే మర్మణిసమ్ప్రదుష్టోయస్యానిలో నాసికయానిరేతి
కఫానుయాతో బహుశోఽథశబ్దస్తంరోగమాహుఃక్షవథుంవిధిజ్ఞాః. ౧౦

తా:—నాసికామూలమునందుండు శృంగాటకమర్మయందలి వాతము దుష్టమై కఫముతో గూడి మిక్కిలి అధికమైనశబ్దముతో తుమ్మను నాసాద్వారమునుండి బైలు వెడలించును. దీనిని దోషజక్షవథు అని వచించెదరు.

ఆగన్తుజక్షవథుమాహ

మూ. తీక్ష్ణోపయోగా దతిజిఘ్రతోవాభావాన్కటూనర్కనిరీక్షణాద్వా
సూత్రాదిభిర్వా తరుణాస్థిమర్మణ్యుద్ఘాటితేఽన్యఃక్షవథుర్నిరేతి. ౧౧

తా:—తీక్ష్ణపదార్థములను భుజించుట. కారుగలవస్తువుల గంధమును అఘ్రాణించుట, సూర్య

భ్రంశథుమాహ

మూ. ప్రభ్రశ్యతే నాసికయాహి యస్యసాన్ద్రోవిదగ్ధో లవణఃకఫస్తు
ప్రాక్సఞ్చితోమూర్ధని పిత్తతప్తస్తంభ్రంశథుం రోగముదాహరన్తి. ౧౨

తా:—తొలుత శిరస్సునందు కఫము వృద్ధినొంది చిక్కబడి పిత్తముచే తపింపబడి లవణరూపమునొంది నాసాద్వారమునుండి బయలువెడలుచుండును. దీనిని భ్రంశథువని వచించెదరు.

దీప్తమాహ

మూ. ఘ్రాణేభృశం దాహసమన్వితేతువినిస్సరేద్ధూమఇవేహవాయుః
నాసాప్రదీప్తేవచ యస్యజన్తోర్వ్యాధిం తు తం దీప్తముదాహరన్తి. ౧౩

తా:—నాసికయందధికమైన మంటగలిగి నిట్టూర్పుగాలి పొగవలె వెడలుచు నాసికమండుచున్నటులనుండెనేని దానిని దీప్తమని వచించెదరు.

ప్రతీనాహమాహ

మూ. ఉచ్ఛ్వాసమార్గన్తు కఫస్సవాతోరున్ధ్యాత్ప్రతీనాహముదాహరేత్తమ్.

తా:—కఫము వాతముతోగూడి ఉచ్ఛ్వాసమార్గమును అడ్డగించును. దీనిని ప్రతీనాహమని వచించెదరు.

స్రావమాహ

మూ. ఘ్రాణాద్ఘనః పీతసితస్తనుర్వా దోషస్స్రవేత్స్రావ ముదాహరేత్తమ్. ౧౪

తా:—నాసాద్వారమునుండి పచ్చగను, తెల్లగనునుండు కఫము చిక్కగగాని పలుచగగాని బయలువెడలుచుండిన యెడల పరిస్రావమని వచించెదరు.

నాసాశోషమాహ

మూ. ఘ్రాణాశ్రితేశ్లేష్మణి మారుతేన పిత్తేనగాఢం పరిశోషితేచ
కృచ్ఛ్రాచ్ఛ్వసేదూర్ధ్వ మధశ్చజన్తుర్యస్మిన్సనాసాపరిశోషఉక్తః.

ఏకంసద్యోజనకం తద్బలవత్త్వేన చయం నాపేక్షతే యతఉక్తమ్:—

న కేవలంచయం ప్రాప్యదోషాః కుప్యన్తి దేహినామ్
అన్యదాఽపిహికుప్యన్తి హేతుబాహుల్యతోన్నృణామ్

చయాదిక్రమదోషజనకమపరమ్-తథాచ.

సఞ్చయస్సఞ్చయాత్ప్రకోపశ్చ ప్రకోపాత్ప్రసరః
ప్రసరాత్స్థానసంశ్రయస్తతోవ్యక్తిస్తతోభేదఇతి. ౧౭

తా:—ప్రతిశ్యాయమునకు నిదానము రెండువిధములు, చయాదిక్రమము ననుసరించకనే వాతాదిదోషములను ప్రకోపింపజేసి ప్రతిశ్యాయమును కలిగించునది సద్యోజనక నిదానమనియు, చయాదిక్రమముననుసరించి దోషప్రకోపమునుగలిగించి జనింపజేయునది దోషజప్రతిశ్యాయ నిదానమనియు నెరుంగవలయును. దోషప్రకోపము చయమునొందిన దోషమువలననేగాక దోషప్రకోపమునకు తగిన హేతుబాహుల్యమువలనను కలుగుచుండును. మొదట దోషసంచయము, సంచయమువలన దోషప్రకోపము, ప్రకోపమువలన దోషప్రసరము, ప్రసరమువలన స్థానాంతరగమనము, స్థానాంతరగమనమువలన వ్యాధియు, పిమ్మట వ్యాధిభేదములు ఇటుల నివియన్నియు నొకదానికొకటి కారణములుగనుండును.

ప్రతిశ్యాయస్యసమ్ప్రాప్తిమాహ

మూ. సన్ధారణాజీర్ణ రజోతిభాష్యక్రోధర్తువైషమ్య శిరోభితాపైః
ప్రజాగరాత్స్వప్న నవామ్బుశీతావశ్యాయకైర్మైథునబాష్పధూమైః
సంస్త్యానదోషే శిరసిప్రవృద్ధోవాయుఃప్రతిశ్యాయ ముదీరయేత్తు. ౧౮

తా:—మలమూత్రాది వేగధారణము, అజీర్ణము, దుమ్మునుపీల్చుట, అధికముగమాటలాడుట, మిక్కిలికోపమునొందుట, ఋతుధర్మములు విరుద్ధములగుట, పొగమొదలగువానినిపీల్చుటచే శిరస్సునందు తాపముకలుగుట, రాత్రులయందు మేల్కొనుట, పగలునిద్రించుట, క్రొత్తనీటిం త్రాగుట, చల్లనినీరు మొదలగువానిని సేవించుట, మంచులోనుండుట, అతిసంభోగము, కన్నీటినివిడుచుట దుఃఖించుటఈకారణములవలన వాతముప్రకోపించి శిరస్సునందుఘనీభవించిన కఫముతోకూడి ప్రతిశ్యాయమును కలిగించును.

ప్రతిశ్యాయస్యసమ్ప్రాప్తిమాహ

పిమ్మట స్వకారణములచే ప్రకోపించి ప్రతిశ్యాయమను వ్యాధిని కలిగించును.

## ప్రతిశ్యాయ పూర్వరూపమాహ

మూ. క్షవప్రవృత్తిశ్శిరసోఽభిపూర్ణతాస్తమ్భోఽఙ్గమర్దః పరిహృష్టరోమతా
ఉపద్రవాశ్చాప్యపరేపృథగ్విధానృణాంప్రతిశ్యాయపురస్సరాస్స్మృతాః

తా:—తుమ్ములువచ్చుట, శిరస్సునిండినటులుండుట; శరీరముస్తంభించుట, ఒడలునొప్పులు, గగుర్పాటు, నాసికయందుమంట మొదలగు ఉపద్రవములు జనించుట ఇవియన్నియు ప్రతిశ్యాయమునకు పూర్వరూపములని యెరుంగవలయును.

## వాతికప్రతిశ్యాయ లక్షణమ్

మూ. ఆనద్ధా పిహితా నాసా తనుస్రావప్రసేకినీ
గలతాల్వోష్ఠశోషశ్చ నిస్తోదశ్శఙ్ఖయోస్తథా
క్షవప్రవృత్తిరత్యర్థం వక్త్రవైరస్యమేవచ
భవేత్స్వరోపఘాతశ్చ ప్రతిశ్యాయేఽనిలాత్మకే. ౨౧

తా:—వాతజప్రతిశ్యాయమునందు నాసారంధ్రములు బిగిసికొని మూయబడినట్లుండుట, పలుచనిశ్లేష్మము స్రవించుట, కంఠము దౌడలు పెదవులు యెండియుండుట, కణతలయందు పోటుగలుగుట, తుమ్ములధికముగ వెడలుట, నోరువిరసముగనుండుట, గొంతురాపు ఈ లక్షణములుకలుగును.

## పైత్తికప్రతిశ్యాయమ్

మూ. ఉష్ణస్సపీతకస్స్రావో ఘ్రాణాత్స్రవతిపైత్తికే
కృశోఽతిపాణ్డుస్సన్తప్తో భవేదుష్ణాభిపీడితః
నాసయాతుసధూమాగ్నిం వమతీవ సమానవః. ౨౨

తా:—పిత్తముచేజనించిన ప్రతిశ్యాయమునందు వెచ్చగను పచ్చగనునుండు కఫము ముక్కునుండి వెడలుట, శరీరముకృశించుట, పాండువర్ణముకలిగియుండుట, ఉష్ణముచే తపింపబడుట, ముక్కునుండిపొగతోగూడిన అగ్నివలె వెచ్చని ఆవిరివెడలుచుండుట ఈ లక్షణములుకలుగును.

## శ్లైష్మికప్రతిశ్యాయమ్

మూ. ఘ్రాణాత్కఫకృతశ్శ్వేతః కఫశ్శీత స్స్రవేద్బహుః

కఫము అధికముగ నడచుట, శరీరము తెల్లబారియుండుట, నేత్రములు ఉబ్బినటులుండుట, శిరస్సు బరువుగనుండుట, కంఠము, దౌడలు, పెదవులు, శిరస్సు వీనియందు నిక్కాటమైన దురదగలుగుట అను లక్షణములుకలుగును.

## సాన్నిపాతికప్రతిశ్యాయమ్

మూ. భూత్వాభూత్వాప్రతిశ్యాయో యోఽకస్మాత్సన్నివర్తతే
సమ్పక్వోవాఽప్యపక్వోవా స సర్వప్రభవఃస్మృతః. ౨౩

తా:—ప్రతిశ్యాయము పలుమారుజనించుచు పక్వమునొందిగాని పక్వమునొందకగాని చికిత్స చేసినను చేయకుండినను తనంతటతానే నివర్తించుచు మరల జనించుచుండినయెడల సాన్నిపాతిక ప్రతిశ్యాయమని యెరుంగవలయును.

## దుష్టప్రతిశ్యాయలిఙ్గమ్

మూ. ప్రక్లిద్యతేముహుర్నాసా పునశ్చపరిశుష్యతి
పునరానహ్యతేఽవాపి పునర్విప్రియతే తథా. ౨౪
నిశ్శ్వాసో వాతి దుర్గన్ధో నరో గన్ధాన్నవేత్తిచ
ఏవందుష్టప్రతిశ్యాయం జానీయాత్కృచ్ఛ్రసాధనమ్. ౨౫

తా:—నాసికారంధ్రములొకప్పుడు చమ్మగిలియు ఒకప్పుడుఎండినటులను ఒకప్పుడు బిగిసికొనినటులను ఒకప్పుడు కఫములేకపోవుటచే బాగుగ తెఱువబడినటులను ఉండుట, నిశ్వాసము దుర్గంధముగ వెడలుట, నాసారంధ్రములకు వాసన తెలియకుండుట అనులక్షణములుగలది దుష్టప్రతిశ్యాయమని యెఱుంగవలయును. ఇయ్యది కష్టసాధ్యముగనుండును.

## రక్తజప్రతిశ్యాయమాహ

మూ. రక్తజేతుప్రతిశ్యాయే రక్తస్రావఃప్రవర్తతే
పిత్తప్రతిశ్యాయకృతైర్లిఙ్గైశ్చాపి సమన్వితః. ౨౬

తామ్రాక్షశ్చభవేజ్జన్తు రురోఘాతప్రపీడితః
దుర్గన్ధోచ్ఛ్వాసవక్త్రశ్చ గన్ధానపి నవేత్తినః. ౨౭

ముకలగినటుల ... యగును, ... కూడ నుండుట, నాసి
కకు వాసన తెలియకుండుట అనులక్షణములు కలుగును.

ప్రతిశ్యాయాసాధ్యత్వమాహ

మూ. సర్వఏవప్రతిశ్యాయా నరస్యాప్రతికారిణః
దుష్టతాంయాన్తి కాలేనతదా—సా ధ్యాభవన్తిచ. ౨౯

తా:—ప్రతిశ్యాయవ్యాధులన్నియు సరియైనకాలమున చికిత్సించక ఉపేక్షచేసినయెడల దుష్టప్రతిశ్యాయ లక్షణములుగలిగి అసాధ్యములగును.

ప్రతిశ్యాయేషు కృమయోఽపిభవన్తీత్యాహ

మూ. మూర్ఛంతిక్రిమయశ్వేతా శ్స్నిగ్ధాస్తథాణవః
కృమిజోయశ్శిరోరోగస్తుల్యం తేనాత్రలక్షణమ్. ౩౦

తా:—ప్రతిశ్యాయములందు తెల్లనివియు, స్నిగ్ధములును మిక్కిలి సూక్ష్మములును నగు కృములు జనించును. కృములుజనించినపుడు కృమిజశిరోరోగ లక్షణములుకలుగును.

ప్రతిశ్యాయా అపరానపి వికారాన్కుర్వన్తీతి

మూ. బాధిర్య మాన్ధ్య మఘ్రత్వం ఘోరాంశ్చ నయనామయాన్ ౩౧
శోఫాగ్నిసాదకాసాంశ్చ వృద్ధాఃకుర్వన్తి పీనసాః.

తా:—పీనసరోగములు వృద్ధినొందెనేని చెవుడు, గ్రుడ్డితనము, వాసనను గ్రహించలేకపోవుట, భయంకరములగు నేత్రరోగములు, వాపు, అగ్నిమాంద్యము, దగ్గు వీనిని కలిగించును.

అపరాంశ్చతుస్త్రింశన్నాసారోగానాహ

మూ. అర్బుదంసప్తధా శోథాశ్చత్వారోఽర్శశ్చతుర్విధమ్
చతుర్విధంరక్తపిత్త ముక్తంఘ్రాణేఽపి తద్విదుః. ౩౨

తా:—ఏడువిధములగు అర్బుదములును, నాలుగువిధములగు శోథలును, నాలుగువిధములగు

మూ. శిరోగురుత్వ మరుచి ర్నాసాస్రావ స్తనుస్వరః.
క్షామః ష్ఠీవతిచాభీక్ష్ణ మామపీనసలక్షణమ్. ౩౩

తా:— పీనసవ్యాధి ఆమావస్థయందుండునపుడు తలబరువుగనుండుట, అరుచి, ముక్కునుండి నీరుగారుట, స్వరముహీనమగుట, కృశించుట, మాటిమాటికి కఫముమిముయుచుండుట అను లక్షణములు కలుగును.

పక్వపీనసస్యలక్షణమాహ

మూ. ఆమలిఙ్గాన్విత శ్లేష్మా ఘనఃఖేషునిమజ్జతి
స్వరవర్ణవిశుద్ధిశ్చ పక్వపీనసలక్షణమ్. ౩౪

తా:—ఆమలక్షణముఃతో కూడి పలచనగనుండిన కఫము చిక్కబడి నాసారంధ్రములనుండి చీదినపుడు బైటపడుచుండుట, కంఠస్వరము కఫవర్ణము ఇయ్యవిస్వాభావికముగనుండుట అను లక్షములుగలది పక్వపీనసమని యెరుంగవలయును.

నాసారోగాణాంచికిత్సా

మూ. సర్వేషుపీనసేష్వాదా నివాతాగారగోభవేత్
శిరసోభ్యఙ్గైస్స్వేదై ర్నస్యై ర్మన్దోష్ణభోజనైః
వమనై ర్ఘృతపానైశ్చ తాన్యథాసముపాచరేత్. ౩౫

తా:—పీనసవ్యాధులన్నిటియందును మొదటరోగిని గాలి విశేషముగకొట్టకుండు గృహమునందుండునటులచేసి పిమ్మట అభ్యంగము, స్వేదము, నస్యము, కదుష్ణముగనుండు ఆహారము, వమనము, ఘృతపానము అనునీచికిత్సలచే దోషానుగుణముగ నుపచరించవలయును.

మరిచాదియోగః

మూ. సర్వేషుసర్వకాలం పీనసరోగేషు జాతమాత్రేషు
మరిచం గుడేన దధ్నా భుఞ్జీత నరస్సుఖం లభతే. ౩౬

మూ. పఞ్చమూలీయుతంక్షీరం కింవాస్యాచ్చిత్రకాభయా
సర్పిర్గుడో షడజ్గశ్చయూషః పీనసశాన్తయే. ౩౨

తా:—మహాపంచమూలముల క్వాథచూర్ణము ఒకపలము, నాలుగుపలముల క్షీరము, పది నారుపలముల జలము వీనివన్నిటి నొకటిగ చేర్చి క్షీరము మాత్రము మిగులునట్లు కాచి వడియగట్టి పానము చేసినను, చిత్రమూలము, కరకవలుపు వీని చూర్ణమును, క్షీరమును, జలమును చేర్చి పై విధముగనే కాచివడియగట్టి పానము చేసినను, క్షయరోగప్రకరణమునందు చెప్పబడిన షడంగయూషమునందు బెల్లమును నేతిని చేర్చి పానము చేసినను పీనసవ్యాధి నశించును.

ఈ యోగములను పక్వపీనసమునందుపయోగించవలయునని బృందమాధవ వ్యాఖ్యాతయగు శ్రీకంఠదత్తుడు వచించెను.

## గుడాద్యోయోగః

మూ. గుడమరిచవిమిశ్రం పీతమాశుప్రికామమ్
హారతిదధినరాణాం పీనసందుర్నివారమ్
యదితుసఘృతమన్నం శ్లక్ష్ణగోధూమచూర్ణైః
కృతముపహరతేఽసౌ తత్కుతోఽస్యావకాశః? ౩౩

తా:—బెల్లము, మిరియాలపొడి వీని పెరుగుతో కలిపి సేవించిన యెడల దుస్తరమైన పీనస వ్యాధినశించును. మెత్తని గోధుమపిండిని నేతితో కలిపి సక్యముచేసి భుజించినను పీనసవ్యాధినశించును.

## వేల్లగోధూమయోగః

మూ. వేల్లగోధూమభోజీచ నిశాత్రికాలేచశీతలమ్
జలంపిబతియోరోగీ పీనసాన్ముచ్యతేనరః. ౩౪

తా:—గోధుమపిండిని వాయువిడంగముల చూర్ణమును సమభాగములుగ కలిపి రాత్రిపరుండబోవునపుడు సేవించి చల్లనీటిని అనుపానముగ త్రాగినయెడల పీనసవ్యాధి నశించును.

## వ్యోషాదివటీ

పీనసశ్వాసకాసఘ్నం రుచిస్వరకరంపరమ్. ౪౧

తా:—త్రికటుకములు, చిత్రమూలము, తాళిసపత్రి, చింతపండు, పుల్లపిప్పలి, చవ్యము, జిలకర వీనిని సమభాగములుగగ్రహించి చేయబడినచూర్ణము ఒకభాగము, ఏలకులు, లవంగపట్ట, ఆకుపత్రి వీనిని సమభాగములుగగ్రహించిచేయబడినచూర్ణము పాతికభాగము ఇట్లు ఈ రెండు చూర్ణములను ఒకటిగకలిపి ఈ చూర్ణమునకు సమముగ పాతబెల్లమును చేర్చి కలియనూరి గుటికలు చేసి బలానుసారముగ సేవించినయెడల పీనస, శ్వాస, కాస ఇవి నశించి నోటికిరుచియు, కంఠమునకు సుస్వరమును కలుగును.

## కట్ఫలాదిచూర్ణంక్వాథశ్చ

మూ. కట్ఫలం పౌష్కరం శృఙ్గీ వ్యోషం యాసశ్చ కారవీ
ఏషాంచూర్ణంకషాయంవా దద్యా దార్ద్రకజైరసైః. ౪౨
పీనసే స్వరభేదేచ తమకే సహలీమకే
సన్నిపాతే కఫే వాతే కాసే శ్వాసేచ శస్యతే. ౪౩

తా:—కాయఫలము, పుష్కరమూలము, కర్కాటకశృంగి, త్రికటుకములు, సురదగొండి వేళ్ళు, నల్లజిలకర వీనిచూర్ణమునుగాని కషాయమునుగాని అల్లపురసముతో కలిపి సేవించినయెడల పీనస, స్వరభేదము, తమకశ్వాసము, హలీమకము, సన్నిపాతము, కఫవాతప్రకోపము, కాస, శ్వాస ఈరోగములు నశించును.

## పాఠాదితైలమ్

మూ. పాఠా ద్విజరనీ మూర్వా పిప్పలీ జాతిపల్లవైః
ఏభిశ్చతైలంనంసిద్ధం నస్యతఃపీనసాపహమ్. ౪౪

తా:—విషబొద్ది, పసుపు, మానిపసుపు, చాగవేరు, పిప్పళ్ళు, జాజియిగుర్లు వీనిని కల్కముగచేసి పరిభాషానుసారముగ తైలమునుకాచి నస్యము చేసినయెడల పీనసవ్యాధి నశించును.

## షడ్బిన్దుఘృతమ్

మూ. భృఙ్గం లవఙ్గం మధుకఞ్చకుష్ఠంనవాగరంగోఘృతకుశ్రితఞ్చ
షడ్బిన్దునానాస్థిగతఞ్చపీనసంశిరోగతం రోగశతఞ్చహన్తి. ౪౫

కాచి వడియగట్టి అరుబిందువులు ముక్కులో వైచినయెడల నానాస్థగతమైన పీనసవ్యాధి శిరోరోగము లన్నియును నశించును.

## కలిఙ్గాద్యవపీడః

మూ. కలిఙ్గ హిఙ్గు మరిచ లాక్షా సురస కట్ఫలైః
కుష్ఠోగ్రా శిగ్రు జన్తుఘ్నైరవపీడః ప్రశస్యతే. ౮౬

తా:—కొడిశపాలగింజలు, ఇంగువ, మిరియాలు, లక్క తులసి, కాయఫలము, చెంగల్వకోష్టు, వస, మునగవేరు, వాయువిడంగములు వీనిని సమభాగములుగ గ్రహించి నీటిలో నూరి గుడ్డలోగాని దూదిలోగాని పెట్టి ముక్కులో పిండినయెడల పీనసవ్యాధి నశించును.

## పీనసేపథ్యమ్

మూ, కఫఘ్నమన్నం వార్తాకం కులత్థాఢకిముద్గజాః
యూషా స్నస్సైన్ధవవ్యోషాః శస్తాశ్శోష్ణాస్తుపీనసే. ౮౭

తా:—కఫహరములగు ఆహారములు, వంకాయకూర, ఉలవలు కందులు పెసలు అను మూ [illegible] యూషములయందు సైంధవలవణమును త్రికటుక చూర్ణమును చేర్చి [illegible] ఇవి పీనస రోగులకు హితకరములుగనుండును.

## పూతినాసచికిత్సా—వ్యాఘ్రీతైలమ్

మూ, వ్యాఘ్రీ దన్తీ వచా శిగ్రు సురసా వ్యోషసిన్ధుజైః
సిద్ధం తైలం నసిక్షిప్తం పూతినాసగదాపహమ్. ౮౮

తా:—వాకుడువేళ్ళు, దంతీమూలము, వస, మునగపట్ట, తులసి, త్రికటుకములు, సైంధవ లవణము వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు జలమును చేర్చి తైలపక్వముగ కాచి వడియగట్టి ముక్కులో వైచినయెడల పూతినాసవ్యాధి నశించును.

## శిగ్రుబీజాదితైలమ్

మూ. శిగ్రుసింహీనికుమ్భానాం బీజైస్సవ్యోషసైన్ధవైః
బిల్వపత్రరసే సిద్ధం తైలం స్యాత్పూతినస్యనుత్. ౮౯

[illegible] కల్కముచేసి

## నాసాపాకచికిత్సా

మూ. నాసాపాకే పిత్తనాశంవిధానంకార్యంసర్వంబాహ్యామాభ్యన్తరఞ్చ
హారేదక్తింక్షీరివృక్షత్వచశ్చ యోజ్యాస్నే కేసఘృతాశ్చపరిలేపాః.

తా:—నాసాపాకమునందు మొదట పిత్తహరములైన బాహ్యాభ్యంతరచికిత్సలను రక్తమోక్షణమును చేసి పిమ్మట క్షీరివృక్షములపట్టల కషాయము చేయదుప్రదు క్షీరివృక్షములయొక్క పట్టల్పుదు చూర్ణమును నేతితో కలిపి నూరి పైనపట్టువేయవలయును.

## సర్జాదికషాయఘృతే

మూ. సర్జార్జునోదుమ్బరవత్సకానాంత్వచాకషాయైః పరిధావనేన
కషాయకల్కైరపిచైభిరేవసిద్ధంఘృతం ఘ్రాణవిపాకనాశి. ౫౧

తా:—అంగుగు, మద్ది, అత్తి, కొడిశపాల వీనిపట్టల కషాయముచే కడిగినను ఈపట్టలకషాయముచేతను కల్కముచేతను పరిభాషానుసారముగ సిద్ధముచేయబడిన ఘృతమును ముక్కులోవైచినను నాసాపాకము నశించును.

## పూయశోణితచికిత్సా

మూ. పూయాస్రేరక్తపిత్తఘ్నాః కషాయా నావనానిచ
పాకదాహాదిరోగేషు శీతాలేపాదికాఃక్రియాః. ౫౨

తా:—పూయశోణితమునందు రక్తపిత్తహరములగు కషాయములను నస్యములను ఉపయోగించవలెను ఈవ్యాధియందు పాకము దాహము మొదలగు ఉపద్రవములుకలిగినపుడు శీతవీర్యములగు ద్రవ్యములచే పట్టువేయుట మొదలగు శైత్యోపచారములను చేయవలయును.

## క్షవథౌ తైలమ్

మూ. శుణ్ఠీ కుష్ఠ కణా బిల్వ ద్రాక్షా కల్కకషాయవత్
తైలంపక్వమథాఽఽజ్యం వా నస్యాత్ క్షవథునాశనమ్. ౫౩

తా:—శుంఠి, చెంగల్వకోష్టు, పిప్పళ్ళు, మారేడువేళ్ళు, ద్రాక్ష వీనికల్కకషాయములచే

మూ. ఘృతగుగ్గులుమిశ్రిన్య సిక్థకస్యప్రయత్నతః
ధూమం క్షవథురోగఘ్నం భ్రంశథుఘ్నశ్చనిర్దిశేత్. ౫౪

తా:—నెయ్యి, గుగ్గులు, మైనము ఈమూటినికలిపి పొగవైచినయెడల క్షవథువ్యాధియు, భ్రంశథువ్యాధియు నశించును.

దీప్తరోగచికిత్సా

మూ. నస్యంహితం నిమ్బరసాఞ్జనాభ్యాం దీప్తేశిరస్స్వేదనమల్పశస్తు
నస్యేకృతే క్షీరజలావసేకాన్ శంసన్తిభుఞ్జీతచముద్గయూషైః. ౫౫

తా:—దీప్తరోగమునందు మొదట శిరస్సును మృదువుగ స్వేదనముచేసి పిమ్మట రసాంజనమును వేపాకురసముతోనూరి నస్యముచేయించవలెను. నస్యానంతరము క్షీరముచేతను జలముచేతను సేకముచేయుచుండవలయును. పిమ్మట పెసరకట్టుతో ఆహారమును భుజించునటుల చేయవలయును.

ప్రతినాహచికిత్సా

మూ. నాసావనాహేకర్తవ్యం పానంగవ్యస్యసర్పిషః. ౫౬

తా:—నాసాప్రతినాహమునందు ఆవునేతిని త్రాగవలయును.

నాసాస్రావచికిత్సా

మూ. నాసాస్రావే ఘ్రాణయోశ్చూర్ణముక్తం
నాడ్యాదేయం యేఽవపీడాశ్చపథ్యాః
తీక్ష్ణాన్ధూమాన్దేవదార్వగ్నికాభ్యాం
మాంసంచాఽజం పథ్యమత్రాదిశన్తి. ౫౭

తా:—నాసాస్రావమునందు నాసారోగప్రకరణమునందుజెప్పబడిన చూర్ణములలో దేనినైనను నాడీయంత్రముచే ప్రధమనస్యమును, అవపీడకనస్యమును చేయించి దేవదారు చిత్రమూలము వీనిని నిప్పుపైవైచి ఆ పొగను ఆఘ్రాణించునటుల చేయవలయును. పిమ్మట మేకమాంసముతోడ ఆహారమును భుజించునటుల చేయవలయును.

## ప్రతిశ్యాయప్రతీకారః

మూ. ప్రతిశ్యాయేషు సర్వేషు గృహం వాతవివర్జితమ్
వస్త్రేణ గురుణోష్ణేన శిరసో వేష్టనం హితమ్. ౫౯
బాలమూలకయూషః కులత్థోత్థశ్చ పూజితః
స్నిగ్ధోష్ణశ్చ హితం భోజ్యం పాచనాయ ప్రశస్యతే
తతః పక్వం కఫం జ్ఞాత్వా హరేచ్ఛీర్షవిరేచనైః. ౬౦

తా:—ప్రతిశ్యాయవ్యాధిగలవారిని గాలిలేని ప్రదేశమునందుంచుట, శిరస్సుకు వెచ్చగను లావుగను ఉండుగుడ్డను కట్టియుంచుట, లేతముల్లంగిదుంపల కషాయము ఉలవకట్టు వీనిని స్నేహయుక్తముగను ఉష్ణముగను పథ్యమునందొసంగుట అనునివి పాచనముకొరకు హితకరముగనుండును. వీనిచే ప్రతిశ్యాయరోగమునందు కఫముపక్వమైనపిమ్మట నస్యకర్మను చేసి కఫమును వెడలించవలయును.

### పిప్పల్యాదినస్యమ్

మూ. పిప్పల్యః శిగ్రుబీజాని విడఙ్గం మరిచాని చ
అవపీడః ప్రశస్తోఽయం ప్రతిశ్యాయనివారణః. ౬౧

తా:—ప్రతిశ్యాయమునందు పిప్పళ్ళు, మునగవిత్తనములు, వాయువిడంగములు, మిరియాలు వీనిని నీటిచేనూరి అవపీడన నస్యము చేయవలయును.

### వాతికపైత్తికప్రతిశ్యాయయోశ్చికిత్సా

మూ. వాతికే చ ప్రతిశ్యాయే పిబేత్ సర్పిర్యథాక్రమమ్
పఞ్చభిర్లవణైః సిద్ధం ప్రథమేన గణేన వా
నస్యాదిషు విధిం కృత్స్నమవేక్షేతార్దితోదితమ్. ౬౨
హితం పిత్తప్రతిశ్యాయే పాచనార్థం ఘృతం పయః
శృఙ్గబేరేణ పయసా శృఙ్గబేరమథాపి వా. ౬౩

తా:—వాతికప్రతిశ్యాయమునందు పాచనాది శిరోవిరేచనాంతక్రమము నాచరించి పంచలవణకల్కముచే సిద్ధముచేయబడిన ఘృతముగాని, విదారిగంధాదిగణద్రవ్యకల్కముచే సిద్ధము చేయబడిన ఘృతముగాని నావనాది చికిత్సలయందుపయోగించవలయును. మఱియు అర్దితవాతమునందు చెప్పబడిన

వ:గా. రక్తపిత్తోత్థయోఃపేయ స్సర్పిర్మధురకైశ్శృతమ్
పరిషేకాన్ప్రదేహాంశ్చ కుర్యాదపిచశీతలాన్. ౬౪

తా:—రక్తప్రతిశ్యాయమునందును పిత్తప్రతిశ్యాయమునందును కాకోల్యాది గణద్రవ్యములచే సిద్ధముచేసిన ఘృతమును పానము చేయవలయును. మఱియు శీతవీర్యముగల ద్రవ్యములచే సేకలేపములనుకూడ చేయవలయును.

"పిత్తరక్తోత్థయోస్సిక్తైః కషాయమధురైర్ఘృతమ్"

తిక్తములగు పటోలాదిగణద్రవ్యములు, కషాయ రసప్రధానమైన ఉత్పలాది గణద్రవ్యములు, మధురములగు కాకోల్యాదిగణద్రవ్యములు వీనిచే సిద్ధముచేయబడిన ఘృతమును పిత్తప్రతిశ్యాయమునందును, రక్తప్రతిశ్యాయమునందును ఉపయోగించవలయునని బృందమాధవ వ్యాఖ్యానమునందు వ్రాయబడియున్నది.

## నాసారుధిరేధాత్రీలేపః

మూ. సర్పిషా భృష్టయా ధాత్ర్యా శిరసోలేపతఃక్షణాత్
నాసాయాంసప్రవృత్తఞ్చ రుధిరఞ్చవినశ్యతి. ౬౫

తా:—ఉసిరికపండ్లనుగాని ఉసిరికవరుగును నానవైచిగాని నేతితో వేయించి నూరి శిరస్సున లేపము చేసినయెడల రక్తప్రతిశ్యాయమునందు వెడలురక్తము వెంటనే నిలిచిపోవును.

## కఫజేప్రతిశ్యాయే

మూ. కఫజేసర్పిషాస్నిగ్ధం తిలమాషవిపక్వయా
యవాగ్వావామయిత్వాతు శ్లేష్మఘ్నం క్రమమాచరేత్. ౬౬

తా:—కఫజప్రతిశ్యాయమునందు రోగికిముందుగా జూన ఘృతపానము చేయించి స్నిగ్ధునిగజేసి నువ్వులు మినుములు వీనిచే పక్వముచేయబడిన యవాగువును త్రాగించి వమనము చేయించవలయును. పిమ్మట కఫహరములగు నావనాది చికిత్సల నాచరించవలయును.

## దార్వ్యాదివర్తిః

సరలదేవదారు వీనిని బాగుగమర్దించి వత్తులవలెచేసి ఎండించి నిప్పుపైవైచి అందుండివెడలు పొగను ఆఘ్రాణించవలయును.

విడఙ్గాదిధూమః

మూ. విడఙ్గం సైన్ధవం హిఙ్గు గుగ్గులు స్సమనశ్శిలః
ప్రతిశ్యాయేవచాయుక్తం శక్త్యా ధూమం పిబేన్నరః
ఏతచ్చూర్ణంసమాఘ్రాతం ప్రతిశ్యాయం వినాశయేత్. ౬౮

తా:—వాయువిడంగములు, సైంధవలవణము, ఇంగువ, గుగ్గులు, మనశ్శిల, వస వీనిచూర్ణమును నిప్పుపైవైచి పొగనుశక్తికొలది ఆఘ్రాణించినను ఈ చూర్ణమును నస్యమునందుపయోగించినను ప్రతిశ్యాయము నశించును.

సఘృతసక్తుధూమః

మూ. ఘృతతైలసమాయుక్తం సక్తుధూమంపిబేన్నరః
న ధూమస్స్యాత్ప్రతిశ్యాయకాసహిక్కాహరఃపరః
ప్రతిశ్యాయేపిబేద్ధూమం సర్పింగవ్యసమాయుతమ్. ౬౯

తా:—పేలపిండిని నెయ్యి నూనె వీనితో తడిపి నిప్పుపైవైచి అందుండి వెడలుపొగనుఆఘ్రాణించినయెడల ప్రతిశ్యాయము, దగ్గు, ఎక్కిళ్ళు ఇవి నశించును. ప్రతిశ్యాయమునందుపయోగించు ప్రతిధూమమునందును కొంచెముగ ఆవునేతిని చేర్చియే ధూమప్రయోగమును చేయుచుండవలయును.

చాతుర్జాతకనస్యమ్

మూ. చాతుర్జాతకచూర్ణంవాఘ్రేయంవాకృష్ణజీరకమ్. ౭౦

తా:—ప్రతిశ్యాయములందు చాతుర్జాతక చూర్ణమును గాని నల్లజీలకర చూర్ణమును గాని ఆఘ్రాణించునటుల చేయవలయును.

కలికానవసాగరనస్యమ్

మూ. ప్రతిశ్యాయేషు సశిరఃపీడేషు నవసాగరం
సమానం కలికాచూర్ణం సూక్ష్మంసఞ్చూర్ణితంద్వయమ్. ౭౧

... చూర్ణమును ఒక గురిగింజప్రిమాణమును ప్రిధమనస్యము చేయించినయెడల శిరశ్శూలతో కూడిన ప్రతిశ్యాయములు నశించును.

వచాదిపోటలీ

మూ. సవచాచూర్ణమాఘ్రాయ వాససాపోటలీకృతమ్
కారవీ వస్త్రబద్ధావా ప్రతిశ్యాయమపోహతి. ౨౫

తా:—వసపొడినిగాని నల్లజిలకరనుగాని గుడ్డనమూటకట్టి ఆఘ్రాణించినయెడల ప్రతిశ్యాయము నశించును.

శట్యాదిచూర్ణమ్

మూ. శటీ తామలకీ వ్యోషచూర్ణం సర్పిర్గుడాన్వితమ్
హరేద్ఘోగం ప్రతిశ్యాయం పార్శ్వహృద్వస్తిశూలనుత్. ౨౬

తా:—కచోరాలు, నేల ఉశిరిక, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి చూర్ణమునకు సమము బెల్లమునుకలపి ఘృతానుపానముతో బలానుసారముగ సేవించినయెడల పార్శ్వశూల, గుండెనొప్పి, వస్తిశూల, తీవ్రమైన ప్రతిశ్యాయము ఇవి నశించును.

జయాపత్రియోగః

మూ. పుటపక్వం జయాపత్రం తైలసైంధవసంయుతమ్
ప్రతిశ్యాయేషుసర్వేషు శీలితంపరమౌషధమ్. ౨౭

తా:—పుటపక్వముచేసి గ్రహించబడిన గంజాయిఆకురసమునందు కొంచెము తైలమును సైంధవలవణమును చేర్చి సేవించినయెడల సమస్త ప్రతిశ్యాయములును నశించును.

చిత్రకహరీతకీ

మూ. చతార్యత్రిశతాని చిత్రకజటాయుక్ష్వప్చమూలామృతా
ధాత్రీణాముదకార్మణే త్రిభిరహందోణ్ణె శ్వసంక్వాథయేత్

క్షారస్యార్ధపలం రసానమిదం సంసేవ్యతే సర్వదా
శోషశ్వాసమలావకాశవమథుశ్లేష్మ ప్రతిశ్యాయిభిః
క్షీణోరఃక్షతహిక్కిభిః కఫశిరోరుగ్భిః ప్రణష్టాగ్నిభిః. 28

"ఇతియోగరత్నావలితః"

తా:—చిత్రమూలము, దశమూలములు, తిప్పతీగ, ఉశిరికపండ్లు ఈ నాలుగును ప్రత్యేకము నూరుపలముల చొప్పున గ్రహించి నాలుగుద్రోణముల నీటియందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి బాగుగపిసికి వడియకట్టి ఆ కషాయమునందు నూరుపలముల బెల్లమునువైచి పాకముచేయుచు అందు అరువదినాలుగు పలముల కరకపలుపుచూర్ణమునువైచి లేహ్యపాకముగచేసి చల్లారినపిమ్మట యెనిమిదిపలముల తేనెను, త్రికటుకములు త్రిసుగంధములు వీని చూర్ణములను ప్రత్యేకము రెండు పలముల చొప్పునను, యవక్షారచూర్ణము అర్ధపలమున్ను చేర్చి బాగుగకలిపి బలానుసారముగ సేవించినయెడల క్షయ, శ్వాస, మలబంధము, వాంతి, కఫజ ప్రతిశ్యాయము, ధాతుక్షీణము, ఉరఃక్షతము, ఎక్కిళ్ళు, కఫజ శిరోవ్యాధులు, అగ్నిమాంద్యము ఇవి నశించును. ఇయ్యది రసాయనగుణముగలది.

చిత్రకహరీతకీయోగము—బృందమాధవమున.:

"చిత్రకస్యామలక్యాశ్చగుడూచ్యా దశమూలజమ్
శతం శతం రసం దత్వా పథ్యాచూర్ణాఢకంగుడాత్
శతంపచేద్ఘనీభూతేపలద్వాదశకంక్షిపేత్
వ్యోషత్రిజాతయోః క్షారాత్పలార్ధ మపరేఽహని
ప్రస్థార్ధం మధునోదత్వా యథాగ్నిప్రాశయేదథ
వృద్ధయేఽగ్నేఃక్షయం కాసం పీనసం దుస్తరం కృమీన్
గుల్మోదావర్తదుర్నామశ్వాసాన్హన్తిరసాయనమ్.

తా:—చిత్రమూల కషాయము, ఉశిరికపండ్లరసము, తిప్పతీగ కషాయము, దశమూలకషాయము వీనిని ప్రత్యేకము నూరుపలములుగ్రహించి అందు అరువదినాలుగుపలముల కరకపలుపుచూర్ణమును నూరుపలముల బెల్లమునుచేర్చి చిక్కనగువరకు పక్వముచేసి పిమ్మట శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, లవంగపట్ట, యాలకులు, ఆకుపత్రి వీని చూర్ణములను రెండేసిపలములును, యవక్షారచూర్ణము అర్ధ

మూ. హిఙ్గు వ్యోష విడఙ్గ కట్ఫల వచా రుక్తీక్ష్ణగన్ధాయుతైః
లాక్షా శ్వేతపునర్నవాబ్ద కుటజైః పుష్పోద్భవైస్సారసైః
ఇత్యేభిఃకటుతైలమేత దనలేమన్దే సమూత్రంశృతమ్
పీతం నాసికయా యథావిధి భవే న్నాసామయిభ్యోహితమ్ ౧౦

తా:—ఇంగువ, త్రికటుకములు, వాయువిడంగములు, కాయఫలపుచక్క, వస, చెంగల్వకోష్టు, మునగవేరు, లక్క, తెల్లగలిజేరువేరు, తుంగముస్తలు, కొడిశపాలగింజలు, తులసిగింజలు వీనిని కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆవనూనెను ఆవనూనెకు నాలుగింతలు గోమూత్రమును చేర్చి మందాగ్నిచే తైలపక్వముగకాచి నస్యముగ నుపయోగించినయెడల నాసారోగములన్నియు నశించును.

## కృమిచికిత్సా

మూ. కృమిఘ్నా యే క్రమాఃప్రోక్తా స్తాన్వైకృమిషుయోజయేత్
ధావనాని కృమిఘ్నాని భేషజానిచ బుద్ధిమాన్ ౧౧

తా:—నాసారోగములందు కృములు జనించినయెడల కృమిరోగమునందు చెప్పబడిన ఔషధములనొసంగుట, కృమిహరములగు కషాయములచే క్షాళనము చేయుట మొదలగు కృమిఘ్న చికిత్సల నన్నిటిని చేయవలయును,

## రక్తామ్రిస్వరసయోగః

మూ. రక్తామ్రిస్వరసశ్శుద్ధ స్తక్రేణసహ నస్యతః
తస్యపర్ణానిపిష్ట్వాచ బధ్నీయాన్నాసికాముఖే ౧౨
పతన్తికీటకాస్సద్యో యోగోఽయంత్రిదినైర్హితః
పీనసాన్ముచ్యతేరోగీ శతశోఽనుమితంత్విదమ్ ౧౩

తా:—ఎఱ్ఱమామిడిపట్టస్వరసమును తక్రముతో చేర్చి వడియకట్టి నస్యము వైచి ఎఱ్ఱమామిడి ఆకును నూరి నాసాగ్రమునందువైచి శ్వాసనిరోధము కలుగకుండునటుల చేసి కట్టుకట్టవలయును. ఇటుల మూడుదినములు చేసినయెడల నాసికయందుండు కృములు పడిపోవును. మఱియు నీచికిత్సవలన పీనస వ్యాధులుకూడ నశించును. ఇయ్యది అనేకసారులు ప్రయోగించిన అనుభూతయోగము.

## నాసారక్తపిత్తాదీనాంచికిత్సా

పిత్తము శోథ, అర్శస్సు, అర్బుదము అను వ్యాధులయొక్క చికిత్సలయందు చెప్పబడిన చికిత్సలనే చేయవలయును.

## గృహధూమాదితైలమ్

మూ. గృహధూమ కణా దారు క్షారనక్తాహ్వసైన్ధవై:
సిద్ధం శిఖరిబీజైశ్చ తైలం నాసార్శసేహితమ్. ౧౫

తా:—కరిదువ్వ, పిప్పళ్ళు, దేవదారు, యవక్షారము, కానుగగింజలు, సైంధవలవణము, ఉత్తరేణుగింజలు వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు తిలతైలము తైలమునకు నాలుగింతలు జలము వీని నన్నిటినొకటిగ చేర్చి తైలపక్వముగ కాచి నస్యముచేసినయెడల నాసార్శస్సునశించును.

## నాసార్శసికరవీరపుష్పతైలమ్

మూ. రక్తకరవీరపుష్పం జాత్యంవా తథామల్లికాయా:
ఏతైస్సమంతిలతైలం నాసార్శోనాశనంపరమమ్. ౧౬

తా:—ఎఱ్ఱగన్నేరు, జాజి, మల్లె వీని పూవులను కల్కముగ గ్రహించి పరిభాషానుసారముగ తిలతైలము జలము వీనిని చేర్చి తైలపక్వముగ కాచి నస్యము చేయించినయెడల నాసార్శస్సు నశించును.

## నాసాశోథచికిత్సా

మూ. నాసాశోథే క్షీరసర్పి:ప్రధానం తైలంసిద్ధం చాణుకల్కేననస్యమ్
సర్పిష్పానంభోజనంజాఙ్గలైశ్చస్నేహస్వేదై స్సేహికశ్చాత్రధూమ:
క్షారోఽర్బుదేఽర్శసాంసేచ క్రియా శేషేప్యవేక్ష్యచ
స్థితిర్ని ర్వాతనిలయే ప్రగాఢోష్ణిషధారణమ్
గణ్డూషో లఙ్ఘనం నస్యం ధూమ శ్ఛర్ది శ్శిరావ్యధ: ౧౭

తా:—నాసాశోథలయందు క్షీరము, ఘృతము, తైలము, అణుధాన్యకల్కము వీనిని పరిభాషానుసారముగ చేర్చి తైలపక్వముగ కాచి నస్యము చేయించవలయును. మరియు ఘృతపానము జాంగల మాంసరసాదులచే భోజనము, స్నేహస్వేదములు, స్నేహధూమము వీనినికూడ చేయించవలయును

లావుగుడ్డను ఎక్కువగాలి జొరబడకుండునటుల గట్టిగకట్టుట, గండూషధారణము, లంఘనము, నస్యము, ధూమము, వమనము, శిరావ్యధనము వీనినికూడ చేయవలయును.

## నాసారోగేపథ్యాపథ్యమ్

మూ. స్నేహ స్స్వేదశ్శిరోభ్యఙ్గః పురాణా యవశాలయః
కులిత్థముద్గయోర్యూషో గ్రామ్యా జాఙ్గలజా రసాః ౮౮
వార్తాకం కులకం శిగ్రు కర్కోటం బాలమూలకమ్
లశునం దధి తప్తామ్బు వారుణీచ కటుత్రయమ్ ౮౯
కట్వమ్లలవణం స్నిగ్ధ ముష్ణఞ్చ లఘుభోజనమ్
నాసారోగే పీనసాదౌ సేవ్యమేతద్యథామలమ్ ౯౦
స్నానం క్రోధం శకృ న్మూత్రి వాతవేగాన్శుచందివమ్
భూమిశయ్యాఞ్చయత్నేన నాసారోగీపరిత్యజేత్ ౯౧

తా:—స్నేహపానము, స్వేదకర్మ, శిరోభ్యంగము, పాతగోధుమలు, పాతబియ్యము, ఉలవకట్టు, పెసరకట్టు, గ్రామ్యములగు జాంగలజంతువులయొక్క మాంసరసములు, వంకాయలు, పొట్లకాయలు, తెల్లగడ్డలు, పెరుగు, వేడినీరు, వారుణి (మద్యము), త్రికటుకములు, కట్వమ్లలవణములతో చేరినదిగను స్నేహయుక్తముగను ఉష్ణముగను ఉండు లఘువైనభోజనము ఇవి పీనస మొదలగు నాసారోగములందు హితకరములుగ నుండును. వీనిని దోషానుగుణముగ నుపయోగించుకొనవలయును.

స్నానము, క్రోధము, మల మూత్రి వాతవేగముల నడ్డగించుట, దుఃఖించుట, ద్రవపదార్థముల నధికముగభుజించుట, నేలపై పరుండుట వీనిని నాసారోగులు వర్జించవలయును.

శ్రీ రామచంద్ర గ్రంథాలయము,
(Via)

## నేత్రస్యప్రమాణమ్

మూ. విద్యాద్ద్వ్యంగులబాహుల్యం స్వాఙ్గుష్ఠోదరసమ్మితమ్
ద్వ్యఙ్గులం సర్వతస్సార్ధం భిషఙ్నయనమణ్డలమ్. ౧

తా:— నేత్రమండలము తనచేతి బొట్టనవ్రేలి లోపలిభాగముయొక్క ఆకృతిని పరిమాణము ను రెండంగుళములలావును రెండున్నరఅంగుళము చుట్టుకొలతను కలిగియుండునని తెలియవలయును.

## నేత్రస్యాఙ్గాని

మూ. పక్ష్మవర్త్మశ్వేత కృష్ణ దృష్టీనాంమణ్డలానితు
అనుపూర్వన్తు తే మధ్యా శ్చత్వారోఽన్త్యాయథోత్తరమ్. ౨

తా:— పక్ష్మ, వర్త్మ, శ్వేత, కృష్ణ, దృష్టిమండలము అనునివి నేత్రాంగములనబడును నేత్రమధ్యమున దృష్టిమండలము, దానిచుట్టును కృష్ణమండలము, దానిచుట్టును శ్వేతమండలము, దాని చుట్టును వర్త్మలును. వానిపై పక్ష్మలును ఉండును ఇవియే నేత్రాంగములు.

## నేత్రమణ్డలేఽష్టసప్తతిర్వ్యాధయోభవన్తీత్యాహ

మూ. ద్వాదశవ్యాధయోదృష్ట్యాం తత్రైవాన్యా గదావుభా
కృష్ణభాగేతుచత్వారో దశైకా శుక్లభాగజాః. ౩

వర్త్మన్యేకోవింశతిశ్చ పక్ష్మజౌ ద్వౌ ప్రకీర్తితౌ
నవసన్ధిషుసర్వస్మి న్నేత్రేసప్తదశోదితాః
ఏవంనేత్రేసమస్తాస్స్యు రష్టసప్తతిరామయాః. ౪

తా:— దృష్టిమండలమునందు పదునాలుగు, కృష్ణమండలమునందు నాలుగు, శుక్లభాగమునందు పదునొకండు, వర్త్మయందు ఇరువదియొకటి, పక్ష్మలయందు రెండు, సంధులయందుతొమ్మిది, సమస

సుశ్రుతే ... సప్తసఙ్ఖ్యాన్నేత్రరోగానాహ

మూ. వాతాద్దశ తథా పిత్తా త్కఫాచ్చైవ త్రియోదశ
రక్తాత్షోడశ విజ్ఞేయా స్సర్వజాః పఞ్చవింశతిః
బాహ్యాపునర్ద్వౌ నయనే రోగా షట్సప్తతిస్స్మృతాః. ౫

తా:—నేత్రవ్యాధులు వాతమువలనపది, పిత్తమువలనపది, కఫమువలనపదమూడు, రక్తము వలన పదునారు, త్రిదోషములవలన ఇరువదియైదు, నేత్రముకు బాహ్యప్రదేశమున జనించునవిరెండు ఇటుల డెబ్బదియారుజనించునని సుశ్రుతాచార్యులు వచించిరి.

నేత్రరోగాణాంసామాన్యతోవిప్రకృష్టంసన్నికృష్టఞ్చనిదానమాహ

మూ. ఉష్ణాభితప్తస్య జలప్రవేశా ద్దూరేక్షణా త్స్వప్నవిపర్యయాచ్చ
స్వేదాద్రజోధూమనిషేవణాచ్ఛర్దేర్విఘాతాద్వమనాతియోగాత్. ౬
ద్రవాన్నపానాతినిషేవణాచ్చ విణ్మూత్రవాతక్రమనిగ్రహాచ్చ
ప్రసక్తసంరోదన శోకతాపా చ్ఛిరోఽభిఘాతాదతిమద్యపానాత్, ౭
తథాఋతూనాఞ్చ విపర్యయేణ క్లేశాభితాపా దతిమైథునాచ్చ
బాష్పగ్రహా త్సూక్ష్మనిరీక్షణాచ్చ నేత్రేవికారాఞ్జనయన్తిదోషాః. ౮

తా:—తీక్ష్ణమగుఎండ, నిప్పుసెగ మొదలగువానిచే తపింపబడి వెంటనే నీటిలోమునుగుట, దూరమునందుండు వస్తువులను చూచుట, రాత్రి మేల్కొనుట, పగలునిద్రించుట, చెమట, దుమ్ము, పొగ ఇవి నేత్రములకు తగులుట, వాంతినినిరోధించుట, అధికముగవమనములగుట, ద్రవరూపములగు అన్నపానముల నధికముగ సేవించుట, మలము, మూత్రము, అపానవాతము వీని వేగములను నిరోధించుట, అధికముగ నేడ్చుట, దుఃఖించుట, తాపము, శిరస్సుమీద దెబ్బతగులుట, అధికముగ మద్యపానమును చేయుట, ఋతుధర్మములు విపరీతమగుట, కామాదిక్లేశములచే తాపముకలుగుట, అతిమైథునము, కన్నీటిని ఆపుకొనుట, అతి సూక్ష్మములగు వస్తువులను చూచుట ఈ కారణములవలన త్రిదోషములు ప్రకోపమునొంది నేత్రవ్యాధులను కలిగించుచున్నవి.

నయనరోగసమ్ప్రాప్తిః సుశ్రుతే

మూ. సిరానుసారిభిర్దోషై ర్విగుణై రూర్ధ్వమాశ్రితైః

సందూర్ధ్వభాగము నాశ్రయించినపుడు భయంకరములగు నేత్రవ్యాధులు నేత్రాంగములందు జనించు చున్నవి.

దృష్టిరోగానాహ—తత్ర దృష్టిలక్షణమ్

మూ. మసూరదలమాత్రాన్తు పఞ్చభూతప్రసాదజామ్
ఖద్యోతవిస్ఫులిఙ్గాభాం సిద్ధాంతేజోభిరవ్యయైః. ౧౦
ఆవృతాంపటలేనాక్ష్ణో ర్బాహ్యేనవివరాకృతిమ్
శీతసాత్మ్యాంనృణాందృష్టి మాహుర్నయనచిన్తకాః. ౧౧

తా:—మసూరదళముయొక్క ఆకృతిని పరిమాణమునుకలిగినదియు, పంచభూతములయొక్క స్వచ్ఛాంశములచే జనించినదియు, మిణుగురుపురుగు, మండుచుండు నిప్పురవలు వీనివంటి కాంతిగలదియు, అక్షయమైన తేజస్సుతోకూడినదియు, నేత్రముయొక్క బాహ్యపటలముచే నావరింపబడినదియు, వివరమువంటి ఆకృతిగలదియు శీతమునే అలవాటు (హితము) గాగలదియు అనగా ఉష్ణమును సహించలేనిదియునగు నేత్రావయవమును దృష్టిమండలమని నేత్రవైద్యులు వచించుచున్నారు.

పటలానిచత్వారిభవన్తి తాన్యాహ

మూ. తేజోజలాశ్రితంబాహ్యం తేష్వన్యత్పిశితాశ్రితమ్
మేదస్తృతీయంపటల మాశ్రితంత్వస్థిచాపరమ్
పఞ్చమాంశసమందృష్టే స్తేషాంబాహుల్యమిష్యతే. ౧౨

తా:—బాహ్యప్రథమ పటలము తేజస్సు జలము వీనినాశ్రయించియు, ద్వితీయపటలము మాంసము నాశ్రయించియు, తృతీయపటలము మేదస్సు నాశ్రయించియు, నాల్గవపటలము అస్థినాశ్రయించియు ఉండుననియు, ఈ పటలములలో నొక్కొకటి దృష్టిమండలముయొక్క అయిదవభాగమంత పరిమాణము కలిగియుండుననియు నెరుంగునది.

ప్రథమపటలగతస్యదోషస్యలక్షణమ్

మూ. ప్రథమేపటలేదోషో యస్యదృష్ట్యాంవ్యవస్థితః
అవ్యక్తానిచరూపాణి కదాచిదథపశ్యతి. ౧౩

ఏకైకమనుపద్యన్తే పర్యాయాత్పటలాన్తరమ్. ౧౪

తా:—వాతాదిదోషములు మొదట దృష్టిమండలముయొక్క లోపలిపటలము నాశ్రయించి ప్రకోపించెనేని క్రమముగ నన్నిపటలముల నొక్కొకటిగ వ్యాపించునని యెరుంగవలయును.

## ద్వితీయపటలగతదోషస్వభావమాహ

మూ. దృష్టిర్భృశంవిహ్వలతి ద్వితీయంపటలంగతే
మక్షికామశకాన్కేశా న్జాలకానీవపశ్యతి. ౧౫

మణ్డలానిపతాకాశ్చ మరీచీన్కుణ్డలానిచ
పరిప్లవాంశ్చవివిధా న్వర్షమభ్రంతమాంసిచ. ౧౬

దూరస్థానిచరూపాణి మన్యతేచసమీపతః
సమీపస్థానిదూరేచ దృష్టేర్గోచరవిభ్రమాత్
యత్నవానపిచాత్యర్థం సూచీపాశంనపశ్యతి. ౧౭

తా:—వాతాదిదోషములు ద్వితీయపటలము నాశ్రయించి ప్రకోపించినపుడు దృష్టివిభ్రమముగలిగి వస్తువులను చూచుటకు భ్రమజెందుచుండుట, ఈగలు, దోమలు, వెండ్రుకలు, వలకంతలు, మండలములు, పతాకములు, కిరణములు, కుండలములు, కప్పలు మొదలగువానియొక్క గతి విశేషములు, వర్షము, మేఘములు, చీకటి ఇవి లేకున్నను ఉండినటుల నేత్రములకు అగుపడుచుండుట, దూరముగనుండు వస్తువులు దగ్గరనున్నటులనగుపడుట, సమీపముగనున్న వస్తువులు దూరస్థములుగనగుపడుట, ఎంత ప్రయత్నించినను సూదియొక్క రంధ్రమును కనుగొనలేక అందు దారమును ఎక్కించలేకుండుట ఈ లక్షణములుకలుగును.

## తృతీయపటలగతదోషమాహ

మూ. ఊర్ధ్వంపశ్యతినాధస్తాత్తృతీయంపటలంగతే
మహాన్త్యపిచరూపాణి ఛాదితానీవచామ్బరైః
కర్ణనాసాక్షిరూపాణి వికృతానీవపశ్యతి. ౧౮

తా:

మూ. తిమిరాఖ్యస్స వైదోషశ్చతుర్థంపటలంగతః
రుణద్ధిసర్వతోదృష్టిం లిఙ్గనాశ ఇతిక్వచిత్
అస్మిన్నపి తమోభూతే నాతిరూఢే మహాగదే. ౧౯

చన్ద్రాదిత్యౌసనక్షత్రౌ వన్తరిక్షే చ విద్యుతః
నిర్మలానిచ తేజాంసి భ్రాజిష్ణూనిచపశ్యతి
సఏవలిఙ్గనాశస్తు నీలికా కాచసంజ్ఞితః ౨౦

తా:—వాతాదిదోషములు చతుర్థపటలము నాశ్రయించినపుడు తిమిరవ్యాధిజనించును. ఈ వ్యాధియందు దృష్టి అన్ని ప్రక్కలను అడ్డగింపబడుటచే దీనిని లింగనాశమనియు వచించెదరు. ఇయ్యది మిక్కిలి వృద్ధికొందకనుండునపుడు చీకటివలె నగుపడుచుండును గాని అంతరిక్షమున చంద్రుడు, సూర్యుడు, నక్షత్రములు, మెరుపులు, నిర్మలముగ ప్రకాశించు తేజోరూపములగు వస్తువులు వీనిని మాత్రము చూడగలిగియుండును. దీనిని నీలికయనియు, కాచరోగమనియు వచించెదరు.

మూ. యథాదోషఙ్భరజ్యేత దృష్టిర్దోషేబలీయసి
అధస్థేతు సమీపస్థం దూరస్థంచోపరిస్థితే. ౨౧

పార్శ్వస్థితే పునర్దోషే పార్శ్వస్థాని నపశ్యతి
సమన్తతస్థితే దోషే సఙ్కులానీవపశ్యతి. ౨౨

దృష్టిమధ్యస్థితే దోషే మహద్ధ్రస్వంప్రపశ్యతి
దోషేదృష్టిస్థితే తిర్యగేకంద్వైమన్యతే ద్విధా
ద్విధాస్థితే త్రిధాపశ్యేద్బహుధావాఽనవస్థితే. ౨౩

తా:—దోషములు దృష్టిమండలగతములైనపుడు తత్తద్దోషానుగుణముగ దృష్టియు అరుణ పీత శ్వేతాదివర్ణములుగలిగియుండును. దోషము దృష్టియందు అధోభాగముగనున్న యెడల సమీపమున నుండు వస్తువులను, దోషము ఊర్ధ్వగతమైనపుడు దూరముగనుండు వస్తువులను, దోషము పార్శ్వగతమైనపుడు ప్రక్కనుండు వస్తువులను కనగొనజాలకుండును. దోషము దృష్టిమండలమునందంతటను వ్యాపించియున్న యెడల వస్తువులొకదానితోనొకటి కలిసినట్టులను, దోషము దృష్టియొక్క మధ్యమును పొందినపుడు గొప్పవస్తువులు చిన్నవిగను, దోషము దృష్టిమండలమునందు తిర్యగ్గతమైనపుడు ఒకవస్తువు రెండువస్తువులుగను, దోషములు...

మూ. దృష్ట్యాశ్రయా షట్చషడేవరోగా షడ్లిఙ్గనాశాహి భవన్తి తత్ర
వాతేన పిత్తేన కఫేన సర్వైర్వరక్తాత్పరిమ్లాయ్యభిధశ్చషష్ఠః. ౨౪
తథా నరః పిత్తవిదగ్ధదృష్టిః కఫేనచాన్య స్త్వథధూమదర్శీ
యోహ్రస్వజాత్యో నకులాన్ధసంజ్ఞో గమ్భీరసంజ్ఞాచ తథైవదృష్టిః
బాహ్యా పునర్ద్వావిహా సమ్ప్రదిష్టౌ నిమిత్తతశ్చాప్యనిమిత్తతశ్చ. ౨౫

తా:—దృష్టిగతవ్యాధులు వాతజలింగనాశము, పిత్తజలింగనాశము, కఫజలింగనాశము, సన్నిపాతజలింగనాశము, రక్తలింగనాశము, పరిమ్లాయిలింగనాశము అను ఆరులింగనాశములును, పిత్తవిదగ్ధదృష్టి, కఫవిదగ్ధదృష్టి, ధూమదర్శి, హ్రస్వజాత్యము, నకులాంధ్యము, గంభీరిక అని పండ్రెండువిధములుగనుండును. పై జెప్పబడిన దృష్టిగతవ్యాధులు పండ్రెండును గాక నిమిత్తజము అనిమిత్తజము అను మఱిరెండువ్యాధులును గలవు.

## వాతజలిఙ్గనాశలక్షణమ్

మూ. వాతేనఖలురూపాణి భ్రమన్తీవసపశ్యతి
ఆవిలాన్యరుణాభాని వ్యావిద్ధానీవమానవః. ౨౬

తా:—వాతజ తిమిరమునందు వస్తువులన్నియు తిరుగుచున్నటులను, ఎఱ్ఱగను, కలకబారినటులను, రంధ్రములు వేయబడినటులను కనబడుచుండును.

## పైత్తికతిమిరమాహ

మూ. పిత్తేనాఽఽదిత్య ఖద్యోత శక్రచాప తటిద్గుణాన్
నృత్యతశ్చైవశిఖిన స్సర్వంనీలఞ్చపశ్యతి. ౨౭

తా:—పిత్తజ తిమిరరోగమునందు సూర్యుడు, మిణుగురుపురుగు, ఇంద్రధనుస్సు, మెరుపు, వీనిరూపములును, ఆడుచున్నటువంటి నెమిలిరూపమును అగుపడుచుండును. మఱియు వస్తురూపములన్నియు నీలముగ నగుపడుచుండును.

## శ్లైష్మికతిమిరమాహ

…వస్తువులన్నియు …గను, అల్లగను, ఆడసనపిగను, జడములు గనునగుపడుచుండును. మరియు నీవ్యాధియందు పెద్దవస్తువులను మాత్రము చూడగలుగును. మేఘము లేకున్నను ఉండినటులనగుపడును.

## సన్నిపాతజతిమిరలక్షణమ్

మూ. సన్నిపాతేనచిత్రాణి విప్లుతానిచపశ్యతి
బహుధాఽపి ద్విధావాఽపి సర్వాణ్యేవసమన్తతః
హీనాధికాఙ్గాన్యథవాజ్యోతింష్యపిచభూయసా. ౨౯

తా:—సన్నిపాతజ తిమిరమునందు సమస్తవస్తువులును నానావర్ణములుగలవిగను, విపరీతములుగను, ఒక వస్తువు రెండుగను, లేక అనేక రూపములుగను, మనుష్యులు జంతువులు మొదలగువాని ఆకారములు హీనాధికములుగలవిగను, మిక్కిలి తేజోవంతములైన వస్తువులును అగపడుచుండును.

## రక్తజతిమిరమ్

మూ. పశ్యేద్రక్తేనరక్తాని తమాంసి వివిధానిచ
హరితాన్యథకృష్ణాని పీతాన్యపిచమానవః. ౩౦

తా:—రక్తజ తిమిరమునందు చీకటిని రక్తవర్ణముగను, పచ్చనివస్తువులను నల్లనివిగను, పసుపుపచ్చనివిగను చూచుచుండును.

## పరిమ్లాయి

మూ. రక్తేనమూర్ఛితంపిత్తం పరిమ్లాయినమాచరేత్
తేన పీతా దిశఃపశ్యే దుద్యన్తమివభాస్కరమ్
వికీర్యమాణాన్ఖద్యోతై ర్వృక్షాంస్తేజాంసిచైవహి. ౩౧

తా:—పిత్తము రక్తముతో కూడి ప్రకోపించి పరిమ్లాయి అను తిమిరరోగమును కలిగించును. ఈ వ్యాధియందు దిక్కులన్నియు పచ్చరంగుగలవిగను, సూర్యోదయమగుచున్నటులను, వృక్షములన్నియు మిణుగురుపురుగులచేతను తేజస్సుచేతను నిండినటులను కనపడుచుండును.

## నేత్రవర్ణైషడ్విధంలిఙ్గనాశమాహ

వ్యాధి ఆరువిధములుగ జనించును.

మూ. రాగోఽరుణో మారుతజః ప్రదిష్టో మ్లాయీ చ నీలశ్చ తథైవ పిత్తాత్
కఫాత్సితః శోణితజస్సరక్తః సమస్తదోషః ప్రభవో విచిత్రః. ౩౩

తా:—వాతము చేజనించిన తిమిరమునందు నేత్రములు ఎఱ్ఱగను, పిత్తజతిమిరమునందు నీలవర్ణముగలవిగను, కఫజతిమిరమునందు శ్వేతవర్ణముగలవిగను, రక్తజతిమిరమునందు రక్తవర్ణముగలవిగను ఉండును. పరిమ్లాయి రక్తపిత్తముల చేజనించినదగుటచేత నేత్రములు నీలపీతవర్ణములుగలవిగనుండునని యెఱుంగవలయును.

వాతాదినా హేతుభూతేన జనితే నేత్రమణ్డలే రూపవిశేషమాహ

మూ. అరుణం మణ్డలం వాతాచ్చంచలం పరుషం తథా
పిత్తాన్మణ్డలమానీలం కాంస్యాభం పీతమేవ చ. ౩౪

శ్లేష్మణా బహలం స్నిగ్ధం శఙ్ఖకున్దేన్దుపాణ్డురమ్
చలత్పద్మపలాశస్థ శ్శుక్లో బిన్దురివామ్భసః. ౩౫

సఙ్కుచత్యాతపేఽత్యర్థం ఛాయాయాం విస్తృతో భవేత్
మృద్యమానే తు నయనే మణ్డలం తద్విసర్పతి. ౩౬

తా:—వాతము చేజనించిన మండలము అరుణవర్ణముగను, చంచలముగను, పరుషముగను ఉండును. పిత్తము చేజనించిన మండలము పీత నీలవర్ణములుగలదిగను, కంచువర్ణముగలదిగను. కఫజతిమిరమునందు జనించు మండలము విశాలముగను, నునుపుగను, శంఖము, మల్లెపుష్పము, చంద్రుడు, తామరాకుపై దొరలు నీటిబిందువు వీనివలె తెల్లగను ఉండును. మఱియు నీ మండలము యెండలో సంచరించినపుడు సంకోచమునొందును. నీడనుండినపుడు వృద్ధినొందును. కంటిని చేతితో నలిపినపుడు ఇటునటుతిరుగుచుండును.

మూ. మణ్డలన్తు భవేచ్చిత్రం లిఙ్గనాశే త్రిదోషజే
ప్రవాలపద్మపత్రాభం మణ్డలం శోణితాత్మకమ్
అరుణం మణ్డలం దృష్ట్యాం స్థూలం కాచారుణప్రభమ్. ౩౭

మూ. పరిమ్లాయిని రోగే స్యాన్మ్లానేనలిశ్చ మణ్డలమ్

దోషక్షయాత్స్వయం తత్ర కదాచిత్స్యాత్తుదర్శనమ్ ౩౮

తా:—పరిమ్లాయి తిమిరమునందలి మండలము వాడినటులను నీలవర్ణముగను ఉండును. దోషప్రకోపము స్వయముగ తగ్గినపుడు ఒక్కొకసమయమునందు వస్తువులగుపడుచుండును.

అనుక్తవ్యథాదాహగౌరవాదిదోషలిఙ్గసంగ్రహమాహ

మూ. యథాస్వందోషలిఙ్గాని సర్వేష్వేవ భవన్తిహి ౩౯

తా:—తిమిరములన్నిటియందును వాతాదిదోషముల ననుసరించి నొప్పి, మంట, బరువుగ నుండుట మొదలగు లక్షణములు కలుగుచుండును,

పిత్తవిదగ్ధదృష్టేర్లక్షణమాహ

మూ. పిత్తేనదుష్టేనగతేనవృద్ధిం పీతాభవేద్యస్యనరస్యదృష్టిః

పీతానిరూపాణిచ తేన పశ్యేత్సవై నరః పిత్తవిదగ్ధదృష్టిః ౪౦

తా:—వృద్ధినొందినదియు, దుష్టమైనదియునగు పిత్తమువలన దృష్టిపీతవర్ణముగలదియగును. అందుచేత మనుజుడు వస్తువులను పచ్చని వర్ణముగలవానినిగా చూచుచుండును. దీనిని పిత్తవిదగ్ధదృష్టి యని వచించెదరు.

దివాన్ధలక్షణమాహ

మూ. ప్రాప్తేతృతీయంపటలంతుదోషేదివానపశ్యేన్నిశివీక్షతేసః

రాత్రౌసశీతానుగృహీతదృష్టిఃపిత్తాల్పభావాత్సకలానిపశ్యేత్ ౪౧

తా:—పైవ్యాధి నేత్రమునందలి తృతీయ పటలము నాశ్రయించినపుడు పగటియందు చూపు కనబడకుండును. రాత్రియందు శీతస్వభావముచేతను, పిత్తము తగ్గియుండుటవలనను సమస్తవస్తువులు బాగుగ నగుపడుచుండును.

కఫవిదగ్ధదృష్టిలిఙ్గమాహ

మూ. తథా నర శ్లేష్మవిదగ్ధదృష్టిస్తాన్యేవశుక్లానిహి మన్యతేతు

త్రిషు స్థితోయః పటలేషుదోషోనక్తాన్ధ్యమాపాదయతిప్రసహ్య

దివాససూర్యానుగృహీతదృష్టిఃపశ్యేత్తురూపాణికఫాల్పభావాత్ ౪౨

ధ్యము (రేజీకటి) ను కలిగించును. ఈ వ్యాధియందు పగటియందు సూర్యుని వేడిచేతను కఫము స్వల్పముగనుండుటచేతను వస్తువు లగపడుచుండును.

## ధూమదర్శినమాహ

మూ. శోకజ్వరాయాస శిరోభితాపైరభ్యాయతా యస్యనరస్యదృష్టిః
ధూమాంస్తుయఃపశ్యతి సర్వభావాన్సధూమదర్శీతి నరఃప్రదిష్టః ౪౩

తా:—దుఃఖము, జ్వరము, ఆయాసము, శిరస్సున వేడి తగులుట ఈ కారణములచే పిత్తము వృద్ధిపొంది దృష్టిని చెరచును. అందువలన సమస్తవస్తువులను పొగ క్రమ్మినవానినివలె చూచును. ఈ వ్యాధిని ధూమదర్శియని వచించెదరు. రాత్రియందు మాత్రము పిత్తము తగ్గియుండుటవలన వస్తువులు పొగక్రమ్మినటులగుపడక స్వాభావికముగనే తెలియుచుండును.

## హ్రస్వజాత్యమాహ

మూ. యో వాసరేపశ్యతికష్టతోఽథ రూపంమహచ్చాపిరీక్షతేఽల్పమ్
రాత్రౌపునర్యఃప్రకృతానిపశ్యేత్సహ్రస్వజాత్యోమునిభిఃప్రదిష్టః. ౪౪
దృష్టిమధ్యస్థితే దోషే మహద్ధ్రస్వఞ్చపశ్యతి
రాత్రౌపిత్తాల్పభావాచ్చ తాని రూపాణి పశ్యతి. ౪౫

తా:—హ్రస్వజాత్యమను వ్యాధిగలమనుజుడు పగటియందు పెద్దవస్తువులను చిన్నవస్తువులనుగా అతికష్టముతో కనుగొనుచుండును. రాత్రులయందు మాత్రము పదార్థములన్నిటిని స్వభావముగనే కనుగొనుచుండును. ఈ వ్యాధిని హ్రస్వజాత్యమని వచించెదరు.

ఇయ్యది పైత్తికమనియు, దోషము దృష్టిమధ్యమును పొందినపుడుమాత్రమే జనించుననియు, రాత్రులయందు పిత్తమల్పముగనుండుటచే వస్తురూపములను స్వభావముగనే కనుగొనుచుండుననియు తంత్రాంతరమునందు చెప్పబడియున్నది.

## నకులాంధ్యమాహ

మూ. విద్యోతతేయస్యనరస్యదృష్టిర్దోషాభిపన్నానకులస్యయద్వత్
చిత్రాణిరూపాణి దివాసపశ్యేత్సవైవికారోనకులాంధ్యసంజ్ఞః. ౪౬

మూ. దృష్టిర్విరూపా శ్వసనోపసృష్టా సఙ్కోచమభ్యన్తరతస్తుయాతి
రుజావగాఢాచ తమక్షిరోగంగమ్భీరకేతి ప్రవదన్తివృద్ధాః ౪౭

తా:—వాతప్రకోపమువలన దృష్టివికృతిఁ బొంది లోపలనే సంకోచముఁ బొంది తీవ్రమైన నొప్పి కలిగియున్నయెడల దానిని వృద్ధవైద్యులు గంభీరికయని వచించెదరు.

## సనిమిత్తలిఙ్గనాశలక్షణమ్

మూ. నిమిత్తతస్తత్రశిరోభితాపాత్ జ్ఞేయస్త్వభిష్యన్దనిదర్శనస్సః. ౪౮

తా:—శిరస్సునందు వేడి అభిఘాతము మొదలగునవి కలుగుటచే నేత్రములందు రక్తము ప్రకోపించి రక్తాభిష్యంద లక్షణములతోఁ గూడి దృష్టి చెడును. దీనిని సనిమిత్తలింగనాశమని వచించెదరు.

## అనిమిత్తలిఙ్గనాశలక్షణమ్

మూ. సురర్షిగన్ధర్వమహోరగాణాం సన్దర్శనేనాపిచ భాస్కరస్య
హన్యేత దృష్టిర్మనుజస్యయస్య స లిఙ్గనాశస్త్వనిమిత్తసంజ్ఞః
తత్రాక్షివిస్పష్టమివావభాతి వైడూర్యవర్ణా విమలాచదృష్టిః. ౪౯

తా:—దేవతలు, ఋషులు, గంధర్వులు, నాగులు మొదలగు అతీంద్రియపదార్థములందు లక్ష్యమునుంచి ప్రయత్నించి చూచుచుండుట, సూర్యుని నిరంతరము చూచుచుండుట ఈ కారణములచే దృష్టి చెడును. దీనిని అనిమిత్తలింగనాశమని వచించెదరు. ఈ వ్యాధియందు నేత్రములు ప్రసన్నములుగను దృష్టివైడూర్యమణివంటి వర్ణముగలదిగను ఉండును.

ఈ రెంటియందును లింగనాశము (మాపుకశించుట) అను లక్షణము ఉండుటచే నివియు లింగనాశములందు చేర్చబడినవి. కాని వీనియందు లింగనాశశబ్దము యౌగికమేగాని రూఢముకాదు కనుకనే దృష్టిగతవ్యాధులు పండ్రెండును సనిమిత్తానిమిత్తజములగు ఈ రెండును చేరి పదునాల్గు అని గ్రంథకర్త వివరించెను.

## దృష్టిమణ్డలప్రత్యాసన్నతయాకృష్ణగతవికారానాహ

నాలుగువ్యాధులు జనించుచున్నవి.

## సవ్రణశుక్రలిఙ్గమాహ

మూ. నిమగ్నరూపస్తు భవేద్ధి కృష్ణే సూచ్యేవవిద్ధం ప్రతిభాతియద్వై
స్రావంస్రవేదుష్ణమతీనయచ్చ తత్సవ్రణంశుక్రముదాహరన్తి. ౫౧

తా:—కంటి నల్లగుడ్డునందు సూదితో గ్రుచ్చినట్లు వర్తులముగనుండు వ్రణము జనించి మిక్కిలి వేడియగు కన్నీరు గారుచున్న యెడల దానిని సవ్రణశుక్లమని వచించెదరు.

"విదేహేనాప్యుక్తం" రక్తరాజినిభం కృష్ణేభిన్నాభంయత్రలక్ష్యతే
సూచ్యగ్రేణేవతచ్ఛుక్ర ముష్ణాశ్రుస్రావిసవ్రణమ్. ౫౨

తా:—మఱియు కంటినల్లగుడ్డునందు ఎఱ్ఱని అనగింజవలె సూదికొనచే పొడిచినవిధముగ గుండ్రముగనుండు తెల్లనిమచ్చజనించి వేడియైన కన్నీరు గారుచున్నయెడల సవ్రణశుక్లమని యెఱుంగవలెను ఇయ్యది విదేహునిమతము.

## సవ్రణశుక్రసాధ్యాసాధ్యలక్షణమ్

మూ. దృష్టేస్సమీపే నభవేత్తుయచ్చనచావగాఢంనచసంస్రవేచ్చ
అవేదనంవా నచయుగ్మశుక్రం తత్సిద్ధిమాయాతి కదాచిదేవ. ౫౩

తా:—దృష్టిమండలమునకు దూరముగజనించిన శుక్లంబును, మిక్కిలిలోతున జనించక పైభాగముననే జనించినశుక్లంబును, నీరు అధికముగ స్రవించకుండనుండు శుక్లంబును, అల్పమైనబాధకలిగినశుక్లంబును ఒప్పుడు సాధింపతగియుండును. పై లక్షణములకు విపరీతలక్షణములుగల శుక్లములును, జంటగజనించిన శుక్లమును అసాధ్యములని యెఱుంగునది.

## అవ్రణశుక్రమ్

మూ. స్యన్దాత్మకం కృష్ణగతన్తుశుక్రం శఙ్ఖేన్దుకున్ద ప్రతిమావభాసమ్
వైహాయసాభ్రప్రతనుప్రకాశం తంచావ్రణం సాధ్యతమంవదన్తి. ౫౪

తా:—అభిష్యందవ్యాధివలన నలగుడ్డునందు శంఖము, చంద్రుడు, మల్లెపువ్వు వీనివలె

మూ. గమ్భీరజాతం బహులశ్చ శుక్రం చిరోత్థితఞ్చాపి వదన్తి కృచ్ఛ్రమ్. ౫౫

తా:—మిక్కిలి లోతునజనించినదియు, ఘనమైనదియు, చాలకాలముక్రిందట జనించినదియు నగు అవ్రణశుక్లము కష్టసాధ్యముగ నుండును.

## అవ్రణశుక్రాసాధ్యతా

మూ. విచ్ఛిన్నమధ్యం పిశితావృతం వా చలం శిరాసూక్ష్మమదృష్టికృచ్చ
ద్విత్వగ్గతం లోహితమన్తతశ్చ చిరోత్థితఞ్చాపి వివర్జనీయమ్. ౫౬
ఉష్ణాశ్రుపాతః పిటికా చ నేత్రే యస్మిన్భవేన్ముద్గనిభఞ్చ శుక్రమ్
తదప్యసాధ్యం ప్రవదన్తి కేచిదన్యచ్చ వా తిత్తిరిపక్షతుల్యమ్. ౫౭

తా:—మఱియు నడుమపగిలి రంధ్రముగలదియు, మాంసముచే నావృతమైనదియు, కదలుచున్నదియు, శిరలచే నావరింపబడి మిక్కిలిసూక్ష్మమైనదియు, దృష్టినినశింపజేయునదియు, రెండుపొరలయందు వ్యాపించినదియు, కొనన అనగా చుట్టునుఎఱ్ఱగనుండునదియు, చిరకాలముక్రిందట జనించినదియునగు అవ్రణశుక్లము అసాధ్యమైయుండును గావున చికిత్స జేయంజనదు.

మఱియు వేడియగు కన్నీరుకారుచుండుట, కండ్లయందు బొబ్బలుజనించుట, శుక్లము పెసరగింజవంటి ఆకారముగలిగియుండుట ఈలక్షణములుగల అవ్రణశుక్లము అసాధ్యముగనుండును. మరియు తీతువుపక్షిరెక్కవంటి రంగుగలశుక్లముగూడ అసాధ్యమని కొందరు వచించెదరు.

## అక్షిపాకాత్యయమాహ

మూ. శ్వేతస్సమాక్రామతి సర్వతో హి దోషేణ యస్యాసితమణ్డలన్తు
తమక్షిపాకాత్యయమక్షికోపం సర్వాత్మకం వర్జయితవ్యమాహుః ౫౮

తా:—నేత్రగతములగు వాతాదిదోషములు ప్రకోపించుటచే కండ్లయందు శ్వేతము (తెల్లనిపొర) జనించి నల్లగుడ్డునందంతటను వ్యాపించినయెడల దానిని అక్షిపాకాత్యయమని వచించెదరు. ఇయ్యది సన్నిపాతముచేజనించునదిగావున చికిత్సజేయంజనదు.

## అజకాజాతమాహ

తా:—[illegible] పత్తినదియు,
రక్తవర్ణమును పిచ్ఛిలమునునగు కన్నీటిని స్రవించునదియు, నల్లగుడ్డునందంతటను వ్యాపించునదియునగు శుక్రమును అజకాజాతమని వచించెదరు.

"కృష్ణేక్షణోద్భవంశుష్క—ఛగలీవిట్సమప్రభమ్
సాస్రపిచ్ఛిలరక్తాస్రంతిత్వగ్గంవాజకేతిసా॥" అను విదేహోక్తినిసరించి ఈవ్యాధి పైలక్షణములను కలిగియుండుటయేగాక మూడు పొరలయందును వ్యాపించియుండునని యెరుంగవలెను.

## శుక్లభాగజరోగాణాంనామానిసంఖ్యాచ

మూ. ప్రస్తారిశుక్ల క్షతజాధిమాంస స్నాయ్వర్మసంజ్ఞాః ఖలుపఞ్చరోగాః
స్యాచ్ఛుక్తికా సార్జునపిష్టకాఖ్యా జాలంశిరాణాం పిటికాశ్చతాసామ్
రోగా బలాసగ్రథితేనసార్థ మేకాదశోక్తాః ఖలుశుక్లభాగే. ౬౦

తా:—కంటి తెల్లగుడ్డునందు ప్రస్తార్యర్మ, శుక్లార్మ, రక్తార్మ, అధిమాంసార్మ, స్నాయ్వర్మ, శుక్తిక, అర్జునము, పిష్టకము, శిరాజాలము, సిరాపిటిక, బలాసగ్రథితము అను పదునొకండు విధములగు వ్యాధులు జనించుచున్నవి.

## ప్రస్తార్యర్మణోలక్షణమాహ

మూ. ప్రస్తారి తను విస్తీర్ణం శ్యావం రక్తనిభం సితే.

తా:—తెల్లగుడ్డునందు అంతట వ్యాపించినదియును, మిక్కిలి సూక్ష్మమును, విస్తీర్ణమును, శ్యామవర్ణమైనను లేక రక్తవర్ణమైనను గలదియునగు పొరగ్రమ్మినయెడల దానిని ప్రస్తార్యర్మయని వచించెదరు.

## శుక్లార్మలక్షణమ్

మూ. సశ్వేతం మృదుశుక్లార్మ శుక్లే తద్వర్ధతేచిరాత్. ౬౧

తా:—తెల్లగుడ్డునందు తెల్లనిదియు మృదువైనదియునగు మాంసపుపొరజనించి చిరకాలమునకు వృద్ధినొందెనేని దానిని శుక్లార్మయని తెలిసికొనవలయును. ఇయ్యది కఫప్రకోపమువలన జనించును.

## రక్తార్మలక్షణమ్

మూ. పద్మాభం మృదురక్తార్మయన్మాంసంచీయతే సితే. ౬౨

మూ. పృథుమృద్వధిమాంసార్మ బహలఞ్చయకృన్నిభమ్. ౬౪

తా:—విశాలమైనదియు, మృదువైనదియు, మిక్కిలిస్థూలమైనదియు, యకృత్తునుబోలి రక్తవర్ణముగనుండునదియునగు మాంసము తెల్లగుడ్డునందుజనించిన యెడల దానిని అధిమాంసార్మయని వచించెదరు. ఇయ్యది సుశ్రుతమునందు సన్నిపాతప్రకరణమున చెప్పబడియున్నది. కాబట్టి ఇయ్యది త్రిదోషప్రకోపమువలన జనించునని యెరుంగునది.

స్నాయ్వర్మలక్షణమ్

మూ. స్థిరం ప్రస్తారిమాంసాఢ్యం శుష్కం స్నాయ్వర్మపఞ్చమమ్. ౬౫

తా:—కఠినమును, అంతటవ్యాపించినదియు, అధికమైన మాంసముతోకూడినదియు, శుష్కమైనదియునగు పొర తెల్లగుడ్డునందు జనించెనేని దానిని స్నాయ్వర్మయని వచించెదరు. ఇయ్యది త్రిదోషప్రకోపమువలన జనించును.

శుక్తికామాహ

మూ. శ్యావాస్స్యుః పిశితనిభాస్తు బిన్దవోయే
శుక్త్యాభా స్తవసితసితా స్స శుక్తిసంజ్ఞః. ౬౬

తా:—తెల్లగుడ్డునందు శ్యావవర్ణములును, మాంసతుల్యములును, ముత్యపుచిప్పలనుబోలి నలుపు తెలుపు వర్ణములు కలిసినటులనుండునవియునగు చుక్కలు జనించినయెడల దానిని శుక్తికయని యెరుంగునది. ఇయ్యది పిత్తప్రకోపమువలనజనించునని వాగ్భటుడువచించెను.

అర్జునమాహ

మూ. ఏకోయ శ్శశరుధిరోపమశ్చబిన్దు శ్శుక్లస్థో భవతితదర్జునంవదన్తి. ౬౭

తా:—తెల్లగుడ్డునందు కుందేటినెత్తురువంటి ఎఱ్ఱనిచుక్కజనించినయెడల దానిని అర్జునమని వచించెదరు.

పిష్టకమాహ

తా:—కఫవాతముల ప్రకోపమువలన తెల్లగుడ్డునందు పిండివలె తెల్లనిదియు, ఉన్నతమైనదియు మాలిన్యముతోగూడిన అద్దమువలెనుండునదియునగు మాంసపు పొర లేక చుక్కజనించెనేని దానిని పిష్టకమనివచించెదరు.

సిరాజాలమాహ

మూ. జాలాభఃకఠినశిరోమహాన్సరక్తస్సంతానఃస్మృతఇహ జాలసంజ్ఞితస్తు. ౬౯

తా:—తెల్లగుడ్డునందు గవాక్షమువంటి ఆకారము గలిగి కఠినములగు శిరలతోగూడి రక్తవర్ణములైన చుక్కలుజనించెనేని ఆ వ్యాధిని శిరాజాలమని వచించెదరు. ఇయ్యది రక్తప్రకోపముచే జనించును.

సిరాపిటికామాహ

మూ. శుక్లస్థా స్సితపిటికా శ్శిరావృతాయా—
స్తా బ్రూయాదసితసమీపజా శ్శిరాజాః. ౭౦

తా:—నల్లగుడ్డుకు సమీపమున తెల్లగుడ్డునందు తెల్లనిబొబ్బలుజనించి శిరలచే ఆవరింపబడియున్నయెడల శిరాజపిటికయని వచించెదరు. ఇయ్యది త్రిదోషప్రకోపమువలన జనించునని సుశ్రుతాచార్యుడువచించెను.

బలాసగ్రథితమాహ

మూ. కాంస్యాభోఽమృదురథ వారిబిన్దుకల్పో
విజ్ఞేయో నయనసితే బలాససంజ్ఞః. ౭౧

తా:—తెల్లగుడ్డునందు కంచువంటిరంగుగలదియు, కఠినమును, నీటిబిందువువంటి ఆకారముగలదియునగు బొబ్బజనించెనేని దానిని బలాసగ్రథితమని యెఱుంగవలయును.

వర్త్మజరోగాః

మూ. పృథగ్దోషా స్సమస్తాశ్చ యదా వర్త్మవ్యపాశ్రయాః
శిరావ్యాప్యావతిష్ఠన్తి వర్త్మస్వధికమూర్ఛితాః
వివర్ధ్యమాంసంరక్తఞ్చ తదావర్త్మవ్యపాశ్రయాన్
వికారాన్జనయంత్యాశు నామతస్తాన్నిబోధత. ౭౨

తా:—వాతాదిదోషములు వర్త్మగతములగు శిరలయందువ్యాపించి ప్రకోపమునొంది వర్త్మల

తథాఽర్శోవర్త్మశుష్కార్శ స్తథైవాఞ్జననామికా. ౨౩
బహలంవర్త్మయచ్చాపి తథోక్తోవర్త్మబంధకః
క్లిష్టవర్త్మ తథావర్త్మకర్దమశ్శ్యావవర్త్మచ. ౨౪
ప్రక్లిన్నవర్త్మచాక్లిన్నవర్త్మవాతహతఞ్చతమ్
వర్త్మార్బుదంనిమేషశ్చ శోణితార్శస్తథైవచ. ౨౫
లగణోబిసవర్త్మాపి కుఞ్చనంనామతత్పరమ్
ఏకవింశతిరిత్యేతే వికారావర్త్మసంశ్రయాః. ౨౬

తా:—ఉత్సంగపిడక, కుంభిక, పోథకి, వర్త్మశర్కర, అర్శోవర్త్మ, శుష్కార్శస్సు, అంజననామిక, బహుళవర్త్మ, వర్త్మబంధనము, క్లిష్టవర్త్మ, వర్త్మకర్దమము, శ్యావవర్త్మ, ప్రక్లిన్నవర్త్మ, అక్లిన్నవర్త్మ, వాతహతవర్త్మ, వర్త్మార్బుదము, నిమేషము, రక్తార్శస్సు, లగణములేక నగణము, బిసవర్త్మ, కుంచనము అనునీ యిరువదియొక్క వ్యాధులును వర్త్మలయందు జనించుచున్నవి.

ఉత్సఙ్గపిటికా

మూ. అభ్యన్తరముఖీ తామ్రా బాహ్యతోవర్త్మనశ్చయా
సోత్సఙ్గోత్సఙ్గపిటికా సర్వజా స్థూలకణ్డురా. ౨౭

తా:—వర్త్మయందు లోపలిభాగమువనే ముఖముగలిగి రక్తవర్ణమును, వెలుపలప్రక్క ఉన్నతమునునగు బొబ్బజనించి మిక్కిలి స్థూలమై దురదతోఁగూడియున్నయెడల ఉత్సంగపిడకయని వచించెదరు. ఇది త్రిదోషప్రకోపముచే జనించును.

కుమ్భికా

మూ. వర్త్మాన్తః పిటికా ధ్మాతా భిద్యన్తేచ స్రవన్తిచ
కుమ్భికాబీజసదృశా కుమ్భికా స్సన్నిపాతజాః. ౨౮

తా:—వర్త్మయొక్క కొనలయందు దానిమ్మగింజలవంటి ఆకారముగల బొబ్బలుజనించి ఉబ్బితమంతటతామేపగిలి చీము మొదలగువానిని స్రవింపుచుండును: దీనిని కుంభికయనిచెప్పెదరు. ఇది సన్నిపాతముచేజనించును.

పోథకీ

యూ, గురుత్వముగలవియు, ఎఱ్ఱని ఆవాలవంటి ఆకారముగలవియు, బాధతో గూడినవియునగు పిటికలు జనించినయెడల దానిని పోథకియనివచించెదరు.

## వర్త్మశర్కరా

మూ. పిటికాభిస్సుసూక్ష్మాభి ర్ఘనాభిరభిసంవృతా
పిటికా యా ఖరా స్థూలా వర్త్మస్థా వర్త్మశర్కరా. ౮౦

తా:—వర్త్మయందు మిక్కిలి కర్కశమును, కఠినమును, స్థూలమునునగు పిటికజనించి సన్నని బొబ్బలతో కూడియున్న యెడల దానిని వర్త్మశర్కరయని వచించెదరు.

## అర్శోవర్త్మ

మూ. ఏర్వారుబీజప్రతిమాః పిటికామన్దవేదనాః
శ్లక్ష్ణాః ఖరాశ్చ వర్త్మస్థా స్తదర్శోవర్త్మకీర్త్యతే. ౮౧

తా:—వర్త్మయందు దోసగింజలవంటి ఆకారము గలవియు, స్వల్పమైన వేదనగలిగినవియు, నునుపుగను కొసలయందు గరుకుగను ఉండునవియునగు బొబ్బలుజనించినయెడల దానిని అర్శోవర్త్మ యని యెఱుంగవలయును.

తథాచనిమిః- నీరుజా కఠినా వర్త్మ పక్ష్మాన్తేబాహ్యగాఽపివా
పిటికా సన్నిపాతేన తదర్శోవర్త్మకీర్తయేత్. ౮౨

తా:—వర్త్మయొక్క లోపలిభాగమునగాని వెలుపలిభాగమునగాని బాధలేనివియు కఠినమునగు బొబ్బజనించినయెడల దానిని అర్శోవర్త్మయని వచించెదరు. ఇది సన్నిపాతముచే జనించును.

## శుష్కార్శస్సు

మూ. దీర్ఘాఙ్కురః ఖర స్తబ్ధో దారుణోఽభ్యన్తరోద్భవః
వ్యాధిరేషోఽభివిఖ్యాత శ్శుష్కార్శోనామ నామతః. ౮౩

మూ. దాహతోదవతీతామ్రా పిటికావర్త్మసమ్భవా
మృద్వీ మన్దరుజా సూక్ష్మా జ్ఞేయా సాఞ్జననామికా. ౮౪

తా:—వర్త్మయందుమంట నూదులతో పొడిచినటులపోటు ఇవిగలిగి తామ్రవర్ణమును మెత్తనిదియు. స్వల్పమైన వేదనతో గూడినదియునగు సన్ననిబొబ్బజనించినయెడల దానిని అంజననామికయని వచించెదరు. ఇది రక్తప్రకోపముచే జనించును.

## బహాలవర్త్మ

మూ. వర్త్మోపచీయతేయస్య పిటికాభిస్సమన్తతః
సవర్ణాభిస్సిరాభిశ్చ విద్యాద్బహాలవర్త్మతత్. ౮౫

తా:—చర్మముతో సమానమైన వర్ణముగలవియు, కఠినములునునగుబొబ్బలు వర్త్మయందంతటను వ్యాపించియున్నయెడల దానిని బహుళవర్త్మయని వచించెదరు. ఇదియు సన్నిపాతమువలననే జనించును.

## వర్త్మబన్ధకమాహ

మూ. కణ్డూరేణాల్పతోదేన వర్త్మశోథేనమానవః
ననమంఛాదయేదక్షి యత్రాసౌవర్త్మబన్ధకః. ౮౬

తా:—వర్త్మయందు దురదయు స్వల్పమైనబాధయుగల వాపుగలిగి నేత్రమును బాగుగ మూయజాలకుండినయెడల ఆ వ్యాధిని వర్త్మబంధకమని యెరుంగవలెను.

## క్లిష్టవర్త్మ

మూ. మృద్వల్పవేదనంతామ్రం యద్వర్త్మసమమేవచ
అకస్మాచ్చస్రవేద్రక్తం క్లిష్టవర్త్మేతితద్విదుః. ౮౭

తా:—రెండువర్త్మలును ఏకకాలమునందు ఎఱ్ఱబడి మృదువులుగను స్వల్పమైన వేదనతో కూడినవిగనుండి అకస్మాత్తుగ రక్తమును స్రవించుచుండినయెడల క్లిష్టవర్త్మయని యెరుంగవలెను.

కష్టముగనుండి మంకెనపుష్పమువలె యెఱ్ఱనిమాంసము యేర్పడినయెడల దానిని క్లిష్టవర్త్మయని యెరుంగవలెను.

## వర్త్మకర్దమమ్

మూ. క్లిష్టంపునఃపిత్తయుతం శోణితంవిదహేద్యథా
తదాక్లిన్నత్వమాపన్న ముచ్యతేవర్త్మకర్దమమ్. ౮౯

తా:—పూర్వోక్తమైన క్లిష్టవర్త్మయనురోగము పిత్తమును ప్రకోపింపజేయు ఆహారాదులచే వృద్ధినొందిన పిత్తముతో కూడి రక్తమును విదగ్ధముగ చేసినయెడల వర్త్మతడిసినటులనుండును. దానిని వర్త్మకర్దమమని వచించెదరు.

కార్తికుడు- పిత్తముతో కూడిన రక్తము క్లిష్టవర్త్మను విదాహమొందించినయెడల వర్త్మ ఆర్ద్రమైయుండుననియు దానిని వర్త్మకర్దమమనియు వచించెను.

## శ్యావవర్త్మ

మూ. వర్త్మయద్బాహ్యతోఽన్తశ్చ శ్యావం శూనఞ్చ జాయతే
తదాహు శ్శ్యావవర్త్మేతి వర్త్మరోగవిశారదాః. ౯౦

తా:—కనురెప్ప లోపలిభాగమునందును వెలిప్రక్కయందును శ్యావవర్ణముగలిగి వాపు వేదన వీనితోకూడియున్నయెడల దానిని శ్యావవర్త్మయని నేత్రవైద్యులువచించెదరు.

“తథాచనిమిః” దుష్టం శ్లేష్మానిలాత్పిత్తం వర్త్మనోశ్చేయతేయదా
అగ్నిదగ్ధనిభంశ్యావం శ్యావవర్త్మేతి తద్విదుః. ౯౧

తా:—కఫవాతములవలన పిత్తముదూషితమై కనురెప్పల లోపలిభాగమునందు వృద్ధిపొంది నిప్పుతో కాల్చినటుల శ్యామవర్ణమును కలిగించినయెడల దానిని శ్యావవర్త్మయని యెరుంగవలెను. ఇది విదేహునిమతము.

## ప్రక్లిన్నవర్త్మ

మూ. అరుజంబాహ్యతశ్శూనం వర్త్మయస్యనరస్యచ
ప్రక్లిన్నవర్త్మతద్విద్యా త్క్లిన్నమత్యర్థమన్తతః. ౯౨

## అక్లిన్నవర్త్మ

మూ. యస్య ధౌతా న్యధౌతాని సంబధ్యన్తే పునఃపునః
వర్త్మాన్యపరిపక్వాని విద్యా దక్లిన్నవర్త్మతత్. ౬౩

తా:—కనురెప్పల లోపలికి కడిగినను కడుగకున్నను మాటిమాటికి అంటుకొనుచు పాకము నొందకుండనుండెనేని దానిని అక్లిన్నవర్త్మయని వచించెదరు.

## వాతహతవర్త్మ

విముక్తసన్ధి నిశ్చేష్టం వర్త్మయస్యనిమీల్యతే
తద్వాతనిహతంవర్త్మ జానీయా దక్షిచిన్తకః. ౬౪

తా:—వర్త్మకును తెల్లగుడ్డునకును నడుమనుండుసంధి సడలిచలనాది వ్యాపారములు నశించి తెరచుటకు శక్తిలేక కన్నుమూతబడియున్నయెడల దానిని వాతహతవర్త్మయని వచించెదరు.

## వర్త్మార్బుదమాహ

మూ. వర్త్మాన్తరస్థం విషమం గ్రన్థిభూతమవేదనమ్
ఆచక్షతేఽర్బుదమితి సరక్తమవిలమ్బితమ్. ౬౫

తా:—వర్త్మయందు విషమము (వర్తులము)ను, గ్రంథినిబోలినదియు, అల్పమైనబాధగలదియు, రక్తవర్ణముగనుండునదియు, శీఘ్రముగవ్యాపించునదియునగు వాపుజనించెనేని దానిని వర్త్మార్బుదమని యెరుంగవలెను.

## నిమేషమాహ

మూ. నిమేషణీ శ్శిరా వాయుః ప్రవిష్టస్సన్ధిసంశ్రయాః
సఞ్చాలయతివర్త్మాని నిమేషస్సనసిధ్యతి. ౬౬

తా:—వాతముప్రకోపించి వర్త్మకును తెల్లగుడ్డునకును మధ్యనుండు సంధియందలి కనురెప్పలను చలింపజేయు శిరలయందుచేరి కనురెప్పలను మాటిమాటికిచలింపజేయుచుండును. ఈవ్యాధిని నిమేషమని యెరుంగునది ఇయ్యదిఅసాధ్యము.

## రక్తార్శోలక్షణమాహ

గముచే ఛేదించుచున్నను మాటిమాటికి అంకురించుచున్నయెడల దీనిని రక్తార్శోవ్యాధియని చెప్పెదరు. ఇది రక్తప్రకోపమువలన జనించును.

"తథా చవిదేహః" వాయుశ్శోణితమాదాయ శిరాణాంప్రముఖేస్థితః
జనయత్యఙ్కురంతామ్రం వర్త్మవిచ్ఛిన్నరోహిణమ్
తచ్ఛోణితార్శోఽసాధ్యం స్యాదస్రస్రావ్యథరక్తజ (నీరుజ)మ్. ౯౮

తా:—వాతము రక్తముతో గూడి శిరలయందు చేరి యెఱ్ఱనిమాంసాంకురమును వర్త్మమధ్యమునందు జనించున టులజేయును, దీనిని ఛేదించుచున్నను మరల మొలచుచుండును. దీనిని రక్తార్శస్సుయని యెఱుంగవలెను. బాధలేకనే రక్తమధికముగ స్రవించుచుండినయెడల ఈవ్యాధి అసాధ్యమైయుండును.

## లగణమాహ

మూ. అపాకీ కఠినస్స్థూలో గ్రంథిర్వర్త్మభవోఽరుజః
సకణ్డూః పిచ్ఛిలః కోలప్రమాణో లగణస్స్మృతః. ౯౯

తా:—అపరిపక్వంబును, కఠినంబును, స్థూలమును, వేదనలేనిదియు, దురదతోగూడినదియు, పిచ్ఛిలమును, రేగుగింజపరిమాణమునునగు గ్రంథి వర్త్మయందు జనించినయెడల దానిని లగణమనియు లేక నగణమనియు వచించెదరు.

## బిసవర్త్మ

మూ. త్రయోదోషాబహిశ్శోథం కుర్యుశ్ఛిద్రాణివర్త్మనామ్
ప్రస్రవన్త్యన్తరుదకంబిసవద్బిసవర్త్మతత్. ౧౦౦

తా:—త్రిదోషములును ప్రకోపించి రెప్పయందు వెలిపక్కన వాపునుజనింపజేసి లోపక్కరంధ్రములనుగలిగించును. ఆ రంధ్రములనుండి తామరకాడల రంధ్రములలోనుండి నీరుకారునటుల జలము స్రవించుచుండును. దీనిని బిసవర్త్మయని వచించెదరు.

## కుఞ్చనమాహ

మూ. వాతాద్యావర్త్మసఙ్కోచం జనయన్తిమలాయదా
తదాద్రష్టుంనశక్నోతి కుఞ్చనంనామ తద్విదుః. ౧౦౧

మూ. పక్ష్మకోపః పక్ష్మశాతో రోగాద్వౌ పక్ష్మసంశ్రియా ౧౦౨
పరిచాలితాని వాతేన పక్ష్మాణ్యక్షి విశన్తిహి
అసితే సితభాగేచ మూలకోశాత్పతన్త్యపి. ౧౦౩
వర్త్మపక్ష్మాశయగతం పిత్తంరోమాణిశాతయేత్
కణ్డూం దాహఞ్చకురుతే పక్ష్మశాతం తమాదిశేత్. ౧౦౪
ఘృష్యన్త్యక్షిముహుస్తాని సంరమ్భంజనయన్తిచ
పక్ష్మకోపస్సవిజ్ఞేయో వ్యాధిఃపరమదారుణః. ౧౦౫

తా:—పక్ష్మకోపమనియు, పక్ష్మశాతమనియు పక్ష్మరోగములు రెండువిధములుగనుండును రెప్పవెంట్రుకలు వాతముచే చలింపబడి నేత్రమునంటుచేర నేత్రము మాటిమాటికి ఒరసికొనుటచే శుక్లకృష్ణమండలములందు రెంటియందును వాపుకలిగి రెప్పవెంట్రుకలు రాలిపోవుచుండును. దీని క్రూరమైన పక్ష్మకోపవ్యాధియని వచించెదరు.

వర్త్మలయందును, రెప్పవెంట్రుకల కుదుళ్ళయందును పిత్తముప్రకోపించి రెప్పవెంట్రుకలను రాలిపోవునట్లుచేసి రెప్పలయందు గురదను మంటను కలిగించువ్యాధిని పక్ష్మశాతమని యెదరు

సన్ధిరోగాః

మూ. పక్ష్మవర్త్మగతస్సన్ధి ర్వర్త్మశుక్లగతోఽపరః
శుక్లకృష్ణగతస్త్వన్యః కృష్ణదృష్టిగతోఽపిచ
తతఃకనీనికాగత ష్షష్ఠశ్చాపాఙ్గసంశ్రితః. ౧౦౬

తా:—పక్ష్మ, వర్త్మ వీని మధ్యనుండు సంధియు, వర్త్మ, శుక్ల భాగము వీని మధ్యనుండు సంధియు, శుక్లమండలము, కృష్ణమండలము వీని మధ్యనుండు సంధియు, కృష్ణమండలము, దృష్టిమండలము వీని మధ్యనుండుసంధియు, కనీనికాసంధియు, కనుగొనలసంధియు వని నేత్రసంధులు ఆరువిధములుగ నుండును.

మూ. పూయాలసస్సోపనాహ స్స్రావాశ్చత్వారఏవచ
పర్వణీకాఽలజీజన్తుగ్రన్థిస్సన్ధావనామయాః. ౧౦౭

తా:—

## పూయాలసమాహ

మూ. పక్వ శ్శోథస్సన్ధిజోయస్సతోద
స్రవేత్పూయం పూతిపూయోలసాఖ్యః. ౧౧౮

తా:—నాసామూలమునకు దగ్గరగనుండు కొలుకులసంధియందు వాపుజనించి పక్వమై పోటు తోకూడి దుర్గంధయుక్తమైనచీమును స్రవింపజేయుచుండెనేని పూయాలసకమని యెరుంగునది. దీనిని సుశ్రుతుడు సాధ్య త్రిదోషజప్రకరణమువందు వ్రాసెనుకాట్టి సాన్నిపాతిక మైనను సాధ్యముగనుండునని తెలిసికొనవలయును.

## ఉపనాహమాహ

మూ. గ్రన్థిర్నాల్పోదృష్టిసన్ధావపాకీకణ్డూప్రాయా నీరుజశ్శోపనాహః. ౧౧౯

తా:—కృష్ణమండల దృష్టిమండలములకుమధ్యనుండు సంధియందు పెద్దదియు స్వల్పమైనపాకము, స్వల్పమైనబాధగలదియు, అధికమైనదురదగలదియునగు గ్రంథిజనించును. దీనిని ఉపనాహమని వచించెదరు.

## స్రావాణాంసమ్ప్రాప్తిమాహ

మూ. గత్వాసన్ధీ నశ్రుమార్గేణదోషాఃకుర్యుస్రావాంల్లక్షణైస్స్వైరుపేతా
తంహిస్రావం నేత్రనాడీతిచైకే తస్యాలిఙ్గం కీర్తయిష్యేచతుర్ధా. ౧౨౦

తా:—వాతాదిదోషములు అశ్రువహనాడులద్వారా నేత్రసంధులయందుజేరి తత్తద్దోషలక్షణయుక్తమగు స్రావములనుకలిగించును. ఈస్రావములను నేత్రనాడియనియు వచించెదరు. ఈవ్యాధి పిత్త, కఫ, సన్నిపాత, రక్తజములని నాలుగువిధములుగనుండును. వానిలక్షణములను వివరించెదను.

## పైత్తికంస్రావమాహ

మూ. హరిద్రాభం పీతముష్ణం జలాభంపిత్తస్రావ స్సంస్రవేత్సన్ధిమధ్యాత్.

తా:—నేత్రసంధులనుండి పసుపు, యెరుపు వర్ణములుకలసినటులగాని పసుపుపచ్చగాని నీటివలె స్వచ్ఛముగగాని స్రావముగలిగినయెడల దానిని పిత్తస్రావమని వచించెదరు.

శ్లేష్మస్రావమని వచించెదరు.

## సన్నిపాతస్రావమాహ

మూ. శోథస్సన్ధౌ సంస్రవేద్యస్తుపక్వః పూయస్స్రావస్సర్వజస్సమ్మతస్సః.

తా:—నేత్రసంధులయందు వాపుజనించి పక్వమై చీము స్రవించుచుండినయెడల దానిని సన్నిపాతస్రావమని వచించెదరు.

## రక్తస్రావమాహ

మూ. రక్తస్రావ శ్శోణితాద్వ్యో వికారోగచ్ఛేద్దుష్టంతత్ర రక్తంప్రభూతమ్.

తా:—నేత్రసంధులనుండి దుష్టమైనరక్తము అధికముగ స్రవించుచుండినయెడల దానిని రక్తస్రావమని వచించెదరు. ఇయ్యది రక్తదోషముచేజనించును.

## పర్వణీకాలజ్యావాహ

మూ. తామ్రాతన్వీ దాహాహకోపపన్నా రక్తాజ్ఞేయా పర్వణీవృత్తశోఫా
జాతాసన్ధౌ కృష్ణశుక్లేఽలజీస్యా త్తస్మిన్నేవవ్యాహృతాపూర్వలిఙ్గైః.

తా:—రక్తప్రకోపమువలన కృష్ణమండలమునకును శ్వేతమండలమునకును మధ్యనుండు సంధియందు రక్తవర్ణముగను, సూక్ష్మముగను, వృత్తముగను ఉండువాపు జనించి మంట నొప్పి వీనితోకూడి యుండెనేని పర్వణియని వచించెదరు.

పర్వణిజనించిన స్థానముననే ప్రమేహ పిటికాధికారోక్తమైన అలజి జనించినయెడల దానిని అలజియని వచించెదరు. దీనినే విదేహుడు "శుక్లకృష్ణాన్తసన్ధౌతుచీయస్తే సృక్కఫానిలాః పర్వణీ పిడకాస్తైస్తుజాయతేత్వబ్జుకోపమా। తామ్రాసదాహచోషోష్ణ పీతకాస్రావసమాకులా। కఫపిత్తేతుసమ్మూర్ఛ్యసహరక్తేన మారుతః। శుక్లకృష్ణాన్తసన్ధౌతుజనయేద్గోస్తనాకృతిం పిడకామలజీంతాంతు విద్ధితోదాశ్రుసఙ్కులామ్." శుక్లకృష్ణభాగముల మధ్యనుండు సంధియందు రక్తకఫ వాతములు ప్రకోపించి మొలకలవలెనుండు ఎఱ్ఱని బొబ్బలను కలిగించును. దీనిని పర్వణికయందురు. ఈ వ్యాధియందు మంట, పీల్చినటు లబాధగలుగుట, ఉష్ణముగ పచ్చగనుండు నీరుకారుట ఈ లక్షణములుగలుగును.

కఫపిత్తరక్తవాతములు ప్రకోపించి శ్వేతకృష్ణమండలముల సంధియందు గోస్తనాకృతి

మూ. జన్తుగ్రన్థి ర్వర్త్మనః పక్ష్మణశ్చ కణ్డూం కుర్యుర్జన్తవస్సన్ధిజాతాః
నానారూపా వర్త్మశుక్లాన్తసన్ధౌ చరన్త్యన్తర్లోచనం దూషయన్తః. ౧౧౬

తా:—వర్త్మకమును శుక్లమండలమునకును మధ్యనుండు సంధియందు కృములు జనించి రెప్ప లోపలిభాగమునందును పక్ష్మయందును దురదను కలిగించును మరియు నీ కృములు నేత్రము యొక్క లోపలి భాగమును చేరచును క్రమముగ తినివేయును దీనిని కృమిగ్రంథియని వచించెదరు.

విదేహః—"వర్త్మశుక్లస్య సన్ధౌ తు గ్రన్థిః పిత్తకఫాత్మకః
ఊష్మణా పచ్యతే గాఢం తత్ర మూర్ఛన్తి జన్తవః
సుసూక్ష్మజాతచరణాః వర్త్మపక్ష్మసమాశ్రయాః
తతస్తే పూయసంసృష్టాః పతన్తి కృమయస్తథా
లక్షణైర్వివిధైర్యుక్తాస్సన్నిపాతసముత్థితాః
క్రిమిగ్రన్థిస్తు తం విద్యాద్విదేహానాం నేత్రదూషణమ్,

కఫపిత్తప్రకోపమువలన రెప్ప లోపలిభాగమునకును తెల్లగ్రుడ్డునకును మధ్యనుండు సంధియందు గ్రంథిజనించి ఉష్ణముచే ఆ గ్రంథి పక్వమగును. దానియందు కృములు జనించి ఆ కృములు సూక్ష్మములగు పాదములుగలవియై కనురెప్ప లోపలిభాగమునందును రెప్పలయందును చేరి చీముతో కూడి పడుచుండును. ఈ కృములు సన్నిపాతముచే జనించుటవలన త్రిదోషలక్షణములు కలిగియుండును. ఈ వ్యాధిని కృమిగ్రంథి యనదగునని విదేహుడు వచించెను.

## సమస్త నేత్రజారోగాః

మూ. స్యన్దాశ్చతుష్కా ఇహ సప్రదిష్టాశ్చత్వార ఏవేహ తథాఽధిమన్థాః
పాకస్సశోథస్సచ శోథహీనో హతాధిమన్థోఽనిలపర్యయశ్చ. ౧౧౭
శుష్కాక్షిపాకస్త్వహ కీర్తితశ్చ తథాఽన్యతోవాత ఉదీరితశ్చ
దృష్టిస్తథాఽమ్లాధ్యుషితా శిరాణాముత్పాతహర్షౌ చ సమస్తనేత్రే.
ఏవం సమస్తనేత్రే స్యూ రోగాస్సప్తదశైవ చ
తేషామిహ పృథగ్వక్ష్యే యథావల్లక్షణాన్యపి. ౧౧౮

ము, శిరః ప్రహర్షము అను ... వ్యాధులు సమస్త నేత్రమునందును జనించును. వానిలక్షణములను వివరించెదను-

అభిష్యన్దాశ్చత్వారః

మూ. వాతపిత్తాత్కఫాద్రక్తాదభిష్యన్దశ్చతుర్విధః
ప్రాయేణజాయతే ఘోరస్సర్వనేత్రామయాకరః. ౧౨౦

తా:—సమస్త నేత్రరోగములకు ఉత్పత్తికారణమును భయంకరమునునగు అభిష్యందవ్యాధి వాతపిత్తకఫరక్తములచే జనించుటవలన నాలుగువిధములుగ నుండును.

వాతాభిష్యన్దః

మూ. నిస్తోదన స్తమ్భన రోమహర్షసజ్ఘర్షపారుష్య శిరోభితాపాః
విశుష్కభావశ్శిశిరాశ్రుతాచ వాతాభిపన్నేనయనే భవన్తి. ౧౨౧

తా:—వాతాభిష్యందమునందు కన్నులయందు సూదులతోపొడిచినటులపోటు, జడముగనుండుట, గగుర్పాటు, కన్నులయందు గరగరలాడుచుండుట, కన్నులు రూక్షములుగనుండుట, తలనొప్పి, కండ్లయందు పుసులుగట్టకుండుట, కన్నులనుండి చల్లనినీరుగారుట ఈలక్షణములు జనించును.

పిత్తాభిష్యన్దః

మూ. దాహప్రపాకౌశిశిరాభినన్దాధూమాయనం బాష్పసముద్భవశ్చ
ఉష్ణాశ్రుతా పీతకనేత్రతాచ పిత్తాభిపన్నే నయనేభవన్తి. ౧౨౨

తా:—పిత్తాభిష్యందమునందు కన్నులయందుమంట, పండుట, శీతలోపచారములందు కోరికగలుగుట, పొగవెడలినటులుండుట, మిక్కిలి వేడియైనకన్నీరు అధికముగవెడలుచుండుట, కన్నులు పచ్చగనుండుట అనునీలక్షణములు జనించును.

శ్లేష్మాభిష్యన్దః

మూ. ఉష్ణాభినన్దా గురుతాఽక్షిశోథఃకణ్డూపదేహావతిశీతతాచ
స్రావోబహుః పిచ్ఛిలఏవచాపి కఫాభిపన్నే నయనేభవన్తి. ౧౨౩

తా:—శ్లేష్మాభిష్యందమునందు ఉష్ణోపచారములయందిచ్ఛ జనించుట, కన్నులు ...

మూ. తామ్రాశ్రుస్తామ్రనేత్రశ్చ రాజ్యస్సమన్తాదతిలోహితాశ్చ
పిత్తస్యలిఙ్గానిచ యానితానిరక్తాభిపన్నే నయనేభవన్తి. ౧౨౪

తా:—రక్తాభిష్యందమునందు ఎఱ్ఱనికన్నీరు వెడలుచుండుట, కండ్లుయెఱ్ఱగనుండుట, కండ్లయందు యెఱ్ఱనినారలువ్యాపించి యుండుట, పిత్తాభిష్యందమునందుగలుగు దాహపాకాదిలక్షణములు జనించుట అనునీలక్షణములు గలుగును.

అధిమన్థానామభిష్యన్దజన్యత్వమాహ

మూ. వృద్ధైరేతైరభిష్యన్దైర్నరాణామక్రియావతామ్
తావన్తస్త్వధిమన్థాస్స్యుర్నయనేతీవ్రవేదనాః. ౧౨౫
ఉత్పాట్యతఇవాత్యర్థం తథానిర్మథ్యతేఽపిచ
శిరసోఽర్ధన్తు తం విద్యాదధిమన్థం స్వలక్షణైః. ౧౨౬

తా:—అభిష్యందము జనించినవెంటనే తగిన చికిత్సచేసికొనక ఉపేక్ష చేసినయెడల ఆవ్యాధి క్రమముగ వృద్ధిబొంది వాతాభిష్యందమువలన వాతాధిమంథంబును, పిత్తాభిష్యందమువలన పిత్తాధిమంథంబును, కఫాభిష్యందమువలన కఫాధిమంథంబును, రక్తాభిష్యందమువలన రక్తాధిమంథంబునుజనించును. ఈ యధిమంథవ్యాధియందు కండ్లయందు తీవ్రమైన వేదనకలుగుట, కన్నులయందు పెకలించిన విధముగను కలియబెట్టినటులను బాధకలుగుట, శిరస్సునందర్ధభాగమున మిక్కుటమైన వేదనగలుగుట, వాతాభిష్యందలక్షణములతో గూడియుండుట అను లక్షణములు కలుగును.

మూ. హన్త్యదృష్టిం శ్లైష్మికస్సప్తరాత్రాదాద్వ్యధిఘోరో రక్తజఃపఞ్చరాత్రాత్
షడ్రాత్రాద్వావాతికోవైనిహన్యాన్మిథ్యాచారాత్పైత్తికస్సద్యఏవ.

తా:—ఈ యధిమంథవ్యాధులయందు అపథ్యసేవ చేసినయెడల కఫాధిమంథము యేడురాత్రులలోపలను, రక్తజాధిమంథము అయిదురోజులలోపలను, వాతాధిమంథము ఆఱుదినములలోపలను, పిత్తాధిమంథము మూడురాత్రులలోపలను దృష్టిని చెరచును. ఈ కాలనియమము వ్యాధిప్రభావము చేగలుగునని యెఱుంగనది.

సశోథనేత్రపాకః

మేశించుచుండి ...
యెరుంగునది.

అశోథనేత్రపాకః

మూ. శోథహీనానిలిఙ్గాని నేత్రపాకేత్వశోథకే.

తా:—కన్నులయందు దురద, నేత్రములంటుకొనుట, కన్నీరుగారుట, నేత్రము పండినమేడి పండువలె యెఱ్ఱగనుండి వాపుజనించక పక్వమైనయెడల అశోథనేత్రపాకమని యెఱుంగవలయును.

హతాధిమన్థమాహ

మూ. ఉపేక్షణాదక్షియదాఽధిమన్థో వాతాధిక శ్శోషయతిప్రసహ్య
రుజాభిరుగ్రాభి రసాధ్యఏష హతాధిమన్థః ఖలునామరోగః. ౧౩౦

తా:—వాతాధిమంథమును చికిత్సచేయక ఉపేక్షించినయెడల అయ్యది మిక్కిలి తీక్ష్ణములైన బాధలనుకలిగించి నేత్రమును శోషింపజేయును అనగా దృష్టిని నశింపజేయును. దీనిని హతాధిమంథమందురు. ఇయ్యది అసాధ్యము.

వాతపర్యయమాహ

మూ. వారంవారఞ్చపర్యేతి భ్రువౌనేత్రేచమారుతః
రుజాభిస్సహతీవ్రాభి స్సజ్ఞేయోవాతపర్యయః. ౧౩౧

తా:—వాతము ప్రకోపించి ఒకప్పుడు కనుబొమలయందును ఒకప్పుడు కన్నులయందును మాటిమాటికి సంచరించుచు తీవ్రమైన బాధలను కలిగించుచున్న యెడల దానిని వాతపర్యయమని యెఱుంగవలయును.

శుష్కాక్షిపాకమాహ

మూ. యత్కూణితం దారుణరూక్షవర్త్మ సన్దహ్యతేచాఽవిలదర్శనంయత్
సుదారుణం యత్ప్రతిబోధనేచ శుష్కాక్షిపాకోపహతం తదక్షి. ౧౩౨

తా:— ... రెప్పలు కఠినములుగను, రూక్షములుగను, మంటతో గూడినవి

## అన్యతో వాతమాహ

మూ. యస్యావటూకర్ణ శిరోహనుస్థో మన్యాగతో వాప్యనిలోఽన్యతో వా
కుర్యాద్రుజం భ్రువిలోచనే చ తమన్యతో వాతముదాహరన్తి. ౧౩౩

తా:—పెడతల, చెవులు, తల, దౌడలు, మన్య వీనియందైనను, వేరొక ప్రదేశమునందైనను, ప్రకోపించినవాతము కనుబొమలయందును కన్నులయందును బాధను కలిగించినయెడల అన్యతో వాతమని వచించెదరు.

"విదేహేనాప్యుక్తమ్" మన్యానామన్తరేవాయు రుత్థితః పృష్ఠతోఽపి వా
కరోతి భేదం నిస్తోదం శఙ్ఖే చాక్ష్ణో ర్భ్రువోస్తథా
తమాహురన్యతో వాతం రోగం దృష్టివిదో జనాః. ౧౩౪

తా:—కంఠమున కిరుపార్శ్వములందలి నరములయందైనను వెనుక ప్రక్కనైనను, కణతలయందైనను వాతము ప్రకోపించి కణతలు, కన్నులు, కనుబొమలు వీనియందు పగులగొట్టిపట్టుల పోటును గలిగించినయెడల దీనిని అన్యతో వాతమని నేత్రవైద్యులు వచించెదరు అని విదేహునిమతము

## అమ్లాధ్యుషితమాహ

మూ. శ్యావం లోహితపర్యన్తం సర్వమక్షి ప్రపచ్యతే
సదాహశోథం సాస్రావ మమ్లాధ్యుషితమమ్లతః. ౧౩౫

తా:—అమ్లపదార్థములను అధికముగ సేవించుటవలన పిత్తము ప్రకోపించి నేత్రము కొంచెము నల్లగను కనుగొనలెర్రగను యుండి మంట, వాపు, స్రావము వీనితోఁగూడి నేత్రమంతయు పాకముఁబొందెనేని అమ్లాధ్యుషితమని యెరుంగవలయును.

## శిరోత్పాతమాహ

మూ. అవేదనా వాపి సవేదనా వా యస్యాక్షి రాజ్యో హి భవన్తి తామ్రాః
ముహుర్విరజ్యన్తి చ యాస్స తాదృగ్వ్యాధిః శిరోత్పాత ఇతి ప్రదిష్టః.

తా:—కండ్లయందలి రేఖలు వేదనతోఁగూడిగాని వేదనలేకగాని ఎర్రగనగుచు పలుమారు మిక్కిలి యెరుపును జెందుచుండినయెడల శిరోత్పాతమని యెరుంగునది.

## శిరాప్రహర్షమాహ

కముగ స్రవించుట, వస్తుజాలమును చూడజాలకుండుట అనునీలక్షణములుజనింతురు. దీనిని శిరాప్రహర్ష మని వచించెదరు.

## ఆమ నేత్రరోగలక్షణమ్

మూ. ఉదీర్ణవేదనంనేత్రం రాగశోఫసమన్వితమ్
ఘర్ష నిస్తోద శూలాశ్రుయుక్త మామాన్వితంవిదుః. ౧౩౯

తా:—కన్నులు తీవ్రమైన వేదన, యెరుపు, వాపు, సూదులతో పొడిచినటులపోటు, నొప్పి, స్రావము ఈ లక్షణములతోగూడి గరగరలాడుచుండెనేని దానిని ఆమ నేత్రరోగమని యెరుంగునది.

## పక్వ నేత్రరోగలక్షణమ్

మూ. మన్దవేదనతా కణ్డూ స్సంరమ్భాశ్రుప్రశాన్తతా
ప్రసన్నవర్ణతాచాక్ష్ణో ర్నిరామస్యచలక్షణమ్. ౧౩౯

తా:—కన్నులయందు బాధ స్వల్పముగనుండుట, దురదజనించుట, వాపు, కన్నీరు తగ్గియుండుట, స్వాభావికమైన వర్ణముకలిగియుండుట ఈ లక్షణములుకలిగినయెడల నేత్రరోగము పక్వమైనదని యెరుంగునది.

## నేత్రరోగే ఉపచారాః

మూ. సేక ఆశ్చ్యోతనం పిణ్డీ బిడాల స్తర్పణంతథా
పుటపాకోఞ్జనం చైభిః కల్పైర్నేత్రముపాచరేత్. ౧౪౦

తా:—సేకము, ఆశ్చ్యోతనము, పిండి, బిడాలము, పుటపాకము, అంజనము అనునీచికిత్సావిశేషములచే సమస్త నేత్రరోగములను ఉపచరించవలయును.

## సేకవిధిః-

మూ. సేకస్తుసూక్ష్మధారాభి స్సర్వస్మిన్నయనేహితః
మీలితాక్షస్యమర్త్యస్య ప్రదేయశ్చతురఙ్గులాత్. ౧౪౧

తా:—రోగిని వెల్లకిలపరుండబెట్టి నేత్రములు మూసికొనియుండునటులచేసి సేకము చేయదగిన ద్రవద్రవ్యముచే నాలుగంగుళ్ళెత్తునుండి సూక్ష్మధారలుగపడునటుల విడుచుట సేకమనబడును

షట్స్వాస్నేహేసేకేషు చతుర్భిశ్చైవరోపణే
వాక్మాత్రైశ్చతిభిః కార్య స్సేకో లేఖనకర్మణి
కార్యస్తుదివసే సేకో రాత్రౌవాఽత్యయికేగదే. ౧౪౩

తా:— వాతజనేత్రవ్యాధులయందు స్నేహద్రవ్యములతో చేయునట్టి స్నేహనసేకమును, రక్తజనేత్రవ్యాధులయందును పిత్తజనేత్రవ్యాధులయందును రోపణ (వ్రణమునుఆర్చు) సేకమును, కఫజనేత్రవ్యాధులయందు లేఖన (కోయునట్టి) సేకమును చేయవలయును.

స్నేహనసేకమునందు ఆరువందల రెప్పపాట్లకాలమువరకును, రోపణసేకమునందు నాలుగువందల రెప్పపాట్లకాలమువరకును, లేఖనసేకమునందు మూడువందల రెప్పపాట్లకాలమువరకును సేకమును చేయుచుండవలయును. సేకమును పగటియందేచేయవలయును. రోగము ఉపద్రవకరముగనున్నయెడల రాత్రులయందును చేయవగును.

మూ. నిమేషోన్మేషణంపుంసా మఙ్గుల్యోశ్ఛోటికాథవా
గుర్వక్షరోచ్చారణంవా వాఙ్మాత్రేయంస్మృతాబుధైః. ౧౪౪

తా:— రెప్పపాటుకాలము, చిటికవేయునంతకాలము, గుర్వక్షరమునుచ్చరించునంతకాలము ఇవి వాఙ్మాత్రలని చెప్పబడును.

ఆశ్చ్యోతనవిధిః

మూ. అథత్వాశ్చ్యోతనంకార్యం నిశాయాంనకథఞ్చన
ఉన్మీలితేఽక్ష్ణిదృఙ్మధ్యే బిన్దుభిర్ద్వ్యఙ్గులాద్ధితమ్. ౧౪౫
బిన్దవోష్టౌఽలేఖనేషు స్నేహనేదశబిన్దవః
రోపణేద్వాదశప్రోక్తా స్తే శీతే కోష్ణరూపిణః. ౧౪౬
ఉష్ణేచశీతరూపాస్స్యు స్సర్వత్రైవై షనిశ్చయః
వాతేతిక్తం తథాస్నిగ్ధం పిత్తే మధురశీతలమ్. ౧౪౭
తిక్తోష్ణరూక్షఞ్చకఫే క్రమాదాశ్చ్యోతనంహితమ్
ఆశ్చ్యోతనానాంసర్వేషాం మాత్రాస్యాద్వాక్శతోన్మితా. ౧౪౮

తా:— [illegible]

శోషణ లేఖన భేదములచే త్రివిధములుగనుండును. లేఖనకర్మయందు ఎనిమిది బిందువులను, స్నేహన కర్మయందు పది బిందువులను, రోపణకర్మయందు పండ్రెండు బిందువులను నేత్రములందు వేయవలయును.

ఈ యాశ్చోతనద్రవము శీతకాలమునందు నులివెచ్చగను, ఉష్ణకాలమునందు చల్లగనునుండు నటుల నుపయోగించవలయును. వాతజ నేత్రరోగమునందు చేదుగను స్నిగ్ధముగనునుండు ద్రవ్యములతోడను, పిత్తజ నేత్రరోగములందు మధురముగను శీతలముగను నుండుద్రవ్యములతోడను, కఫజనేత్ర రోగములయందు తిక్తరసము ఉష్ణవీర్యము, రూక్షగుణము ఇవిగలద్రవ్యములతోడను ఆశ్చోతనము చేయుట హితకరముగనుండును. ఆశ్చోతనములన్నిటియందును నూరు రెప్పపాట్లకాలముపరకును ఔషధమును వేయుచుండవలయును.

బిడాలకవిధిః

మూ. బిడాలకోబహిర్లేపో నేత్రే పక్ష్మవివర్జితే
తస్యమాత్రాపరిజ్ఞేయా ముఖలేపవిధానవత్. ౧౫౦

తా:—నేత్రములనుమూసికొనునటులచేసి రెప్ప వెంట్రుకలకు తగులకుండ నేత్రములపైన మట్టునుపట్టువేయుటయే బిడాలకమనబడును. దీనిపరిమాణము ముఖలేపమునందువలె నెరుంగునది.

తర్పణవిధిః

మూ. అథతర్పణకంవచ్మి నేత్రతృప్తికరం పరమ్
వాతాతపరజోహీనే దేశేచోత్తానశాయినః
అధారౌమాషచూర్ణేన క్లిన్నేనపరిమణ్డలౌ. ౧౫౧
సమాదృఢావసంబాధౌ కర్తవ్యౌనేత్రకోశయోః
పూరయేద్ఘృతమణ్డేన విలీనేన సుఖోదకైః. ౧౫౨
అథవా శతధౌతేన సర్పిషా క్షీరజేనవా
నిమజ్జన్త్యక్షిపక్ష్మాణి యావతా తావదేవహి. ౧౫౩
పూరయేన్మీలితేనేత్రే తతఉన్మీలయేచ్ఛనైః
ధారయేద్వర్త్మరోగేషు వాఙ్మాత్రాణాంశతంబుధః. ౧౫౪
స్వచ్ఛేకఫే సన్ధిరోగే మాత్రాపఞ్చశతం హితమ్
శుక్లేచషట్ఛతం కృష్ణరోగే సప్తశతం మతమ్. ౧౫౫

తర్పణాత్తృప్తిలిఙ్గాని నేత్రిస్యైతానిలక్షయేత్. ౧౫౭

సుఖస్వప్నావబోధత్వం వైశద్యంవర్ణపాటవమ్
నిర్వృత్తిర్వ్యాధిశాన్తిశ్చ క్రియాలాఘవమేవచ. ౧౫౮

అథసాస్రుగురుస్నిగ్ధం నేత్రింస్యా దతితర్పితమ్
రూక్షమస్రావిలంభుగ్నం నేత్రంస్యా ద్ధీనతర్పితమ్
రూక్షస్నిగ్ధోపచారాభ్యా మేతయోస్స్యాత్ప్రతిక్రియా. ౧౫౯

యచ్చక్షుఃపరిశుష్కఙ్చ నేత్రం కుటిలమావిలమ్
తిమిరార్జునశుక్రాద్యై రభిష్యన్దాధిమన్థకైః ౧౬౦

శుష్కాక్షిపాకశోథాభ్యాం యుతం వాతవిపర్యయైః
తన్నేత్రింతర్పణేయోజ్యం నేత్రిరోగవిశారదైః ౧౬౧

దుర్దినాత్యుష్ణశీతేషు చిన్తాయాసభ్రిమేషుచ
అశాన్తోపద్రవేచాక్ష్ణితర్పణం నప్రశస్యతే. ౧౬౨

తా:— నేత్రిములకు తృప్తినిగలింపునట్టి చికిత్సలు తర్పణ చికిత్సలనబడును. వానిని చెప్పెదను.

గాలి, ఎండ, దుమ్ము యివిలేనిస్థలమున రోగిని వెల్లికిల పరుండబెట్టి మినపపిండిని నీటితో జిగురువచ్చునంతవరకునూరి కంటిచుట్టును సమముగను, దృఢముగను, కుదురువలెను కట్టి నేత్రిములను మూసికొనునటులచేసి రెప్పవెంట్రుకలు మునుగువరకుమాత్రిము నేతిని నులివెచ్చని ఉదకముతో కలిపిగాని, శతధౌత ఘృతమునుగాని, పాలనుండి తీయుబడిన ఘృతమునుగాని ఆ కుదురులోబోసి పిమ్మట నేత్రిములను మెల్ల మెల్లగా తెరచునటుల చేయవలయును. దీనినే తర్పణమనియెదరు.

వర్త్మరోగములందు నూరురెప్పపాట్లకాలమును, కేవల కఫజనిత నేత్రివ్యాధులయందును, సంధిరోగములయందును అయిదువందల రెప్పపాట్లకాలము వరకును, శుక్లమండలమందు జనించు వ్యాధులయందు ఆరువందల రెప్పపాట్ల కాలమువరకును, కృష్ణమండలమునందు జనించు వ్యాధులయందు యేడువందల రెప్పపాట్లకాలమువరకును, దృష్టిమండలమున జనించువ్యాధులయందు యెనిమిదివందల రెప్పపాట్లకాలము వరకును, అధిమంథమునందును, వాతజనిత నేత్రరోగములందును వేయిరెప్పపాట్ల కాలమువరకు ను తర్పణచికిత్సయందుపయోగింపబడిన ఔషధమును ధరించియుండవలయును.

ఈతర్పణచికిత్సను ఒకదినముగాని, మూడుదినములుగాని, అయిదుదినములుగాని, అంతకు యెక్కువగగాని తర్పణలక్షణము లగుపడువరకును చేయవలయును.

సుఖముగ నిద్రబోవుట, సుఖముగ మేలుకొనుట, నేత్రములు నిర్మలముగనుండుట, స్వాభావ

గమునగలుగు లక్షణములని యెఱుంగవలయును.

నేత్రములు రూక్షముగనుండుట, కలకబారి యెఱ్ఱగనుండుట, నేత్రములు లోపలికి లాగినటులనుండుట ఇయ్యవి హీనతర్పణ లక్షణములని యెఱుంగునది.

అతితర్పణమునందు రూక్ష్యమును గలిగించు ఉపచారములను, హీనతర్పణమునందు స్నిగ్ధోపచారములను చేయవలయును.

నేత్రము శుష్కించుట, కుటిలముగనుండుట, కలుషముగనుండుట, రెప్పలంటీలుట, శిరోత్పాతము, కష్టముగ నేత్రములను తెరచుట, తిమిరము, అర్జునము, శుక్రములు, అభిష్యందము, అధిమంథము, శుష్కాక్షిపాకము, అక్షిశోథ, వాతవిపర్యయము ఈరోగములుగలవారిని తర్పణచికిత్సలచే నుపచరించవలయును.

దుర్దినము, అత్యుష్ణముగను అతిశీతముగనుండు దినములు వీనియందును, చింత, శ్రమ, భ్రమ ఇవిగలవారికిని, నేత్రరోగోపద్రవములు శాంతించనివారికిని తర్పణచికిత్సను చేయరాదు.

## పుటపాకవిధిః

మూ. అతఊర్ధ్వంప్రవక్ష్యామి పుటపాకస్యసాధనమ్
ద్వౌబిల్వమాత్రౌమాంసస్య పిణ్డౌస్నిగ్ధౌసుపేషితౌ. ౧౯౩
ద్రవ్యాణాంబిల్వమాత్రంతు ద్రవాణాంకుడవోమతః
తదేకస్థంసమాలోడ్య పత్రైస్సుపరివేష్టితమ్. ౧౯౪
పుటపాకేనతత్పక్త్వా గృహ్ణీయాత్తద్రసంబుధః
తర్పణోక్తవిధానేన యథావదవచారయేత్. ౧౯౫

తా:—జింక మొదలగువానిమాంసమును రెండుపలములు గ్రహించి దానిని ఘృతాదిస్నేహపదార్థములతో మెత్తగనూరి అందుశుష్కద్రవ్యములను చేర్చవలయునేని ఒకపలప్రమాణముగను, పాలు నీళ్ళు మొదలగుద్రవములను కుడవపరిమాణము (నాలుగుపలములు) గను కలిపి అంతయును మరలబాగుగనూరి ముద్దజేసి దానిపై నేరేడు మామిడి మొదలగువాని ఆకులనుచుట్టి పుటపాకవిధానముచే పక్వముచేసి పిదప ఆముండలోనిరసమును పిండుకొని పూర్వోక్త తర్పణవిధిప్రకారము ఆరసమును నేత్రములయందు పోయవలయును. దీనిని పుటపాకమందురు.

మూ. స్నేహనోలేఖనశ్చైవ రోపణశ్చేతితిసస్త్రిధా
దృష్టిమధ్యేనిషేచ్యస్స నిత్యముత్తానశాయినః. ౧౯౬

[illegible] కృతః
స్నేహనః పుటపాకస్తు ధార్యో ద్వే వాక్శతే దృశి. ౯౭

తా:—మాంసము, వస, మజ్జ, మేదస్సు వీనిలో దేనినైన నేతితో నూరి అందు మధురములగు కాకోల్యాది గణద్రవ్యముల చూర్ణమును కలిపి పరిభాషానుసారముగ పుటపాకము చేసి అందలి రసమును తర్పణవిధి ప్రకారము నేత్రములలో పోసి ఇన్నూరు రెప్పపాట్లకాలము వరకు ఉంచుకొనవలయును. దీనిని స్నేహన పుటపాకమని వచించెదరు.

మూ. జాంగలానాం యకృన్మాంసైః లేఖనద్రవ్యసంయుతైః
కృష్ణలోహరజస్తామ్ర శంఖవిద్రుమసింధుజైః. ౯౮
సముద్రఫేనకాసీస స్రోతోజ దధి మస్తుభిః
లేఖనో వాక్శతం ధార్యస్తస్య తావద్ధి ధారణమ్. ౯౯

తా:—జింక మొదలగు జాంగలజంతువుల యొక్క యకృత్తునందలి మాంసము, లోహచూర్ణము, తామ్రచూర్ణము, శంఖచూర్ణము, పగడచూర్ణము, సైంధవలవణము, సముద్రపు నురుగు, అన్నభేది, సౌవీరాంజనము వీనిని పెరుగుమీది తేటతో నూరి ముద్దజేసి పుటపాకము చేసి అందలి రసమును పిండుకొని తర్పణవిధి ప్రకారము నేత్రములలో పోసికొని నూరు రెప్పపాట్లకాలము ఉంచుకొనవలయును. దీనిని లేఖనపుటపాకమని వచించెదరు.

మూ. స్తన్యజాంగలమధ్వాజ్య తిక్తకద్రవ్యపాచితః
లేఖనాత్త్రిగుణో ధార్యః పుటపాకస్తు రోపణః
విశరేత్తర్పణోక్తాంతు క్రియాం వ్యాపత్తిదర్శనే. ౧౦౦

తా:—జింక మొదలగు జాంగలజంతువుల మాంసము రెండుపలములను గ్రహించి నేతితో నూరి తిక్తరసప్రధానములగు ద్రవ్యములను ఒక పలమును గ్రహించి రెండుపలముల చనుబాలతోను, రెండు పలముల తేనెతోను బాగుగ నూరి ముద్దజేసి యా ముద్దను పై మాంసపు ముద్దలో కలిపి వెంటనే మరల బాగుగ నూరి పుటపాకము చేసి అందలి రసమును పిండుకొని నేత్రములయందు తర్పణవిధి ప్రకారము పోసి మున్నూరు రెప్పపాట్లకాలము ధరించియుండునటుల చేయవలయును. దీనిని రోపణపుటపాకమని వచించెదరు. పుటపాకము యొక్క హీనమిథ్యాతియోగముల వలన కలుగు ఉపద్రవములు శమించుటకు తర్పణ వ్యాపత్తియందు చెప్పబడిన చికిత్సలనే చేయవలయును.

మూ. హిత స్స్నిగ్ధోతిరూక్షస్య స్నిగ్ధస్యాపి హి లేఖనః
దృష్టేర్బలార్థమితరః పిత్తాసృగ్వ్రణవాతనుత్. ౧౦౧

తా:—నేత్రములు రూక్షముగనుండినయెడల స్నేహనపుటపాకమును, స్నిగ్ధములుగనున్న

మూ. అథసమ్యక్వదోషస్య ప్రాప్తమఞ్జనమాచరేత్
అఞ్జనంక్రియతే యేన తద్ద్రవ్యఞ్చాఞ్జనంమతమ్. ౧౦౨

తా:—నేత్రవ్యాధులయందు లంఘనాదులచే దోషములు పక్వమైనపిమ్మట అంజనచికిత్సను చేయవలయును. ఏ ద్రవ్యముచే అంజనము చేయబడునో ఆ ద్రవ్యముకూడ అంజనమని చెప్పబడును.

మూ. గుటికారసచూర్ణాని త్రివిధాన్యఞ్జనానితు
కుర్యాచ్ఛలాకయాఽఙ్గుల్యా హీనానిచయథోత్తరమ్. ౧౦౩

తా:—అంజనములు గుటికలు (వర్తులు)గను, స్వరసరూపముగను, చూర్ణరూపముగను మూడువిధములుగనుండును. అందు చూర్ణరూపముగనుండు అంజనముకంటె స్వరసరూపముగనుండు అంజనమును, స్వరసరూపముగనుండు అంజనముకంటె గుటికారూపముగనుండు అంజనమును ఒకదానికన్న నొకటిశ్రేష్ఠముగనుండును. ఈఅంజనములను శలాకతోగాని వ్రేలితోగాని కంటియందు వేయవలయును.

మూ. స్నేహనం రోపణఞ్చాపి లేఖనం తత్త్రిధాపృథక్
మధురంస్నేహసమ్పన్నమఞ్జనం స్నేహనంమతమ్. ౧౦౪

కషాయతిక్తరసయుక్సస్నేహం రోపణంస్మృతమ్
అఞ్జనం క్షారతీక్ష్ణామ్లరసైర్లేఖనముచ్యతే. ౧౦౫

తా:—స్నేహనాంజనము, రోపణాంజనము, లేఖనాంజనము అని పూర్వోక్త అంజనములు ప్రత్యేకము మూడువిధములుగనుండును. మధురరసము స్నేహము వీనితో కూడుకొనియుండు అంజనము స్నేహనాంజనమనబడును. వగరు, చేదు, స్నేహము వీనితో కూడుకొనిన అంజనము రోపణాంజనమనబడును. క్షారము, తీక్ష్ణమైనఆమ్లరసము వీనితోకూడుకొనియుండు అంజనము లేఖనాంజనమనబడును.

మూ, హరేణుమాత్రాంకుర్వీత వర్తింతీక్ష్ణాఞ్జనేభిషక్
ప్రమాణంమధ్యమేసార్ధం ద్విగుణంతుమృదావభవేత్. ౧౦౬

తా:—అంజనద్రవ్యము తీక్ష్ణవీర్యముగలదైనయెడల దానితోచేయు వర్తి రేణుకగింజ ప్రమాణముగలదిగ నుండవలయును. అంజనద్రవ్యము మధ్యమముగనుండినయెడల ఒకటిన్నర రేణుకగింజ ప్రమా

మూ. రసక్రియాతూత్తమా స్యా త్త్రివిడఙ్గమితాహితా
మధ్యమా ద్వివిడంగా సా హీనా త్వేకవిడఙ్గికా. ౨౦౭

తా:—మూడు హాయువిడంగముల ప్రమాణముగల రసక్రియ ఉత్తమరసక్రియయనియు, రెండువిడంగములు ప్రమాణముగల రసక్రియ మధ్యమరసక్రియయనియు, ఒకవిడంగప్రమాణముగల రసక్రియ అధమరసక్రియయనియు నేత్రచికిత్సకులు వచించెదరు.

మూ. శలాకాస్స్నేహనేచూర్ణే చతస్రః పాప్రిహరణ్జనే
రోపణే తాస్తు తిస్రస్స్యుస్తేడభే లేఖనే స్మృతే. ౨౦౮

తా:—చూర్ణరూపముగనుండు స్నేహనాంజనమును నాల్గుశలాకల ప్రమాణగును, చూర్ణరూపముగనుండు రోపణాంజనమును మూడుశలాకల ప్రమాణమును, చూర్ణరూపముగనుండు లేఖనాంజనమును రెండుశలాకల ప్రమాణమును నేత్రములయందు వేయవలయును.

## శలాకాలక్షణమ్

మూ. ముఖయోః కుణ్ఛితాశ్లక్ష్ణా శలాకాష్టాఙ్గులోన్మితా
అశ్మజా ధాతుజా యా స్యాత్కలాయపరిమణ్డలా. ౨౦౯

తా:—శలాకను రత్నాదులతోనైనను, సువర్ణాదిలోహములతోనైనను నిర్మించవలయును. మరియు నది ఎనిమిదిఅంగుళముల ప్రమాణముగలదిగను, నునుపుగను, కొనలయందు పలుచగను, బటాణిగింజంతలావుగలదిగను ఉండవలయును.

మూ. వర్షా స్వనభ్రే నత్యుష్ణే వసన్తేచ సదైవహి
ప్రాతస్సాయఞ్చ తత్కుర్యా న్నచకుర్యాత్సదైవహి. ౨౧౦

తా:—వర్షాకాలములో మబ్బులేనిదినమునందును, వసంతఋతువులో సమశీతోష్ణముగనుండు దినమునందును అంజనమును వేయవలయును. అంజనమును ప్రాతస్సాయంకాలములందుమాత్రము వేయవలయును. ఇతరకాలములందు వేయంజనదు.

మూ. శ్రాన్తేప్రరుదితే భీతే పీతమద్యే నవజ్వరే
అజీర్ణే వేగఘాతేచ నాఞ్జనం సమ్ప్రశస్యతే. ౨౧౧

మూ. నేకో దినానిచత్వారి లఙ్ఘనం భోజనే రసః
స్వాదు స్తిక్తశ్చ లేపశ్చ బాష్ప స్వేదనమేవచ
ఏతానినేత్రరోగాణాం సామానాంపాచనానిహి. ౧౦౨

తా:—ఆమ నేత్రరోగమునందు పాచనముకొరకు సేకము చేయుట, నాలుగుదినములు లంఘనము చేయుట, లంఘనానంతరము తిక్తరసము, మధురరసము గల ఆహారమునుపయోగించుట, పట్టువేయుట బాష్ప (మృదు) స్వేదము అను నీచికిత్సలను చేయవలయును.

మూ. అఞ్జనం సర్పిషఃపానం కషాయం గురుభోజనమ్
నేత్రరోగేషుసామేషు స్నానఞ్చ పరివర్జయేత్. ౧౦౩

తా:—ఆమ నేత్రరోగమునందు అంజనము, ఘృతపానము, కషాయరససేవనము, గురుపదార్థ భోజనము, స్నానము వీనిని వర్జించవలయును.

లఙ్ఘనేన నేత్రరోగాణాంశాన్తిః

మూ. అక్షికుక్షిభవారోగాః ప్రతిశ్యాయ వ్రణజ్వరాః
పఞ్చైతేపఞ్చరాత్రేణ రోగా నశ్యన్తి లఙ్ఘనాత్. ౧౦౪

తా:—నేత్రరోగములు, కుక్షియందుజనించు ఆమాజీర్ణాదివ్యాధులు, ప్రతిశ్యాయము, వ్రణములు, జ్వరములు, అను నీయైదును ఐదుదినములు ఉపవాసము చేసినయెడల నశించును.

మూ. పట్నప్తతి ర్లోచనజానికారా తేషామభిష్యన్దనముఖ్యకానామ్
శ్లేష్మాశ్రయత్వా దిహలఙ్ఘనంప్రా క్ప్రశస్యతేముద్గరసౌదనఞ్చ. ౧౦౫

తా:—నేత్రరోగములు డెబ్బదియారింటిలో అభిష్యందమువలనగలిగిన నేత్రవ్యాధులందు కఫము ప్రధానముగనుండుటవలన తన్నివారణకొరకు మొదట నే లంఘనము చేయించవలయును, పిమ్మట పెసరకట్టుతోడ ఆహారమును భుజించునటుల చేయవలయును.

సామే చక్షౌ నిషిద్ధకర్మాణి

... నడుచును.
కాబట్టి అంజనము, పూరణము, కషాయపానము అనువీనిని ఉపయోగించరాదు.

### గణ్డూషాదిహీనానా మక్షిరోగసమ్భవమాహ

మూ. గణ్డూషాఞ్జననస్యాదిహీనానాం కఫకోపతః
షట్సప్తతిర్నేత్రరోగా దున్నహాస్స్యురుపేక్షితాః. ౨౧౭

తా:—స్వస్థవృత్తమునందు జెప్పబడిన గండూషము, అంజనము, నస్యము మొదలగు చికిత్సలనుచేయక ఉపేక్షించుటచే కఫము ప్రకోపించి భయంకరరూపములగు డెబ్బదియారువిధములగు నేత్రరోగములను కలిగించును.

### దృష్టిగతరోగచికిత్సా

మూ. వర్జయేదుపసర్గోత్థాం గమ్భీరాం హ్రస్వసంజ్ఞితామ్
కాచాంస్తుయాపయేత్సర్వా న్నకులాన్ధ్యంత థైవచ. ౨౧౮

తా:—దృష్టిగతవ్యాధులలో మసూరిక మొదలగు వ్యాధులచే ఉపద్రవముగ జనించిన గంభీరిక, హ్రస్వజాత్యము ఈరెండును అసాధ్యములుగాన చికిత్సించకవిడువవలయును. కాచరోగములు, నకులాంధ్యముయియ్యవి యాప్యములుగనుండును గాన ఉచితచికిత్సలచే యాపనముచేయవలయును.

మూ. తిమిరంనేత్రరోగేషు కష్టంతద్యత్నతోహరేత్
మూలందృష్టివినాశస్య తిమిరంసుహృదాహృతమ్
ఋషిభిస్తూదితంతస్మా త్తస్యకుర్యాచ్చికిత్సితమ్. ౨౧౯

తా:—తిమిరవ్యాధి దృష్టిని నశింపజేయు నదగుటవలన కష్టసాధ్యముగనుండును. కాబట్టి అట్టి తిమిరవ్యాధియందేర్పడుమండలమును ప్రయత్నపూర్వకముగ శస్త్రాదిసాధనములచే తీసివేయవలయును అని మహర్షులచే చెప్పబడెను.

### వాతికతిమిరచికిత్సా

మూ. స్నిగ్ధాని నస్యాఞ్జనశోధనాని వాకాఃపుటానామథతర్పణఞ్చ
ఘృతస్యపానాన్యథవస్తికర్మ కుర్యా దభీక్ష్ణంతిమిరేఽనిలోత్థే. ౨౨౦

మూ. దశమూలాదినాపక్వం ఘృతందుగ్ధచతుర్గుణమ్
త్రిఫలాకల్కసంయుక్తం తిమిరే వాతజే పిబేత్. ౧౧౦

తా:—దశమూలములు మొదలగు వాతహరములగు ద్రవ్యములచే సిద్ధముచేయబడిన కషాయము నాలుగుభాగములు, ఘృతము ఒక భాగము, పాలు నాలుగుభాగములు, త్రిఫలాకల్కము ఘృతములో నాల్గవభాగము ఇటుల వీనినన్నిటినొకటిగ చేర్చి ఘృతపక్వముగ కాచి సేవించినయెడల వాతజ తిమిర వ్యాధినశించును.

దశమూలీఘృతం అపరమ్

మూ. వాతికే తిమిరే పక్వం దశమూలీరసే ఘృతమ్
త్రివృచ్చూర్ణసమాయుక్తం విరేకార్థం ప్రయోజయేత్. ౧౧౧

తా:—దశమూలకషాయముచే పక్వముచేయబడిన ఘృతమునందు త్రివృచ్చూర్ణమునుకలిపి వాతజతిమిరరోగులకు విరేచనముకొరకు నొసంగవలయును.

రాస్నాదిఘృతమ్

మూ. రాస్నాఫలత్రయక్వాథే దశమూలరసేశ్మృతమ్
కల్కేనజీవనీయానాం ఘృతం తిమిరనాశనమ్. ౧౧౩

తా:—రాస్నాకషాయము, త్రిఫలకషాయము, దశమూలకషాయము వీనియందు జీవనీయగణద్రవ్యములకల్కము, ఘృతము వీనిని పరిభాషానుసారముగ చేర్చి ఘృతపక్వముగకాచి సేవించినయెడల తిమిరవ్యాధి నశించును.

త్రిఫలాదిఘృతమ్

మూ. త్రిఫలాదశమూలానాం నిర్యూహందుగ్ధమిశ్రితమ్
గన్ధర్వతైలసంయుక్తం ప్రయుఞ్జీతవిరేచనమ్. ౧౧౪

తా:—త్రిఫలములు, దశమూలములు వీనికషాయమునందు పాలు, ఆముదము వీనినిచేర్చి విరేచనముకొరకు వాతికతిమిరరోగమునందు ఒసంగవలయును.

పైత్తికతిమిరచికిత్సా

తా:—పైత్తికతిమిరవ్యాధులను శీతవీర్యములుగల ద్రవ్యములచే సిద్ధము చేయబడిన అంజనము, ఆశ్చోతనము, తర్పణము, నస్యము, మృదువిరేచనము, తిక్తరసప్రధానమైన ద్రవ్యములచే సిద్ధము చేయబడిన ఘృతము, రక్తమోక్షణము అను వీనిచే చికిత్సించవలయును.

మూ. తిమిరే పిత్తజే సర్పి ర్జీవనీయ వరాశ్రృతమ్
పాయయిత్వా శిరాం విధ్యేత్స్నిగ్ధంతైలాకమ్భసైన్ధవైః
చూర్ణైర్మాక్షికసంయుక్తై రేచనం కారయేన్నరః. ౧౧౯

తా:—పిత్తజతిమిరరోగమునందు జీవనీయగణద్రవ్యములు త్రిఫలములు వీనికషాయముతో సిద్ధము చేయబడిన ఘృతమును పానము చేయించుట, శిరావ్యధనము చేయుట, చక్కెర, ఏలకులు, తెగడ, సైంధవలవణము వీనిచూర్ణమును తేనెతో కలిపి విరేచనమునకొసంగుట అను చికిత్సలను చేయవలయును,

## బలాదిఘృతమ్

మూ. బలాశతావరీ వీరా సితా శైలేయకైః పచేత్
త్రిఫలాసహితం సర్పిస్తిమిరఘ్నమనుత్తమమ్. ౧౨౦

తా:—బలామూలము, పిల్లిగడ్డలు, గృశ్నిపర్ణి, తెల్లతెగడ, రాతిపువ్వు వీనినిసమభాగములుగ గ్రహించి కల్కముచేసి కల్కమునకు నాలుగింతలు ఆవునెయ్యి, నేతికి నాలుగింతలు త్రిఫలాకషాయము వీనినన్నిటిని ఒకటిగ చేర్చి ఘృతపక్వముగకాచి సేవించినయెడల పిత్తజ తిమిరవ్యాధి నశించును. ఇయ్యది తిమిరవ్యాధులను పోగొట్టుటయందుత్తమమైనయోగము.

## సారివాదివర్తిః

మూ. సారివా త్రిఫలోశీర ముక్తా చన్దన పద్మకైః
పిష్టంవర్తీకృతం హన్తి పిత్తోత్థం తిమిరం నృణామ్. ౧౨౧

తా:—సుగంధిపాల, త్రిఫలములు, వట్టివేరు, ముత్యములు, చందనము, పద్మకాష్ఠము వీనిని సమభాగములుగగ్రహించి నీటితో మర్దించి కణికలను చేసి నేత్రములందంజనమువైచినయెడల పిత్తజ తిమిరవ్యాధులు నశించును

## శ్లైష్మికతిమిరచికిత్సా

లంఘనము అను చికిత్సలను చేయుచు వాసాఘృతము, త్రిఫలాఘృతము, పటోలఘృతము వీనిని పానార్థ మొసంగుచుండవలయును.

మూ. కఫోద్భవే వరాచవ్యశృతేక్వాథే శృతం హవిః
పాయయిత్వాశిరాంవిధ్యే ద్రేచనంతిమిరే భిషక్. ౧౩౦
యూథీ పథ్యా కణా శుణ్ఠీ కుసుమ్భస్యామ్బునిర్ఝరః
గోమూత్రక్వథితా శుణ్ఠీత్రివృత్సిద్ధావిరేచనమ్. ౧౩౧

తా:—కఫజతిమిరమునందు త్రిఫలములు, చవ్యము వీని కషాయముతో సిద్ధముచేయబడిన ఘృతమును పానము చేయించుట, సిరావ్యధనము చేయుట, చేమంతి, కరకవలుపు, పిప్పళ్ళు, శుంఠి వీని చూర్ణమును గాని, కుసుమపూలరసమును గాని గోమూత్రమునందు పక్వము చేయబడినశుంఠిని గాని త్రివృత్కషాయ సిద్ధమగు శుంఠిని గాని విరేచనము కొరకు నొసంగవలయును.

మరీచాదినస్యమ్

మూ. నస్యం మరీచయష్ట్యాహ్వ విడఙ్గామరదారుభిః. ౧౩౨

తా:—మిరియాలు, అతిమధురము, వాయువిడంగములు, దేవదారు వీనిచే నస్యముజేసినయెడల కఫజతిమిరము నశించును.

నేపాలాదివర్త్యఞ్జనమ్

మూ. నేపాల త్రిఫలాశఙ్ఖ కాన్తా వ్యోషణ్చ పేషితమ్
వర్తీకృతంబలాసోత్థ మంజనం తిమిరాపహమ్. ౧౩౩

తా:—తామ్రభస్మము, త్రిఫలములు, శంఖము, రేణుకలు, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు వీనిని సమభాగములుగగ్రహించి నీటిచేమర్దించి వర్తినిజేసి అంజనము వైచినయెడల కఫజతిమిరము నశించును.

సాన్నిపాతికతిమిరచికిత్స

మూ. సంసర్గే సన్నిపాతేచ యథాదోషోదయక్రియామ్
ధాత్రీ రసాంజన క్షౌద్ర సర్పిర్భిస్తు రసక్రియా
పిత్తానిలాక్షిరోగఘ్నీ తైమిర్యపటలాపహా. ౧౩౪

ను కాచబడినది.) రసాంజనము (మానిపసుపు కషాయమును చిక్కనగునవరకు కాచి చేయబడిన రసక్రియ), తేనె, నెయ్యి వీనిని సమభాగము లగకలిపి అంజనమునకును, ఔషధసేవనమునకును ఉపయోగించిన యెడల వాతపిత్తములవలనగలిగిన తిమిరవ్యాధులు నశించును.

మూ. దద్యాదుశీరనిర్యూహే చూర్ణితం కణసైంధవమ్
తచ్ఛృతంసఘృతంభూయః పచేత్క్షౌద్రంఘనేతతః
శీతేచాస్మిన్హితమిదం సర్వజే తిమిరేహితమ్. ౧౩౪

తా:—వట్టివేరుకషాయమునందు పిప్పలిచూర్ణము, సైంధవలవణము, ఘృతము వీనినిజేర్చిచిక్కనగువరకు పక్వముజేసి చల్లారినపిమ్మట తేనెనుకలిపి సేవించినయెడల సన్నిపాత తిమిరవ్యాధులు నశించును.

## శిగ్రుపల్లవరసయోగః

మూ. వాతపిత్తకఫసన్నిపాతజాం నేత్రయో ర్బహువిధామపివ్యథామ్
శీఘ్రమేవజయతి ప్రయోజిత శ్శిగ్రుపల్లవరసస్సమాక్షికః. ౧౩౫

తా:—మునగయిగుళ్ళ రసమునందు తేనెనుకలిపి అంజనమునైచినయెడల త్రిదోషములవలన జనించు నేత్రబాధ వెంటనేనశించును.

## ముక్తాదిమహాఞ్జనమ్ భావప్రకాశాత్

మూ. ముక్తా కర్పూర కాచాగురు మరిచ కణా సైంధవం శైలవాలమ్
శుణ్ఠీ కజ్జోల కాంస్య త్రపు రజని శిలా శఙ్ఖనాభ్యభ్రతుత్థమ్
దక్షౌణ్డత్వక్ప్రపాఠక్షతజయుతశివా క్లీతకంరాజవర్తమ్
జాతీపుష్పంతులస్యాః కుసుమమభినవం బీజమస్యాస్తథైవ. ౧౩౬
పూతీక నిమ్బాఞ్జన భద్రముస్తసతామ్రమసారంరసగర్భయుక్తమ్
ప్రత్యేకమేషాం ఖలుమాష కైకంపలేనపిష్ట్వాన్మధునాతిసూక్ష్మమ్.
భవన్తిరోగా నయనాశ్రితాయేసితాన్తమూర్ధోపచితాశ్చతేషామ్
విధీయతే శాన్తిరవశ్యమేవముక్తాదినాఽనేన మహాఞ్జనేన. ౧౩౭

తా:—ముత్యములు, పచ్చకర్పూరము, కాచలవణము, అగరు, మిరియాలు, పిప్పళ్ళు, సైంధవలవణము, నాగుకోస, శుంఠి, తక్కోలములు, కంచుభస్మము, నాగభస్మము, పసుపు, మణిశిల,

భస్మము, రసాంజనము వీనిని ప్రత్యేక మొక్కొక్క మూసమువంతున గ్రహించి భస్మములనుతప్పతక్కిన వానినన్నిటిని ఎండబెట్టి బాగుగదంచి వస్త్రగాలితముజేసికొని పిమ్మట భస్మములనుకలిపి తేనెతోమర్దించి నేత్రములయందంజనమునైచినయెడల చిరకాలానుబంధముగనుండు నేత్రరోగములన్ని యునశించును. దీనిని ముక్తాది మహాంజనమని వచించెదరు.

## నయనశాణనామాఞ్జనమ్

మూ. కణాసలవణోషణా సహరసాంజనాసాంజనా
సరిత్పతికఫక్శిఫా సితపునర్నవాసమ్భవా
రజన్యరుణచన్దనం మనుఃతుత్థపథ్యాశిలా
అరిష్టదలశాబర స్ఫటికశఙ్ఖనాభీన్దవః. ౨౮౦

ఇమానితువిచూర్ణయే న్నిబిడవాససాశోధయే
త్తతోఽయసివిమర్దయే త్సమధుశాస్త్రమఖణ్డేనతత్
ఇదంమునిభిరీరితం నయనశాణనామాంజనమ్
కరోతితిమిరక్షయం పటలపుష్పనాశంబలాత్. ౨౮౧

తా:—పిప్పళ్ళు, సైంధవలవణము, మిరియాలు, రసాంజనము, సౌవీరాంజనము, పసుపుపు నురుగు, తెల్లగలిజేరువేరు, పసుపు, రక్తచందనము. అతిమధురము, సన్నికేసిర, మైలతుత్థము. కరకవలుపు, మనశ్శిల, వేపాకు, లొద్దుగపట్ట, పటిక, శంఖము మొక్కబొద్దు, పచ్చకర్పూరము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి చిక్కని గుడ్డలో వస్త్రగాలితముజేసి. దానిని లోహపాత్రియందుంచి తేనెనుజేర్చి తామ్రదండముతో బాగుగమర్దించవలయును. దీనిని నయనశాణాంజనమని మునులువచించిరి. ఈ యాంజనము తిమిరములు, నేత్రపటలగతములగు పుక్కలు మొదలగువానిని పోగొట్టును.

## చన్ద్రోదయవర్తిః

మూ. శఙ్ఖనాభిర్విభీతస్యమజ్జా పథ్యా మనశ్శిలా
పిప్పలీ మరిచం కుష్ఠం వచాచేతిసమాంశకమ్.
ఛాగీక్షీరేణసమ్పిష్య వర్తీంకుర్యా ద్యవోన్మితామ్
హరేణుమాత్రాంసంఘృష్య జలేనాంజనమాచరేత్. ౨౮౩

పిప్పళ్ళు, మిరియాలు, చెంగల్వకోష్టు, వస వీనిని సమభాగములుగగ్రహించి చూర్ణించి మేకపాలతో నూరి యవపరిమాణ వటికలనుజేసి నీటితోసాది రేణుకగింజంత అంజనము కండ్లయందు వైచినయెడల తిమిరములు, అధిమాంసము, కాచరోగము, పటలగతరోగములు, అర్బుదము, రేజీకటి, సంవత్సరము క్రింద జనించిన చుక్కలు ఇవి నశించును. దీనిని చంద్రోదయవర్తి అని వ్యవహరించెదరు.

## చన్ద్రప్రభావర్తిః

మూ. రజనీ నిమ్బపత్రాణి పిప్పలీ మరిచానిచ
విడఙ్గం భద్రముస్తఇచ్చ సప్తమీత్వభయాస్మృతా. ౨౮౫
అజామూత్రేణసమ్పిష్య ఛాయాయాం శోషయేద్వటీ
వారిణాతిమిరంహన్తి గోమూత్రేణతు పిష్టికామ్, ౨౮౬
మధునాపటలంహన్తి నారీక్షీరేణపుష్పకమ్
ఏషాచన్ద్రప్రభావర్తి స్స్వయంరుద్రేణనిర్మితా. ౨౮౭

తా:—పసుపు, వేపాకు, పిప్పళ్ళు, మిరియాలు, వాయువిడంగములు, భద్రముస్తలు, కరక గింజలలోనిపప్పు వీనిని సమభాగములుగగ్రహించి సూక్ష్మచూర్ణము చేసి మేకమూత్రముతోనూరి కణికలుచేసి నీడనుఆరనిచ్చి నీటితోచాది అంజనము వైచినయెడల తిమిరమును, గోమూత్రముతోచాది వైచినయెడల పిష్టికమును, తేనెతోచాదివైచినయెడల పటలగతరోగములను, చనుబాలతో చాదివైచినయెడల పుష్పము (చుక్క) ను పోగొట్టును. ఈ చంద్రప్రభావర్తి రుద్రునిచే నిర్మింపబడినది.

## శశికలావర్తిః

మూ. రసకజలజనాభిః పౌరతుత్థంసమాంశమ్
వసనగలితమేత న్నిమ్బునీరేణపిష్టమ్
హరతిశశికలైత ద్వర్తిరథ్యజ్ఞితాఽక్ష్ణో
స్తిమిరకుసుమకణ్డూ స్రావరాగార్మపిల్లాన్. ౨౮౮

మూ. కృతలాజ సురాష్ట్రజాహిఫేనంరుచిరంనాగజగాలవోత్థచూర్ణమ్
సుకుమార్యదకేన శుల్బపాత్రే మృదితందృష్టిరుజంజయేత్సటస్థమ్.

తా:—పొంగించినపటిక, నల్లమందు, కుంకుమపువ్వు, నాగసిందూరము, లొద్దుగపట్టచూర్ణము వీనిని సమభాగములుగగ్రహించి తామ్రపాత్రయందుంచి జాజిపూలరసముతో మర్దించి బిళ్ళవలెచేసి గుడ్డలోపెట్టి కంటిమీదవైచి కట్టుకట్టినయెడల నేత్రములయందలి బాధనశించును.

నయనామృతమ్

మూ. రసేన్ద్రభుజగౌ తుల్యౌ తయోర్ద్విగుణమఞ్జనమ్
సూతతుర్యాంశకర్పూర మఞ్జనంనయనామృతమ్. ౨౫౦
తిమిరం పటలం కాచం శుక్రమర్మార్జునానిచ
క్రమాత్పథ్యాశినోహన్తి తథా౽భ్యాసవిదృగ్గదాన్. ౨౫౧

తా:—శుద్ధరసము ఒకభాగము, శుద్ధసీసము ఒక భాగము వీనిలోముందు సీసమునుకరగించి అందు పాదరసమునుపోసినయెడల రెండునుకలసి బిళ్ళవలెనగును. పిమ్మట నాలుగుభాగములు సౌవీరాంజనమును, రసములో నాల్గవభాగము పచ్చకర్పూరమునుగ్రహించి పై వానిలోచేర్చి అన్నింటిని శాగునూరి వస్త్రగాళితముచేసి నేత్రములయందంజనముచేసికొనుచు పథ్యకరములగు ఆహారములను భుజించుచుండినయెడల తిమిరము. కాచరోగము, శుక్రము (పుక్కి), అర్మ, అర్జునము మొదలగు నేత్రరోగములన్నియు నశించును.

కుసుమికావర్తి (రోవణీ)

మూ. తిలపుష్పాణ్యశీతిస్స్యుః షష్టిఃపిప్పలితణ్డులాః
జాత్యాఃకుసుమపఞ్చాశన్మరీచానిచషోడశ. ౨౫౨
సూక్ష్మపిష్ట్వా జలైర్వర్తిః కృతాకుసుమికాభిధా
తిమిరార్జునశుక్రాణాంనాశనీ మాంసవృద్ధినుత్
ఏతస్యాశ్చాఞ్జనేమాత్రా ప్రోక్తాసార్ధహరేణుకా. ౨౫౩

తా:—నువ్వుపూలు ఎనుబది, పిప్పళ్ళలోని గింజలు అరువది, జాజిపూలు యేబది, మిరియాలు పదహారు వీనినన్నిటిని ఒకటిగచేర్చి నీటితో బాగుగమర్దించి కణికలుచేసి నీటితోచాది ఒకటిన్నర

## దార్వ్యాద్యఞ్జనమ్

మూ. దార్వీ వరా మధుకమమ్బసి నారికేళే
పక్త్వాఽష్టభాగపరిశిష్టరసంపునస్తమ్
సాన్ద్రీంవిపాచ్య శశిసైన్ధవమాక్షికాఢ్యం
యుఞ్జ్యా ద్ద్రవ్ణార్తితిమిరార్తిషు పిత్తజేషు ౧౫౪

తా:—మానిపసుపు, త్రిఫలములు, అతిమధురము వీనిని సమభాగములుగగ్రహించి పదహారురెట్ల టెంకాయనీళ్ళయందు వైచి ఎనిమిదవభాగము మిగులునటులకాచి వేరొకపాత్రలోనికి వడియగట్టి మరల పొయిమీదబెట్టి చిక్కబడువరకు కాచి అందు పచ్చకర్పూరము, సైంధవలవణము, తేనె వీనిని తగినటులచేర్చి అంజనమువైచినయెడల పిత్తమువలనజనించిన నేత్రపాకము, వ్రణము, తిమిరములు ఇవినశించును.

## శఙ్ఖాదివటీ

మూ. శఙ్ఖస్య భాగాశ్చత్వార స్తదర్ధేనమనశ్శిలా
మనశ్శిలార్ధంమరిచం మరిచార్ధేన పిప్పలీ. ౧౫౫
సర్వమేకత్రిసమ్మర్ద్య గుటికాంకారయేత్తతః
వారిణాతిమిరంహన్తి చార్బుదంహన్తిమస్తునా
పిచ్చటంమధునాహన్తి స్త్రీక్షీరేణతథాఽర్జునమ్. ౧౫౬

తా:—శంఖముబొడ్డు నాలుగుభాగములు, మణశ్శిల రెండుభాగములు, మిరియాలు ఒకభాగము, పిప్పళ్ళు అర్ధభాగము వీనినన్నిటినిచూర్ణించి నీటిచేమర్దించి కణికలుచేసి నీడను ఆరనిచ్చి నీటితోచాది అంజనమువైచినయెడల తిమిరమును, పెరుగుపైతేటతోచాది అంజనమువైచినయెడల అర్బుదమును, తేనెతోచాది అంజనమువైచినయెడల పిచ్చటమును, చనుబాలతోచాది అంజనమువైచిన యెడల అర్జునమును పోగొట్టును.

## పునర్నవాద్యఞ్జనమ్

మూ. దుగ్ధేన కణ్డూం క్షౌద్రేణనేత్రస్రావఞ్చ సర్పిషా
పుష్పం తైలేనతిమిరం కాఞ్జికేన నిశాన్ధతామ్
పునర్నవాహరత్యాశు భాస్కరస్తిమిరంయథా. ౧౫౭

చీకటినిహరించునటుల నశింపజేయును.

## గుడూచ్యాద్యఞ్జనమ్

మూ. గుడూచీ స్వరసః కర్షః క్షౌద్రింస్యా న్మాషకోన్మితమ్
సైన్ధవం క్షౌద్రతుల్యంస్యా త్సర్వమేకత్ర మర్దయేత్, ౨౫౮
అఞ్జయేన్నయనం తేన పిల్లార్మతిమిరంజయేత్
కాచంకణ్డూంలిఙ్గనాశం శుక్లకృష్ణగతాన్గదాన్. ౨౫౯

తా:—తిప్పతీగె స్వరసము ఒకకర్షము, తేనె సైంధవలవణము ఇవి ఒక్కొక మాషము వీనినన్నిటి నొకటిగ చేర్చి కాటుకవలె మర్దించి నేత్రములందంజనము వైచినయెడల పిల్ల అను నేత్ర రోగము, అర్మ, తిమిరము, కాచము, దురద, శుక్లమండలము కృష్ణమండలము వీనియందుగలుగు వ్యాధులు ఇవి నశించును.

## కతకఫలాద్యంజనమ్

మూ. కతకస్యఫలంఘృష్ట్వా మధునా నేత్రమఞ్జయేత్
ఈషత్కర్పూరసహితం తత్స్యాన్నేత్రప్రసాదనమ్. ౨౬౦

తా:—చిల్లగింజను తేనెతోచాది కొంచెము పచ్చకర్పూరమును చేర్చి నేత్రములందంజనము వైచినయెడల దృష్టిప్రసాదముగలుగును. అనగా నేత్రములు నిర్మలములగును.

మూ. కతకస్యఫలంశఙ్ఖ సైన్ధవం త్ర్యూషణం సితా
ఫేనో రసాఞ్జనం క్షౌద్రం విడఙ్గాని మనశ్శిలా
సర్వమేతత్సమంకృత్వా నారీక్షీరేణపేషయేత్. ౨౬౧
తిమిరం పటలం కాచమర్మశుక్రం వ్యపోహతి
కణ్డూం క్లేదార్బుదాన్హన్తి మలంవాసుసుఖావతీ. ౨౬౨

తా:—చిల్లగింజ, శంఖముయొక్కబొడ్డు, సైంధవలవణము, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, తెల్లగలిజేరువేరు, సముద్రపునురుగు, రసాంజనము, తేనె, వాయువిడంగములు, మనశ్శిల వీనినన్నిటిని సమభాగములుగగ్రహించి తేనెతప్ప మిగిలినవానినన్నిటిని సూక్ష్మచూర్ణముచేసి చనుబాలతో మర్దించి పిమ్మట తేనెనుచేర్చి మరలమర్దించి నేత్రములందంజనము వైచినయెడల తిమిరము, పటలము, కాచరోగ

## పిప్పల్యాద్యఞ్జనమ్

మూ. పిప్పలీ త్రిఫలా లాక్షా లోధ్రికఞ్చ ససైన్ధవమ్
భృఙ్గరాజరసేఘృష్టం గుటికాఞ్జనమిష్యతే. ౧౬౩
అర్మం సతిమిరం కాచం కణ్డూం శుక్రం తథాఽర్జునమ్
అఞ్జనంనేత్రిజానో్రిగా న్నిహన్త్యేవ నసంశయః. ౧౬౪

తా:—పిప్పళ్ళు, త్రిఫలములు లక్క, లొద్దుగపట్ట, సైంధవలవణము వీనిని సమభాగములు గ్రహించి గుంటగలగరాకురసముతో మర్దించి గుటికలుగజేసి నీడను ఆరనిచ్చి నేత్రములయందంజనము వైచినయెడల, అర్మ, తిమిరము, కాచరోగము, నేత్రములయందు దురద, శుక్రము, అర్జునము ఈరోగములు నశించును.

## గుఞ్జామూలాద్యఞ్జనమ్

మూ. గుఞ్జామూలం బస్తమూత్రేణపిష్టంనిఘృష్టావావారిణాభద్రముస్తా
ఆధ్యంసద్యస్తైమిరంహన్తిపుంసా మత్యుగ్రాఢంనేత్రయోరఞ్జనేన. ౧౬౫

తా:—గురిగింజచెట్టు వేరును మేకమూత్రముతో చాదిగాని, భద్రముస్తను నీటితో చాదిగాని నేత్రములయందంజనము వైచినయెడల ఝ్రిడ్డితనము నశించును. చిరకాలాను బంధమైనదైనను తిమిర వ్యాధి వెంటనే నశించును.

## తులస్యాద్యంజనమ్

మూ. తులస్యా బిల్వపత్రస్య రసోగ్రాహ్యా స్సమాంశకః
తాభ్యాంతుల్యంపయోనార్యా ప్రక్షిప్తయంకాంస్యపాత్రికే. ౧౬౬
గజవల్ల్యాదృఢంమర్ద్యం తామ్రేణపరిహారంపునః
కజ్జలత్వంసముత్పాద్య తేనాఞ్జితవిలోచనః
సద్యోనేత్రరుజంహన్తి సశూలాంపాకసంభవామ్. ౧౬౭

తా:—తులసీరసము, మారేడుఆకులరసము వీనిని సమభాగములుగ గ్రహించి ఈరెంటికి సమముగ చనుబాలనుచేర్చి అన్నిటిని కంచుపళ్లెములో పోసి, రాగిపాత్రలో కాటుకవరకు మర్దించి

మూ. వాసాఘనం నిమ్బపటోలపత్రం తిక్తామృతాచన్దనవత్సకత్వక్
కలిజ్గదార్వీ దహనంసనాగరం భూనిమ్బధాత్రీ హ్యభయావిభీతకమ్.
తథాయవక్వాథ మథాష్టమాంశం పిబేదిమం పూర్వదినేకషాయకమ్
తైమిర్య కణ్డూ పటలార్బుదశ్చ శుక్రింతథా సవ్రణమవ్రణఙ్చ. ౩౯
దాహం సరాగం సరుజం సపిల్లం హన్యాత్సమస్తానపినేత్రరోగాన్.

తా:—అడ్డసరపాకు. తుంగముస్తలు, వేపాకు, పొట్లాకు, కటుకరోహిణి, తిప్పతీగ, రక్తచందనము, కొడిశపాలపట్ట, కొడిశపాలగింజలు, మానిపసుపు, చిత్రమూలము, శుంఠి, నేలవేము, ఉశిరికపరుగు, కరక్కవలుపు, తాడికాయవలుపు వీని కషాయమును, అష్టమాంశముగా కాచబడిన యవలకషాయమును కలిపి ప్రాతఃకాలముననే పానముచేసినయెడల తిమిరము, నేత్రములయందలి దురద, పటలగతరోగములు, అర్బుదము, సవ్రణశుక్రము, అవ్రణశుక్రము, నేత్రదాహము, నేత్రములయందలి యెరుపు, నొప్పి, పిల్లరోగము మొదలగు సమస్త నేత్రవ్యాధులను నశించును.

త్రిఫలాక్వాథః

మూ. అయస్థం త్రిఫలాక్వాథం సర్పిషాసహ యోజితమ్
భుక్తోపరిపిబేత్సాయం మాసేనాన్థోపిపశ్యతి. ౪౦

తా:—లోహపాత్రయునందు కాచియుంచబడిన త్రిఫలాకషాయమును ఘృతముతోడచేర్చి సాయంకాలము భోజనానంతరము ఒకమాసముదినములు పానముచేయుచుండినయెడల గ్రుడ్డివాడైనను చూడగలడు. అనగా అంధ్యము నశించును.

చిత్రకాదిక్వాథః

మూ. చిత్రకమూల త్రిఫలా పటోలయవసాధితంపిబేదమ్భః
సఘృతంనిశిచక్షుష్యం తిమిరఙ్చవిశేషతోహన్తి. ౪౧

తా:—చిత్రమూలము, త్రిఫలములు, చేదుపొట్ల, యవలు వీనిచే సిద్ధముచేయబడిన కషాయమునందు ఘృతమును చేర్చి రాత్రులయందు పానముచేయుచుండినయెడల నేత్రములకు హితకరముగనుండును. ముఖ్యముగ తిమిరవ్యాధిని పోగొట్టును.

త్రిఫలాచూర్ణమ్ సప్తామృతలోహంవా

...మయదాహశూలతోదాన్
పటలఞ్చ సశుక్ల కాచపిల్లం శమయత్యేవని షేవితః ప్రయోగః. ౧౭౩
నచ కేవలమేవలోచనానాం విహితో రోగనిబర్హణాయ యోగః
దశనశ్రవణోర్ధ్వజత్రుజానాం ప్రశమే హేతురయం మహామయానామ్. ౧౭౪
గుదజాని భగన్దరప్రమేహా న్నహకుష్ఠాని హలీమకం కిలాసమ్
పలితానివినాశయేత్తథాఽగ్నిం చిరనష్టంకురుతే రవిప్రచణ్డమ్. ౧౭౫
ప్రమదాభిరయం జరాధియాథః స్ఫుటచన్ద్రాభరణాసుయామినీషు
సురతాని పదేపదేనిషేవేత్పురుషో యోగమిమం నిషేవమాణః ౧౭౬
స్మృతివిక్రమబుద్ధిశక్తియుక్తశ్శరదాం జీవతినై శతంసమగ్రమ్. ౧౭౭
ముఖేననీలోత్పలచారుగన్ధినా శిరోరుహైరఞ్జనమేచకప్రభైః
భవేత్తుగృధ్రస్యసమానలోచన శ్చిరం నరో వర్షశతంతుజీవతి. ౧౭౮

తా:—కరకవలుపు, తాడికాయవలుపు, ఉశిరికవరుగు, లోహభస్మము, అతిమధురము వీనిని సమభాగములుగ గ్రహించి సూక్ష్మచూర్ణము చేసి బలానుసారముగ సాయంకాలమునందు తేనె నెయ్యి వీని యనుపానముతో సేవించినయెడల తిమిరము, అర్బుదము, నేత్రము లెఱ్ఱగనగుట, నేత్రములందలి దురద, రేజీకటి, నేత్రదాహము, శూల, సూదులతో గ్రుచ్చినటుల నొప్పి, పటలగతరోగములు, శుక్రములు, కాచరోగము, పిల్లరోగము వీనిని పోగొట్టును. ఈ యౌషధమును సేవించునప్పుడు పథ్యనియమములు లేక యథేష్టాహారముల భుజించవచ్చును. మరియు ఈసప్తామృతలోహము కేవల నేత్రవ్యాధులనే గాక దంతవ్యాధులు కర్ణవ్యాధులు మొదలగు ఊర్ధ్వజత్రుగత వ్యాధులు, అర్శస్సు, భగందరము, ప్రమేహము, కుష్ఠము, హలీమకము, కిలాసము, పలితము (వెంట్రుకలు నెరయుట) మొదలగు వ్యాధులను కూడ నశింపజేసి చిరకాలముగ నశించిన జఠరాగ్నిని తీక్ష్ణముగ దీపింపజేయును. వృద్ధునకైనను సంభోగశక్తిని అధికముగ కలిగించును.

మఱియు నీ యౌషధమును సేవించువాడు జ్ఞాపకశక్తి, పరాక్రమము, బుద్ధి, బలము వీనితో కూడి, నీలోత్పలమువంటి సుందర సుగంధములతోగూడిన ముఖము, నల్లని వెంట్రుకలు, గ్రద్ద వంటిదృష్టియుకలిగి సంపూర్ణముగ నూరు వత్సరములు జీవించును.

## మధుకాదిలోహచూర్ణమ్

మూ. మధుక త్రిఫలాచూర్ణం లోహచూర్ణం సమం లిహేత్
మధుసర్పిర్యుతంసమ్యగ్గవ్యంక్షీరంపిబేదను. ౧౭౯

గ్రహించి చూర్ణముచేసి ఈ చూర్ణమునకు సమముగ లోహభస్మముకలిపి తేనె నెయ్యి వీని యను పానముతో సేవించి ఆవుపాలను త్రాగుచుండినయెడల ఛర్ది, తిమిరము, శూల, అమ్లపిత్తము, జ్వరము, క్లమము, ఆనాహము, మూత్రనిరోధము, శోథ ఈ రోగములు నశించును.

## శతావర్యాదిచూర్ణమ్

మూ. శతావరీ సూర్యసమాప్రదేయా ఏలా తథారావణమూర్ధతుల్యా
దేయంవిడఙ్గం వసుభిస్సమానమృతోస్సమంచామలకాస్థిబీజమ్. ౨౮౧
విష్ణోర్భుజై స్తుల్యగుణంమరీచం తద్వ్రికమై ర్మాగధికాప్రదేయా
చూర్ణంసమధ్వాజ్యకమర్ధకర్ష మక్ష్యామయానాం వినివారణార్థమ్.
కణ్డూంసధూమంతిమిరంసుఘోర మర్మాణికాచంపటలంత్రిదోషమ్
యేచాపరే రక్తభవావికారా స్తేషామయంచూర్ణవరో నిహన్తా. ౨౮౩

తా:—పిల్లిగడ్డలు పండ్రెండుభాగములు, ఏలకులు పదిభాగములు, వాయువిడంగములు ఎనిమిదిభాగములు, ఉశిరికగింజలలోనిపప్పు ఆరుభాగములు, మిరియాలు నాలుగుభాగములు, పిప్పళ్ళు మూడుభాగములు వీని నన్నిటిని మెత్తగచూర్ణించి వస్త్రగాలితముచేసి అర్ధకర్షపరిమాణము చూర్ణమును తేనె, నెయ్యి వీని అనుపానముతో సేవించినయెడల నేత్రములయందలి దురద, పొగవెడలినటులనుండుట, భయంకరమైన తిమిరము, అర్మరోగములు, కాచము, త్రిదోషప్రకోపమువలనగలిగిన పటలము, రక్తదోషమువలనజనించిన వ్యాధులు ఇవి నశించును.

## త్రిఫలాదిచూర్ణంద్వితీయంవఙ్గసేనాత్

మూ. లిహ్యాత్సదా వాత్రిఫలాంసుచూర్ణితాంఘృతప్రగాఢాంతిమిరేఽథపిత్తజే
సమీరణే తైలయుతాంకఫాత్మకేమధుప్రగాఢాం విదధీతయుక్తితః ౨౮౪

తా:—త్రిఫలాచూర్ణమును పిత్తజ తిమిరరోగమునందు ఘృతానుపానముతోడను, వాతజ తిమిరమునందు తైలానుపానముతోడను, కఫజతిమిరమునందు తేనె అనుపానముతోడను బలానుసారముగ నొసంగవలయును.

## విభీతకాదిఘృతమ్

మూ. విభీతక శివా ధాత్రీ పటోలారిష్టవాసకైః

శుద్ధజలమును చేర్చి ఘృతపక్వముగ కాచి బలానుసారముగ సేవించినయెడల సమస్త నేత్రరోగములు నశించును.

## మహాత్రిఫలాద్యంఘృతమ్

మూ. త్రిఫలాయారసప్రస్థం ప్రస్థంభృఙ్గరసస్యచ
వృషస్యచరసప్రస్థం శతావర్యాశ్చతత్సమమ్ ౨౮౬

అజాక్షీరం గుడూచ్యాశ్చ ఆమలక్యారసంతథా
ప్రస్థం ప్రస్థం సమాహృత్య సర్వైరేభి ర్ఘృతంపచేత్, ౨౮౭

కల్కః కణా సితా ద్రాక్షా త్రిఫలా నీలముత్పలమ్
మధుకం క్షీరకాకోలీ మధుపర్ణీ నిదిగ్ధికా. ౨౮౮

తత్సాధుసిద్ధంవిజ్ఞాయ శుభేభాణ్డేనిధాపయేత్
ఊర్ధ్వపాన మధఃపానం మధ్యేపానఞ్చశస్యతే. ౨౮౯

యావతోనేత్రజానోగా న్స్వాన్దేవాపకర్షతి
సరక్తే రక్తదుష్టేచ రక్తేవా విస్రుతేతథా. ౨౯౦

నక్తాన్ధ్యే తిమిరే కాచే నీలికాపటలార్బుదే
అభిష్యన్దేఽధిమన్థేచ పక్ష్మకోపే సుదారుణే ౨౯౧

నేత్రరోగేషుసర్వేషు దోషత్రయకృతేష్వపి
పరంహితమిదంప్రోక్తం త్రిఫలాద్యం మహాఘృతమ్. ౨౯౨

తా:—త్రిఫలకషాయము, గుంటగలగరాకురసము, అడ్డసరపాకురసము, పిల్లిగడ్డలరసము, మేకపాలు, తిప్పతీగ స్వరసము లేక కషాయము, ఉశిరపండ్లరసము, ఆవునేయి వీనిని ప్రత్యేక మొక్కొక ప్రస్థమువంతున గ్రహించి పిమ్మట పిప్పళ్ళు, చక్కెర, ద్రాక్ష, త్రిఫలములు, నల్లకలువగడ్డ, అతిమధురము, క్షీరకాకోలి, తిప్పతీగ, వాసుమువేస్ళు వీనిని సమభాగములుగ గ్రహించి నాలుగుపలముల కల్కము అగునటుల చేసి పైప్రవములయందు జేర్చి ఘృతపక్వముగ కాచి వడియకట్టి సీసాలలోభద్రపరచి బలానుసారముగ వస్తి; పానము, శిరోవిరేచనము, అభ్యంగము మొదలగు హానియందును ప్రయోగించియెడల

మూ. శతమేకం హరీతక్యా ద్విగుణశ్చవిభీతకమ్
చతుర్గుణం త్వామలకం వృష మార్కవయోస్తులే. ౨౯౩
చతుర్గుణోదకం దత్వా శనైర్మృద్వగ్నినా పచేత్
భాగం చతుర్థం సంరక్ష్య క్వాథం తమవతారయేత్. ౨౯౪
శర్కరా మధుకం ద్రాక్షా మధుపర్ణీ నిదిగ్ధికా
కాకోలీ క్షీరకాకోలీ త్రిఫలా నాగకేసరమ్. ౨౯౫
పిప్పలీ చన్దనం ముస్తం త్రాయమాణా తథోత్పలమ్
ఘృతప్రస్థం సమం క్షీరం కల్కైరేతైశ్శనైః పచేత్. ౨౯౬
హన్యాత్సతిమిరం కాచం నక్తాన్ధ్యం శుక్రమేవచ
తథాస్రావశ్చ కణ్డూశ్చ శ్వయథుశ్చ కషాయతామ్. ౨౯౭
కలుషత్వం చ నేత్రస్య విద్వర్త్మపటలాన్వితమ్
బహునాఽత్రకిముక్తేన సర్వాన్నేత్రామయాన్హరేత్. ౨౯౮
యస్యచోపహతాదృష్టి స్సూర్యాగ్నిభ్యాం ప్రపశ్యతః
తస్మైతద్భేషజం ప్రోక్తం మునిభిః పరమం హితమ్. ౨౯౯
మార్జితం దర్పణం తద్వత్పరాం నిర్మలతాం వ్రజేత్
తద్వదేతేన పీతేన నేత్రం నిర్మలతామియాత్
వారిద్రోణద్వయశ్చాత్ర వృషమార్కవయోస్తులే. 300

తా:—నూరు కరకకాయలను పగులగొట్టితీసిన పైపలుపు, రెండువందల తానికాయలను పగులగొట్టి తీసిన పైపలుపు, నన్నూరు ఉసిరికకాయలను పగులగొట్టి తీసిన పరుగు. నూగు పలముల అడ్డసరపాకు, నూరు పలముల గుంటగలగరాకు వీనినన్నిటి నొకటిగ చేర్చి అందు నాలుగురెట్లు జలమును పోసి నాలవపాలు మిగులునటుల మృద్వగ్నిచే కషాయమును కాచి వడియగట్టి అందు చక్కెర, అతిమధురము, ద్రాక్ష, తిప్పతీగె, వాకుడువేరు, కాకోలి, క్షీరకాకోలి, త్రిఫలములు, నాగకేసరములు, పిప్పళ్ళు, చందనము, తుంగముస్తలు, కామగపట్ట, కలువగడ్డలు వీనినన్నిటిని నాలుగు పలములు ఉండునటుల గ్రహించి చేయబడిన కల్కము, ఒక ప్రస్థము ఆవునెయ్యి, ఒక ప్రస్థము ఆవు పాలు వీనినన్నిటిని చేర్చి మందాగ్నిచే ఘృతపక్వముగ కాచి బలానుసారముగ సేవించినయెడల తిమిరము,

స్త నేత్రవ్యాధులు నశించును. అగ్ని సెగ చేతను, సూర్యావలోకనము చేతను నశించిన దృష్టిగల వానికి ఈ మహా త్రిఫలాదిఘృతము మిక్కిలి హితకరమైనదని ఋషులు వచించిరి. ఈ యౌషధమును సేవించుటచే దర్పణమును తుడుచుటచే నిర్మలమగునటుల సమస్త నేత్రవ్యాధులు నశించి నేత్రములు నిర్మలములగును.

ఈయోగమును చేయునపుడు కరకతాడి ఉసిరికలను రెండుద్రోణముల నీటియందువైచి నాలుగవపాలు మిగులునటుల కషాయమును కాచి వడియగట్టి అందు అడ్డసరపాకురసము నూరుపలములు, గుంటగలగరాకురసము నూరుపలములు, ఒకప్రస్థము ఘృతము, ఒకప్రస్థముపాలు, యోగమునందు చెప్పబడిన కల్కద్రవ్యము వీనినన్నిటినొకటిగ చేర్చి మృద్వగ్నిచే ఘృతపక్వముగ కాచుటయు సంప్రదాయముకలదు.

## లఘుత్రిఫలాఘృతమ్

మూ. త్రిఫలా క్వాథకల్కాభ్యాం సపయస్కం ఘృతంశృతమ్
తిమి రాణ్యచిరాద్ధన్యా త్పీతమేతన్నిశాముఖే ౩౦౧

తా:—త్రిఫలాకషాయము పదహారుభాగములు, త్రిఫలములకల్కము ఒకభాగము, ఆవునేయి ఆవుపాలు ఇవి నాలుగేసిభాగములు వీనినన్నిటి నొకటిగచేర్చి ఘృతపక్వముగకాచి సాయంకాలమునందు బలానుసారముగ సేవించినయెడల తిమిరవ్యాధులు శీఘ్రముగ నశించును.

## భృఙ్గరాజతైలమ్

మూ. భృఙ్గప్రస్థం తైలాత్కుడవం తథాపలఞ్చమధుకస్య
క్షీరప్రస్థవిపక్వం గతమపిచక్షుర్నివర్తయతే. ౩౦౨

తా:—గుంటగలగరాకురసము ఒకప్రస్థము, నువ్వులనూనె ఒకకుడవము, అతిమధురకల్కము ఒకపలము, ఆవుపాలు ఒకప్రస్థము వీనినన్నిటినొకటిగచేర్చి తైలపక్వముగకాచి అభ్యంగమునందుపయోగించినయెడల దృష్టినశించినను మరల దృష్టినికలిగించును.

## నేత్రరోగే స్నానమ్

మూ. స్నానంకృష్ణతిలైశ్చాపి చక్షుష్యమనిలాపహామ్
మధుకామలకస్నానం పిత్తఘ్నం తిమిరాపహామ్. ౩౦౩

తా:—నల్లనువ్వులకల్కమును తలకు పూసుకొని స్నానముచేసినయెడల నేత్రవ్యాధులు,

ఆమ్లైస్సతతంస్నానం పరందృష్టిబలావహమ్. ౩౦౪

తా:—వస, తుంగగడ్డలు, అతివస, కరక్కాయలు, దేవదారు, శుంఠి వీని కల్కమును నెత్తికి పూసికొని శిరస్నానము చేసినయెడల శ్లేష్మము, తిమిరరోగము ఇవి నశించును. ఉశిరికకల్కముతో పై విధముగ నిరంతరము స్నానము చేయుచుండిన యెడల దృష్టికి బలముగలుగును.

మూ. త్రిఫలాయాఃకషాయస్తు ధావనాన్నేత్రరోగజిత్
కవలాన్ముఖరోగఘ్నః పానతఃకామలాపహః. ౩౦౫

తా:—త్రిఫలాకషాయముతో నేత్రములను కడిగికొనినయెడల నేత్రరోగములును, గండూషము చేసినయెడల ముఖరోగములును నశించును.

మఱియు త్రిఫలాకషాయమును పానము చేసినయెడల కామలారోగము నశించును

కాచోపక్రమః

మూ. కాచేరక్తం జలూకాభిర్హృత్వా పూర్వోక్తమాచరేత్
శాణార్ధంమరిచం ద్వౌచ పిప్పల్యర్ణవఫేనయోః. ౩౦౬
శాణార్ధంసైన్ధవా చ్చాణా నవ సౌవీరకాఞ్జనాత్
పిష్టంసుసూక్ష్మం చిత్రాయాం చూర్ణాఞ్జనమిదంశుభమ్
కణ్డూకాచకఫార్తానాం మలానాంచవిశోధనమ్. ౩౦౭

తా:— కాచరోగమునందు జలగలనంటించి రక్తమునుతీసి ఇంతకుముందు చెప్పిన వ్రణరోపణ చికిత్సను చేయవలయును. మరియు మిరియాలు అర్ధశాణము, పిప్పళ్ళు రెండుశాణములు, సముద్రపునురుగు రెండు శాణములు, సైంధవలవణము అర్ధశాణము, సౌవీరాంజనము తొమ్మిది శాణములు వీనినన్నిటిని చిత్తానక్షత్రమునందు సూక్ష్మచూర్ణముగజేసి శలాకతోగాని వ్రేలితోగాని అంజనముపైచినయెడల నేత్రములయందలి దురద, కాచరోగము, కఫనేత్రరోగములు. నేత్రములయందుజనించు పుసి ఇవి నశించును. దీనిని చూర్ణాంజనమందురు.

మేషశృఙ్గ్యాద్యఞ్జనమ్

మూ. సమేషశృఙ్గ్యఞ్జనభాగసమ్మితః శఙ్ఖోఽఞ్జనాత్కాచమలంవ్యపోహతి.

మూ. శిలాసైన్ధవకాసీస శఙ్ఖవ్యోషరసాఞ్జనైః
సక్షౌద్రైః కాచశుక్రార్మ తిమిరఘ్నీరసక్రియా. ౩౦౯

తా:—శుద్ధమనశ్శిల, సైంధవలవణము, శుద్ధిచేసిన అన్నభేది, శంఖముయొక్క బొడ్డు, శుంఠి, పిప్పళ్లు, మిరియాలు, రసాంజనము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి వస్త్రగాలితము చేసి తేనెతో నూరి కన్నులయందు అంజనము వైచినచో కాచరోగము, శుక్రములు, అర్మవ్యాధులు, తిమిరములు ఇవి నశించును.

## పిత్తవిదగ్ధదృష్టేశ్చికిత్సా

మూ. రసాఞ్జనం ఘృతక్షౌద్రతాలీసస్వర్ణగైరికైః
గోశకృద్రససంయుక్తం పిత్తోపహతదృష్టయే. ౩౧౦

తా:—రసాంజనము, తాలిసపత్రి, స్వర్ణగైరికము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి ఆవుపేడరసము, నెయ్యి, తేనె వీనితో మర్దించి కండ్లయందు అంజనము వైచినచో పిత్తవిదగ్ధదృష్టి అను రోగము నశించును.

మూ. కాశ్మరీపుష్ప మధుక దార్వీ లోధ్రరసాఞ్జనైః
సక్షౌద్రమఞ్జనం కుర్యాత్పిత్తవ్యాధిప్రశాన్తయే. ౩౧౧

తా:—పెద్దగుమ్మడుపూలు, అతిమధురము, మానిపసుపు, లొద్దుగపట్ట, రసాంజనము వీనిని సమభాగములుగ గ్రహించి సూక్ష్మచూర్ణము చేసి తేనెతో కలిపి అంజనము వైచినయెడల పిత్తవిదగ్ధదృష్టి అను రోగము నశించును.

## శ్లేష్మవిదగ్ధదృష్టేశ్చికిత్సా

మూ. హరేణు మగధా బీజమజ్జానం యకృదన్వితమ్
శకృద్రసేనాఞ్జనం వా శ్లేష్మోపహతదృష్టయే. ౩౧౨

తా:—రేణుకలు, పిప్పళ్ళు, వేపవిత్తనములలోని పప్పు మేకపిచ్చ, వీనినిగాని, వడియగట్టిన ఆవుపేడ రసమునుగాని నేత్రములందంజనము వైచినయెడల శ్లేష్మవిదగ్ధదృష్టి అనురోగము నశించును.

## దివాన్ధ రాత్ర్యన్ధయోశ్చికిత్సా

గ్రహించి మేక పిత్తము యొక్క ద్రవము చే మర్దించి గుటికలు చేసి నీడను ఆరనిచ్చి అంజనము వైచిన యెడల దివాంధ్యము రేచీకటి ఇవి నశించును.

### నదీజాదిగుటికా

మూ. నదీజశంఖత్రికటూ రసాఞ్జనం మనశ్శిలా ద్వేచని శేగవాంశకృత్
సచన్దనేయం గుటికాకృతాఽఽశు ప్రశస్యతే రాత్రిదినే నపశ్యతామ్.

తా:—సౌవీరాంజనము, శంఖము యొక్క బొడ్డు, శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, రసాంజనము, మనశ్శిల, పసుపు, మానిపసుపు, రక్తచందనము వీనిని సమభాగములుగ గ్రహించి వడియగట్టిన ఆవుపేడ రసముచే మర్దించి గుటికలు చేసి నేత్రములందంజనము వైచినయెడల రేచీకటి, దివాంధ్యము ఇవి నశించును.

మూ. సూర్యాదిదర్శనైర్దగ్ధే తత్ర శీతం ప్రయోజయేత్
హేమఘృష్టం ఘృతోపేత మఞ్జనఞ్చాపి శస్యతే, ౩౧౫

తా:—సూర్యుడు మొదలగు తేజోమయవస్తువులను చూచుటచే నశించిన దృష్టిగలవారికి శీతవీర్యముగల ద్రవ్యములచే ఉపచారము చేయవలయును. మఱియు ఉంగరము మొదలగు సున్నగనుండు బంగారుతో ఘృతమునుఅద్ది కంటిలో జాగరతగ తుడుచుటయు హితకరముగ నుండును.

### కేవలకాత్ర్యన్ధచికిత్సా-రసాఞ్జనాదిగుటీ

మూ, రసాఞ్జనం హరిద్రే ద్వే మాలతీ నిమ్బపల్లవాః
గోశకృద్రససంయుక్తా వటీ నక్తాన్ధ్యనాశనీ
ఏతస్యాశ్చాంజనేమాత్రా ప్రోక్తా సార్ధ హరేణుకా. ౩౧౬

తా:—రసాంజనము, పసుపు, మానిపసుపు, జాజిపూలు, వేపఇగుళ్ళు వీనిని సమభాగములు గ్రహించి వడియగట్టిన ఆవుపేడరసముచే మర్దించి వటికలు చేసి ఒకటిన్నర రేణుకగింజ ప్రమాణము అంజనము వైచినయెడల రేచీకటి నశించును.

### కణాదిగుటీ

మూ. కణాభాగ 1 యకృన్మధ్యే పక్వా తద్రసపేషితా
అచిరాద్దన్తి నక్తాన్ధ్యం తద్వత్సక్షౌద్రమూషణమ్. ౩౧౭

నమునైచినను రేజీకటి నశించును.

## కరఞ్జాదివర్తి

మూ. కరఞ్జపద్మకిఞ్జల్క చన్దనోత్పలగైరికైః
గోశకృద్రసపంపిష్టై ర్నక్తాన్ధ్యే హితమఞ్జనమ్. ౩౦౮

తా:—కానుగగింజలు, తామరకేసరములు, రక్తచందనము: నల్లకలువకేసరములు, కావిరాయి వీనిని సమభాగములుగగ్రహించి ఆవుపేడరసముచే మర్దించి అంజనము వైచినయెడల రేజీకటినశించును.

## రసాఞ్జనాద్యఞ్జనమ్

మూ. రసాఞ్జనం శిలా దారు జాతీపత్రరసో మధు
నక్తాన్ధ్యాంజయేదేత దంజనం సాధు యోజితమ్. ౩౦౯

తా:—రసాంజనము, మనశ్శిల, మానిపసుపు వీనిని సమభాగములుగగ్రహించి జాజపూవుల రసము తేనె వీనిచే మర్దించి అంజనము వైచినయెడల రేజీకటి నశించును.

## మాలతీపత్రాద్యఞ్జనమ్

మూ. మాలతీపత్రకోరంచ నిశాద్వయరసాంజనైః
నక్తాన్ధ్యమఞ్జనం హన్యా త్కృష్ణావా గోమయాన్వితా. ౩౧౦

తా:—పసుపు, మానిపసుపు, రసాంజనము వీనిని సమభాగములుగగ్రహించి మాలతీపత్రి రసము తేనె వీనిచే మర్దించి అంజనము వైచినను; పిప్పళ్ళను ఆవుపేడరసముచే మర్దించి అంజనమువైచినను రేజీకటి నశించును.

## దధిమరిచయోగః

మూ. దధ్నాఘృష్టంమరీచంవా రాత్ర్యన్ధాఞ్జనముత్తమమ్. ౩౧౧

తా:—మిరియాలను పెరుగుతో చాది అంజనము వైచినయెడల రేజీకటి నశించును.

## సకులాన్ధ్యరోగచికిత్సా

వీనిని సమభాగములుగగ్రహించి ఒక ప్రస్థము నీటియందు వైచి ఎనిమిదవభాగము మిగులునటుల కషాయముకాచి వడియగట్టి ఆహారము బాగుగ జీర్ణమైన పిమ్మట త్రాగినయెడల నకులాంధ్యము నశించును.

## కృష్ణగతరోగచికిత్సా—సవ్రణశుక్రప్రతీకారః

మూ. వ్రణశుక్రప్రశాన్త్యర్థం షడఙ్గంగుగ్గులుంపచేత్
శిరసశ్చాఽఽహరేద్రక్తం జలూకాభిశ్చలోచనాత్. ౩౧౩

తా:—సవ్రణశుక్రమునందు షడంగగుగ్గులును సేవించునటుల చేయవలయును. మరియు నేత్రమునుండియు వ్రణమునుకలిగించు సిరలనుండియు జలగలనంటించి రక్తమును స్రవింపజేయవలయును.

షడంగగుగ్గులు:—సన్నరాస్న, తిప్పతీగ, ఆముదపువేరు, దేవదారు, శుంఠి ఈ వస్తువులను సమభాగములుగగ్రహించి చూర్ణించి చూర్ణమునకు సమముగ శుద్ధగుగ్గులును చేర్చి ఘృతముచే మర్దించి తేనెతో కలిపి బలానుసారముగ సేవించవలయును.

మూ. ససైన్ధవంత్రివృత్కాథే త్రిసార్వరాన్పాచయేద్ఘృతమ్
పీత్వా సర్వేషుశుక్రేషు శీఘ్రంకుర్యాచ్ఛిరావ్యధమ్. ౩౧౪

తా:—సైంధవలవణము ఒక భాగము, ఘృతము నాలుగుభాగములు, తెల్లతెగడ కషాయము పదునారుభాగములు వీనినన్నిటి నొకటిచేర్చి ఘృతపక్వముగ కాచవలయును. ఇటుల మూడుసారులు ఆవర్తితముచేసి వ్రణశుక్రవ్యాధులన్నిటియందును పానముచేయించి వెంటనే సిరావ్యధనముచే రక్తమోక్షణమును చేయవలయును.

## యష్ట్యాహ్వాద్యాశ్చ్యోతనమ్

మూ. యష్ట్యాహ్వా దార్వ్యుత్పలపద్మలాక్షా ప్రపౌణ్డరీకంనలదామ్బునాచ
ఆశ్చ్యోతనం స్త్రీపయసావిపక్వం నిహన్తితత్స్రవణదాహశుక్రమ్. ౩౧౫

తా:—అతిమధురము, మానిపసుపు, కలువ, తామర, లక్క, మెట్టతామరదుంప వీనికల్కము ను వట్టివేరు కషాయముతోగాని చనుబాలతోగాని కలిపి ఉడికించి నేత్రములందు ఆశ్చ్యోతనము చేసిన యెడల మంటతోగూడిన వ్రణశుక్రవ్యాధి నశించును.

## లామజ్జకాద్యఞ్జనమ్

భాజనే లోహశైలేవా ప్రాతస్తత్సాయమంజనమ్
ప్రధానమేతచ్ఛుక్రఘ్నం వ్రణశుక్రంశమంనయేత్ 3౩౭
శ్యామామూలకషాయంవా మధునావ్రణశుక్రిణామ్. 3౪౮

తా:—వట్టివేరు, కలువ, తెల్లగలిజేరు, సుగంధిపాల, చందనము, రక్తచందనము ఇవి ప్రత్యేకము ఒక్కొకకర్షము, సుగంధిపాల ఒక ప్రస్థము వీనిని ఒక ఆఢకము జలమునందువైచి నాలవపాలు మిగులునటుల కషాయముకాచి వడియగట్టి ఆ కషాయమును లోహపాత్రమునందుగాని రాతిపాత్రమునందుగాని చిక్కనగువరకుకాచి ప్రాతస్సాయంకాలములయందు అంజనము వైచినయెడల వ్రణశుక్రవ్యాధి నశించును. వ్రణశుక్రమును నశింపజేయుటయందీ యంజనము ముఖ్యమైనదిగనుండును.

నల్లసుగంధిపాలకషాయమును పై ప్రకారము చిక్కనగునటులకాచి తేనెతోకలిపి అంజనము చేసినను, నల్లసుగంధిపాలకషాయమునందు తేనెను చేర్చి పానము చేయించినను వ్రణశుక్రవ్యాధి నశించును.

## చన్దనాదివర్తిః

మూ. చన్దనం గైరికం లాక్షా మాలతీకలికాన్వితా
వ్రణశుక్రహరీవర్తి శ్శోణితస్యప్రసాదనీ. 3౪౯

తా:—రక్తచందనము, స్వర్ణగైరికము, లక్క, జాజిమొగ్గలు వీనిని జలముతోనూరి వర్తిని చేసి అంజనము వైచినయెడల వ్రణశుక్రవ్యాధిని పోగొట్టును. రక్తమును శోధనముచేయును.

## అవ్రణశుక్రచికిత్సా—ఆశ్చ్యోతనమ్

మూ. జాత్యాఃప్రవాలం మధుకఞ్చసర్పి ర్భృష్టంసుఖోష్ణామ్బుసుశీతలఞ్చ
ఆశ్చ్యోతనం శుక్రహరంప్రదిష్టం శుక్రాపహం స్త్రీపయసామహర్షామ్.

తా:—జాజి ఇగుళ్ళు, అతిమధురచూర్ణము వీనిని నేతితోడ వెచ్చజేసి అందు కాగిచల్లారిన నీరుపోసికలిపి ఆశ్చ్యోతనముచేసిన అవ్రణశుక్రవ్యాధి నశించును. ఈ యోగమునందు చనుబాలతో కలిపి ఆశ్చ్యోతనముచేయుట మిక్కిలి హితకరముగనుండును.

## ధాత్రీఫలాదిసేచనమ్

తా:—..., ..., ..., అతిమధురము, లొద్దుగచెట్టు, చండ్రచెక్క, నువ్వు
లు వీనికషాయమును చల్లార్చి నేత్రములయందు సేచనము చేసినయెడల వ్రణశుక్రవ్యాధులన్నియు నశించును.

మూ. పలాశపుష్పస్వరసైర్బహుశః పరిభావితా
కరఞ్జబీజవర్తిస్తు దృష్టేః పుష్పం వ్యపోహతి. 33౨

తా:—మోదుగపువ్వులరసముచే కానుగగింజను అనేకసారులు భావనచేసి అంజనమువైచిన యెడల కంటిలోనిపువ్వు (దృష్టిగతమైనపువ్వును) నశించును.

సముద్రఫేనవర్తిః

మూ. సముద్రఫేనసిన్ధూత్థ శఙ్ఖదక్షాణ్డవల్కలైః
శిగ్రుబీజయుతైర్వర్తి శ్శుక్రాదీన్శస్త్రవల్లిఖేత్. 333

తా:—సముద్రపునురుగు, సైంధవలవణము, శంఖముయొక్క బొడ్డు, కోడిగ్రుడ్డు పెంకులు, మునగగింజలు వీనిని సమభాగములుగగ్రహించి మృదుచూర్ణముచేసి నీటితో మర్దించి వర్తినిచేసి అంజనము వైచినయెడల నేత్రములందలి చుక్కలను శస్త్రముతో తీసివేసినటుల నశింపజేయును.

చన్ద్రోదయవర్తిః

మూ. రసాంజనం సశైలేయం కుఙ్కుమం సమనశ్శిలమ్
శఙ్ఖం సశ్వేతమరిచం శర్కరాచేతిసప్తమమ్. 33౪
ఏషాచన్ద్రోదయానామ వర్తిర్వైదేహనిర్మితా
హన్త్యాశుపిల్లకాచ కణ్డూంశ్చ శుక్రం సతిమిరార్బుదమ్. 33౫

తా:—రసాంజనము, రాతిపువ్వు, కుంకుమపువ్వు, మనశ్శిల, శంఖముయొక్కబొడ్డు, తెల్ల మిరియాలు, చక్కెర వీనిని సమభాగములుగ్రహించి మృదుచూర్ణముజేసి జలముచేమర్దించి వర్తినిచేసి అంజనమువైచినయెడల పిల్లరోగము, నేత్రమునందలిదురద. శుక్రములు, తిమిరము, అర్బుదము వీనిని పోగొట్టును. ఈచంద్రోదయవర్తి విదేహునిచే నిర్మింపబడినది.

మూ. వటక్షీరేణసంయుక్తం ముఖ్యం కర్పూరజం రజః
క్షిప్రమఞ్జనతో హన్తి కుసుమం తు ద్విమాసికమ్. 33౬

**మూ.** సంఘృష్యపిప్పలీచూర్ణం సఫేనం కాంస్యభాజనే
సక్షౌద్రం సైన్ధవోపేత మఞ్జనం శుక్రనాశనమ్: 332

**తా:**—పిప్పలిచూర్ణము, సముద్రపునురుగు, సైంధవలవణము వీనిని సూక్ష్మచూర్ణము చేసి తేనెను చేర్చి కంచుపళ్ళెముపై వైచి కంచుపాత్రతో కాటుకవలె మర్దించి అంజనము వైచినయెడల శుక్రములు నశించును.

## చత్వారశ్శుక్రనాశనా యోగాః

**మూ.** తాప్యం మధూకసారోవా బీజంచాక్షస్య సైన్ధవమ్
మధునాఽఞ్జనయోగాస్స్యుశ్చత్వారశ్శుక్రనాశనాః. 333

**తా:**— స్వర్ణమాక్షికము, విప్పచేవ, తానికాయలోని పప్పు, సైంధవలవణము ఈ నాలుగింటిలో దేనినైనను తేనెతో చాది అంజనము వైచినయెడల శుక్రములు నశించును.

## కుక్కుటాణ్డాద్యఞ్జనమ్

**మూ.** కుక్కుటాణ్డకపాలాని శఙ్ఖః కాచోఽథచన్దనమ్
సైన్ధవార్ధాంశసంయుక్త మఞ్జనం శుక్రలేఖనమ్. 334

**తా;**—కోడిగ్రుడ్డుపై పెంకులు, శంఖము యొక్క బొడ్డు, కాచలవణము, రక్తచందనము ఇవి ఒక్కొకభాగము, సైంధవలవణము అర్ధభాగము వీనినన్నిటిని కొకటిగ జేర్చి జలముచే మర్దించి అంజనము వైచినయెడల శుక్రములు నశించును.

## లోహాదిగుగ్గులుః

**మూ.** అయశ్చయష్టీత్రిఫలాకణానాం చూర్ణానితుల్యాని పురేణనిత్యమ్
సర్పిర్మధుభ్యాం సహభక్షితాని సర్వాణిశుక్రాణి నిహన్తిశీఘ్రమ్.

**తా:**—లోహభస్మము, అతిమధురము, త్రిఫలములు, పిప్పళ్ళు వీని చూర్ణములను ప్రత్యేక మొక్కొకభాగము గ్రహించి వీనికన్నిటికి సమముగ శుద్ధిచేసిన గుగ్గులును చేర్చి ఘృతముతోడను తేనెతోడను మర్దించి బలానుసారముగ సేవించినయెడల శుక్రములన్నియు నశించును.

## పటోలాద్యంఘృతమ్

తేనపాదావశేషేణ ఘృతప్రస్థం విపాచయేత్. ౩౪౩

కల్కైర్దార్వీనిమ్బకుటజ ముస్తయష్ట్యాహ్వచన్దనైః
సపిప్పలీకైస్తత్సిద్ధం చక్షుష్యం శుక్రరోపితమ్. ౩౪౪

ఘ్రాణకర్ణాక్షివర్త్మత్వఙ్ముఖరోగవ్రణాపహమ్
కామలాజ్వరవీసర్ప గణ్డమాలాపహం పరమ్. ౩౪౪

తా:—చేదుపొట్ల, కటుకరోహిణి, మ్రానిపసుపు, వేపపట్ట, అడ్డసరపాకు, త్రిఫలములు, దురదగొండివేళ్ళు, పర్పాటకము, కలుకారుగ వీనిని ప్రత్యేక మొక్కొకపలము వంతునను, ఉశిరిక కాయలు ఒకప్రస్థమును గ్రహించి వీనినన్నిటిని ఒకద్రోణము జలమునందువైచి నాలవపాలుమిగులునటుల కషాయముకాచి వడియగట్టి అందొకప్రస్థముఘృతమును, నేలవేము, కొడిశపాలగట్ట, తుంగగడ్డలు, అతిమధురము, రక్తచందనము, పిప్పళ్లు వీనిని సమభాగములుగ గ్రహించి చేసినకల్కము నాలుగుపలములను చేర్చి ఘృతపక్వముగకాచి సేవించినను ఆశ్చోతనాదులందుపయోగించినను వ్రణశుక్రములందు హితకరముగను, నేత్రములకు బలమునుకలిగించునదిగను నుండును. మఱియు ఈఘృతము నాసారోగములు, కర్ణరోగములు, వర్త్మరోగములు, చర్మరోగములు, ముఖరోగములు, వ్రణములు, కామల, జ్వరము, విసర్పము, గండమాల మొదలగు రోగములను హరించును.

## కృష్ణాద్యంతైలమ్

మూ. కృష్ణా విడంగ మధుయష్టిక సిన్ధుజన్మ
విశ్వౌషధైః పయసి సిద్ధమిదం ఛగల్యాః
తైలం వ్రణం తిమిరశుక్రశిరోఽక్షివర్త్మ
పాకాత్యయా ఞ్జయతి నస్యవిధౌ ప్రయుక్తమ్. ౩౪౫

తా:—పిప్పళ్ళు, విడంగములు, అతిమధురము, సైంధవలవణము, శుంఠి వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముగజేసి కల్కమునకు నాలుగింతలు నువ్వులనూనెను, నూనెకునాలుగింతలు మేకపాలను చేర్చి తైలపక్వముగకాచి నస్యముచేయించినయెడల సవ్రణశుక్లము, తిమిరము, అవ్రణశుక్లము, శిరోరోగము, వర్త్మరోగము, పాకాత్యయము అనునీవ్యాధులు నశించును.

## అక్షిపాకాత్యయచికిత్సా

మూ. పర్వారుపుణ్డరీకఞ్చ గవాంక్షీరావశేషితమ్
రాగాశ్రువేదనాం హన్యా ద్దక్షిపాకాత్యయంతథా. ౩౪౬

పాలను, పాలకు నాలుగంతల జలమును చేర్చి క్షీరము మాత్రము మిగులునటులకాచి ఆ క్షీరమును ఆశ్చ్యోతనాదులయందు వుపయోగించినయెడల కన్ను లెఱ్ఱగనుండుట. నీరుగారుట, కండ్లపోటు, పాకాత్యయము అనువ్యాధులు నశించును.

మూ. అజకాయాంశిరాంముక్త్వా త్రివృచ్చూర్ణైర్విరేచయేత్
ఘృతంవాతహరైస్సిద్ధ మజకాయాంప్రయోజయేత్
సేకే పానే తథాఽభ్యఙ్గే భోజ్యే దృష్టివిదాంవరః. ౩౪౭

తా:—అజకయను వ్యాధియందు శిరావ్యధనముచే రక్తమోక్షణము చేసినపిమ్మట త్రివృచ్చూర్ణమునొసంగి విరేచనమును చేయించవలయును. మరియు వాతహరద్రవ్యములచే సిద్ధముచేయబడిన ఘృతమును సేకము, పానము, అభ్యంగము, భోజనము వీనియందు ఉపయోగించుచుండవలయును.

మూ. పక్వవటపత్రిపుటకే నిధాయమాంసం ధవలకర్కటకానామ్
పుటవద్విదహ్యాబద్ధ్వా తద్రససేకో జయేదజకామ్. ౩౪౮

తా:—పండుమఱ్ఱియాకులదొన్నెలో తెల్లఎండ్రకాయలమాంసమును పెట్టి దారముతోచుట్టి పుటపాకవిధానముగ పక్వముచేసి చల్లారినపిమ్మట అందుండిరసమునుపిండి నేత్రములలో సేకముచేసినయెడల అజకావ్యాధి నశించును.

మూ. గవామస్థిత్వచంకాంస్యే వినిర్ఘృష్యసుఖామ్బునా
పూరయేదక్షితేనాశు ప్రశామ్యత్యజకామయః. ౩౪౯

తా:—ఆవుయెముకలపైగండు పొరవంటిచర్మమును కంచుపాత్రనుపైచాది వెచ్చనినీటిలో కలిపి అక్షిపూరణముచేసినయెడల అజకావ్యాధి నశించును.

మూ. అఙ్గారపక్వశమ్బూకరసేనాఽఽశ్చ్యోతనాఞ్జనమ్
కర్పూరచూర్ణయుక్తేన శామ్యతే త్వజకామయః. ౩౫౦

తా:—నిప్పులయందు పుటపాకవిధానముగ ఉడికించిన నత్తగుల్లలమాంసమునుండి పిండబడినరసమునందు పచ్చకర్పూరమునుకలిపి ఆశ్చ్యోతనమునందును అంజనమువేయుటకును ఉపయోగించినయెడల అజకావ్యాధి నశించును.

మూ. సైన్ధవం వాజిపాదశ్చ గోరోచనసమాయుతమ్
శేలుత్వగ్రససంయుక్తం పూరణంచాజకాపహమ్. ౩౫౧

మూ. శశకస్యకషాయేతు ఘృతప్రస్థంవిపాచయేత్
కల్కం దద్యాత్తు సక్షీరం యథోక్తాన్కర్షసమ్మితాన్. ౩౫౧
సారివా మధుకం లాక్షా చన్దనం నీలముత్పలమ్
బలాచాతిబలాచైవ మృణాలం పత్రికంతథా. ౩౫౩
కార్షికం సవిషం లోధ్రం జీవనీయగణాన్వితమ్
ఘృతమేతత్ప్రయోక్తవ్యం పానే నస్యేచ పూరణే. ౩౫౪
అజకామర్జునం కాచం పటలంశుక్రమేవచ
తథాఽక్షిరోగాన్సకలా న్వాతపిత్తోత్థరాఞ్జయేత్. ౩౫౫

తా:— కుందేటిమాంసకషాయము నాలుగుప్రస్థములు, ఆవునెయ్యి ఒకప్రస్థము, ఆవుపాలు నాలుగుప్రస్థములు, సుగంధిపాల, అతిమధురము, లక్క, రక్తచందనము, నల్లకలువ, బలామూలము, అతిబలామూలము, తామరతూండ్లు, ఆకుపత్రి, శుద్ధిచేసిననాభి, లొద్దుగ, జీవనీయగణద్రవ్యములు వీనిని ప్రత్యేకమొకకర్షముచొప్పున గ్రహించిచేయబడిన కల్కము వీనినన్నిటినొకటిగజేర్చి ఘృతపక్వముగ కాచి పానము, నస్యము, అక్షిపూరణము వీనియందుపయోగించినయెడల అజకావ్యాధి, అర్జునము, కాచరోగము, పటలము, శుక్రములు యివి నశించును. మరియు వాతపిత్తములవలనజనించిన సమస్త నేత్ర రోగములు నశించును.

శుక్లరోగాణాంచికిత్సా

మూ. ప్రస్తార్యర్మాథస్నాయ్వర్మ తథైవార్మాధిమాంసకమ్
లోహితార్మ సశుక్లార్మ శుక్లప్రాప్తానివేదయేత్. ౩౫౬
అర్మవాచ్యం దధినిభం నీలం రక్తమథాపివా
ధూసరం తనుయచ్చాఽఽశు శుక్రవత్సముపాచరేత్. ౩౫౭

తా — ప్రస్తార్యర్మ, స్నాయ్వర్మ, అధిమాంసార్మ, లోహితార్మ, శుక్లార్మ అనునీయైదును శుక్లభాగము నాశ్రయించి జనించి తెలుపు, నలుపు, యెరుపు, బూడిదరంగు అనునీవర్ణములుగలవిగను, పలుచగనుండును. వీనిని శుక్రములను చికిత్సించునట్లునే చికిత్సించవలయును.

కృష్ణాదిలేఖనాఞ్జనమ్

మూ. కృష్ణాలోహరజస్తామ్రశఙ్ఖవిద్రుమసిన్ధుజైః

లవణము, సముద్రపునురుగు, అన్నభేది, సౌవీరాంజనము వీనిని సమభాగములుగ గ్రహించి పెరుగు తేటతో నూరి అంజనము చేసినయెడల అర్మలునశించును. ఈ అంజనమునుకంటిలో వైచినపుడు అధికకాలముధరించి యుండినయెడల విశేషముగ లేఖనము (కోత)ను చేయును.

## పిప్పల్యాదిగుటికాఞ్జనమ్

మూ. పిప్పలీ త్రిఫలా లాక్షా లోహచూర్ణం ససైన్ధవమ్
భృఙ్గరాజరసేపిష్టం గుటికాఞ్జనమిష్యతే. 3౫౯
అర్మం సతిమిరం కాచం కణ్డూం శుక్రి మథార్జునమ్
అజకాం నేత్రరోగాంశ్చ హన్యాన్నిరవశేషతః. 3౬౦

తా:—పిప్పళ్ళు, త్రిఫలములు, లక్క, లోహభస్మము, సైంధవలవణము వీనిని సమభాగములుగ గ్రహించి గుంటగలగరాకురసముతో నూరి గుటికలు చేసి నీడనుఆరనిచ్చి అంజనమువైచినయెడల అర్మలు, తిమిరములు, కాచరోగములు, నేత్రముల దురద, శుక్రములు, అర్జునము, అజక మొదలగు నేత్రరోగములన్నియు నశించును.

## మరిచాదిలేపః

మూ. సంచూర్ణ్యమరిచాన్ శ్చ రజన్యారసమర్దితే
లేపనాదర్మణాం నాశం కరోత్యేషప్రయోగరాట్. • 3౬౧

తా:—మిరియములు తానికాయవలుపు వీనిని సమభాగములుగ గ్రహించి పచ్చిపసుపురసముతోగాని పసుపుకషాయముతోగాని నూరి నేత్రమునను పట్టువేసినయెడల అర్మలునశించును.

## పుష్పాక్షాదిరసక్రియా

మూ. పుష్పాక్షతార్క్ష్యజసితోదధిఫేనశఙ్ఖసిన్ధూత్థగైరికశిలామరిచైస్సమాంశైః
పిష్టైస్సుమాక్షికరసేనరసక్రియేయంహన్త్యర్మకాచతిమిరార్జునవర్త్మరోగాన్.

తా.—పుష్పాంజనము లేక నువ్వుచెట్టుపూలు; తానికాయలోనిపప్పు; రసాంజనము; చక్కెర; సముద్రపునురుగు; శంఖుబొడ్డు; సైంధవలవణము; స్వర్ణగైరికము; మనశ్శిల; మిరియాలు వీనిని సమభాగములుగగ్రహించి సూక్ష్మచూర్ణముచేసి తేనెతో మర్దించి అంజనమువైచినయెడల అర్మలు, కాచరోగము, తిమిరములు; అర్జునము; వర్త్మరోగములు యివి నశించును.

మూ. క్రియాశుక్లామయేకార్యా పిత్తాభిష్యన్దజిచ్చ్యభా

తా:—శుక్లార్మయందు పిత్తాభిష్యందచికిత్స నే చేయుట హితకరము. బలాసగ్రథితము, పిష్టకము అనువీనియందు రక్తమోక్షణము చేసి శ్లేష్మాభిష్యందమునందు చేయు ఉపచారములనన్నిటిని చేయవలయును.

మూ. అఞ్జనం కట్ఫలం వ్యోష బీజపూరరసాఞ్జనైః
అర్జునే శర్కరామస్తు క్షౌద్రైరాశ్చోతనం హితమ్. ౩౬౪

తా,—అర్జునవ్యాధియందు కాయఫలము, త్రికటుకములు, మాదీఫలపుగింజలలోనిపప్పు, రసాంజనము వీనిని సమభాగములుగగ్రహించి మృదుచూర్ణము చేసి తేనెతో మర్దించి అంజనము వేయుట, చక్కెర; దధిమస్తు; తేనె వీనినికలిపి ఆశ్చోతనము చేయుట ఇవి హితకరముగనుండును.

శఙ్ఖాద్యఞ్జనంఅర్జునే

మూ. శఙ్ఖః క్షౌద్రేణసంయుక్తః కతకస్సైన్ధవేనవా
సితయార్ణవఫేనోవా పృథగఞ్జనమర్జునే. ౩౬౫

తా:—శంఖముయొక్క బొద్దును తేనెతోచాది అంజనమువైచినను, చిల్లగింజను సైంధవలవణోదకములోచాది అంజనమువైచినను, సముద్రపునురుగును శర్కరోదకముతోచాది అంజనమువైచినను అర్జునవ్యాధి నశించును.

వర్త్మవక్ష్మరోగచికిత్సా

మూ. ఉత్సఙ్గినీ బహలకర్దమవర్త్మనీచ
శ్యావశ్చయచ్చ పఠితంత్విహ అర్శవర్త్మ
క్లిష్టశ్చపోథకియుతం ఖలువర్త్మయచ్చ
కుమ్భీకినీచ సహశర్కరయాచలేహ్యాః
శ్లేష్మోపనాహలగణౌచ్చ బిసఞ్చభేద్యా
గ్రన్థిశ్చ యః కృమికృతోఞ్జననామికాచ. ౩౬౬

తా:—ఉత్సంగిని; బహలవర్త్మ, వర్త్మకర్దమము; శ్యావవర్త్మ; అర్శోవర్త్మ; క్లిష్టవర్త్మ, పోథకి; కుమ్భీక; వర్త్మశర్కర వీనియందు లేఖనము చేయవలయును.

శ్లేష్మోపనాహము, లగణము, బిసవర్త్మ, కృమిగ్రంథి, అంజననామిక వీనియందు భేదనము చేయవలయును.

అఞ్జననామికాచికిత్సా

రసాఞ్జనమధుభ్యాంవా భిత్త్వా శస్త్రేణవర్త్మవిత్
ప్రతిసార్యాఞ్జనైర్యుఞ్జ్యాదుష్ణైర్దీపశిఖోద్భవైః. ౩౬౮

తా:—అంజననామికయను వ్యాధియందు మొదట స్వేదనముచేసి పిమ్మట చేతివ్రేళ్ళతో అందలినీరును వెడలునటులచేసి మనశ్శిల; ఏలకులు; గ్రంథితగరము; సైంధవలవణము వీనిని సమభాగములుగ గ్రహించి చూర్ణించి యాచూర్ణమును తేనెలో కలిపి పైన పూయవలయును.

లేక అంజననామికయనువ్యాధిని శస్త్రముచే ఛేదించి రసాంజనచూర్ణమును తేనెతో కలిపి ప్రతిసారణమును చేయవలయును. మరియు ప్రతిసారణార్థములగు అంజనములను దీపపుసెగను వెచ్చజేసి కొంచెము వేడిగనున్నపుడే వర్త్మలయందు రుద్దవలయును.

మూ. స్వేదయేద్ఘృష్టయాఽఙ్గుల్యా హరేద్రక్తం జలూకయా
కరేసఙ్ఘృష్య దుర్వర్ణ్యా మఞ్జయేల్లోచనే ముహుః
ద్విస్త్రివారాన్నమయతి కణ్డూదోషాన్వితాఞ్జనమ్. ౩౬౯

తా:—వ్రేలితో అరచేతినిబాగుగరుద్ది ఆవ్రేలితో కంటికిస్వేదనముచేసి పిమ్మట జలగలను అంటించి రక్తమోక్షణముచేయవలయును. మరియు నూగుదోసాకును అరచేతులతోనలిచి అరసముతో అంజనము వేయవలయును. ఇటుల రెండుమూడుసారులు చేసినయెడల దురదతోగూడుకొనిన అంజననామికయనువ్యాధి నశించును.

మూ. రసాఞ్జనంవ్యోషయుతం సపిష్టంవటకీకృతమ్
కణ్డూపాకాన్వితంహన్తి నూనమఞ్జననామికామ్. ౩౭౦

తా:—రసాంజనము, త్రికటుకములు, నాగభస్మము వీనిని సమభాగములుగగ్రహించి నీటితో మర్దించి వటికలుచేసి నీటితో చాది నేత్రములందంజనము వైచినయెడల దురద పుండు వీనితోగూడుకొనిన అంజననామికయను వ్యాధి నశించును,

మూ. రోచనా క్షారతుత్థాని పిప్పల్యః క్షౌద్రమేవచ
ప్రతిసారణమేకైకం భిన్నేలగణఇష్యతే
నిమేషంనాశమాయాతి సర్పిస్తేనచపూరణమ్. ౩౭౧

తా:—గోరోచనము; యవక్షారము; మైలతుత్థము; పిప్పళ్ళు వీనిలోదేనిచూర్ణమునైన తేనెతో చాది శస్త్రముచే ఛేదించబడిన లగణమును నేత్రవ్యాధియందు ప్రతిసారణాంజనముగా నుపయోగించిన యెడల ఆ వ్యాధి నశించును.

గోరోచనము; యవక్షారము; మైలతుత్థము; పిప్పళ్ళు వీనిని సమభాగములుగగ్రహించి

పక్వంభిత్వాతుశస్త్రేణ సైంధవేన ప్రపూరయేత్. ౩౨౨

తా:—పక్వమైనబిసగ్రంథిని స్వేదనముచేసి ఛిద్రములనునిశ్శేషముగ శస్త్రముచేఛేదనము చేసి సైంధవలవణచూర్ణమును పైన అద్దవలయును.

## క్లిన్నవర్త్మచికిత్సా

మూ. ఆలదారువచాఃపిష్ట్వా సురసాపత్రవారిణా
ఛాయాశుష్కాఃకృతావర్తిః క్లిన్నవర్త్మనివారణీ. ౩౨౩

తా:—శుద్ధతాళకము, మానిపసుపు, వస వీనిని సమభాగములుగగ్రహించి తులసియాకురసముచేమర్దించి వర్తులనుచేసి నీడను ఆరనిచ్చి వర్త్మలయందంజనము వైచినయెడల క్లిన్నవర్త్మయను వ్యాధినశించును.

## రసాంజనాద్యఞ్జనమ్

మూ, రసాంజనం సర్జరసో జాతీపుష్పం మనశ్శిలా
సముద్రఫేనో లవణం గైరికం మరిచానిచ. ౩౨౪
ఏతత్సమాంశంమధునా పిష్ట్వాప్రక్లిన్నవర్త్మని
అఞ్జనంక్లేదకణ్డూఘ్నం పక్ష్మణాఞ్చప్రరోహణమ్. ౩౨౫

యా:—రసాంజనము, సర్జరసము, జాజిపూలు, మనశ్శిల, సముద్రపునురుగు, సైంధవలవణము, స్వర్ణగైరికము; మిరియాలు వీనిని సమభాగములుగగ్రహించి సూక్ష్మచూర్ణముచేసి తేనెతోమర్దించి అంజనమువైచినయెడల ప్రక్లిన్నవర్త్మ; నేత్రములందలి క్లేదము; దురద ఇవి నశించి రెప్పలయందలి వెంట్రుకలు మొలచును,

## పిల్లచికిత్సా

మూ. పిత్తశ్లేష్మప్రకోపేన వర్త్మాన్తస్సంప్రసూయతే
నామ్నాఽతిలోమశంవాఽపి పక్ష్మిష్టంపిల్లమేవచ. ౩౨౬
వర్త్మావలేఖ్యం బహుశ స్తద్వచ్ఛోణితమోక్షణమ్
పునఃపునర్విరేకశ్చ పిల్లరోగాతురోభజేత్. ౩౨౭
పిలీస్నిగోవమేతూర్వం క్రియాప్యవన్నశేఽస్నజి

తా:—వర్త్మ్మయొక్క లోపలిభాగమునందు పిత్తశ్లేష్మప్రకోపముగలిగి రెప్పలయందలి వెంట్రుకలు రాలిపోవుచుండును. ఇయ్యది అతిలోమశమనిగాని కష్టసాధ్యమైన పిల్లరోగమనిగాని వ్యవహరింపబడును. ఈ వ్యాధియందు రెప్పలయందు అనేకసారులు లేఖనమును చేసి రక్తమోక్షణమును, పలుమారు విరేచనౌషధమునొసంగి రేచనమును చేయించుచుండవలయును,

పిల్లరోగముగలవానికి మొదట రక్తమోక్షణమునుజేసి పిమ్మట స్నేహపానముచే స్నిగ్ధునిగ నొనర్చి వమనముజేయించవలయును. మనశ్శిల; రసాంజనము; త్రికటుకములు; గోరోచనము వీనిని సమభాగములుగగ్రహించి సూక్ష్మచూర్ణముచేసి జలముచేమర్దించి వర్తులనుజేసి అంజనమువైచినయెడల పిల్లరోగము నశించును. దేవదారును మేకమూత్రముతో భావనజేసి దానిని నీటితోచాది అంజనమువైచినను పిల్లరోగము నశించును.

మూ. హరితాల వచా దారు సురసా రసపేషితమ్
అభయారససంపిష్టం తగరంపిల్లనాశనమ్. ౩౨౯

తా:—తాళకము, వస, మానిపసుపు వీనిని సమభాగములుగగ్రహించి తులసీరసముతోనూరి కణికలుచేసి అంజనమువైచినను గ్రంథితగరమును కరకకాయకషాయముతోనూరి వర్తినిచేసి అంజనమువైచినను పిల్లరోగము నశించును.

మూ. తామ్రపాత్రేగుహామూలం సిన్ధూత్థం మరిచాన్వితమ్
ఆరనాలేన సంఘృష్ట మఞ్జనం పిల్లనాశనమ్. ౩౩౦

తా:—శాలిపర్ణిమూలము, సైంధవలవణము, మిరియాలు వీనిని సమభాగములుగగ్రహించి తామ్రపాత్రమునందు ఆరనాళముచేమర్దించి అంజనమువైచినయెడల పిల్లరోగమునశించును.

మూ. తుత్థకస్యపలంశ్వేతమరిచానిచ వింశతిః
త్రింశతాకాఞ్జికపలైఃపిష్ట్వాతామ్రేనిధాపయేత్, ౩౩౧
పిల్లానపిల్లాన్కురుతే బహువర్షోత్థితానపి
ఉత్సేకేనోపదేహేన కణ్డూశోథాంశ్చనాశయేత్. ౩౩౨

తా:—మైలతుత్థము ఒకపలము, తెల్లమిరియాలుఇరువది వీనిని సూక్ష్మచూర్ణముచేసి ముప్పది పలముల కాంజికముతోడకలిపి తామ్రపాత్రమునందు పోసిఉంచుకొని సేకమునందును, ఉపదేహము (పైనపట్టువేయుట) నందును ఉపయోగించినయెడల అనేకసంవత్సరములనుండి బాధించుచుండినవైనను పిల్లరోగములు నశించును, మరియు నేత్రములయందలి దురద, వాపు ఇవినశించును.

## పక్ష్మరోగయోశ్చికిత్సా

కతో రక్షవేయవలయును. ఇట్లు చేసిన పక్ష్మకోపమునందు రోమములు అధికముగ జనించకుండును.

మూ. పుష్పకాసీసచూర్ణంవా సురసారసభావితమ్
తామ్రే దశాహం తద్యోజ్యం పక్ష్మశాతనలేపనమ్. ౩౫౪

తా:—పక్ష్మశాతమునందు పుష్పకాసీసము తామ్రపాత్రమునందు తులసీ రసముతో పది దినములు భావనచేసి మర్దించి రెప్పలకుపూసినయెడల రెప్పలయందు వెంట్రుకలుజనించును.

## సంధిజానాంచికిత్సా

మూ. పూయాలసే శిరాంభిత్త్వా లేపోపనాహకర్మభిః
నేత్రపాకవిధింకుర్యా త్సరముక్తాఞ్జనంహితమ్. ౩౫౫

తా:—పూయాలసకవ్యాధియందు శిరావ్యధనముచేసి లేపము ఉపనాహస్వేదము వీనిని చేయవలయును. మరియు నేత్రపాకవిధియందు జెప్పబడిన చికిత్సాక్రియయు అంజనములను ఉపయోగించుట హితకరముగనుండును.

మూ. ఆర్ద్రికస్వరసైఃఘృష్టం సిన్ధుకాసీససమ్మితమ్
ఛాయాశుష్కాంవటీంకుర్యాత్పూయాఖ్యేహితమఞ్జనమ్. ౩౫౬

తా:—సైంధవలవణము కాసీసము వీనిని సమభాగములుగ గ్రహించి అల్లపురసముచేమర్దించి వటికలుచేసి నీడను ఆరనిచ్చి అంజనమువైచినయెడల పూయాలసకవ్యాధియందు హితకరముగనుండును.

## ఉపనాహాలజ్యోశ్చికిత్సా

మూ. హితోపనాహేత్వలజౌ పిప్పలీమధుసైన్ధవైః
విలిఖేన్మణ్డలాగ్రేణ ఛేదయేద్వాసమన్తతః. ౩౫౭

తా:—ఉపనాహము, అలజి యీ రెండువ్యాధులయందును గరుకుగలిగిన పత్రములచే లేఖనముచేసిగాని, మండలాగ్రశస్త్రముచే ఛేదనముచేసిగాని పిప్పలిచూర్ణము సైంధవలవణచూర్ణము తేనె వీనిని కలిపి పైనరాచవలయును.

## నేత్రస్రావచికిత్సా

చూర్ణము వీనితో చేర్చి పానము చేయించి శిరావ్యధనము చేయించవలయును.

ఇచ్చట పైత్తికస్రావమునందును రక్తస్రావమునందును తేనెను, వాతికస్రావమునందు ఘృతమును, శ్లేష్మస్రావమునందు పిప్పలిచూర్ణమును చేర్చుకొనవలయునని గ్రహించవలెను.

## పథ్యాదివర్తిః

**మూ.** పథ్యాక్షధాత్రీఫలమధ్యబీజైః త్రిద్వ్యేకభాగైర్విదధీతవర్తిమ్
తయాఞ్జయేదస్రమతి ప్రవృద్ధమక్ష్ణోర్హరేత్కష్టమతి ప్రకోపమ్. ౩౮౯

**తా:**—కరకకాయలలోనిపప్పు మూడుభాగములు, తానికాయలలోనిపప్పు రెండుభాగములు, ఉశిరికకాయలలోనిపప్పు ఒక భాగము, వీనినన్నిటిని నీటితో బాగుగనూరి కణికలుచేసి నీటితో చాది నేత్రములయందంజనము వైచినయెడల నేత్రములయందలి రక్తప్రకోపము నశించును.

## కార్పాసాద్యఞ్జనమ్

**మూ.** కార్పాసీఫలజమ్బ్వామ్రజలైర్ఘృష్టం రసాంజనమ్
మధుయుక్తం చిరోత్థఞ్చ చక్షుస్స్రావమపోహతి. ౩౯౦

**తా:**—పత్తికాయలు, నేరేడుపట్ట, మామిడిపట్ట వీని స్వరసములతో రసాంజనమును మర్దించి తేనెతో కలిపి నేత్రములకు అంజనము వైచినయెడల చిరకాలమునుండి బాధించుచున్న నేత్రస్రావము నశించును.

## పర్వణీపిటికా

**మూ.** పర్వణీపిటికాంసన్ధిభాగే ఛిన్ద్యాదసంశయమ్
హింగమాశ్చ్యోతనం తత్ర యోజయేన్మధుసైన్ధవైః. ౩౯౧

**తా:**—నల్లగుడ్డు, తెల్లగుడ్డు వీనికి మధ్యభాగమున జనించు పర్వణి పిటికను శస్త్రముచే ఛేదించి పిమ్మట తేనెలో సైంధవలవణమును కలిపి ఆశ్చ్యోతనమును చేయవలయును.

## జన్తుగ్రన్థిః

**మూ.** త్రిఫలా మూత్రకాసీస సైన్ధవైస్సరసాఞ్జనైః
రసక్రియాం క్రిమిగ్రన్థౌ భిన్నే ప్రాతఃప్రతిసారణమ్. ౩౯౨

రసక్రియను సిద్ధముచేసికొని ఆ రసక్రియతో ప్రతిసారణము చేయవలయును.

## వాతాభిష్యన్దచికిత్సా

మూ. ఏరణ్డత్వక్పత్రమూలై శ్శృతమాజంపయోహితమ్
సుఖోష్ణం సేచనంనేత్రే వాతాభిష్యన్దనాశనమ్. ౩౮౩

తా:—ఆముదపుపట్ట, ఆముదపుఆకులు, ఆముదపువేరు వీనిని సమభాగములుగగ్రహించి మేకపాలయందు వైచి క్షీరపాకవిధిననుసరించి కాచి వడియగట్టి నులివెచ్చగనుండునపుడు సేచనముచేసినయెడల వాతాభిష్యందము నశించును.

మూ. పరిషేకే హితంనేత్రేపయః కోష్ణంససైన్ధవమ్
రజనీ దారు సిద్ధంవా సైన్ధవేనసమన్వితమ్
వాతాభిష్యన్దశమనం హితంమారుతపర్యయే. ౩౮౪

తా:—వాతాభిష్యందమునందును వాతపర్యాయమునందును, నులివెచ్చనిపాలలో సైంధవలవణమునుకలిపిగాని, పసుపు మానిపసుపు వీనినిచేర్చి కాచినపాలయందు సైంధవలవణమును చేర్చిగాని సేకము చేయుట హితకరముగనుండును.

మూ. బిల్వాదిపఞ్చమూలేన బృహత్యేరణ్డశిగ్రుభిః
క్వాథశ్చాఽఽశ్చోతనం కోష్ణోవాతాభిష్యన్దనాశనః. ౩౮౫

తా:—మారేడు, తక్కిలి, దుండిలము, పెద్దన్నుముసు, పాటల, ములక, ఆముదపుచెట్టు, మునగ వీని మూలములను సమభాగములుగగ్రహించివైచి కాచబడిన నులివెచ్చని కషాయమును ఆశ్చోతనమునందు ప్రయోగించినయెడల వాతాభిష్యందము నశించును.

మూ. అమ్బుపిష్టైర్నిమ్బపత్రైస్త్వచం లోధ్రస్యలేపయేత్
ప్రతాప్యవహ్నినాపిష్ట్వా తద్రసోనేత్రపూరణాత్
వాతోత్థం రక్తపిత్తోత్థ మభిష్యన్దం వినాశయేత్. ౩౮౬

తా:—వేపాకును నీటితోనూరిచేసిన కల్కముయొక్క మధ్యమునందు లొద్దుగకల్కమును బెట్టి నేతితోవేయించి చల్లారినపిమ్మట అందు లొద్దుగకల్కముమాత్రము గ్రహించి పిండుకొని ఆ రసముతో ఆశ్చోతనముచేసినయెడల వాతాభిష్యందము, రక్తాభిష్యందము, పిత్తాభిష్యందము ఇవి నశించును.

తా:— [illegible] వీనినినూరి అందు ఘృతమును చేర్చి వెచ్చజేసి సుఖోష్ణముగ కంటిపైవైచి కట్టినయెడల వాతాభిష్యందము నశించును.

మూ. హరిద్రామధుకం పథ్యా దేవదారుచ పేషయేత్.
ఆజేనపయసా శ్రేష్ఠమభిష్యన్దే తదఞ్జనమ్. ౩౯౮

తా:—పసుపు, అతిమధురము, కరకకాయ గోరింపప్పు, దేవదారు వీనిని సమభాగములుగ గ్రహించి మేకపాలతోనూరి అంజనము వైచినయెడల వాతాభిష్యందము నశించును.

పిత్తాభిష్యన్దచికిత్సా

మూ. చన్దనారిష్టపత్రాణి యష్టీదార్వ్యైనసైన్ధవైః
పిష్ట్వాఽమ్బునాథ వేత్సేకః పిత్తేక్షౌద్రసమన్వితః. ౩౯౯

తా:—చందనము, వేపఆకు, అతిమధురము, మానిపసుపు, సైంధవలవణము వీనిని సమభాగములుగగ్రహించి నీటిచేనూరి కల్కముచేసి అందుండి పిండినరసమునందు కొంచెము తేనెనుచేర్చి నేత్రములందు సేకముచేసినయెడల పిత్తాభిష్యందము నశించును.

మూ. నిమ్బస్యపత్రైః పరిలిప్యలోధ్రం స్వేదోఽగ్నినా చూర్ణమథాపి కల్కమ్
ఆశ్చ్యోతనం మానుషదుగ్ధమిశ్రం పిత్తాస్రవాతాపహమగ్ర్యముక్తమ్. ౪౦౦

తా:—లొద్దుగపట్టకల్కమునుగాని, లొద్దుగపట్టచూర్ణమునుగాని వేపాకుకల్కమునందుబెట్టి నిప్పుసెగను ఉడికించి చల్లారనిచ్చిమీట వేపాకుకల్కము మధ్యనుండు లొద్దుగకల్కమును మాత్రముతీసి దాని పిండినరసములో చనుబాలనుకలిపి ఆశ్చ్యోతనముచేసినయెడల పిత్తాభిష్యందము, రక్తాభిష్యందము వాతాభిష్యందము ఇవి నశించును.

మూ. దాడిమామధుకమఞ్జిష్ఠా జీవనీయై శ్శృతంపయః
ప్రాతరాశ్చ్యోతనం పథ్యం దాహశూలాక్షిరాగజిత్. ౪౦౧

తా:—దాడిమ, అతిమధురము, మంజిష్ఠ, జీవనీయగణద్రవ్యములు వీనిని చేర్చి కాచబడినపాలతో ప్రాతఃకాలముననే ఆశ్చ్యోతనము చేసినయెడల పిత్తాభిష్యందమునందు హితకరముగనుండును. మరియు నేత్రదాహము, నేత్రశూల, కండ్లయెఱుపు ఇవి నశించును.

మూ. పిత్తాభిష్యన్దనాశాయ ధాత్రీపిణ్డీసుఖావహా
మహానిమ్బదలోద్భూతా పిణ్డికా పిత్తనాశినీ. ౪౦౨

మూ. పైత్తికే చన్దనానన్తా మఞ్జిష్ఠాభి ర్బిడాలకః
కార్యస్సపద్మయష్ట్యాహ్వామాంసీకాలీయకై స్తథా. ౪౦౩

తా:...చందనము, పెద్దసుగంధిపాల, మంజిష్ఠ, తామరపూలు, అతిమధురము, జటామాంసి, మానిపసుపు వీనిని నీటితోనూరి నేత్రములపై పట్టువేసినయెడల పిత్తాభిష్యందము నశించును.

మూ. చన్దనం మధుకం లోధ్రం జాతీపుష్పాణి గైరికమ్
ప్రలేపో దాహరోగఘ్నః స్రోదాభిష్యన్దనాశనః ౪౦౪

తా:—చందనము, అతిమధురము, లొద్దుగపట్ట, జాజిపూలు, కావిరాయి వీనిని నీటితోనూరి నేత్రములపై పట్టువేసినయెడల నేత్రములయందలి మంట, పోటు, కండ్లకలక ఇవి నశించును,

కఫాభిష్యన్దచికిత్సా

మూ. కఫజేలఙ్ఘనంస్వేదో నస్యంతిక్తాదిభోజనమ్
తీక్ష్ణైఃప్రధమనంకుర్యాత్తీక్ష్ణై రేవోపనాహనమ్
రూక్షతీక్ష్ణవిరేకైశ్చ మలం సమ్యగ్వినిర్హరేత్. ౪౦౫

తా:—కఫాభిష్యందమునందు లంఘనము, తీక్ష్ణద్రవ్యములచే ఉపనాహస్వేదము, తీక్ష్ణగుణము గలద్రవ్యములచే ప్రధమననస్యము, కటు తిక్త కషాయరసములుగల ద్రవ్యములను భుజించుట, రూక్షతీక్ష్ణ గుణములుగల ద్రవ్యములచే విరేచనము అనునీచికిత్సలచే దోషములను హరించునటుల చేయవలయును.

మూ. నిమ్బార్కపత్రసమ్పక్వం లోధ్రంభాగచతుష్టయమ్
ధూపస్సర్పిః పయో భాగైః కఫే సేక స్సుఖామ్బునా. ౪౦౬

తా:—వేపాకు, జిల్లేడాకులు వీని కల్కమధ్యమునబెట్టి పక్వముచేయబడిన లొధ్రకల్కము నాలుగుభాగములు, నెయ్యి ఒకభాగము, పాలు ఒకభాగము వీనిని కలిపి నిప్పుపైవైచి అందుండి వెడలు పొగను నేత్రమునకు పట్టినను, పై కల్కమునుండి పిండిరసము, నెయ్యి, పాలు, వేడినీరు వీనికలిపి నేత్రములయందు సేచనముచేసినను కఫాభిష్యందము నశించును.

మూ. ససైన్ధవంలోధ్రమథాజ్యభృష్టసౌవీరపిష్టంసితవస్త్రబద్ధమ్
ఆశ్చ్యోతనం తన్నయనస్యకుర్యాత్కణ్డ్వాశ్చదాహాశ్చరుజశ్చహన్యాత్.

తా:—సైన్ధవలవణము, లొద్దుగపట్టచూర్ణము వీనిని నేతితో వేయించి పిమ్మట సౌవీరము

శుణ్ఠీనిమ్బదలైః పిణ్డీ సుఖోష్ణాస్వల్పసైన్ధవా
ధార్యాచక్షుషిసంయోగాచ్ఛోథకణ్డూవ్యథాహరా. ౪౦౮

తా:—మునగఆకునునూరి ముద్దజేసి నేత్రములపైనైచి కట్టుగట్టినయెడల శ్లేష్మాభిష్యందము నశించును. శుంఠి, వేపాకు, కొంచెము సైంధవలవణము వీనిని నీటితోనూరి గరిటెలోబెట్టి ఉడికించి సుఖోష్ణముగ కన్నులపైవైచి కట్టుగట్టినయెడల కన్నులయందలి వాపు, దురద, నొప్పి ఇవినశించును.

మూ. రసాఞ్జనేనవాలేపః పథ్యావిశ్వదలైరపి
వచాహరిద్రా విశ్వైర్వా తథానాగరగైరికైః. ౪౦౯

తా:— రసాంజనము, సైంధవలవణము వీనినిగాని, కరకవలుపు, శుంఠి, ఆకుపత్రి వీనినిగాని వస, పసుపు, శుంఠి వీనిని గాని, శుంఠి, కావిరాయి వీనినిగాని నీటితోనూరి కొంచెము వెచ్చజేసి నేత్రములపై పట్టువైచినయెడల శ్లేష్మాభిష్యందము నశించును.

మూ. ఫణిజ్జకాస్ఫోతకపిత్థ బిల్వధత్తూరభఙ్గార్జునపత్రయోగై,
స్వేదం విదధ్యాదథవాప్రలేపం సలోధ్ర శుణ్ఠీసురదారుకుష్ఠైః ౪౧౦

తా:—తులసిఆకులు, తెల్లగరిక, వెలగఆకులు, మారేడుఆకులు, ఉమ్మెత్తాకులు, బంగియాకు, మద్ది యాకులు వీనినన్నిటినినూరి కొంచెము వెచ్చచేసి గుడ్డనమూటగట్టి నేత్రములపై మృదువుగ స్వేదనముచేసినను, లొద్దుగపట్ట, శుంఠి, దేవదారు, చెంగల్వకోష్టు వీనిని నీటితోనూరి వెచ్చజేసి కంటిపై పట్టువేసినను కఫాభిష్యందము నశించును.

కఫాభిష్యందే సామాన్యోపచారః

మూ. వల్కలంపారిజాతస్య తైలసైన్ధవకాఞ్జికమ్
కఫజాక్షిజశూలఘ్నం తరుష్ణంకులిశంయథా. ౪౧౧

తా:—పారిజాతపుపట్ట, సైంధవలవణము వీనిని కాంజికముతోనూరి అందు తిలతైలమును చేర్చి ఉడికించి సుఖోష్ణముగ నేత్రములపై పట్టువైచినయెడల కఫాభిష్యందమునందలి శూలనశించును.

మూ. సౌవీరంసైన్ధవంతైలం మూర్వామూలంతథైవచ
కాంస్యపాత్రేవిఘృష్టంస్యా దక్ష్ణోశ్శూలనివారణమ్. ౪౧౨

మూ. [illegible]

నిహితమువలఘృష్టం ధూపితంగోమయాగ్నౌ

సపవనకఫకోపంచాగదుగ్ధావసిక్తం

జయతినయనశూలం స్రావశోథంసరాగమ్. ౪౧౩

తా:—సైంధవలవణము, ఆవనూనె, కాంజికము వీనిని కంచుపాత్రపై నునిచి రాతితోనూరి దానిని ఆవుపేడ పిడకలనిప్పుపైవైచి అందుండి వెడలుపొగను నేత్రములకుపట్టించి నులివెచ్చని మేకపాలతో సేకము చేసినయెడల వాతకఫములప్రకోపము, నేత్రశూల, స్రావము, వాపు యెఱుపుఇవి నశించును.

## రక్తజాభిష్యన్దచికిత్సా

మూ. త్రిఫలాలోధ్రయష్టీభిశ్శర్కరాభద్రముస్తకైః

పిష్టైశ్శీతామ్బునాసేకోరక్తాభిష్యన్దనాశనః. ౪౧౪

తా:—త్రిఫలములు, లొద్దుగపట్ట, అతిమధురము, చక్కెర, భద్రముస్తలు వీనిని చల్లని నీటితోనూరి ముద్దజేసి ఆ ముద్దను గుడ్డలోపెట్టి పిండి ఆరసముతో సేకము చేసినయెడల రక్తాభిష్యందము నశించును,

మూ. స్త్రీస్తన్యాశ్చ్యోతనం నేత్రేరక్తపిత్తానిలార్తిజిత్

క్షీరసర్పిర్ఘృతంవాఽపి రక్తపిత్తరుజంజయేత్, ౪౧౫

తా:—చనుబాలతో ఆశ్చ్యోతనముచేసినయెడల రక్తాభిష్యందము, పిత్తాభిష్యంధము, వాతాభిష్యందము ఇవినశించును, మఱియు పాలు నెయ్యి యీరెంటినికలిపిగాని కేవలము ఘృతముతోగాని ఆశ్చ్యోతనముచేసినయెడల రక్తాభిష్యందము, పిత్తాభిష్యందము ఇవినశించును.

మూ. లోధ్రచూర్ణం ఘృతేభృష్టం రుజమాశ్చ్యోతనైర్హరేత్

శర్కరా త్రిఫలాచూర్ణ మిదమాశ్చ్యోతనం పరమ్. ౪౧౬

తా:—లొద్దుగపట్టచూర్ణమును నేతితోవేయించి గుడ్డలోవైచిపిండి అందుండివెడలిన ద్రవముతో ఆశ్చ్యోతనముచేసినను; చక్కెర, త్రిఫలచూర్ణము వీనిని నీటితోనూరి గుడ్డలోపెట్టిపిండి ఆరసముతో ఆశ్చ్యోతనముచేసినను నేత్రశూల నశించును.

మూ. శ్రీపర్ణీపాటలాధాత్రీ ధాతకీతిల్వకార్జునాత్

పుష్పాణ్యథ బృహత్యాశ్చ బిమ్బీలోధ్రశ్చతుల్యశః

తా:—విస్తమ్మ్రము, పాటలి, ఉసిరిక, ధాతకి, లొద్దుగ, మద్ది, మోలిక దొండ, వీని పుష్పములు, లొద్దుగపట్ట, మంజిష్ఠ వీనినన్నిటిని సమభాగములుగ గ్రహించి తేనెతోగాని చెరకురసముతోగాని బాగుగమర్దించి నేత్రములయందంజనము వైచినయెడల రక్తాభిష్యందము నశించును.

మూ. ఆటరూషాభయానిమ్బ ధాత్రీముస్తకమూలకైః
రక్తాస్రావంకఫంహన్తి చక్షుష్యంవాసకాదికమ్. ౪౧౮

తా:—అడ్డసరపుఆకు, కరకవలుపు, వేపపట్ట, ఉశిరికవరుగు, తుంగగడ్డలు, ముల్లంగి వీని సమభాగములుగగ్రహించి కషాయముబెట్టి సేవించినయెడల రక్తస్రావము, కఫము ఇవి నశించును. ఈ వాసకాదికషాయము నేత్రములకు మిక్కిలి హితకరముగనుండును.

## అధిమన్థాన్యతోవాతయోశ్చికిత్సా

మూ. అధిమన్థేషుసర్వేషులలాటే వ్యధయేచ్ఛిరామ్
అశాన్తే సర్వథామన్థే భ్రువోరుపరి దాహయేత్. ౪౧౯

తా:—సమస్త అధిమంథములయందును లలాటమునందలి శిరనువ్యధనము చేయవలయును. ఈ చికిత్సచే అధిమంథవ్యాధి శమించనియెడల కనుబొమలకుపైన రక్షువేయవలయును.

మూ. అభిష్యన్దేషుయాః ప్రోక్తాశ్చతుర్ష్వపిప్రతిక్రియాః
తాస్సర్వాఅధిమన్థేషు ప్రయోజ్యాశ్చభిషగ్వరైః
సర్వఏవవిధిస్సర్వమన్థాదిష్వపిచేష్యతే
తథాచాప్యన్యతోవాతే సామాన్యోవక్ష్యతేవిధిః. ౪౨౦

తా:—అభిష్యందరోగములకు జెప్పబడిన చికిత్సలనన్నిటిని అధిమంథమునందును జేయవలయును.

అన్యతోవాతమునందుసయితము అధిమంథచికిత్సలనే జేయవలయును.

## యష్ట్యాదిక్వాథః-సర్వనేత్రరోగేషు

మూ. యష్టింగుడూచీంత్రిఫలాంసదార్వీం మద్యామయేసర్వభవే పిబేద్వా
ఆశ్చ్యోతనంస్యాన్ద్రసేనదార్వ్యాశ్శస్తంసదాక్షౌద్రయుతంనరాణామ్. ౪౨౧

తా:—అతిమధురము, తిప్పతీగ, త్రిఫలములు, మానిపసుపు వీనిని సమభాగములుగగ్రహించి

### గుడూచీత్రిఫలాదిక్వాథః

మూ. గుడూచీత్రిఫలాక్వాథో మధునాసహయోజితః
పీతస్సర్వాక్షిరోగఘ్నః కృష్ణాచూర్ణావచూర్ణితః. ౮౨౨

తా:—తిప్పతీగ, త్రిఫలములు వీని కషాయమునందు తేనె, పిప్పలిచూర్ణము వీనినిజేర్చి సేవించినయెడల సమస్త నేత్రరోగములు నశించును.

మూ. ప్రపౌణ్డరీకయష్ట్యాహ్వా దార్వీలోధ్రైస్సచన్దనైః
ఏరణ్డామ్బుయుతైస్సేకస్సర్వనేత్రరుజాపహః. ౮౨౩

తా:—ప్రపౌండరీకము (మెట్టతామరదుంప), అతిమధురము, మానిపసుపు, లొద్దుగపట్ట, చందనము, ఆముదపువేరు, కురువేరు వీని చేసిద్ధముచేయబడిన కషాయముచే సేకముచేసినయెడల సమస్త నేత్రవ్యాధులునశించును.

మూ. శ్వేతలోధ్రం ఘృతేభ్రష్టం చూర్ణితంతాప్యతుత్థకమ్
కృష్ణామ్బునావిమృదితం సేకశ్శూలహరఃపరః. ౮౨౪

తా:—తెల్లలొద్దుగపట్టకల్కమును ఘృతమునందువేయించి యెంచుకొని స్వర్ణమాక్షికము, మైలతుత్తము వీనిని చూర్ణముచేసి పిప్పలీకషాయమునందు పైమూడింటినికలిపి పడియకట్టి నేత్రములందు సేకముచేసినయెడల సమస్తనేత్రశూలలు నశించును.

### యష్ట్యాదిలేపః

మూ. యష్టీగైరికసిన్ధూత్థ దార్వీతార్క్ష్యైస్సమాంశకైః
జలపిష్టైర్బహిర్లేప స్సర్వనేత్రామయాపహః. ౮౨౫

తా:—అతిమధురము, కావిరాయి, సైంధవలవణము, మానిపసుపు, రసాంజనము వీనిని సమభాగములుగగ్రహించి నీటిచేనూరి నేత్రములపై పట్టువేసినయెడల సమస్తనేత్రరోగములు నశించును.

### సైన్ధవలోధ్రాదిలేపాఞ్జనే

మూ. దగ్ధ్వాససైన్ధవంలోధ్రం మధూచ్ఛిష్టయుతే ఘృతే
పిష్టమఞ్జనలేపాభ్యాం సద్యోనేత్రరుజాపహమ్. ౮౨౬

... నేత్రములపై పట్టు
వైచినను వెంటనే నేత్రవ్యాధులు నశించును.

## నిమ్బురసయోగః

మూ. లోహస్య పాత్రే సంఘృష్టో రసో నిమ్బుఫలోద్భవః
క్షిప్తో ఘనో బహిర్లేపా న్నేత్రవ్యాధిం వ్యపోహతి. ౪౨౭

తా:—లోహపాత్రమునందు నిమ్మకాయరసమును పోసి చిక్కబడువరకునూరి నేత్రములపై పట్టువైచినయెడల నేత్రవ్యాధులు నశించును.

మూ. నిమ్బస్య చోదుమ్బరవల్కలస్య ఏరణ్డయష్టీమధుచన్దనస్య
పిణ్డో విధేయో నయనప్రకోపే కఫేన పిత్తేన సమీరణేన. ౪౨౮

తా:—వేపపట్ట, అత్తిపట్ట, ఆముదపువేరు, అతిమధురము, రక్తచందనము వీనిని మెత్తగ చూర్ణముచేసిగాని కల్కముచేసిగాని దూది మొదలగువానిపైవైచి కట్టుకట్టినయెడల త్రిదోషములవలన గలిగిన నేత్రవ్యాధులు నశించును.

## నేత్రపాక నేత్రశోథయోశ్చికిత్సా

మూ. జలౌకాపాతనం శ్రేష్ఠం నేత్రపాకే విరేచనమ్
శిరావ్యధం వా కుర్వీత సేకలేపౌ చ శుక్రవత్. ౪౨౯
విభీతకశివాధాత్రీ పటోలారిష్టవాసకైః
క్వాథో గుగ్గులుసంయుక్త శ్శోథశూలాక్షిరోగనుత్. ౪౩౦

తా:—నేత్రపాకమునందు జలగలనంటించిగాని, శిరావ్యధను చేసిగాని రక్తమోక్షణము చేయుట, విరేచనౌషధములనొసంగుట, శుక్రమునందు జెప్పబడిన సేకము లేపము వీనిని చేయుట అనునివి హితకరముగనుండును.

తానికాయవలుపు, కరకవలుపు, ఉసిరికవలుగు, చేదుపొట్ల, వేపపట్ట, అడ్డసరపాకు వీని కషాయమునందు శుద్ధిజేసినగుగ్గులును చేర్చి పానము చేసినయెడల శోథ, శూల వీనితో కూడిన నేత్రరోగములు నశించును.

## వాతపర్యయశుష్కాక్షిపాకయోశ్చికిత్సా

పరిషేకోహితంనేత్రే పయఃకోష్ణం ససైంధవమ్. ౪౩౨

రజనీదారుసిద్ధంవా సైంధవేనసమన్వితమ్
వాతాభిష్యన్దశమనం హితంమారుతపర్యయే
శుష్కాక్షిపాకేచ సదా ఇదంసేచనకం హితమ్. ౪౩౩

తా:—వాతపర్యయమను నేత్రవ్యాధియందు వాతాభిష్యందచికిత్సను చేయవలయును. మరియు విరేచనకరమగు ఘృతమునొసంగి విరేచనములు ఆయినపిమ్మట పాలు అన్నమువీనినే ఆహారముగనొసంగి నులివెచ్చనిపాలలో సైంధవలవణమును చేర్చి నేత్రములయందు సేకము చేసినను, పసుపు, మానిపసుపు వీనినిచేర్చి కాచబడినపాలయందు నులివెచ్చగనుండునపుడు సైంధవలవణమును చేర్చి నేత్రములయందు సేకము చేసినను వాతాభిష్యందమూ, వాతపర్యయము ఇవినశించును. ఈసేచనమును శుష్కాక్షిపాకమునందును చేయుట హితకరముగనుండును.

మూ. సైంధవం దారుశుణ్ఠీచ మాతులుఙ్గరసో ఘృతమ్
స్తన్యోదకార్ధంకుర్వీత శుష్కపాకేతదఞ్జనమ్. ౪౩౪

తా:—సైంధవలవణము, దేవదారు, శుంఠి, మాతులుఙ్గరసము, ఘృతము ఇవి ఒక్కొకభాగము, చనుబాలు నీరు ఇవి ఒక్కొకటి అర్ధభాగమువంతుననుగ్రహించి మర్దించి అంజనము వైచినయెడల శుష్కాక్షిపాకము నశించును.

మూ. శుష్కాక్షిపాకే హవిషఃపానమక్ష్ణోశ్చతర్పణమ్
ఘృతేన జీవనీయేన నస్యం తైలేన యోజయేత్. ౪౩౫

తా:—శుష్కాక్షిపాకమునందు ఘృతపానము, తర్పణము, జీవనీయగణద్రవ్యములచే సిద్ధముజేయుబడిన ఘృతమును గాని తైలమును గాని నస్యమునందుపయోగించుట ఇవి హితకరముగనుండును.

## అమ్లాధ్యుషితచికిత్సా

మూ. తిక్తస్యసర్పిషఃపానంబహుశశ్చవిరేచనమ్
అమ్లాధ్యుషితశాన్త్యర్థే కుర్యాల్లేపాన్సుశీతలాన్. ౪౩౬

తా:—అమ్లాధ్యుషితమునందు తిక్తద్రవ్యములచే సిద్ధముజేయుబడిన ఘృతమును పానము

శిరావ్యధంవినా కార్యః పిత్తస్యన్దహరో విధిః. ౪౩౭

తా:—మఱియు అమ్లాధ్యుషితమునందు తైల్వకఘృతమును గాని, త్రిఫలాఘృతమును గాని, కేవలపురాణఘృతమును గాని పానముచేయించవలయును. పిత్తాభిష్యందమునందు జెప్పబడిన చికిత్సలలో శిరావ్యధనముతప్ప తక్కినచికిత్సలనన్నిటిని అమ్లాధ్యుషితమునందును చేయవలయును.

తైల్వకఘృతమ్:-(సుశ్రుతాత్):- "త్రివృద్దన్తీ సువర్ణక్షీరీ సప్తలా శఙ్ఖినీ త్రిఫలా విడఙ్గా నామాక్షసమాః కల్కా బిల్వమాత్రః కల్కస్తిల్వకమూలకమ్పిల్లకయోస్త్రిఫలారసదధి హా తేద్వే ద్వే ఘృతపాత్రమేకం తదైకధ్యం సంసృజ్యవిపచేత్ తిల్వకసర్పి రేతత్స్నేహవిరేచన ముపదిశంతి వాతరోగేషు." తెల్లతెగడ, దంతీమూలము, కుసుముచెట్టువేరు, సంబరేణు లేక జెముడువేరు, తెల్లగంటెన, త్రిఫలములు, వాయువిడంగములు ఇవి ప్రత్యేకమొక్కొకకర్షమువంతునను, లొద్దుగ, కంపిల్లకము ఇవి ఒక్కొకటి అర్ధపలముచొప్పునను గ్రహించి కల్కముచేసి అందొకఆఢకము ఘృతము, త్రిఫలాకషాయము రెండుఆఢకములు, పెరుగుమీదితేట రెండుఆఢకములు వీనినన్నిటినొకటిగచేర్చి ఘృతపక్వముగకాచి స్నేహవిరేచన కర్మలయందుపయోగించవలయును.

## శిరోత్పాతశిరాహర్షయోశ్చికిత్సా

మూ. శిరోత్పాతం శిరాహర్షమన్యాంశ్చాస్రభవాన్గదాన్
స్నిగ్ధస్యోష్ణేనాఽఽజ్యేన శిరావేధైశ్శమంనయేత్. ౪౩౮

తా:—శిరోత్పాతము, శిరాహర్షము, రక్తప్రకోపమువలనగలిగిన నేత్రవ్యాధులు వీనిని మొదట కదుష్ణముగనుండు ఘృతమును పానముచేయించినపిమ్మట శిరావ్యధనముచేసి శాంతింపజేయవలయును.

మూ. సర్పిఃక్షౌద్రంచాఞ్జనంస్యాచ్ఛిరోత్పాతస్యభేషజమ్
తద్వత్సైన్ధవకాసీసం స్తన్యపిష్టఞ్చపూజితమ్. ౪౩౯

తా:—నెయ్యి, తేనె ఈరెంటినికలిపిగాని, సైంధవలవణము, కాసీసము వీనిని చనుబాలతో నూరిగాని అంజనమువేయుట శిరోత్పాతమునందు హితకరముగనుండును.

మూ. శిరాహర్షేఽఞ్జనంకార్యం ఫాణితంమధుసంయుతమ్
మధునాతార్క్ష్యశైలఞ్చ కాసీసంవా సమాక్షికమ్. ౪౪౦
వేత్రసామ్లం స్తన్యయుతం ఫాణితన్తుససైన్ధవమ్
పిత్తాభిష్యన్దశమనం విధిఞ్చాత్రాపియోజయేత్. ౪౪౧

లవణముతో కలిపిగాని అంజనము వైచినను శిరాహర్షమను వ్యాధి నశించును. మరియు పిత్తాభిష్యందచికిత్స లనన్నిటిని శిరాహర్ష వ్యాధియందును చేయవలయును.

నయనాభిఘాతస్యనిదానమ్చికిత్సాచ

మూ. స్రవత్యశ్రుచయన్నేత్రం వృతంలోహితరాజిభిః
నిమేషోన్మేషణాశక్తం సశల్యం తం వినిర్దిశేత్. ౪౪౧

తా:— నేత్రమునందభిఘాతముకలిగినను, కంటిలో నలుసుపడినను నేత్రములనుండి నీరు గారుట, నేత్రమునందు ఎఱ్ఱచారలుగలుగుట, కన్నులు మూయుటయును తెరచుటకును శక్తిలేకుండుట అనులక్షణములు కలుగును. ఈలక్షణములనుబట్టి నేత్రముసశల్యమని చెప్పవలెను.

మూ. నేత్రేత్వభిహతేకుర్యాచ్ఛీతమాశ్చ్యోతనంహితమ్
పునర్నవామూలకల్కాత్పిండీ లేపే కుచన్దనమ్
అన్తఃస్త్రీన్స్యసేకశ్చ రక్తమోక్షశ్చశస్యతే. ౪౪౩

తా:— నేత్రాభిఘాతమునందు శీతవీర్యముగల ద్రవ్యములచే ఆశ్చ్యోతనముచేయుట హితకరముగనుండును. మఱియు తెల్లగలిజేరువేరునునూరి నేత్రములపైవైచి కట్టుగట్టుటయు, రక్తచందనమును నూరి పట్టువేయుటయు, చనుబాలను నేత్రములందు వేయుటయు. రక్తమోక్షణము చేయుటయు హితకరముగనుండును.

మూ. దృష్టిప్రసాదజననం విధిమాశుకుర్యా
త్స్నిగ్ధైర్హిమైశ్చ మధురైశ్చతథాప్రయోగైః
స్వేదాగ్నిధూమభయశోకరుజాదిఘాతై
రభ్యాహతామపితథైవ భిషక్చికిత్సేత్. ౪౪౪

తా:— చెమట, నిప్పు, పొగ, భయము, దుఃఖము, దెబ్బ మొదలగు నేత్రాభిఘాతమునందును పై చికిత్సలను చేసిన వెంటనే స్నిగ్ధగుణము, శీతవీర్యము, మధురరసము ఇవికలిగిన ద్రవ్యములచే సిద్ధము చేయబడిన ఔషధముల నుపయోగించి దృష్టిప్రసాదమును కలిగించవలయును.

మూ. సూర్యార్చిరాశాంబ్బర విద్యుతాది విలోకనేనోపహతేక్షణస్య
సన్తర్పణంస్నిగ్ధహిమాదికార్యంసాయంనిషేవ్యస్త్రిఫలాప్రయోగః.

చేయుచు సాయంకాలమునందు త్రిఫలాచూర్ణమును అనె నెయ్యి తిని అనుపానముతో సేవించునటుల జేయవలయును.

మూ. నిశాబ్దత్రిఫలాదార్వీ సితామధుసమన్వితా
అభిఘాతాక్షిశూలఘ్నం నారీక్షీరేణపూరణమ్. ౪౪౫

తా:—పసుపు. తుంగముస్తలు, త్రిఫలములు; మానిపసుపు, చక్కెర, తేనె వీనినన్నిటిని చనుబాలతోనూరి నేత్రములందు వైచినయెడల నేత్రాభిఘాతము, నేత్రశూల ఇవి నశించును.

మూ. సాబరం మధుకంతుల్యం ఘృతభృష్టం సుచూర్ణితమ్
ఛాగక్షీరోత్థితంసేకః పిత్తరక్తాభిఘాతజిత్. ౪౪౬

తా:—లొద్దుగపట్ట, అతిమధురము వీనికల్కమును నేతిలోవేయించి బాగుగనూరి మేకపాలలోకలిపి వడియగట్టి నేత్రములందు సేకముచేసినయెడల పిత్తము, రక్తము, అభిఘాతము వీనివలనగలిగిన నేత్రరోగములు నశించును.

అతినిద్రానాశోపాయః

మూ. క్షౌద్రాశ్వలాలాసంఘృష్టై ర్మరిచై ర్నేత్రమఞ్జయేత్
అతినిద్రాశమంయాతి తమస్సూర్యోదయాదివ. ౪౪౭

తా:—మిరియాలను తేనె, గుఱ్ఱపుజొల్లు వీనితోచాది నేత్రములందంజనముచేసినయెడల అతినిద్ర సూర్యోదయమువలన చీకటినశించినటుల నశించును.

తన్ద్రానాశోపాయః

మూ. జాతీపుష్పం ప్రవాలఞ్చ మరిచం కటుకా వచా
సైన్ధవంబస్తమూత్రేణ పిష్టంతన్ద్రాఘ్నమఞ్జనమ్.

తా:—జాజిపూలు, పగడము, మిరియాలు, కటుకరోహిణి, వస, సైంధవలవణము వీనిని సమభాగములుగగ్రహించి మేకమూత్రముతోనూరి అంజనమువైచినయెడల తంద్రారోగము నశించును.

భీమసేనీకర్పూరః

మూ. సుధాంశోర్వసుభాగాస్స్యు రేలాభాగద్వయంతథా
చన్దనంచాబ్ధిఫేనఞ్చ బీజం కతకసమ్భవమ్. ౪౪౮

కృత్వా పాత్రసధోయోథ క్షిపత్పాత్రంతథోపరి

అధఃప్రజ్వాలయేద్దీపం వర్త్యాఽఙ్గుష్ఠసమానయా ౪౫౧

ఏవంప్రహారపర్యన్తం వహ్నింకుర్యాచ్చయుక్తితః

పాత్రస్యోపరిభాగన్తు శీతలంరక్షయేద్బుధః. ౪౫౨

సదాఽఽర్ద్రచేలఖణ్డేన శీతలేనచవారిణా

స్వాఙ్గశీతంతతోజ్ఞాత్వా పశ్చాత్కర్పూరమాహరేత్. ౪౫౩

స్ఫటికాకారమత్యచ్ఛం శ్వేతహీరమణిప్రభమ్

భీమసేన్యాఖ్యకర్పూర మౌషధేషుప్రయోజయేత్. ౪౫౪

తా:—పచ్చకర్పూరము మెనిమిదిభాగములు, ఏలకులు రెండుభాగములు, చందనము, సముద్రపునురుగు, చిల్లగింజలు, రసాంజనము, భద్రముస్తలు ఇవి ప్రత్యేకమొక్కొకభాగము ఇటువీనిన్నిటిని గ్రహించి చూర్ణించి క్షీరముచేమర్దించి ముద్దచేసి ఒకపాత్రమునందుంచి దానిపై మరియొక పాత్రమునుబోర్లించి సంధిబంధనముచేసి పొయ్యిమీదబెట్టి బొటనవ్రేలిలావువత్తిగల దీపపు మంటచే మూడుగంటలకాలము యుక్తిగపక్వముజేయుచు పాత్రికుపైభాగమున తడిగుడ్డనుపరచి అప్పుడప్పుడు ఆగుడ్డను చల్లనీటితో తడుపుచుండవలయును. ఈవిధముగ పక్వముచేసిస్వాంగశీతలమైనపిమ్మట పైపాత్రముయొక్క లోపలిభాగమున అంటుకొని స్ఫటికమువలెను, వజ్రమువలెను తెల్లగనుండు కర్పూరమును గ్రహించవలయును, దీనిని భీమసేనీకర్పూరమని వచించెదరు. నేత్రరోగాధికారమున చెప్పబడిన ఔషధములయందు కర్పూరముచెప్పబడిన చోటులనెల్ల ఈకర్పూరమునే చేర్చుకొనవలయును.

## నేత్రరోగేపథ్యాపథ్యమ్

మూ. ఆశ్చ్యోతనం లఙ్ఘన మఞ్జనఞ్చస్వేదో విరేకః ప్రతిసారణఞ్చ

ప్రపూరణం నస్య మసృగ్విమోక్షశ్చక్రియాలేపనమాజ్యపానమ్.

సేకోమనోనిర్వృతిరక్షిపూజాముద్గా యవా లోహితశాలయశ్చ

కౌమ్భంహవిన్తస్యకులత్థయూషపేయావిలేపీ సురణంపటోలమ్. ౪౫౫

వార్తాక కర్కోటకకారవేల్లంనవీనమోచం నవమూలకఞ్చ

పునర్నవా మార్కవ శాకమాచీపత్తూరశాకాని కుమారికాచ. ౪౫౬

ద్రాక్షాచ కుసుమ్బురు మాణిమన్థోధవరాక్షౌదమపానహాశ్చ

శాలితణ్డులగోధూమ ముద్గ సైన్ధవ గోఘృతమ్
గోపయశ్చసితాక్షౌద్రం పథ్యంనేత్రగదేస్మృతమ్. ౪౫౮

తా:—ఆశ్చ్యోతనము, లంఘనము, అంజనము, స్వేదనము, విరేచనము ప్రతిసారణము, స్వరపాదులనుపోయుట, నస్యము, రక్తమోక్షణము, శస్త్రప్రయోగము, పట్టువేయుట, ఘృతపానము, సేకము, మనశ్శాంతి, పెద్దలనుపూజించుట, పెసలు, యవలు, యెఱ్ఱవడ్లు, నూరు సంవత్సరములనాటి నెయ్యి, ఉలవకట్టు, పేయ, విలేపి, అడవికంద, పొట్ల, వంకాయ, దోసకాయ, కాకరకాయ, లేత అరటికాయ, లేతముల్లంగి, గలిజేరు, గుంటకలగర, కామంచిఆకు, పత్తూరుశాకము, కలబంద, ద్రాక్ష, ధనియాలు, సైంధవలవణము, లొద్దుగ, త్రిఫలములు, తేనె, పాదరక్షలుధరించుట, చనుబాలు, చందనము, కర్పూరము, చక్కెర, తిక్తరసము, లఘుగుణములు ఇవిగలపదార్థములు, శాలిధాన్యము, గోధుమలు, ఆవునెయ్యి, ఆవుపాలు ఇవి యన్నియు నేత్రరోగులకు హితకరములుగనుండును. గనుక వీనిని దోషానుగుణముగ నుపయోగించవలయును.

మూ. క్రోధంశుచం మైథునమశ్రువాయువిణ్మూత్ర నిద్రావమివేగరోధమ్
సూక్ష్మేక్షణం దన్తవిఘర్షణఞ్చస్నానంనిశాభోజనమాతపఞ్చ
ప్రజల్పనం ఛర్దన మమ్బుపానం మధూకపుష్పం దధిపత్రశాకమ్. ౪౫౯
శాలిజపిణ్యాక విరూఢకాని మత్స్యంసురామాంసమజాఙ్గలఞ్చ
తామ్బూలమమ్లంలవణంవిదాహితీక్ష్ణం కటూష్ణంగురుచాన్నపానం
నరో నసేవేత హితాభిలాషీసర్వేషురోగేషు దృగాశ్రయేషు. ౪౬౦

మూ. పారఃాలకటుతైల జలావగాహా
క్షుద్రోత్థురైశ్చ సురతైర్నిశిజాగరైశ్చ
శాకామ్లమత్స్య దధిఫాణితవేసవారై
శ్చక్షుఃక్షయం వ్రజతి సూర్యవిలోకనాచ్చ. ౪౬౧

తా:—కన్నీరు, అపానవాతము, మలము, మూత్రము, నిద్ర, వాంతి అను వీనివేగములను నిరోధించుట, కోపము, దుఃఖము, మైథునము, అతిసూక్ష్మములగు వస్తువులను చూచుట, పుల్లలతో పండ్లు తోముట, స్నానము, రాత్రిభోజనము, ఎండ, అధికముగమాట్లాడుట, వమనము చేసికొనుట, అధికముగ జలమును త్రాగుట; విప్పపూలు, పెరుగు, ఆకుకూరలు, పుచ్చపండు, నువ్వులపిండి, మొలకలెత్తిన ధాన్యములు, చేపలు, కల్లు. అనూపమాంసము, తాంబూలము, అమ్ల లవణరసములుగలవస్తువులు, విదాహికరపదార్థములు, తీక్ష్ణపదార్థములు, కటుపదార్థములు, ఉష్ణమునుకలిగించు పదార్థములు, గురుత్వము

జీవ న్తీవాస్తుమత్స్యాక్షీ మేఘనాదః పునర్నవా.

తా:—నేత్రరోగులకు జీవంతీ (పాలకూర), చక్రవర్తికూర, పొన్నగంటికూర, చిర్రికూర, గలిజేరుకూర అనునీనియెుదుతప్ప తక్కిన ఆకుకూరలన్నియు అహితములు.

# శిరోరోగాధికారః.

సూ. ధూమాతపతుషారామ్బు క్రీడాతిస్వప్నజాగరైః
ఉత్స్వేదాతిపురోవాత బాష్పనిగ్రహరోదనైః ౧
అత్యమ్బుమద్యపానేన కృమిభి ర్వేగధారణైః
ఉపధానమృజాభ్యఙ్గ ద్వేషాచ్చ పరితేక్షణైః. ౨
అసాత్మ్యగన్ధదుష్టాతిభాష్యాద్యైశ్చ శిరోగతైః
శిరోరోగాస్తుజాయన్తే వాతపిత్తకఫైస్త్రిభిః ౩
సన్నిపాతేన రక్తేన క్షయేణ కృమిభి స్తథా
సూర్యావర్తానన్తవాత శఙ్ఖకార్ధావభేదకాః
ఏకాదశవిధస్యాస్య లక్షణాని ప్రచక్షతే. ౪

తా:—పొగ, ఎండ, మంచు, జలక్రీడ, అతినిద్ర, అతిజాగరణము, శిరస్సునకు ఎక్కువగ ఆవిరిపట్టుకొనుట, ఎదురుగాలి, బాష్పావరోధము, దుఃఖము, అధికముగ నీటిని మద్యమును పానముచేయుట, క్రిములు, మలమూత్రాది వేగధారణము, ఎత్తుదిండుపై తలనుంచుకొనిపరుండుట, వెంట్రుకలను బాధగలుగునటులదువ్వుట, తలఆదురునటుల నభ్యంగము చేసికొనుట, ద్వేషము, సూక్ష్మవస్తువులను యెక్కువగచూచుట, అసాత్మ్యములగు గంధములనువాసనచూచుట, అధికముగచదువుట మున్నగుకారణములవలన వాతాది దోషములు ప్రకోపించి శిరస్సునుపొంది శిరోరోగములను కలిగించుచున్నవి. ఈ శిరోరోగము వాత, పిత్త కఫ, సన్నిపాత, రక్త, క్షయ, కృమిభేదములచే యేడువిధములును, సూర్యావర్తము, అనంతవాతము శంఖకము, అర్ధావభేదకము అనునాలుగునుచేరి పదునొకండువిధములుగ జనించుచుండును. వానిలక్షణముల ను వివరించెదను.

### వాతికశిరోరోగః

చే వాతజాది భేదములుగలవిగ చెప్పబడినవి.

మూ. యస్యానిమిత్తం శిరసోరుజశ్చ భవన్తి తీవ్రా నిశిచాతిమాత్రమ్
బన్ధోపతాపైః ప్రశమశ్చయత్రశిరోభితాప స్స సమీరణేన. ౩

తా:—కారణములేకనే శిరస్సునందు నొప్పికలుగుట, రాత్రులయందు బాధ అధికమగుట, కట్టుగట్టుట, ఉపతాపస్వేదము (ఉష్ణోపచారములు) వీనివలన శమించుట అనులక్షణములు కలిగి యుండినయెడల వాతజశిరోరోగమని యెరుంగవలయును.

పైత్తికశిరోరోగః

మూ. యస్యోష్ణమఙ్గారచితం యథైవభవేచ్ఛిరో దహ్యతిచాక్షినాసమ్
శీతేనరాత్రౌచభవేచ్ఛమశ్చశిరోఽభితాప స్సతుపిత్తకోపాత్. ౪

తా:— శిరస్సునందు నిప్పులుచల్లినటుల మంటగలుగుట, నేత్రములు, ముక్కు వీనియందు మంటగలుగుట, శైత్యోపచారములుచేసినప్పుడును రాత్రియందును వ్యాధిశమించుట అను లక్షణములు కలిగియుండిన యెడల పిత్తప్రకోపమువలన జనించిన శిరోరోగమని యెరుంగవలయును.

శ్లైష్మికశిరోరోగః

మూ. శిరోభవేద్యస్య కఫోపదిగ్ధగురుప్రతిష్టబ్ధ మథో హిమఞ్చ
శూనాక్షికూటం వదనఞ్చయస్యశిరోఽభితాపస్సకఫప్రకోపాత్. ౫

తా:—శిరస్సు కఫముచేనిండినటులను, బరువుగను, కట్టుగట్టినటులను, చల్లగనుఉండుట, కను బొట్టలు, ముఖము వీనియందు వాపుగలుగుట ఈ లక్షణములు గలిగియుండినయెడల కఫజ శిరోరోగమని యెరుంగవలయును.

సాన్నిపాతికశిరోరోగః

మూ. శిరోఽభితాపే త్రితయప్రవృత్తే సర్వాణిలిఙ్గాని సముద్భవన్తి. ౬

తా:—పైచెప్పబడిన వాతాది త్రిదోషలక్షణములన్నియు గలిగియుండెనేని సన్నిపాత శిరో రోగమని యెరుంగవలయును. మరియు చరకాచార్యుడు "వాతాచ్ఛూలం భ్రమిః కమ్పః పిత్తాద్దాహోమ దస్తృషా కఫాద్గురుత్వంతన్ద్రాచ శిరోరోగే త్రిదోషజే" సన్నిపాత శిరోరోగమునందు శూల, భ్రమ,

మూ. రక్తాత్మకః పిత్తసమానలిఙ్గః స్పర్శాసహత్వం శిరసోభవేచ్చ. ౧౦

తా:— రక్తజశిరోరోగమునందు పిత్తజశిరోరోగలక్షణములన్నియు నుండుటయేగాక రోగి స్పర్శయను సహించలేకుండును.

## క్షయజశిరోరోగః

మూ. వసా బలాసక్షతసమ్భవానాం శిరోగతానామతిసంక్షయేణ
క్షయప్రవృత్తః శ్శిరసోఽభితాపఃకష్టోభవేదుగ్రరుజోఽతిమాత్రమ్
సంస్వేదనచ్ఛర్దనధూమనస్యైరసృగ్విమోక్షైశ్చ వివృద్ధిమేతి. ౧౧

తా:— శిరస్సునందలి వస, కఫము, రక్తము ఇవిక్షీణించుటవలన క్షయజశిరోరోగము జనించుచున్నది. ఈవ్యాధి మిక్కిలి బాధనుకలిగించునదిగను, కష్టసాధ్యముగను నుండును. స్వేదనము,వమనము, ధూమపానము, నస్యము, రక్తమోక్షణము అనుచికిత్సలను చేసినయెడల వృద్ధినొందును.

## కృమిజశిరోరోగః

మూ. నిస్తుద్యతేయస్య శిరోఽతిమాత్రంసమ్భక్ష్యమాణంస్ఫుటతీవచాన్తః
ఘ్రాణాచ్చగచ్ఛేద్రుధిరంసపూయంశిరోభితాపః కృమిభిస్సఘోరః. ౧౨

తా:— శిరస్సుయందు సూదులతోపొడినటులబాధ, శిరస్సులోపల క్రిములచే తినబడినటుల నుండుట, ముక్కునుండి చీముతో కలసిన రక్తము వెడలుట ఈలక్షణములు కలిగినయెడల కృమిజశిరోరోగమని యెఱుంగవలయును. ఇదిమిగుల ఘోరమైనదిగ నుండును.

## సూర్యావర్తమాహ

మూ. సూర్యోదయంయాప్రతిమన్దమన్దమక్షిభ్రువంరుక్సముపైతిగాఢమ్
వివర్ధతే చాంశుమతాసహైవసూర్యాపవృత్తౌ వినివర్తతేచ.౧౩
శీతేన శాన్తింలభతేకదాచిదుష్ణేనజన్తుస్సుఖమాప్నుయాచ్చ
సర్వాత్మకం కష్టతమం వికారంసూర్యాపవృత్తం తముదాహరన్తి. ౧౪

తా:— సూర్యోదయకాలమున నేత్రములు, కనుబొమలు వీనియందు నొప్పి ప్రారంభమై

కష్టతమముగనుండును. ఇయ్యాది ఒకప్పుడు శీతోపచారము చేతను ఒకప్పుడు ఉష్ణోపచారము చేతను శమించుచుండును, దీనిని సూర్యావర్తమనియెదరు.

## అనన్తశిరోవాతమాహ

మూ, దోషాస్తుదుష్టాస్త్రయఏవమన్యాంసమ్పీడ్య*ఘాటాసురుజాంసుతీవ్రామ్
కుర్వన్తిసాక్షిభ్రువి శఙ్ఖదేశే స్థితింకరోత్యాశు విశేషతస్తు. ౧౫
గణ్డస్యపార్శ్వేచ కరోతికమ్పంహనుగ్రహంలోచనజాన్వికారాన్
అనన్తవాతం తముదాహరన్తి దోషత్రయోత్థం శిరసోవికారమ్. ౧౬

తా:—వాతాదిదోషములు దుష్టమై పెడతల నరములను రెంటిని బాధించి శిరస్సునకు వెనుక ప్రక్కన (మచ్చెనగుంటయందు) తీవ్రమైన బాధనుకలిగించును. మరియు నేత్రములు, కనుబొమలు, కణతలు వీనియందు ఎడతెగని బాధను విశేషముగ కలిగించును. చెక్కిళ్ళయందు వణకును, హనుగ్రహవాతమును అనేకవిధములగు నేత్రవ్యాధులనుగలిగించును. దీనిని మిక్కిలి క్రూరమైన అనంతవాతమను శిరోరోగమునివచించెదరు. ఇయ్యాది సన్నిపాతము చేజనించును.

## శఙ్ఖకశిరోరోగమాహ

మూ. పిత్తరక్తానిలా దుష్టా శ్శఙ్ఖదేశే విమూర్ఛితాః
తీవ్రరుగ్దాహరాగంహి శోథంకుర్వన్తిదారుణమ్. ౧౭
స శిరో విషవద్వేగా న్నిరుధ్యాశు గలం తథా
త్రిరాత్రా జ్జీవితంహన్తి శఙ్ఖకోనామ నామతః
త్ర్యహం జీవతిభైషజ్యం ప్రత్యాఖ్యాయాస్యకారయేత్. ౧౮

తా'—పిత్తము, రక్తము, వాతము ఇవి దుష్టములై కణతలయందుచేరి తీవ్రమైననొప్పి, మంట ఎరుపు వీనితోకూడినవాపును కలిగించును. ఈ వ్యాధి విషమువలె అతిశీఘ్రముగ శిరస్సునవ్యాపించి కంఠమునడ్డగించి మూడు రాత్రులలోపల మరణమును కలిగించును. దీని శంఖకమను శిరోవ్యాధియని యెరుంగునది. ఇయ్యాది అసాధ్యమని చెప్పియే చికిత్సచేయవలయును.

## అర్ధావభేదకమాహ

మూ, రూక్షాశనా దధ్యశనా త్ప్రాగ్వాతావశ్యాయమైథునైః

మన్యాభ్రూశిశంఖకర్ణాక్షిలలాటార్ధేషు వేదనామ్. ౧౦
శస్త్రారణినిభాం కుర్యాత్ తీవ్రాం సోఽర్ధావభేదకః
నయనం వాఽథవా శ్రోత్ర మతివృద్ధో వినాశయేత్. ౧౧

తా:—మిక్కిలి రూక్షపదార్థములను భుజించుట, అధ్యశనము, తూర్పుగాలిని సేవించుట, మంచులో నుండుట, అతిసంభోగము, మలమూత్రాదివేగములను నిరోధించుట, అధికముగ దేహపరిశ్రమమును చేయుట ఈ కారణములవలన కేవలవాతమైనను, కఫముతో కూడుకొనిన వాతమైనను శిరస్సుయొక్క అర్ధభాగమునందు చేరి ప్రకోపించి పెడతలనరములు, కనుబొమలు, కణతలు, చెవులు, కన్నులు, నొసలు వీనియొక్క అర్ధభాగమునందు శస్త్రముచే ఛేదించినట్లును, వజ్రపాతముకలిగినట్లును నుండు మిక్కిలి తీవ్రమైన నొప్పిని కలిగించును. దీనిని అర్ధావభేదకము అను శిరోరోగమని వ్యవహరించెదరు. ఈ వ్యాధి జనించినవెంటనే తగినచికిత్స చేయక ఉపేక్షించినయెడల క్రమముగ వృద్ధినొంది ఒకకంటినైనను లేక ఒకచెవినైనను చెరచును. "తథా త్ర్యహాత్ పక్షాద్వాహాత్ పుష్పా న్మాసాచ్చ దేహినామ్"
అనువిదేహోక్తిననుసరించి ఈ వ్యాధి మూడుదినములుగాని, అయిదుదినములుగాని, పదిహేనుదినములుగాని, నెలదినములుగాని అనుసరించియుండునని యెరుంగునది.

## వాతికశిరోరోగచికిత్సా

మూ. వాతజాతశిరోరోగే స్నేహస్వేదాన్ సనావనాన్
పానాహారోపనాహాంశ్చ కుర్యాద్వాతామయాపహాన్. ౧౨

తా:—వాతజ శిరోరోగమునందు స్నేహకర్మ, స్వేదకర్మ, నస్యము, వాతహరద్రవ్యములను తలపైవైచి కట్టుకట్టుట అనునీచికిత్సలను చేయుచు వాతహరములగు అన్నపానముల నొసంగుచుండవలయును.

## కుష్ఠాదిలేపః

మూ. కుష్ఠమేరణ్డమూలఞ్చ నాగరం తక్రపేషితమ్
కదుష్ణఞ్చ శిరఃపీడాం ఫాలలేపనతో హరేత్. ౧౩

తా:—చెంగల్వకోష్టు, ఆముదపువేరు, శొంఠి వీనిని సమభాగములుగ గ్రహించి మజ్జిగతో నూరి ఉడికించి కదుష్ణముగనుండునపుడు నుదుటపట్టువేసినయెడల వాతజశిరశ్శూల నశించును.

## శ్వాసకుఠారరసః

తా:—శ్వాసరోగ ప్రకరణమునందు చెప్పబడిన శ్వాసకుఠారరసముతో నస్యముచేసినయెడల వాతజ శిరశ్శూల నిస్సంశయముగ నశించును.

## దేవదార్వాది లేపః

మూ. దేవదారు నతం కుష్ఠం నలదం విశ్వభేషజమ్
సకాఞ్జికస్నేహయుక్తో లేపోవాతశిరోర్తినుత్. ౨౫

తా:—దేవదారు, గ్రంథితగరము, చెంగల్వకోష్టు, జటామాంసి, శుంఠి వీనిని సమభాగములుగ గ్రహించి కాంజికముతోనూరి కొంచెము తైలమునుచేర్చి ఉడికించి నులివెచ్చగనుండునపుడు నుదుట పట్టువేసినయెడల వాతజ శిరోరోగము నశించును.

## కుష్ఠాది లేపః

మూ. కుష్ఠ మేరణ్డమూలఞ్చ లేపః కాఞ్జికపేషితః
శిరోర్తింవాతజాంహన్యా త్పుష్పంవాముచుకున్దజమ్. ౨౬

తా:—చెంగల్వకోష్టు, ఆముదపువేరు వీనిని కాంజికముతో నూరి పట్టువేసినను, ముచికుందపుష్పమును కాంజికముతో నూరి పట్టువేసినను వాతజశిరోరోగము నశించును.

## శిరోవస్తివిధిః

మూ. ఆశిరోవ్యాపితచ్చర్మ షోడశాఙ్గులముచ్ఛ్రితమ్
తేనాఽఽవేష్ట్యశిరోఽధస్తా న్మాషకల్కేనలేపయేత్. ౨౭
నిశ్చలస్యోపవిష్టస్య తైలైః కోష్ణైః ప్రపూరయేత్
ధారయేదా రుజశ్శాన్తే ర్యామంయామార్ధమేవవా. ౨౮
శిరోవస్తిర్హరత్యేష శిరోరోగంమరుద్భవమ్
హనుమన్యాక్షికర్ణార్తి మర్దితంమూర్ధకమ్పనమ్. ౨౯
వినాభోజనమేవైషశిరోవస్తిః ప్రయుజ్యతే
పఞ్చాహంవాఽపి సప్తాహం షడహఞ్చైవ మాచరేత్. ౩౦
తతోపనీతస్నేహస్తు మోచయేద్వస్తిబన్ధనమ్

తా:—చర్మముతో తలనుమట్టును సరిగోవునటులను పదునారంగుళములయెత్తుగనుండున టులను టోపీనిచేసి శిరస్సునందమర్చి దానిమట్టును మినపపిండి కల్కముతో సందులేకుండునటుల లేపము చేసి వస్త్రమును జడవలెనల్లి దానిచేకట్టి రోగినికదలకుండ కూర్చుండునటులచేసి కదుష్ణముగనుండు తైలములనుపోసి నొప్పితగ్గువరకుగాని, యామముగాని, అర్ధయామముగాని ధరించియుండునటుల చేయవల యును.దీనినిశిరోవస్తియనియెదరు. ఈశిరోవస్తివలనవాతముచేజనించిన శిరోరోగములు, హనుగ్రహము, మన్యాస్తంభము, అక్షిరోగములు, కర్ణరోగములు, అర్దితవాతము, శిరఃకంపము అనువ్యాధులునశించును. ఈశిరోవస్తిని రోగి ఆహారమును భుజించకమునుపే చేయవలయును. ఇట్లు అయిదుదినములుగాని, ఆఱు దినములుగాని, యేడుదినములుగాని చేయవలయును, శిరోవస్తినిచేసినవెంటనే స్నేహమును, శిరస్సుపై నుంచిన చర్మమును, మినపపిండి కల్కమును తీసివైచిపిమ్మట శిరస్సు, పాలభాగము, ముఖము, మెడ, భుజములు వీనిని మృదువుగ పిసకవలయును. పిమ్మట ఉష్ణోదకముచే స్నానముచేయించి క్రిందచెప్పబోవు హితాహారములను భుజింపునటులచేయవలయును.

## శిరోవస్తివిధౌపథ్యమ్

మూ. ఆమిషం జాఙ్గలం పథ్యం తత్రిశాల్యాదయోఽపిచ
ముద్గా న్మాషా న్కులిత్థాంశ్చ ఖాదేద్వానిశికేవలాన్
కటుకోష్ణా న్నసర్పిష్కానుష్ణంక్షీరం పిబేత్తథా. ౩౧

తా:—జాంగలమాంసరసమును, పెసలు, మినుములు, ఉలవలు వీనియూషములను త్రికటుక చూర్ణము, నెయ్యి వీనిచే సంస్కరించియుం వీనిలో దేనితోనైనను బియ్యము మొదలగువాని అన్నమును భుజించుట వెచ్చనిపాలనుత్రాగుట అనునివి శిరోవస్తిచేసికొనినవారికి హితకరముగనుండును. రాత్రుల యందు పైజెప్పబడిన కేవల యూషములనుగాని వెచ్చనిపాలనుగాని పానముచేయుట హితకరము.

## పైత్తికశిరోరోగచికిత్సా

మూ. పిత్తాత్మకేశిరోరోగే స్నిగ్ధంసమ్యగ్విరేచయేత్
మృద్వీకాత్రిఫలేక్షూణాం రసైఃక్షీరఘృతైరపి. ౪౩

తా:—పిత్తజశిరోరోగముగలవానిని స్నేహపానముచే స్నిగ్ధునిగనొనర్చిపిమ్మటద్రాక్షాకషాయ ము, త్రిఫలాకషాయము, చెఱకురసము, ఆవుపాలు, ఆవునెయ్యి వీనిలో దేనియందైనను తెగడ మొదల గు రేచనద్రవ్యచూర్ణమునుకలిపి విరేచనార్థ మొసంగవలయును.

మూ. శర్కరాక్షీరసలిలై శ్శిరశ్చపరిషేచయేత్

తా:—పాలు, నీరు వీనిలో చక్కెరకలిపి ఈ ద్రవములో తలనుతడుపుచుండవలయును. మరియు శతధౌత ఘృతమును శిరోవస్తియందుపయోగించవలయును. చల్లనినీటిలో శిరస్సు మునుగునటుల స్నానము చేయించవలయును.

మూ. కుముదోత్పలపద్మానాం శీతానాంచన్దనామ్బుభిః
స్పర్శాస్సుఖాశ్చపవనా స్సేవ్యా దాహార్తి శాన్తయే. ౩౫

తా:—కలువపూలు, నల్లకలువపూలు, తామరపూలు, చందనోదకము వీనిచే శీతలమును సుఖస్పర్శమునుగల గాలిని సేవించుచుండినయెడల పిత్తజ శిరోరోగమునందలి తాపము నొప్పి ఇవి నశించును.

మూ. చన్దనోశీరయష్ట్యాహ్వ బలావ్యాఘ్రినఖోత్పలైః
క్షీరపిష్టైః ప్రదేహస్స్యా చ్ఛృతైర్వాపరిషేచనమ్. ౩౬

తా:—చందనము, వట్టివేళ్ళు, అతిమధురము, బలామూలము, నఖపుచిప్పలు, కలువపూలు వీనిని సమభాగములుగగ్రహించి ఆవుపాలతోనూరి తలకు పట్టువేసినను లేక పై వస్తువులను పాలలో వైచి కాచి చల్లార్చి ఆపాలతో శిరస్సును తడుపుచుండినను పిత్తజ శిరోరోగము నశించును.

మూ. యష్ట్యాహ్వచన్దనానన్తాక్షీరసిద్ధం హితం ఘృతమ్
నావనం శర్కరాద్రాక్షా మధుకైర్వాపి పిత్తజే. ౩౭

తా:—అతిమధురము, చందనము, పెద్దసుగంధిపాల ఈవస్తువులను కల్కముగచేసి కల్కమునకు నాలుగింతలు నెయ్యి, నేతికినాలుగింతలు పాలును చేర్చి ఘృతపక్వముగకాచి ఈఘృతమును సేవించినను, చక్కెర, ద్రాక్ష, అతిమధురము వీనిని చల్లనినీటితోనూరి నస్యముచేసినను పిత్తజశిరోరోగము నశించును.

## ధాత్ర్యాది లేపము

మూ. ధాత్రీ కసేరు హ్రీబేరపద్మ పద్మక చన్దనైః
దూర్వోశీరనలానాఞ్చ మూలైఃకుర్యాత్ప్రలేపనమ్
శిరోర్తింపిత్తజాం హన్యా ద్రక్తపిత్తరుజంతథా. ౩౮

తా:—ఉసిరికవరుగు, చక్కెరగడ్డలు, కురువేరు. తామరపూలు, పద్మకాష్ఠము, చందనము,

### శ్వాసకుఠారాదినస్యమ్

మూ. రసశ్శ్వాసకుఠారోఽల్పః కర్పూరఃకుఙ్కుమంనవమ్
సితాఛాగీపయస్సర్వం చన్దనేనానుఘర్షయేత్
తస్యనస్యంభిషగ్దద్యా త్పిత్తజాయాంశిరోరుజి ౩౯
కేస్తుమస్తకశూలేషు సర్వేష్వేవహితంమతమ్
గుడనాగంకల్కస్య నస్యం మస్తకశూలనుత్. ౪౦

తా:—శ్వాసకుఠారరసమునందు కొంచెము పచ్చకర్పూరము, పచ్చికుంకుమపువ్వు, చక్కెర వీనినిచేర్చి గంధపుసానపైవైచి ఆవుపాలను ద్రవముగ చేర్చుచు గంధపుచెక్కతో బాగుగచాది దూదితో తడిపి ఆ ద్రవముతో నస్యముచేసినయెడల పిత్తజాది సమస్త శిరోరోగములు నశించును. మఱియు బెల్లము శుంఠి వీనినికలిపి నస్యముచేసినను శిరోరోగములు నశించును.

### శ్లైష్మికశిరోరోగచికిత్సా

మూ. శ్లేష్మకే లఙ్ఘనంరూక్షం లేపస్వేదాదికారయేత్. ౪౧

తా:—శ్లేష్మజశిరోరోగమునందు లంఘనము, రూక్ష్యమునుగలిగించుపదార్థములచేపట్టు వేయుట,రూక్షస్వేదము మొదలగు కఫహర చికిత్సలను చేయువలయును.

మఱియు బృందమాధవమున:—“కఫజే లఙ్ఘనంస్వేదో రూక్షోష్ణైః పాచనాత్మకైః తీక్ష్ణావపీడాధూమాశ్చ తీక్ష్ణాశ్చ కవలాహితాః” కఫజ శిరోరోగమునందు లంఘనము, రూక్షగుణము, ఉష్ణవీర్యము, పాచనగుణముఇవిగల ద్రవ్యములతో స్వేదనము, తీక్ష్ణద్రవ్యములచే అవపీడననస్యము, ధూమపానము, కవలధారణము అను చికిత్సలు హితకరమైనవి” అని చెప్పబడియున్నది.

### హరేణ్వాదిలేపః

మూ. హరేణునతశైలేయ ముస్తైలాగురుదారుభిః
మాంసీరాస్నారుబూకైశ్చ కోష్ణోలేపఃకఫార్తినుత్. ౪౨

తా:—రేణుకలు, గ్రంథితగరము, రాతిపువ్వు, తుంగగడ్డలు, ఏలకులు. అగరు, దేవదారు, జటామాంసి, రాస్న, ఆముదపువేళ్ళు వీనిని నీటితోనూరి ఉడికించి సుఖోష్ణముగ లేపముచేసినయెడల కఫజ శిరోరోగము నశించును.

### శుణ్ఠ్యాదిలేపః

మూ. శుణ్ఠీకుష్ఠప్రపున్నాట దేవకాష్ఠైస్సమాహితైః

తా:—...రంత, చెంగల్వకోష్టు, తగిరిసంగింజలు, దేవదారు వీనిని సమభాగములుగగ్రహించి బస్తి మూత్రముతో నూరి ఉడికించి సుఖోష్ణముగ పట్టువేసినయెడల శ్లేష్మజశిరోరోగము నశించును.

## సాన్నిపాతికశిరోరోగచికిత్సా

మూ. సన్నిపాతసముత్థేఽత్ర ఘృతంతైలఞ్చవస్తయః
ధూమనస్యశిరోరేక లేపస్వేదాద్యమాచరేత్
పురాణసర్పిషఃపానం విశేషేణ దిశన్తిహి. ౭౪

తా:—సన్నిపాత శిరోరోగమునందు ఘృతము, తైలము, వస్తి, ధూమపానము, నస్యము, శిరోవిరేచనము, లేపము, స్వేదనము, మొదలగు చికిత్సలను చేయవలయును. ఈ వ్యాధి గుందు పురాణ ఘృతమును పానముచేయుట మిక్కిలి హితకరమని వృద్ధవైద్యులు వచించుచున్నారు.

## స్మరఫలాదిప్రధమనమ్

మూ. స్మరఫల తిలపర్ణీబీజసంయుక్తభూతామ్
కుశదలఘటబీజత్వగ్గ్రిజోఽర్ధాంశతుత్థమ్
ప్రధమనవిధినాతద్దత్తమాత్రం శిరో
రుక్ప్రలపనకఫతన్ద్రా సన్నిపాతంనిహన్యాత్. ౭౫

తా:—మంగకాయలు, బొడ్డుపావిలిగింజలు, దర్భఆకు, నేపాళపుగింజలపైబెరడువీనిని ప్రత్యేక మొక్కొకభాగముచొప్పునను, మైలతుత్థముఅర్ధభాగమునుగ్రహించి సూక్ష్మచూర్ణము చేసి ప్రధమనస్యమును చేసినయెడల శిరశ్శూల, ప్రలాపము, కఫప్రకోపము, కునికిపాటు, సన్నిపాతము ఇవినశించును.

## రక్తజశిరోరోగచికిత్సా

మూ. రక్తజేపిత్తవత్సర్వం భోజనాలేపసేచనమ్
శీతోష్ణయోశ్చన్యత్యాసోవిశేషాద్రక్తమోక్షణమ్. ౭౬

తా:—రక్తజశిరోరోగమునందు పిత్తజశిరోరోగమునకు చెప్పబడిన ఆహారములు, లేపములు, పరిషేకము మొదలగు చికిత్సలనుచేయవలయును. మరియు రోగి ఉష్ణాభిభూతుడుగనున్నపుడు శీతలోపచారములను శీతాభిభూతుడుగనున్నపుడు ఉష్ణోపచారములను చేయవలయును.

## క్షయజశిరోరోగచికిత్సా

నావనంక్షీరసర్పిర్భ్యాం పానశ్చ క్షీరసర్పిషః
క్షీరపిష్టైః సిలైస్స్వేదో జీవనీయైశ్చశస్యతే. ౪౮

తా:—క్షయజ శిరోరోగమునందు క్షయహరములగు బృంహణచికిత్సలను చేయవలయును. మఱియు వాతఘ్నములగు మధురగణద్రవ్యములతో పరిభాషానుసారముగ సిద్ధముచేయబడిన ఘృతము ను పానమునందును నస్యమునందును ఉపయోగించవలయును. ఘృతమును గుడమునుచేర్చి భుజించుట, ఈ ప్రకరణముననే చెప్పబోవుఘృతపూరములను సేవించుట, పాలు, నెయ్యి వీనిని కలపి నస్యమునం దుపయోగించుట, పాలు, నెయ్యి వీనినికలపి పానముజేయుట, నువ్వులను జీవనీయగణద్రవ్యములను ఆవుపాలతోనూరి స్వేదముచేయుట అను చికిత్సలును హితకరములగునండును.

## క్రిమిజశిరోరోగచికిత్సా

మూ. కృమిజేతు శిరోరోగే వ్యోషనక్తాహ్వశిగ్రుజైః
అజామూత్రేణసమ్పిష్టైర్నస్యం కృమిహరంపరమ్. ౪౯

తా:—క్రిమిజ శిరోరోగమునందు శుంఠి, పిప్పళ్ళు, మిరియాలు, కానుగగింజలు, మునగగింజ లు వీనిని సమభాగములుగ గ్రహించి మేకమూత్రముతో నూరి నస్యముచేయుటవలన శిరోవ్యాధికి కారణ ములైన క్రిములునశించును.

మూ. విడఙ్గంస్వర్జికాదన్తీ హిఙ్గుగోమూత్రసంయుతమ్
విపక్వంసార్షపంతైలం కృమిఘ్నం నస్యతస్స్మృతమ్. ౫౦

తా:—వాయువిడంగములు, సజ్జక్షారము, దంతీమూలము, ఇంగువ వీనిని సమభాగములుగ గ్రహించి కల్కముగచేసి కల్కమునకు నాలుగింతలు ఆవనూనె, ఆవనూనెకు నాలుగింతలు గోమూత్రము వీనినన్నిటిని ఒక్కటిగచేర్చి తైలపక్వముకాచి నస్యమునందుపయోగించినయెడల శిరోరోగమును కలిగిం చు క్రిములు నశించును.

## సూర్యావర్తచికిత్సా

మూ. సూర్యావర్తే శిరావేధో నావనం క్షీరసర్పిషా
హితఃక్షీరఘృతాభ్యాస స్తాభ్యాం సహవిరేచనమ్. ౫౧

మూ. భృఙ్గరాజరస శ్ఛాగక్షీరతుల్యో ఽర్క తాపితః
సూర్యావర్తంనిహన్త్యాశు నస్యేనైవ ప్రయోగరాట్. ౫౨

తా:—గుంటగలగరాకురసము, మేకపాలు వీనిని సమభాగములుగ కలిపి ఎండలోబెట్టి సూర్యతాపముచే గట్టిపడునటుల చేసి నస్యమునందుపయోగించినయెడల సూర్యావర్తము వెంటనే నశించును.

## శిరీషాదినస్యమ్

మూ. శిరీషమూలకఫలై రవపీడం ప్రయోజయేత్
అవపీడోహితోవా స్యా ద్వచాపిప్పలిభిఃకృతః. ౫౩

తా:—దిరిశినపుగింజలు, ముల్లంగిగింజలు వీని కల్కముతోగాని వస, పిప్పళ్ళు ఈ రెంటి కల్కముతోగాని అవపీడన నస్యము చేసినయెడల సూర్యావర్తము నశించును.

## ఉపనాహనమ్

మూ. జాఙ్గలానిచమాంసాని కారయే దుపనాహనమ్
తేనాస్యశామ్యతేవ్యాధి స్సూర్యావర్తస్సుదారుణః. ౫౪

తా:—జాంగలజంతుమాంసముతో ఉపనాహస్వేదము చేసినయెడల భయంకరమగు సూర్యావర్తము నశించును.

## అర్ధావభేదకచికిత్సా

మూ. ఏషఏవవిధిఃకార్యః కృత్స్నశ్చార్ధావభేదకే
అర్ధావభేదకేపూర్వం స్నేహస్స్వేదోహిభేషజమ్
విరేకః కాయశుద్ధిశ్చ ధూప స్స్నిగ్ధోష్ణభోజనమ్. ౫౫

తా:—అర్ధావభేదికమునందు మొదట స్నేహస్వేదములను చేసి సూర్యావర్తమునందు చెప్పిన చికిత్సలనన్నిటిని చేయవలయును. మఱియు విరేచనము, వమనము, ధూమపానము, స్నిగ్ధముగను, ఉష్ణముగను ఉండు ఆహారములను భుజించుట అనునివియును హితకరములుగనుండును.

## విడఙ్గాదినస్యలేపౌ

స్యను పట్టువేసి ఈరెంటికల్కముతోడనే నస్యమునువై చినయెడల అర్ధావభేదము నశించును.

మూ. గిరికర్ణీఫలంమూలం సజలం నస్యమాచరేత్
మూలంవాబన్ధయేత్కర్ణే నిహన్త్యర్ధశిరోరుజమ్. ౫౭

తా:—ఉత్తరేణుగింజలు, ఉత్తరేణువేరు వీనిని నీటితోనూరి కల్కముచేసి ముక్కులోపిండినను, ఉత్తరేణువేరును చెవియందుకట్టినను అర్ధావభేదము నశించును.

మూ. మరిచం భృఙ్గరాజాద్వై ర్మరిచం శాలితణ్డులైః
అర్ధశీర్షవ్యథాంహన్తి లేపోవాశుణ్ఠివారిణా. ౫౮

తా:—మిరియాలను గుంటగలగరాకు రసముతోనూరి పట్టువేసినను, మిరియాలు, బియ్యము వీనిని గుంటకలగరాకురసముతోనూరి పట్టువేసినను, శుంఠీ గంధమును పట్టువేసినను అర్ధావభేదమునశించును

మూ. పిబేత్సశర్కరం క్షీరం నీరంవా నారికేలజమ్
సుశీతంవాఽపిపానీయం సర్పిర్వా నస్యతస్తయోః. ౫౯

తా:—చక్కెరనుకలిపిన పాలనుగాని, టెంకాయనీటినిగాని, మిక్కిలిచల్లని నీటినిగాని పానముచేసినను, పాలు టెంకాయనీరు వీనిచే సిద్ధముచేయబడిన ఘృతమును నస్యముచేసినను అర్ధావభేదము నశించును.

సారిబాదిలేపః

మూ. సారిబాకుష్ఠమధుకవచాకృష్ణోత్పలైస్తథా
లేపస్సకాఞ్జికస్నేహః సూర్యావర్తార్ధభేదయోః. ౬౦

తా:—సుగంధిపాల, చెంగల్వకోష్టు, అతిమధురము, వస, నల్లకలువగడ్డలు వీనిని కాంజికముతోనూరి కొంచెము స్నేహమును చేర్చి ఉడికించి కదుష్ణముగ లేపముచేసినయెడల సూర్యావర్తము అర్ధావభేదము ఇవి నశించును.

సితోపలామదనయోగః

మూ. సితోపలాయుతంఘృష్టం మదనంగోపయోన్వితమ్
నస్యతోఽనుదితేసూర్యే నిహన్త్యేవార్ధభేదకమ్. ౬౧

మూ. శశముణ్డరసంపీత్వా మరిచైరవచూర్ణితమ్
భోజనాదాతుసప్తాహా త్సూర్యావర్తార్ధభేదకౌ
హన్తి సర్వాత్మకౌశీఘ్రం దుఃఖదౌభృశదారుణౌ. ౬౨

తా:—సం దేటికొమ్ములు అను ఓషధియొక్క రసమునందు మిరియాలచూర్ణమును కలిపి భోజనము చేయుటకుముందుగ పానము చేయుచుండినయెడల యేడుదినములలో త్రిదోషప్రకోపము చేజనించి మిక్కిలి భయంకరములైన సూర్యావర్తము అర్ధావభేదము అను వ్యాధులు నశించును.

అనన్తవాత చికిత్సా

మూ. అనన్తవాతేకర్తవ్య స్సూర్యావర్తహితోవిధిః
శిరావ్యధశ్చకర్తవ్యో ఽనన్తవాతప్రశాన్తయే. ౬౩
ఆహారశ్చప్రదాతవ్యో వాతపిత్తవినాశనః
మధుమస్తక సంయావ ఘృతపూరైర్విశేషతః. ౬౪

తా:—సూర్యావర్తమునందు చెప్పిన చికిత్సలను శిరావ్యధనమును అనంతవాతమునందును చేయవలయును.

వాతపిత్తములను హరించు ఆహారపదార్థములను, ముఖ్యముగ మధుమస్తకము, సంయావము, ఘృతపూరము అను వీనిని భుజించునటుల జేయవలయును.

మధుమస్తకము:-సమితాపిష్టితామధ్యే మధు దత్వాశృతాఘృతే మధుమస్తకముద్దిష్టం తద్వృష్యంగురుదుర్జరమ్. గోధుమపిండిని నీటితో కలిపి ఉండలుగజేసి వాని మధ్యభాగమున గుంటలను చేసి తేనెనుపోసి మరల పిండితో కప్పివైచి గుండ్రముగజేసి నేతియందు పక్వముజేయబడినవి మధుమస్తకములనబడును. ఇయ్యవి వీర్యవర్ధకములుగను, గురుగుణముగలవిగను ఆలస్యముగ జీర్ణమగునవిగను ఉండును.

సంయావము:-సమితామచ్ఛదుగ్ధేన ఖణ్డైలామరిచార్ద్రకైః ఘృతపక్వాం క్షిపేత్ఖణ్డే సంయావోబృంహణోగురుః. గోధుమపిండి, చక్కెర, యాలకులు, మిరియాలు, అల్లము వీనిని పాలు నీరు వీనితో బాగుగకలిపి భక్ష్యములవలె నేతియందు పక్వముచేసి చక్కెరపాగునందు వైచినయెడల సంయావములని చెప్పబడును. ఇవి బలుపును గలిగించునవిగను గురుగుణముగలదిగను ఉండును.

ఘృతపూరము:-మర్దితాం సమితాం క్షీరనారికేలఘృతాదిభిః। అవగాహ్యాఘృతేపక్వా ఘృతపూరోఽయముచ్యతే, ఘృతపూరో గురుర్వృష్యః కఫకృద్రసమాంసదః, రక్తపిత్తహరోహృద్య స్స్వాదుఃపిత్తహరోఽగ్నిదః। గోధుమపిండి, పాలు, తురిమినపచ్చికొబ్బరి, నేయి యాలకులు మొదలగువానిననన్నిటి నొకటిగచేర్చి మర్దించి ఘృతమునందు పక్వముచేసినయెడల ఘృతపూరములనబడును. ఇయ్యవిగురుగుణముగలవిగను వీర్యవృద్ధి